## ఆయుధాగార ఆయుధాల నియంత్రణ

పోతువా - కొలతల అధ్యక్షుడు

సీతాధ్యక్ష - వ్యవసారభముల అధ్యక్షుడు

సూత్రాధ్యక్ష - నేతపనివారు, అల్లికలు

సూరాధ్యక్ష - మధ్యపానం

ఓడరేవులు - *నావాధ్యక్ష*

పట్టణాధ్యక్ష - పట్టణ నిర్వహణాధ్యక్షుడు

ముద్రాధ్యక్ష - విదేశాంగ విధానం చాసేవాడు

పాదేశిక - శాంతి భద్రతలు

సమాహర్త - రెవెన్యూ శాఖాధ్యక్షుడు

సన్నిధాత - కోశాధికారి

ఇతిహజక మహామాత్య - స్త్రీ సంక్షేమ అధికారి

## సమాజం

- చతుర్వర్ణ వ్యవస్థ ఉన్నప్పటికీ పాలకులు జైన లేదా అజీవక లేదా బౌద్ధ మతాలు స్వీకరించుటచే దాని ప్రభావం సమాజంపై పెద్దగా చూపలేదు.
- మూడవ వర్ణమైన వైశ్యులు పశువుల కాపరులుగా సంచార జీవనం గడిపారు. వీరు పన్నుగా తమ పశువులను

ఇచ్చేవారు.

- ఒకే వృత్తి అవలంభించే పనివారల నాయకుని జరక అనేవారు.

- వైశ్యులు మరియు శూద్రుల మధ్య వ్యత్యాసం తగ్గింది.
- స్త్రీలను అంగరక్షకులుగా, గూఢాచారులుగా కూడా నియమించారు
- నర్తకిలు సంగీత విద్వాంసులు, ఇతర కళాకారిణిలు గణికులుగా (వేశ్యలు) పరిగణించబడ్డారు.
- కన్యాశుల్కం ఉండేదని కొందరు చరిత్రకారుల అభిప్రాయం. అర్థశాస్త్రంలో కన్యాశుల్కంగా 2 గోవులను ఇచ్చేవారని పేర్కొనబడింది. దీనినే అర్ధ వివాహం అంటారు.

## వాస్తు శిల్పకళ

- మౌర్యుల కాలంలో బౌద్ధ మతానికి సంబంధించిన

నిర్మాణాలు కన్పిస్తాయి. వీటిలో ప్రధానంగా స్థూపాలు, స్థంభాలు. వీటితోపాటు రాజభవనాల నిర్మాణం, మట్టిబొమ్మల తయారీ కూడా కన్పిస్తుంది.

## స్థూపాలు :

- బుద్ధుని అవశేషాలపై నిర్మాణాలను స్థూపాలు అంటారు. - స్థూపాలు 3 రకాలు

1. ఉద్దేశిక స్థూపాలు : బుద్ధునిపై గల భక్తి భావాలతో నిర్మించినవి.

2 ధాతుగర్భ స్థూపాలు - బుద్ధుని అవశేషాలపై నిర్మించ బడినవి.

3 పారిభోజక స్థూపాలు - గొప్ప బౌద్ధాచార్యులు ఉప యోగించిన వస్తువులపై నిర్మించబడినవి.

స్థూపాల్లో అతి ముఖ్యమైనది సాంచీ స్థూపం. ఇది అతి పెద్దది. దీనిని అశోకుడు ఇటుకలతో నిర్మించాడు.

# గుప్తులు

- గుప్తులు వైశ్య వర్ణానికి చెందినవారు.
- గుప్తులు కుషాణుల సామంతులుగా ఉండేవారు.
- కె.పి.జైస్వాల్ ప్రకారం గుప్తులు పంజాబ్ ప్రాంతానికి చెందినవారు.

- శ్రీగుప్తుడు - ఇతను గుప్త వంశ స్థాపకుడు.
- ఇతని బిరుదులు -మహారాజు, ఆదిరాజు
- ఇతను చైనా బౌద్ధ సన్యాసుల కొరకు 'మృగశిఖ' నగరము వద్ద ఒక మఠాన్ని నిర్మించాడు. దీనికి 24 గ్రామాలు దానమిచ్చినట్లు ఇత్సింగ్ తన రచనల్లో పేర్కొన్నాడు.
- ఇత్సింగ్ శ్రీగుప్తున్ని చలికిత మహారాజు (చ-లికి-ట్) అని పేర్కొన్నాడు.
- ఇతని తర్వాత పాలకుడు ఘటోత్కచుడు ఘటోత్కచుని కుమారుడు మొదటి చంద్రగుప్తుడు
- 319-20లో 1వ చంద్రగుప్తుడు గుప్త పాలకుడు అయ్యాడు.

## 1వ చంద్రగుప్తుడు (క్రీ.శ.320-335)

- ఇతను క్రీ.శ.319/320లో గుప్త శకమును ప్రారంభించాడు.
- ఇతను నిజమైన గుప్త రాజ్య స్థాపకుడు.
- ఇతను సర్వ స్వతంత్ర పరిపాలన చేపట్టిన తొలి గుప్త రాజు.
- ఇతని బిరుదులు -మహారాజాధిరాజు, రారాజు

- ఇతను లిచ్ఛివీ రాకుమార్తె కుమారదేవిని వివాహమాడి నేపాల్, బీహార్ లను కట్నంగా పొందాడు.
- ఇతను రెండు రకాల బంగారు నాణెములను ముద్రించాడు (తన రూపం మరియు తన భార్య రూపంతో)
- కామాంధకుడు ఇతని ఆస్థానంలో ఉండేవాడని పేర్కొంటారు.

## సముద్రగుప్తుడు (క్రీ.శ.335-380)

- ఇతని బిరుదులు - 1) ఇండియన్ నెపోలియన్

అని 1862లో వి.ఎ.స్మిత్ పేర్కొన్నాడు

2) వ్యాగ్రహ పరాక్రమ

3) కవిరాజు

4) కుండలహీన

- ఇతను గుప్త రాజులలో అతి గొప్పవాడు.
- ఇతను ఒక గొప్ప సంగీతకారుడు వీణ వాయిస్తాడు
- ఇతని భార్య పేరు దత్తాదేవి.

- ఇతని సేనాని హరిసేనుడు అలహాబాద్ శాసనమును చెక్కించాడు.ఈ శాసనం-సంస్కృత భాష, దేవనాగరి లిపి లో చేయించబడినది.
- ఈ శాసనంలో సముద్రగుప్తుని ఈ క్రింది దండయాత్ర గురించి పేర్కొనబడింది.

1 మొదటి ఉత్తర భారతదేశ దండయాత్ర

2 దక్షిణ భారతదేశ దండయాత్ర

3. రెండవ ఉత్తర భారతదేశ దండయాత్ర

4. ఐదు సరిహద్దు రాజ్యాలు, 9 గణ రాజ్యాలు

- సముద్ర గుప్తుడు దక్షిణ భారతదేశ దండయాత్రలో ఉన్నపుడు ఉత్తర భారతదేశంలో 9మంది రాజుల కూటమి తిరుగుబాటు చేసింది.ఈ 9మంది రాజుల కూటమి(నవరాజ్య కూటమి)కి నాయకత్వం వహించినవాడు వాకాటక 1వ రుద్రసేనుడు.
- సముద్ర గుప్తుడు కౌసంబి యుద్ధంలో (బుందేల్ ఖండ్) ఈ నవరాజ్య కూటమిని ఓడించాడు. కౌశాంబి యుద్ధం విజయానికి చిహ్నంగా సముద్రగుప్తుడు ఎరాలో విష్ణు దేవాలయంను నిర్మించాడు.

- 9 గణరాజ్యా లు : - సముద్ర గుప్తుని ఆదిపత్యాన్ని అంగీకరించిన 9 గణరాజ్యాలు(ఎరాన్ శాసనం ఆధారంగా)

1. మాళవులు
2. అర్జున నాయకులు
3. ఔధేయులు
4. మద్రకులు
5. అభీరులు
6. ప్రారార్జునులు
7. సనకానికులు
8. ఖరపరికులు
9. కాకలు (విదిశ)

- గంగా నదీ మైదాన ప్రాంతంలో సముద్రగుప్తుడు 9మంది నాగరాజులను ఓడించాడు. వారు

1 రుద్రదేవ

2 నాగరుద్ర

3 నాగదత్త

4 చంద్రవర్మ

5 నాగాపతి

6 నాగసేన

7 అచ్యుత

8 నందిన్

9 బలవర్మ

➢ 5 సరిహద్దు రాజ్యాలు : - సముద్ర గుప్తుని ఆదిపత్యాన్ని అంగీకరించిన 5 సరిహద్దు రాజ్యాలు (5 ఆటవిక రాజ్యాలు)

1 సమతట (తూర్పుబెంగాల్)

2 దావక (అస్సాం )

3 కామరూప (అస్సాం)

4 నేపాల (నేపాల్)

5 కర్తిపుర (కాశ్మీర్)

- ఇతని కాలంలో బంగారు నాణేలను 'సువర్ణాలు' అని,

వెండి నాణేలను 'పణ', 'రూపక' అని, రాగి నాణేలను కాకిని లేదా కారీలని పిలిచేవారు.

- సింహళ రాజైన మేఘవర్ణుడు బుద్ధగయలో బౌద్ధ - విహారాన్ని నిర్మించేందుకు సముద్రగుప్తుని అంగీకారం కోరినాడని చైనా ఆధారం వల్ల తెలుస్తుంది.
- సముద్రగుప్తుడు 'అశ్వమేధ యాగపరాక్రమ' అని , లిఖించబడిన వీణ వాయించే ప్రతిమ గల బంగారు నాణేలు జారీ చేశాడు.
- ఇతను 6 రకాల బంగారు నాణేలను ముద్రించాడు.

అవి శివుని రూపంతో, వీణ వాయిస్తున్నట్లుగా, లక్ష్మి రూపంతో, యుద్ధం చేస్తున్నటుగా, అశ్వమేధయాగం

## రెండవ చంద్రగుప్తుడు(క్రీ.శ.380-415)

- సముద్రగుప్తుని మరణానంతరం రామగుప్తుడు గుప్తపాలకుడు అయ్యాడు.
- ఇతని భార్య ధృవదేవి.
- ఉజ్జయిని శకరాజు 3వ రుద్ర సింహుడు రామగుప్తుని ఓడించి ధృవదేవిని బంధించాడు.
- రామగుప్తుని సోదరుడు 2వ చంద్రగుప్తుడు, 3వ రుద్ర సింహుడిని వధించి ధృవదేవిని విడిపించాడు.
- ఈ సందర్భంగా రెండవ చంద్రగుప్తుడు 'శకారి' అనే బిరుదును - పొందాడు.
- ఈ వృత్తాంతమంతటిని విశాఖదత్తుడు 'దేవీ చంద్రగుప్తము'లో పేర్కొన్నాడు.
- తర్వాత రామగుప్తుడిని వధించి 'విక్రమాదిత్య అనే బిరుదును పొంది 2వ చంద్రగుప్తుడు సింహాసనాన్ని అధిష్టించాడు.
- 2వ చంద్రగుప్తుడు, ధృవదేవిల గురించి క్రింది పుస్తకాలలో ప్రస్తావించబడింది.

1. రాజశేఖరుడు రచించిన కావ్య మీమాంస -
2. భోజరాజు రచించిన  శృంగార ప్రకాశ్

3. వట్టిక రచించిన కౌముదీ మహోత్సవం

4. రామచంద్ర రచించిన నాట్య దర్పణి

5. విశాఖ దత్తుడు రచించిన దేవీ చంద్రగుప్తం

ఇతని బిరుదులు :-

1) సింహావిక్రమ

2) రాజాధిరాజ

3) శూరి

4) విక్రమాదిత్య

5) శకారి

ఇతని ఆస్థానంలో నవరత్నాలు ఉండేవారు.

1) కాళిదాసు: అభిజ్ఞాన శాకుంతలం, మాళవికాగ్నిమిత్రం, విక్రమౌర్వశీయం (నాటకాలు) రఘువంశం, మేఘదూతం, ఋతుసంహాకం, కుమారసంభవం (కావ్యాలు) రచించాడు.

2) అమర సింహుడు: అమరకోశము (మొట్టమొదటి సంస్కృతం-సంస్కృతం నిఘంటువు)

3) వరాహ మిహిరుడు : బృహత్ సంహిత, పంచ సిద్ధాంత,

లఘుజాతక, బృహత్ జాతక

4) ధన్వంతరి

5) వరారుచి - వర్తిక(పాణిని యొక్క అష్టాధ్యాయికి

వ్యాఖ్యాత)

6) షప్నకుడు

7) శంఖుడు

8) బేతాళభట్టు

9) ఘట్ కూ్పర్

- 2 వ చంద్రగుప్తుని యుగాన్ని ఎలిజబెత్ యుగంతో పోలుస్తారు. ఇతని కాలంలోనే రామాయణం, మహాభారతం, పురాణాలు మొదలగునవి రచించబడ్డాయి. అందువల్లనే ఇతని యుగాన్ని సాహిత్యం ఆధారంగా స్వర్ణ యుగమని అంటారు.

కామాంధకుడు - నీతి శాస్త్రమును

పాలకాప్యుడు - హస్తాయుర్వేదమును

శూద్రకుడు - మత్స్యకటికమును

వాత్సాయనుడు - కామసూత్రము, ఆర్య మంజుశ్రీని రచించారు.

- క్రీ.శ. 405లో చైనా యాత్రికుడు ఫాహియాన్ గుప్త సామ్రాజ్యాన్ని దర్శించాడు. ఇతను ఫోకోకో అనే పుస్తకాన్ని రచించాడు. ఈ పుస్తకంలో గుప్తుల ఆర్థిక, సామాజిక, రాజకీయ విషయాలను పేర్కొనబడ్డాయి.

- ఇతను ఢిల్లీ దగ్గర మొహౌలీ ఇనుప స్తంభ శాషనమును వేయించాడు.
- ఈ శాసనంలో బెంగాల్ ఆక్రమణ గురించి పేర్కొనబడింది.
- చంద్రగుప్త విక్రమాదిత్యుడు తన కుమార్తె ప్రభావతి గుప్తను , వాకాటక రాజు రెండవ రుద్రసేనుడికి ఇచ్చి వివాహం చేశాడు .

## కుమారగుప్తుడు(క్రీ.శ.415-55)

- బిరుదులు : మహేంద్రాదిత్య ,షక్రాదిత్య
- ఇతన్ని వ్యాఘ్రుహ బలపరాక్రమ అంటారు.
- ఇతను తన పరిపాలనను వివరిస్తూ తామ్ర పత్రాలను విడుదల చేశాడు.
- నలంద విశ్వవిద్యాలయంను ఏర్పాటు చేశాడు.

- ఇతను వేయించిన శాసనం - దశపుర శాసనం. (శాసనకర్త వత్సభట్టి) ఇతని కాలం నుంచే హూణుల దండయాత్ర ప్రారంభమైనది.
- ఇతను వేయించిన నాణేలు

1. ఏనుగుపై స్వారీ చేస్తున్నట్లు
2. ఖడ్గ మృగాన్ని వధిస్తున్నట్లు
3. అశ్వమేధ నిర్వహణ

## స్కందగుప్తుడు (క్రీ.శ.455-467)

- ఇతను చివరి గొప్ప గుప్త పాలకుడు
- ఇతని కాలంలోనే హూణుల దండయాత్ర అత్యధికమైనది.
- ఇతను చైనాకు రాయబారిని పంపాడు.
- స్కందగుప్తుని గుజరాత్ వైస్రాయి చక్రపాలిత, అతని కుమారుడు పన్నదత్తుడు సుదర్శన తటాకమునకు మరమ్మతులు చేశారు.
- స్కంధ గుప్తుడు భిటారి, జునాగఢ్ శాసనాలు వేయించాడు.
- భిటారి శాసనంలో ఇతని బిరుదు విక్రమాదిత్య అని ఉంది

## భానుగుప్తుడు

- 510లో ఎరాన్ శాసనమును వేయించాడు. ఈ శాసనంలో మొట్టమొదటిసారిగా సతీసహగమనం గురించి పేర్కొనబడింది.

- మలి గుప్తులలో గొప్పవాడు - నరసింహగుప్త బాలాదిత్య.

ఇతను మాళ్వా పాలకుడు యశోధర్మతో కలిసి హూణా దండయాత్రికుడు మిహిరకులుడిని ఓడించాడు.

- హూనా దండయాత్రికుల్లో ప్రముఖులు - తోరమానుడు, మిహిర్కులుడు

## గుప్తుల పరిపాలన :-

- గుప్తులు తమ రాజ్యాన్ని క్రింది విధంగా విభజించారు.
- రాజ్యం - భుక్తులుగా

భుక్తి - విషయాలుగా

విషయ - విత్తిలుగా

విత్తి - గ్రామాలుగా

ముఖ్యాధికారి - కుమారామాత్య

- భుక్తి అధికారిని ఉపరికుడు అంటారు. ఇతనికే భోగిక,

భోగపతి, గోప్త, రాజస్థానీయ అనే పేర్లు కలవు.

- విషయ అధిపతిని విషయపతి లేదా అయుక్త అనేవారు ఆ విషయపతికి సలహాలిచ్చే సభ నగర సభ

నగరసభలో నలుగురు సభ్యులుంటారు

1 నగర శ్రేష్టి -వర్తక సంఘ అధ్యక్షుడు

2 సార్ధవాహ -వర్తక సంఘాల రక్షణ నాయకుడు

3 ప్రథమ కులిక- పురాధ్యక్షుడు (కార్మికాధ్యక్షుడు)

4 ప్రథమ కాయస్థ - ముఖ్య లేఖకుడు

- విత్తి అనగా కొన్ని గ్రామాల కలయిక - గ్రామ అధ్యక్షున్ని గ్రామికుడు అంటారు. గ్రామం అనేది పరిపాలనాపరంగా ప్రాథమికమైన
- విభాగం. - అడవుల పరిరక్షణ కొరకు నియమించబడిన అధికారి-గౌల్మికుడు
- గుప్తుల కాలంలో రాజుల వద్ద ఉన్న ప్రధాన భూస్వాములను ఉక్కకల్ప అనేవారు.
- గుప్తుల రాజచిహ్నం - గరుడ.
- సముద్ర గుప్తుని కాలంలో సంధివిగ్రహక అనే నూతన అధికారి నియమించబడ్డాడు.

- సముద్ర గుప్తుడు హరిసేనుడుని సంధివిగ్రహకగా నియమించాడు.

## గుప్తుల కాలం నాటి సమాజం:-

- చతుర్వర్ణ వ్యవస్థ ఉండేది.
- బ్రాహ్మణులకు అత్యున్నత స్థానం కల్పించబడింది.
- గుప్తుల కాలంలోనే బ్రాహ్మణులు తాము భూమిపై కన్పిస్తున్న దేవుళ్లమని ప్రకటించుకున్నాడు.
- గుప్తుల కాలంలో గ్రామాలు వివిధ వ్యక్తులకు దానంగా ఇవ్వబడేది.

ఉదా

1. అగ్రహార గ్రామాలు -బ్రాహ్మణులకు దానమిచ్చిన గ్రామాలు
2. బ్రహ్మదేయ గ్రామాలు –మత కార్యక్రమాల నిర్వహణ కోసం బ్రాహ్మణేతర వర్గాలకు దానమిచ్చిన గ్రామాలు
3. భూస్వామ్య గ్రామాలు - సేవలకు ప్రతిఫలంగా ఉద్యోగులకు, సేనానులకు దానమిచ్చిన గ్రామాలు

- 2వ చంద్రగుప్తుడు బ్రాహ్మణులకు తన ఆస్థానంలో ఉన్నత స్థానం ఇచ్చాడు. అప్పుడే బ్రాహ్మణులు భారతదేశ ఇతిహాసా లైన రామాయణం, మహాభారతంలను లిఖించారు.
- 18 పురాణాల్లో అధిక పురాణాలు అప్పుడే లిఖించబడ్డాయి.
- గుప్తుల కాలంలోనే సమాజంలో **జాజ్ మనీ** అనే విధానం

అమలులోకి వచ్చింది. దీని ప్రకారం సమాజం వృత్తుల ఆధారంగా శాస్త్రీయ పద్ధతిలో విభజించబడింది.

- గుప్తుల కాలంలో నైపుణ్యత ఆధారంగా కుల వృత్తులు అనేవి పెద్దఎత్తున చేపట్టబడ్డాయి. వారి వృత్తులకు వారు యజమానులుగా వ్యవహరించేవారు. దీనినే జాజ్ మని విధానంగా పరిగణిస్తారు.
- జాజ్మని' అనే పదం సంస్కృత పదమైన 'యజమాన' నుంచి వచ్చింది.
- సతీ సహగమనం గుప్తుల కాలంలో ఉండేదని చెప్పుటకు 510లో వేయించబడిన ఎరాన్ శాసనం ద్వారా తెలుస్తుంది.

భారత దేశ చరిత్రకు సంబంధించిన 7250 పూర్తి ఉచిత ప్రాక్టీస్ బిట్స్ మరియు స్టడీ మెటీరియల్ పొందుటకు ఇక్కడ క్లిక్ చేయండి

## గుప్తుల కాలం నాటి ఆర్థిక వ్యవస్థ:-

- ప్రధాన ఆదాయం భూమి శిస్తు - 1/3వ వంతు నుంచి 1/6వ వంతు శిస్తు వసూలు చేసేవారు.
- ఖనిజ సంపదలో సగభాగం రాజ్యానికి చెందుతుంది.

**గుప్తుల కాలంలో క్రింది రకాల భూములు ఉండేవి**

1 క్షేత్రం - అన్ని రకాల పంటలు పండేవి

2 ఖిల - 3 సం||లుగా పంట పండనిది.

3 వస్తి - నివాసయోగ్యమైన భూమి

4 అప్రహత - అటవీ భూములు

5 గోపథ సరాహీ - పచ్చిక బయళ్లు

**గుప్తుల కాలంలో వివిధ రకాల పన్నులు**

1. భాగ - భూమిపన్ను (1/6వ వంతు)
2. భోగ - గ్రామస్తులు పండ్లు, వంట చెరుకు రూపంలో చెల్లించే పన్ను
3. కర - న్యాయ బుద్ధి గల రాజులు చెల్లించే ప్రత్యేక పన్ను
4. ఉదయాంగ - పోలీస్ పన్ను
5. హిరణ్య - బంగారు నాణేల రూపంలో చెల్లించే భూమి శిస్తు
6. హాళీగర - నాగలి పన్ను
7. శుల్క - వర్తకుని పన్ను/రేవు పట్టణాలపై పన్ను

## గుప్తుల కాలం నాటి నాణేలు:-

1 దీనార్ (సువర్ణ-బంగారు నాణెం)

2 రూపిక (వెండి నాణెం)

3 కౌరీలు (గవ్వలు)

➢ నాణేల కొరత కారణంగా మారక ద్రవ్యంగా గవ్వలను ఉపయోగించారు. ఈ గవ్వలనే కౌరీలు అంటారు

➢ ఈ కాలంలో అప్పుపై వడ్డీ 25% ఉండేది. గుప్తులు వెండి నాణేలను రోజువారీ మారకంగా వాడేవారు.

➢ వీరికాలంలో శకులు, యవనులను 'మ్లేచ్ఛులు'గా పేర్కొనేవారు.

➢ అరగట్ట మరియు గటియంత్రం/ఉద్ఘటగట - అనగా ఉత్తర భారతదేశంలో నీటిపారుదల వసతి.

➢ తడగ - అనగా దక్షిణ భారతదేశంలో చెరువు ద్వారా నీటిపారుదల

➢ కుల్యవాప -భూమి కొలత (3 ఎకరాలు)

➢ ద్రైనవాప -భూమి కొలత (కుల్యవాపకు 1/8వ వంతు)

## గుప్తుల కాలం నాటి సాహిత్యం:-

- సంస్కృతం, రాజస్థానీ ఉన్నత కులాలవారి భాషగా ఉండేది.
- రాజశాసనాలు సంస్కృతంలో లిఖించబడ్డాయి.
- అలహాబాద్ స్తంభ శాసనాన్ని సంకలనం చేసిన హరిసేనుడు, ఒకటో కుమారగుప్తుని కాలంనాటి ఉన్ని నేత పనివారి 'దశపుర' శాసనాన్ని సంకలనం చేసిన వత్సభట్టి గుప్త యుగంలో పేరొందిన శాసన **రచయితలు.**

- **కాళిదాసు : -**

ఇతను గుప్తుల కాలంలో ప్రసిద్ధి చెందిన కవి - ఇతని బిరుదు- ఇండియన్ షేక్స్ పియర్

ఇతని రచనలు ప్రాకృతంలో ఉంటాయి.

ఇతని రచనల్లో ప్రకృతి ఆరాధన, ప్రేమ కన్పిస్తుంది.

ఇతను రచించిన కావ్యాలు

1 రఘువంశం : సూర్యవంశానికి చెందిన 300 మంది రాజులు- వారి కాలంలోని సంఘటనలు

2 కుమార సంభవం : శివ పార్వతుల ప్రణయ వృత్తాంతం

3. మేఘదూతం - యక్షుడు తన విరహవేదనను రామగిరి నుండి ప్రియురాలు ఉండే అలకా నగరానికి చేరవేయమని మేఘాన్ని కోరుతున్న సంఘటన

**విశాఖదత్తుడు:**

- 'ముద్రారాక్షసం'-మౌర్యచంద్రగుప్తుడు నందులను - పదవీచ్యుతులని గావించిన విధము వర్ణించబడింది.దేవీ చంద్రగుప్తం రామగుప్తుని కాలంలో జరిగిన - సంఘటనలు పునశ్చరణ చేసింది.

**శూద్రకుడు: -**

ఇతను రచించిన 'మృచ్ఛకటికం'లో చారుదత్తుడు, ఆస్థాన నాట్యగత్తె వసంత సేనల ప్రేమ వృత్తాంతం.

తొలి యుగాల్లో ఋషుల చేత రాయబడిన పురాణాలు, గుప్త యుగంలో సంస్కరించబడ్డాయి.

➢ మార్కండేయ పురాణం, బ్రహ్మాండ పురాణం,వాయు పురాణం, విష్ణు పురాణం, మత్స్య పురాణం వీరి కాలానికి చెందినవిగా భావిస్తున్నారు.

➢ మహాభారతం కూడా సంస్కరించబడి మొదట్లో 24,000 శ్లోకాలు ఉండగా క్రమేణా అవి 10,00,000 శ్లోకాల వరకు పెరిగాయి.

➢ విష్ణుశర్మ 'పంచతంత్రం' కూడా సేకరించబడిన కథలతో రాయబడిన గ్రంథం.

➢ అమరసింహుడు అమరకోశాని, చంద్రగోమియా చంద్ర, వ్యాకరణం రచించారు.

## గుప్తుళా కాలం నాటి కళలు

### దేవాలయాలు:-

➢ దేవాలయాల నిర్మాణం కొండ ప్రాంతాల నుండి మైదానా లకు మారాయి.

➢ దేవతలకు ఆలయాలు నిర్మించడం వీరితో ప్రారంభమయింది.

➢ వీరి కాలంలో నిర్మించిన దేవాలయాలు

1. నాన్నా కథురా - పార్వతీ దేవాలయం

2. భూమ/ర - శివాలయంలు (క్రీ.శ. 5వ శతాబ్దికి చెందినవి)

3. భిటార్గం - ఇటుకలతో నిర్మించిన దేవాలయం (క్రీ.శ. 6వ శతాబ్దానికి చెందింది.)

4. బుద్ధ గయ - ఇక్కడి మహాబోధి దేవాలయం భిటార్గం దేవాలయాన్ని పోలి ఉంది. దశావతార దేవాలయం

5. దియోగడ్ - బివర్గం మరియు దియోగడ్ దేవాలయాలు చతురస్రా కారంలో నిర్మించబడ్డాయి.

## గుప్తుళా కాలంలోని విగ్రహాలు

1 రాజషాహి - కృష్ణుడు, అతని అనుచరుల ప్రతిమలు

2 సారనాథ్ - పద్మాసీనుడై ధర్మచక్ర ప్రవర్తన చేస్తున్న బుద్ధ విగ్రహం

3 మధుర - గుండు కళి నిల్చుని ఉన్న బుద్ధ విగ్రహం

4. పావయా (గ్వాలియర్)- స్త్రీ వాద్యకారులతో పరి వేష్టించి ఉన్న నర్తకి ప్రతిమ

➢ గుప్తులు లోహకార కళలో ఉపయోగించిన లోహాలు - వెండి, బంగారం, రాగి, ఉక్కు, కంచు

- లోహకార కళకు ఉదాహరణలు

1. బుద్ధుని తామ్ర విగ్రహం -నలంద

2. బుద్ధుని తామ్ర విగ్రహం -సుల్తాన్ గంజ్

## మనోహర చిత్రకళ :

వీరి కాలంలో మనోహర చిత్రకళ ముఖ్యంగా 4 ప్రదేశాల్లో జరిగింది.

1. అజంతా

2. ఎల్లోరా

3. బాగ్

4. బాదామి

- వాస్తును బట్టి అజంతా శిల్పకళను 3 విధాలుగా విభజించవచ్చు

1. గరుడు, యక్ష, గంధర్వ, అప్సరసల చిత్రాలు

2. పద్మపాణి, అవలోకితేశ్వర, బోధిసత్వ విగ్రహాలు

3. జాతక కథల చిత్రాలు

## అజంతాలోని 16 వ గుహలోని చిత్రాలు

1 నందుని సన్యాస స్వీకారం

2 గౌతముని జన్మ, జాతక పరీక్ష

3 గౌతముని విద్యాభ్యాసం

4 గౌతముని పురవీధి విహారం

- అజంతా చిత్రాల్లో తలమానికమైన చిత్రం - మరణాసన్న రాకుమారి చిత్రం
- అజంతా చిత్రాలకు అనుకరణలు -బాగ్ చిత్రాలు

- విష్ణు ధర్మోత్తర పురాణం -గుప్తుల కాలం నాటి చిత్ర కళను గురించి వర్ణిస్తుంది.
- అలంగ్రంగయానసూత్ర - పెయింటింగ్ పై మొదటి పుస్తకం.
- కాళిదాసు మాళవికాగ్నిమిత్రం - గుప్తుల కాలం నాటి సంగీత పద్ధతిని వివరించడం జరిగింది.

## గుప్తుల కాల్మ్ నాటి విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలు

- ఆర్యభట్ట (క్రీ.శ. 6వ శతాబ్దం ) -

ప్రసిద్ధ ఖగోళ శాస్త్రజ్ఞుడైన ఆర్యభట్ట 'ఆర్యభట్టీయం' రచించాడు. సున్నా సిద్ధాంతాన్ని రూపొందించాడు. 'పై' అనగా 3.146 అని,

సూర్య సంవత్సర కాలం - 365-358 రోజులని వివరించాడు. సూర్యసిద్ధాంతాన్ని రచించాడు. సున్నా సిద్ధాంతాన్ని రూపొందించాడు. 'పై'అనగా 3.146 అని, సూర్య సంవత్సర కాలం 365-358 రోజులని వివరించాడు. సూర్య సిద్ధాంతాన్ని వివరించాడు. దశాంశ పద్ధతిని ఉపయోగించాడు. భూమి తన అక్షం మీద పరిభ్రమిస్తుందని ప్రకటించిన మొదటి భారతీయ ఖగోళ శాస్త్రవేత్త.

### వరాహ మిహిరుడు (క్రీ.శ. 6వ శతాబ్దం): -

ఇతని అతి ముఖ్య గ్రంథం 'బృహత్ సంహిత' ఇదొక విజ్ఞాన సర్వస్వం. అలాగే 'పంచ సిద్ధాంతిక' అను గ్రంథాన్ని రచించాడు. చంద్రమాసం గురించి పేర్కొన్నాడు.

### బ్రహ్మగుప్తుడు (క్రీ.శ. 7వ శతాబ్దం): -

ప్రకృతి నియమం ద్వారా వస్తువులన్నీ భూమి మీదకి పడతాయని పేర్కొనడం ద్వారా న్యూటన్ నియమాన్ని ముందుగానే గ్రహించాడు.

## ఢిల్లీ సుల్తానులు

- ఢిల్లీని 5 రాజ వంశాలు పాలించాయి

1) బానిస వంశము : 1206-90

కుత్బ్ : 1206-11

షంషీ : 1211-66

బాల్బానీ : 1266-90

2) ఖిల్జీ వంశము : 1290-1320

3) తుగ్లక్ వంశము : 1320-1415

4) సయ్యద్ వంశము : 1415-51

5) లోడీ వంశము : 1451-1526

## కుతుబుద్దీన్ ఐబక్ (1206-10)

- భారతదేశంలో మొదటి ముస్లిం స్వతంత్ర పాలకుడు.
- ఇతను ఇల్బారీ తెగకు చెందిన వాడు.
- ఇతని బిరుదులు - లాక్ బక్ష్ మరియు సిపాసలార్
- ఇతను ఢిల్లీలో కువ్వత్-ఉల్-ఇస్లామ్ అనే మసీదును నిర్మించాడు.

- ఇది ఇండో పర్షియన్ శైలిలో నిర్మించ బడి. ఇది మొట్టమొదటి మసీదు.
- ఇతను రెండవ మసీదును అజ్మీర్ లో నిర్మించాడు.
- దీని పేరు అద్దైదినికా ఝోంప్రా.
- తన సూఫీ గురువు అయిన 'కుతుబ్‌ఉద్దీన్ భక్తియార్ కాకీ' జ్ఞాపకార్థం 'కుతుబ్ మినార్' నిర్మాణమును చేపట్టాడు.
- ఇతని ఆస్థానంలోని హసన్ నిజామీ 'తాజుల్ మజర్' అనే పుస్తకాన్ని రచించాడు.
- 1210లో గుర్రపు ఆట చౌగన్ లేదా పోలో ఆడుతూ గుర్రం పైనుంచి కిందపడి ప్రమాదవశాత్తూ మరణించాడు.
- ఇతని మరణానంతరం ఇతని కుమారుడు 'ఆరమ్ షా ఢిల్లీ సుల్తాన్ అయ్యాడు.
- ఇల్టుట్ మిష్, ఆరమ్ షాను 'జుద్' యుద్ధంలో ఓడించి ఢిల్లీ సుల్తాన్ అయ్యాడు.

## ఇల్ టుట్ మిష్ (1211-36)

- ఇతను కుతుబుద్దీన్ ఐబక్ అల్లుడు
- ఇతని వంశాన్ని షంషీ వంశము అంటారు.
- ఇతనిని సార్-ఇ-జందర్ అని పిలిచేవారు.

- ఇతను మొట్టమొదటిసారిగా ఖలీఫా ముస్తాసిర్ భీల్లా వద్ద నుంచి 'సుల్తాన్' అనే బిరుదును పొందాడు.
- ఇతన్నే ఢిల్లీ సుల్తాన్ల నిజమైన స్థాపకుడని పేర్కొంటారు.
- ఇతను తురుష్కుల యొక్క అనేక సాంప్రదాయాలను భారతదేశంలో ప్రవేశపెట్టాడు.
- చిహల్ గనీ (40 మంది తురుష్కుల కులీనీలు) విధానమును, ఇక్షా విధానము(సైనిక అధికారులకు జీతాలకు బదులుగా భూమి ఇచ్చు విదానం) ప్రవేశపెట్టాడు.
- వెండి-టంకా నాణెములను, రాగి-జిటల్ నాణెములను ప్రవేశపెట్టాడు.
- అఖిల భారత మిలిటరీ మరియు పౌర సర్వీసును - ప్రవేశపెట్టాడు.
- తన కుమారుడు నజీరుద్దీన్ మొహమ్మద్ మరణించడంతో అతని జ్ఞాపకార్థం సుల్తాన్ షరీ' అనే సమాధిని (ఢిల్లీలో) నిర్మించాడు. అందువల్లనే ఇల్ టుట్ మిషను 'సమాధుల పితామహుడు' అంటారు.
- ఇతను గంధక్-ఇ-బౌలి అనే బావిని తవ్వించాడు.
- ఇల్ టుట్ మిష్ కుతుబ్ మినార్ నిర్మాణమును పూర్తి చేశాడు .

- ఇతని ఆస్థానంలోని మిన్హాజుల్ సిరాజ్, 'తబాకత్ నజరీ' అనే పుస్తకాన్ని రచించాడు.
- ఈ పుస్తకంలో ప్రధానంగా రజియా సుల్తానా గురించి పేర్కొనబడింది. ఈ పుస్తకం , నజీరుద్దీన్ మొహమ్మదు కు అంకితం చేయబడింది.
- ఇల్టుట్ మిష్ మరణానంతరం అతని కుమారుడు రుక్నుద్దీన్ ఢిల్లీ సుల్తాన్ అయ్యాడు. రుక్నుద్దీన్ను తొలగించి రజియా సుల్తానా(1236-40) ఢిల్లీ పాలకురాలు అయింది.
- అల్తునియా, తబరింద వద్ద రజియా సుల్తానాను ఓడించి అనంతరం వివాహం చేసుకున్నాడు.
- ఖైథాల్ వద్ద జరిగిన బందిపోటు దొంగల దాడి వల్ల (డిల్లి యొక్క ఏకైక మహిళా పాలకురాలు) రజియా సుల్తానా మరణించింది.
- ఈమె తర్వాత షంషీ వంశ పాలకులు

1) బహరంషా

2) అల్లావుద్దీన్ మసూద్

3) నజీరుద్దీన్ మహమ్మద్

- నజీరుద్దీన్ మొహమ్మద్ యొక్క ప్రధాన మంత్రి - బాల్బన్
- బాల్బన్ యొక్క వ్యతిరేకి -ఇమాదుద్దీన్ రెహాన్
- 1266లో బాల్బన్ తన అల్లుడు మరియు పాలకుడు అయిన నజీరుద్దీన్ మొహమ్మద్ కు విషం ఇచ్చి హతమార్చాడు.

## బాల్బన్ (1266-86)

- ఇతని వంశాన్ని బాల్బానీ వంశం అంటారు.
- ఇతని బిరుదులు - మధ్యయుగ భారతదేశ ఉక్కు మనిషి
  - జిల్లేహ్ అల్లా
- ఇతను ఢిల్లీలో ఎర్ర భవంతిని నిర్మించాడు.
- దివాన్-ఇ-అరీజ్ అనే మిలిటరీ శాఖను (సైనికశాఖ) ఏర్పాటు చేసి చిహనీలను, ఇతర తిరుగుబాటులను అణిచివేశాడు.
- ఇతను పర్షియాలో 'అఫ్రషియాబ్' వంశానికి చెందినవాడినని ప్రకటించుకున్నాడు.
- ఇతను ఎల్లప్పుడూ ఖరీదైన దుస్తులను ధరించేవాడు.
- సాధారణ ప్రజలతో నేరుగా మాట్లాడేవాడు కాదు.
- ఇరాన్ / పర్షియాకు చెందిన

సిజిదా - సాష్టాంగ నమస్కారం

పైబోస్ - సుల్తాన్ పాదములకు ముద్దు పెట్టుట

అను రెండు విధానాలను ప్రవేశపెట్టాడు.

- నౌరోజి ఉత్సవాలను ప్రవేశపెట్టాడు.
- హోలీ ఉత్సవాల్లో పాల్గొన్నాడు.
- తనను తాను దేవుని నీడగా బాల్బన్ చెప్పుకొనేవాడు.
- భారతదేశ చిలుకనని తనకు తానే సగర్వంగా చెప్పుకొన్న ప్రముఖ పర్షియా దేశ కవి అమీర్ ఖుస్రో ఇతని ఆస్థానాన్ని అలంకరించాడు.
- తన ఆస్థానంలోకి విదేశీ యాత్రికులు ఎవరైనా వస్తే వారు మోకాళ్లపైన మాత్రమే నడవాలి.
- ఆస్థాన నిర్వహణాధికారి 'అమీర్-ఇ-హాజిబ్'.
- తన ఆస్థానంలో ఎల్లప్పుడూ నిశ్శబ్దాన్ని పాటించాడు.
- వాయువ్య భారతదేశంలోని మంగోలు దండయాత్రను సమర్థవంతంగా తిప్పికొట్టాడు.
- తన కుమారుడు ప్రిన్స్ మొహమ్మద్ వాయువ్య భారతదేశంలోని తామర్ మంగోల్ దండయాత్రను 1285లో త్రిప్పికొట్టాడు. కానీ గాయాలకు గురైన ప్రిన్స్ మొహ్మద్ మరణించాడు.
- బాల్బన్, ప్రిన్స్ మొహమ్మదు కు 'ఖాన్-ఇ-షహీద్' అని బిరుదును ఇచ్చాడు.
- బాల్బన్ అనారోగ్యానికి గురై 1286లో మరణించాడు.

- బాల్బన్ మరణానంతరం అతని మనవడు కైకూబాద్ ఢిల్లీ సుల్తాన్ అయ్యాడు.
- కైకూబాద్ పక్షవాతంతో మంచం పట్టుటచే అతని నాలుగు సంవత్సరాల కుమారుడు కైమూర్ ఢిల్లీ సుల్తాన్ గా ప్రకటించబడ్డాడు.
- అప్పటి కులీనీలలో గొప్పవాడైన జలాలుద్దీన్ ఖిల్జీ కైకూబాద్ మరియు కైమూలను హతమార్చి 1290లో, ఢిల్లీపై ఖిల్జీ వంశాన్ని స్థాపించాడు. దీనినే ఖిల్జీ విప్లవం అంటారు.

## ఖిల్జి వంశము జలాలుద్దీన్ ఖిల్జీ(1290-96)

- ఇతను ఖిల్జీ విప్లవం ద్వారా ఢిల్లీ పై ఖిల్జీ వంశాన్ని స్థాపించాడు.
- ఇతను దీపాల్ పూర్ వద్ద మంగోల్ దండయాత్రికుడు హలకు/అబ్దుల్లాను ఓడించాడు
- 'థగ్గులు' అనే బందిపోటు దొంగలను ఢిల్లీ నుంచి బెంగాల్ కు తరిమివేశాడు.
- ఇస్లాం మతంలోకి చేరిన మంగోలులను ఢిల్లీ లో స్థిరపడుటకు అనుమతినిచ్చాడు. వీరినే నియో ముసల్మానులు అంటారు.
- వీరు స్థిరపడిన ప్రాంతాన్ని మొగలిపుర అంటారు.

- ఇతని కాలంలో 'సిద్దిమౌలా' అనే గురువు ఏనుగుచే తొక్కించబడి చంపబడ్డాడు. ఇతని మరణ ఆదేశాలను జారీ చేసినవాడు ప్రిన్స్ అర్కాలీఖాన్.

## అల్లాఉద్దీన్ ఖిల్జీ (1296-1316)

- ఇతని అసలు పేరు - అలీ గుర్షన్స్
- ఇతని బిరుదులు - జహాన్ సచ్
  - సికిందర్-ఇ-సామి (రెండవ అలెగ్జాండర్)
  - ఖలీఫా సామ్రాజ్యానికి కుడి భుజం

### ఇతని నిర్మాణములు

1) సిరి పట్టణము: ఢిల్లీ వద్ద ఉంది. దీనిలో అతి ముఖ్య మైన కట్టడము హజార్ సితూన్ (వేయి స్తంభాలు)

2) జమాత్ ఖానా మసీదు: ఇది పూర్తిగా పర్షియన్ శైలిలో నిర్మించబడిన మొట్టమొదటి మసీదు.

3) హౌజ్ ఖాస్

4) అలై దర్వాజా : ఇది కుతుబ్ మినార్ యొక్క ప్రవేశ ద్వారము.

- జలాలుద్దీన్ ఖిల్జీ కాలంలో అల్లావుద్దీన్ దేవగిరిపై దాడిచేసి అత్యధిక సొత్తును దోచుకున్నాడు
- ఇతను జలాలుద్దీన్ ఖిల్జీ యొక్క మేనల్లుడు.
- ఇతను మొత్తం ఢిల్లీ సుల్తానులలో అతి గొప్పవాడు.
- ఇతని ఆర్థిక సంస్కరణలలో అతి ముఖ్యమైనది - మార్కెట్ సంస్కరణలు
- మార్కెట్ ను షహ్నా య్-ఇ-మండీ అంటారు.

**షహ్నాయ్-ఇ-మండిలో** 3 రకాల వస్తువులను అమ్మే మార్కెట్లు ఉండేవి.

1) ప్రతి రోజూ సాధారణ ప్రజలకు అవసరమయ్యే వస్తువులు అమ్మే మార్కెట్

2) గుర్రాలను అమ్మే మార్కెట్

3) విలాసవంతమైన వస్తువులను అమ్మే మార్కెట్

**షహ్నాయ్-ఇ-మండిలో ముగ్గురు అధికారులు ఉండే వారు**

1) షహ్నాయ్-ఇ-మండి

2) దివాన్-ఇ-రియాసత్

3) బరీద్ (గుఢాచారులు)

- చరాయి(పశుపోషణపై పన్ను), ఘర్హీ(నివాసములపై పన్ను) అనే పన్నులను విధించారు.
- దివాన్-ఇ-ముస్తక్ రాజ్ అనే బాకీలు వసూలు చేసే శాఖను ఏర్పాటు చేశాడు.
- సైనిక సంస్కరణలను ప్రవేశపెట్టాడు. అవి

దాగ్ - గుర్రములపై రాజముద్ర వేయుట,

చెహ్రా/హులియా - సైనికుల వివరములను తెలియజేసే పట్టిక

విధానాలను ప్రవేశపెట్టాడు.

- ఇతను తపాలా సంస్కరణలు కూడా ప్రవేశపెట్టాడు. తపాలా శాఖలో పనిచేసే ప్రతీ అశ్వకుడు ప్రతీ రోజూ కనీసం 100 కోస్ ల దూరం ప్రయనించాలని పేర్కొన్నాడు.
- 1 కోస్ అనగా రెండున్నర కిలోమీటర్లు.
- సైనికులకు, చహల్ గనీలకు ఇచ్చిన భూములను రద్దు చేశాడు.
- మద్యాన్ని బాహాటంగా అమ్మడాన్ని, సేవించడాన్ని నిషేధించాడు.

# అల్లావుద్దీన్ ఖిల్జీ దండయాత్రలు

**1299** - గుజరాత్ -కర్ణదేవ-2

**1301** - రణతంబోర్ (రాజస్థాన్)-హమీర్ దేవ

**1303** - చిత్తోర్ (రాజస్థాన్)-రాజారతన్ సింగ్

**1305** - మాళ్వా (మధ్యప్రదేశ్)-హరనాథ

**1308** - మార్వార్ (రాజస్థాన్)-సీతల్ దేవ

**1311** - జాలోర్ (రాజస్థాన్)-కన్న దేవ

- గుజరాత్ ను ఆక్రమించినపుడు అల్లావుద్దీన్ ఖిల్జీ సైన్యానికి మాలిక్ కపూర్ పట్టుబడ్డాడు.
- మాలిక్ కపూర్ ను 1000 దినార్లకు కొనుగోలు చేసిన కారణంగా ఇతనికి హజరీ దినారీ అనే పేరు వచ్చింది.
- మాలిక కపూర్ బిరుదు - మాలీక్ నాయక్
- అల్లావుద్దీన్ ఖిల్జీ దండయాత్ర కాలంలోనే కమలాదేవి పట్టుబడి ఢిల్లీకి పంపబడింది. ఢిల్లీలో అల్లావుద్దీన్ ఈమెను వివాహం చేసుకొని పట్టమహిషి హోదాను ఇచ్చాడు.

- రణతంబోలో 1301లో మొట్టమొదటిసారిగా రాజపుత్ర మహిళలు జౌహార్ (సామూహిక ఆత్మహత్యలు)ను పాటించారు.
- చిత్తోర్ లో రాజా రతన్ సింగ్ భార్య పద్మిని.
- మాలిక్ మహమ్మద్ జైసీ యొక్క 'పద్మావతి' గ్రంథం ప్రకారం అల్లావుద్దీన్ రాణి పద్మినిని పొందుట కొరకు చిత్తోర్ పై దాడి చేశాడు.
- క్రీ.శ. 1312 చివరినాటికి అల్లావుద్దీన్ సామ్రాజ్యం మొత్తం ఉత్తర ప్రాంతానికే కాకుండా దక్షిణ ప్రాంతానికి విస్తరించి భారతదేశం మొత్తం ఏకం చేసి పాలించిన ఢిల్లీ సుల్తాన్.
- రైతులతో ప్రత్యక్ష సంబంధాలు ఏర్పరుచుకోవాలనుకొన్న ఢిల్లీ సుల్తాన్లలో తొలివాడు.
- పెద్దస్థాయిలో సిద్ధ సైన్యాన్ని ఏర్పరుచుకొని, తన ప్రత్యక్షాధికారంలోకి తెచ్చుకున్న మొదటి ఢిల్లీ సుల్తాన్.
- అల్లావుద్దీన్ ఖిల్జీ 'బ్లడ్ అండ్ ఐరన్ విధానం' పాటించాడు. - అల్లావుద్దీన్ ఖిల్జీ తర్వాత ఖిల్జీ పాలకులు సుములు -
- 1) షిహబుద్దీన్

2) ముబారక్ షా

- ఖుస్రోఖాన్ ఢిల్లీ సుల్తాన్ అవుటకు ఇస్లాం మతం స్వీకరించాడు.
- ముబారక్ షా తనకు తాను ఖలీఫాగా ప్రకటించుకున్నాడు.
- ముబారక్ షా బిరుదు - అల్ వాసిక్ బిల్లా

## తుగ్లక్ వంశము

## గియాజుద్దీన్ తుగ్లక్ (1320-25)

- ఇతను తుగ్లక్ వంశ స్థాపకుడు.
- ఇతను తుగ్లకాబాద్ కోటను ఢిల్లీలో నిర్మించాడు.
- ఈ కోటలో ఏటవాలు గోడ విధానమును ప్రవేశపెట్టాడు.
- ఇతని ఆస్థానంలో అమీర్ ఖుస్రో ఉండేవాడు.
- అమీర్ ఖుస్రో అసలు పేరు - హసన్
- ఇతను గొప్ప కవి, చరిత్రకారుడు, సంగీతకారుడు. ఇతను భారతదేశంలో తబలా మరియు సితారాలను ప్రవేశ పెట్టాడు.

ఇతను ఖవాలీ ని కూడా ప్రవేశపెట్టాడు. ఇతను అనేక రాగాలను రచించాడు. ఉదా|| గోరా, ఐమన్, సనమ్, సారంగి

- ఇతను రచించిన పుస్తకాలు
- 1) ఖజరా-ఉస్-సదైన్ (కైకూబాద్ కోరిక మేరకు)
- 2) తారిఖ్-ఇ-అలై (అల్లావుద్దీన్ ఖిల్జీ గురించి)
- 3) ఆషికీ (ఫిజిఖాన్, దేవ రాణి ప్రేమ వృత్తాంతం)

- 4) తుగ్లక్ నామా (గియాజుద్దీన్ తుగ్లక్ గురించి) 5) నూసిఫర్ (భారతదేశ గొప్పతనం గురించి)

- ఇతని బిరుదు - భారతదేశ రామచిలుక (ప్యారట్ ఆఫ్ ఇండియా)
- 1325లో ఢిల్లీ దగ్గర ఆపాన్ పూర్ వద్ద ఒక చెక్క నిర్మాణం కూలిపోయి గియాజుద్దీన్ తుగ్లక్ మరణించాడు.

## మహమ్మద్ బిన్ తుగ్లక్ (1325-1351)

- ఇతని అసలు పేరు - జూనాఖాన్

- ఇతని బిరుదు - ప్రిన్స్ ఆఫ్ మనియార్స్
- ఇతను తుగ్లకాబాద్ కోట నిర్మాణమును పూర్తి చేశాడు.
- దేవగిరి లేదా దౌలతాబాద్ కోటను నిర్మించాడు.
- ఇతను 5 ప్రధాన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. కానీ అన్నింటిలో విఫలుడైనాడు.

1) రాజధానిని ఢిల్లీ నుంచి దౌలతాబాదు మార్చుట(1327)

2) టోకెన్ కరెన్సీ - బంగారు నాణెములకు బదులు రాగి నాణెములు చెలామణిలోకి తెచ్చుట(1330)

3) గంగా యమునా అంతర్వేది లేదా డోబ్లో 50 శాతం శిస్తు వసూలు చేయుట.

4) ఖొరాసన్ దండయాత్రకు ప్రయత్నం చేయుట లేదా కాశ్మీర్ పై దండయాత్ర చేసి చైనా రాజును ఓడించుట.

5) ఖలీఫాకు వ్యతిరేకంగా తన వైఖరి

- ఉత్తర భారతదేశంలో ప్లేగు వ్యాధి సోకినపుడు మహ్మద్ బిన్ తుగ్లక్ రెండున్నర సంవత్సరాలు కనౌజ్ దగ్గర స్వర్గద్వారి అనే ప్రాంతంలో విశ్రాంతి పొందాడు.

- దివాన్-ఇ-కోహి అనే వ్యవసాయ శాఖను ఏర్పాటు చేసి రైతులకు సోదార్ అను ఋణాలను ఇచ్చాడు.
- ఇతని కాలంలో 1333లో మొరాకో యాత్రికుడు ఇబన్ బటూటా భారతదేశాన్ని సందర్శించాడు.
- మహ్మద్ బిన్ తుగ్లక్ , ఇబన్ బటూటాను తన ఢిల్లీ ఖాజీ (న్యాయమూర్తి)గా నియమించాడు.
- తర్వాత ఇబన్ బటూటా ను తన రాయబారిగా మహ్మద్ బిన్ తుగ్లక్ చైనాకు పంపాడు.
- ఇబన్ బటూటా - సఫరానామా మరియు రెహ్లాద్ అనే పుస్తకాలను రచించాడు.
- ఇతను ప్రపంచంలోని అన్ని ముస్లిం రాజ్యాలను సందర్శిం చిన ఏకైక యాత్రికుడు.
- మహ్మద్ బిన్ తుగ్లక్ కాలంలోనే విజయనగర(1336), బహమనీ(1347) రాజ్యాలు స్థాపించబడ్డాయి.

## ఫిరోజ్ షా తుగ్లక్ (1351-1388)

- ఇతను మొట్టమొదటిసారిగా జిజియా పన్నును బ్రాహ్మణులపై విధించాడు.

- భారతదేశంలో మొట్టమొదటి సారిగా జిజియాను ప్రవేశపెట్టిన వాడు - మహ్మద్ బిన్ ఖాసీం
- ఇతని ఆస్థానంలోని జియా ఉద్దీన్ బరౌనీ , 'ఫత్వా-ఇజహాంగీర్' అనే పుస్తకాన్ని రచించాడు. ఢిల్లీ సుల్తాన్ల పరిపాలన గురించి తెలుసుకొనుటకు ఈ పుస్తకం ముఖ్యమైన ఆధారం
- బరౌనీ తారిఖ్-ఇ-ఫిరోజ్ షాహీ (తాజక్-ఇ-ఫిరోజ్ షాహీ) అనే పుస్తకాన్ని కూడా రచించాడు.
- ఫిరోజ్ షా ఆస్థానంలోని చరిత్రకారుడు అయిన షంషీ సిరాజ్ అఫిఫ్ కూడా తారిఖ్-ఇ-ఫిరోజ్ షాహీ అనే పుస్తకాన్ని రచించాడు.
- ఫిరోజ్ షా తుగ్లక్ క్రింది శాఖలను ఏర్పాటు చేశాడు.

1) దివాన్-ఇ-బందగామ్ : బానిసల శాఖ

2) దివాన్-ఇ-ఖైరాత్ : దానధర్మాలు (ప్రధానంగా పేద మహిళల వివాహం కొరకు)

3) దివాన్-ఇ-ఇస్తియాఖ్ : పించనుల శాఖ

4) మజ్లిష్-ఇ-కలావత్ : మంత్రుల శాఖ

5) దర్-ఉల్-షఫా : ఉచిత వైద్యశాల

- ఇతను 80 వేల మంది బానిసలను తన సేవకు నియమించుకున్నాడు.
- ఇతను ఢిల్లీలో 1200 ఉద్యానవనాలను ఏర్పాటు చేశాడు.

అందువల్లనే ఇతనిని ఉద్యానవనాల రారాజు అంటారు.

- ఫిరోజ్ తుగ్లక్ పాలనాకాలంలో భారతీయ సంప్రదాయ . గ్రంథమైన 'రాగ దర్పణాన్ని' పర్షియా భాషలోకి అనువదించడమైనది.
- రైతుల కొరకు, వ్యవసాయాభివృద్ధి కొరకు అనేక కాలువలు త్రవ్వించాడు. ఉదా||హిస్సార్ నుండి యమున
- ఇతను అనేక పట్టణాలు నిర్మించాడు. ఉదా|| జౌన్పూర్, హిస్సార్, ఫిరోజ్ షా కోట్ల, ఫిరోజాబాద్, ఫతేబాద్
- ఇతను కొన్ని బంగారు నాణాలను ప్రవేశపెట్టాడు. ఉదా|| అథై, భిక్, షష్ గని, హస్తి గని
- ఇలాంగ్ ఢిల్లీలోని సొత్తును దోచుకుని తిరిగి పయనిస్తూ ఖిజిర్ ఖాన్ ను తన డిప్యూటీగా నియమించాడు.
- 1414లో నజీరుద్దీన్ మరణానంతరం దౌలత్ ఖాన్ లోడీ ఢిల్లీ పాలకుడయ్యాడు. ఖిజిర్ ఖాన్, దౌలత్ ఖాన్ లోడీని ఓడించి ఢిల్లీ పై సయ్యద్ వంశాన్ని స్థాపించాడు.

# సయ్యద్ వంశము (1415-1451)

- ఖిజిర్ ఖాన్(ఇబ్నెమాలిక్ సులేమాన్) తాను మహ్మద్ ప్రవక్త సంతతికి చెందినవాడినని ప్రకటించుకున్నాడు.
- ఇతని బిరుదులు - రాయత్-ఇ-అలా మరియు మన్సద్-ఇ-ఆలీ.
- ఇతని తర్వాత సయ్యద్ వంశ పాలకులు

1) ముబారక్ షా(1421-34)

2) మొహ్మద్ షా (1434-45)

3) అల్లావుద్దీన్ ఆలమ్ షా (145-51)

- ముబారక్ షా కాలంలో యహ్యా-బిన్-అహ్మద్ సర్హిందీ 'తారీఖ్-ఇ- ముబారక్ షాహీ' అనే పుస్తకాన్ని రచించాడు.
- అల్లాఉద్దీన్ ఆలంషా, రాజ్యాన్ని బహులుల్ లోడీకు అప్పగించి బదౌన్ కు వెళ్ళిపోయాడు. ఇతను 1478లో మరణించాడు.

## లోడి వంశము (1451-1526)

## బహలూల్ లోడీ (1451-89):-

- లోడీ వంశస్థాపకుడు - బహలుల్ లోడీ
- బహలూల్ లోడీ జౌన్ పూర్ ను ఆక్రమించాడు. (1483-84) (జౌన్ పూర్ సిరాజ్ ఆఫ్ ది ఈస్ట్/తూర్పు యొక్క కిరీటం అంటారు. దీనిని షర్కీ వంశము పాలించింది).
- ఇతని కాలంలో అహ్మద్ యాద్ గార్ 'తారిఖ్-ఇ-సుల్తానా ఆఫ్ఘానా' అనే పుస్తకాన్ని రచించాడు. ఇతని తర్వాత పాలకుడు సికిందర్ లోడీ

## సికిందర్ లోడీ (1489-1517)

- ఇతను లోడీ వంశంలో అతి గొప్పవాడు.
- ఇతని అసలు పేరు - నిజాంఖాన్ లేదా నిజాంషా.

- ఇతను 1504లో ఆగ్రా పట్టణాన్ని నిర్మించాడు.
- ఆగ్రాలో ఇటుకల కోటను నిర్మించాడు.
- 1506లో రాజధానిని ఆగ్రాకు మార్చాడు.
- ఢిల్లీలో లోడీ గారెన్స్ ను ఏర్పాటు చేశాడు.
- ఇతను ఒక గొప్పకవి. పర్షియా భాషలో అనేక కవిత్వములను రచించాడు.
- ఇతని కలం పేరు - నాంది పూమే యొక్క గుల్ రుఖ్
- ఇతని కాలంలో ఒక సంస్కృత వైద్యశాస్త్ర గ్రంథం పర్షియా లోకి అనువాదించబడింది.
- అబుల్ ఫజల్ ప్రకారం ఇతనికాలంలోనే కబీర్ ఉండేవాడు
- ఇతను భూమి కొలతలో గజ్-ఇ-సికందరీ అనే విధాన

మును ప్రవేశపెట్టాడు.

- ఫిరోజ్ షా తుగ్లక్ వలెనే ఇతను కూడా. 'ఉలేమాల ప్రభావంతో విగ్రహాలను నాశనం చేసి, వారిపై 'జిజియా', తీర్థయాత్ర పన్నును విధించాడు.
- ఇతని తర్వాత పాలకుడు - ఇబ్రహీంఖాన్ లోడీ
- లోడీల కాలంలో ఇక్తా పదం బదులు పరగణ, సర్కార్ అనే పదాలు వ్యాప్తిలోకి వచ్చాయి.

## ఇబ్రహీంఖాన్ లోడీ

- 1526లో బాబర్ మొదటి పానిపట్టు యుద్ధంలో ఇబ్రహీం ఖాన్ లోడీని ఓడించి ఢిల్లీ పై మొగలు సామ్రాజ్యాన్ని స్థాపించాడు.
- క్రింది ఢిల్లీ సుల్తానుల తల్లులు హిందువులు.

1) ఖుస్రోఖాన్ (ఖిల్జీల చివరి పాలకుడు)

2) గియాజుద్దీన్ తుగ్లక్ (తుగ్లక్ వంశ స్థాపకుడు)

3) ఫిరోజ్ షా తుగ్లక్

4) సికందర్ లోడీ

## ఢిల్లీ సుల్తానుల కాలంలో కవులు, చరిత్రకారులు

**ఆల్బెరూనీ : -**

1) తారిక్-ఇ-హింద్ (దీనిని ఆంగ్లంలో అనువదించినవాడు సచావో)

2) ఖానూన్-ఇ-మసూదీ

3) జవహర్-ఇ-జవహర్

**ఉబ్బి :** తారిక్-ఇ-యమినీ (మొహ్మద్ గజినీ చరిత్ర)

**ఫిర్ దౌసి :** షానామా (గజినీ ప్రాంతం గురించి వివరిస్తుంది).

**హసన్ నిజామి :** తాజుల్ మజర్ (ఐబక్ కాలంలో ఉండేవాడు).

**మిన్హాజ్-ఉల్-సిరాజ్ :** తబాకత్ నజరీ (రజియా సుల్తానా గురించి, ఈ పుస్తకం నజీరుద్దీన్ మొహ్మద్ కు అంకితం చేయబడింది). ఇతను ఇల్ టుట్ మిష్ కాలంలో ఉండేవాడు.

**ఇబన్ బటుటా : -**

- ✓ ఇతను మొరాకో దేశానికి చెందినవాడు.
- ✓ ఇతను 1333లో మహ్మద్ బిన్ తుగ్లక్ ఆస్థానాన్ని సందర్శించాడు.
- ✓ మహ్మద్ బిన్ తుగ్లక్ ఇతన్ని ఢిల్లీ యొక్క కాజీ (న్యాయమూర్తి)గా నియమించాడు.
- ✓ 1342లో బటూటాను తన రాయబారిగా చైనాకు పంపాడు. బటూటా సఫర్ నామా, రిహ్లాద్ అనే పుస్తకాలు రచించాడు.

## అమీర్ ఖుస్రో:-

- ✓ ఇతని అసలు పేరు - హసన్
- ✓ ఇతని బిరుదు - భారతదేశ రామచిలుక
- ✓ ఇతన్ని నాయక్ అని కూడా అంటారు .
- ✓ ఇతను ఏడుగురు ఢిల్లీ సుల్తానుల ఆస్థానంలో ఉన్నారు. (బాల్బన్ నుండి గియాజుద్దీన్ వరకు)

1) ఆషిక (కిజిర్ ఖాన్-దేవల్ రాణి ప్రేమాయణం)

2) నూషిఫర్ (ముబారక్ ఖిల్జీ గురించి, భారతదేశం గొప్పతనం గురించి ఇందులో పేర్కొన్నాడు)

3) తుగ్లక్ నామా (ఘియాజుద్దీన్ తుగ్లక్ గురించి)

4) లైలా-మజ్నా

5) ఖజాయిన్-ఉల్-ఫుతుహ్

6) ఖజాయిన్-ఉల్-ఫుతుహ్

7) నూహ్ సిఫిక్

8) మిఫ్తా -ఉల్-ఫుతుహ్

9) ఐనా-ఇ-సికిందర్

10) షిరీన్ ఖుస్రూ

✓ ఇతను ఇండియాలో సితార్, తబలాను ప్రవేశపెట్టాడు.

✓ ఇతను అనేక రాగాలను రచించాడు. ఉదా|| గోరా, ఐమన్, సారంగి ఇండియాలో కవ్వాలీని ప్రవేశపెట్టాడు.

**షమ్స్-ఇ-సిరాజ్-ఆఫీఫ్** (ఫిరోజ్ తుగ్లక్ చరిత్రకారుడు):

1. తారీఖ్-ఇ-ఫిరోజ్ షాహీ

**ఇసామీ:** ఫుతుహ్ - ఉస్- సలాతిన్ (బహమనీ ఆస్థానంలో) (ఇండియన్ షానామా అని అంటారు).

**అబుబకర్:** చాచ్ నామ

**జియానక్షబి:** తూతినామ, రతిరహస్య, సుఖసప్తాసి. ఇతను - కోక్ శాస్త్రాన్ని పర్షియాలోకి అనువదించాడు.

## ఢిల్లీ సుల్తానుల కాలంలో అభివృద్ధి చెందిన కళలు

1) గుమ్మటం కమాను

2) దూళం

3) ప్రవేశ ద్వారంపై ఉన్న రాయి

4) ద్వంద్వ గుమ్మటం (లోడీ వంశ కాలంలో)

## ఢిల్లీ సుల్తానుల పాలన విధానం

- సుల్తాన్ కు సహాయపడే మంత్రుల్లో ముఖ్యుడు 'వజీర్ లేదా వకీల్'.
- ఇతను ప్రధానమంత్రి. మరియు ఆర్థిక మంత్రిగా కూడా వ్యవహరిస్తాడు.

వలీ లేదా ముక్తి - రాష్ట్ర ప్రభుత్వాధిపతి

ఖాజీ - న్యాయాధిపతి

పరగణ/ కస్బా - అనేక గ్రామల కలయిక

- రాజ్యాన్ని 'తరు ' లేక 'రాష్ట్రాలు'గా విభజించారు. ప్రతి - రాష్ట్రానికి రాజప్రతినిధి(తర దార్) ఉండేవాడు.

## విజయనగర సామ్రాజ్యం

- విజయనగర సామ్రాజ్యాన్ని స్థాపించినవారు - ఒకటవ హరిహరరాయలు, ఒకటవ బుక్కరాయలు

- మహ్మద్ బిన్ తుగ్లక్ దక్షిణ భారతదేశంపై దాడి చేసినప్పుడు కంపిలి ప్రాంతంను ఆక్రమించి, అక్కడి పాలకులైన హరిహరరాయ, బుక్కరాయలను బంధించి ఢిల్లీకి పంపాడు.
- వీరిద్దరూ ఢిల్లీలో ఇస్లాం మతంలోకి మార్చబడి, తిరిగి కంపిలి ప్రాంతంనకు ఢిల్లీ సుల్తానుల వైస్రాయిలుగా పంపబడ్డారు.
- హరిహరరాయ, బుక్కరాయలు స్వతంత్ర పాలన చేయుటకు నిర్ణయించి, శృంగేరి మఠాధిపతి అయిన విద్యారణ్యస్వామి సహాయాన్ని ఆర్జించారు.
- 1336, ఏప్రిల్ 18న విద్యారణ్యస్వామి, హంపిలోని విరూపాక్ష దేవుని సన్నిధిలో వీరిద్దరినీ ఇస్లాం మతం నుంచి మరలా హిందూమతంలోకి మార్చి, విజయనగర సామ్రాజ్యాన్ని స్థాపించడంలో సహకరించాడు.
- వీరిద్దరూ కంపిలిలో అనెగొంది అనే ప్రాంతాన్ని రాజధానిగా చేసుకొని పాలించారు.

- అనెగొంది సురక్షితంగా లేకపోవడంతో తుంగభద్ర నదికి దక్షిణాన గల విజయనగరం అనే పట్టణాన్ని నిర్మించి, దాన్ని తమ రాజధానిగా మార్చారు.
- విజయనగరాన్ని 4 వంశాలు పాలించాయి.

1. సంగమ వంశం (1336-1485)

**2. సాళువ వంశం (1485 - 1505)**

**3. తుళువ వంశం (1505-1570)**

**4. ఆరవీడు వంశం (1570-1646)**

## సంగమ వంశం (1336-1485)

- మంగళ నిలయ అనే ప్రాంతానికి చెందిన (కర్ణాటక) సంగముడికి ఐదుగురు కుమారులు. వారు

1. హరిహరరాయలు
2. బుక్కరాయలు
3. కంపన
4. మారప్ప
5. ముద్దప్ప

- హరిహర రాయులు, బుక్కరాయలు మొదట్లో కాకతీయుల సామంతులు తర్వాత కాలంలో హోయసాలుల రాజ్యంలో అధికారులుగా వుండేవారు తమ తండ్రి సంగముడు పేరు మీదుగా వీరి వంశానికి సంగమ వంశం అని పేరు వచ్చింది.

# మొదటి హరిహరరాయలు (1336-1356)

- ఇతని కాలంలో 1347లో హసన్ గంగూ బహ్మనీ రాజ్యాన్ని గుల్బార్గా వద్ద స్థాపించాడు.
- ఇతని కాలం నుండే విజయనగర, బహ్మనీ రాజ్యాల మధ్య రాయచూర్, అంతర్వేది/డోబ్ (కృష్ణా- తుంగభద్రా నదుల మధ్య గల ప్రాంతం) కొరకు పోరాటాలు ప్రారంభ మయ్యాయి.
- మొదటి హరిహరరాయల సంగమ వంశమును గురించి భాగపల్లి శాసనంలో పేర్కొనబడింది.
- మొదటి హరిహరరాయలను 'చతుస్స సముద్రాధిపతి' అని బీజాపూర్ శాసనంలో పేర్కొనబడింది.
- మొదటి హరిహరరాయల కాలంలోనే మొరాకో యాత్రికుడు ఇబన్ బటూటా విజయనగరంను సందర్శించాడు.

- ఆకుమళ్ళ తామ్ర శాసనం, అటకల గుండు శాసనాల ప్రకారం మొదటి హరిహర రాయలకు 'పూర్వ పశ్చిమ - సముద్రాధిపతి' అనే బిరుదు కలదు.
- మొదటి హరిహర రాయల యొక్క మంత్రి అనంతరసు.

# మొదటి బుక్కరాయలు(1356-77)

- ఇతని కుమారుడు కుమార కంపన(కంపరాయలు) మధురై ను ఆక్రమించాడు.
- అప్పటి మధురై పాలకుడు ఫృద్దీన్ ముబారక్ షా. మధురై ఆక్రమణలో కుమార కంపనకు 'సాళవ మంగు', ' గోపనార్యుడు' అనే సేనాపతులు సహకరించారు.
- ఆక్రమణలో కుమార కంపనకు సహకరించిన సాళవ మంగు 'ప్రతిపక్ష సాళువ' అనే బిరుదును పొందాడు.
- కుమార కంపన భార్య గంగాదేవి తన భర్త విజయాలను మధుర విజయం అనే పుస్తకంలో పేర్కొంది.
- గంగాదేవి గురువు విద్యానాథుడు /అగస్త్యుడు.
- మొదటి బుక్కరాయల కాలంలో రాయచూర్, డోబ్ కొరకు రెండుసార్లు బహ్మనీ రాజ్యంతో యుద్ధాలు జరిగాయి.
- ఈ రెండు యుద్ధాల్లో కూడా లక్షల మంది పౌరులు హత మార్చబడ్డారు.
- దీనితో మొదటి బుక్కరాయలు బహమనీలతో ఒక సంధి కుదుర్చుకొని రాయచూర్/ డోబ్ ను రెండు రాజ్యాలు సమానంగా పంచుకునేటట్లు చేసాడు.

- భవిష్యత్ లో జరిగే యుద్ధాల్లోనూ పౌరులపై దాడి చేయకూడదని నిర్ణయించారు.
- మొదటి బుక్కరాయలు మింగ్ వంశానికి చెందిన చైనా చక్రవర్తి వద్దకు తన రాయబార బృందాన్ని 1374లో పంపాడు.
- మొదటి బుక్కరాయల కాలంలో విజయనగర సామ్రా జ్యంలో జైనుల కొరకు పాసుపారి బజార్ ఉండేది. ఇతను అల్ప సంఖ్యాకులైన జైనులకు రక్షణ కల్పించాడు.
- శ్రీరంగ పట్టణంలో జైనులకు, వైష్ణవులకు మధ్య జరిగిన వివాదాలను పరిష్కరించాడు.
- మొదటి బుక్కరాయలు పరిపాలనను గురించి వివరిస్తున్న శాసనం చెన్నరాయపట్టణ శాసనం.
- మొదటి బుక్కరాయలు ప్రధానమంత్రి అనంతరాయలు, పెనుగొండ దుర్గమును నిర్మించాడు.
- మొదటి బుక్కరాయలకు 'ఆధునిక మనువు', 'వేదమార్గ ప్రతిష్టాపక', 'వైదికమార్గ ప్రవక్త' అనే బిరుదులు కలవు.
- ఇతని ఆస్థానంలో తెలుగు కవి నాచన సోముడు ఉండేవాడు.
- నాచన సోముడుకి పెంచికలదిన్నె అనే అగ్రహారం ఇవ్వబడింది.
- నాచన సోముడు ఉత్తర హరివంశంను రచించాడు.
- ఇతని బిరుదులు - నవీన గుణ సన్నాధుడు, సంవిధాన చక్రవర్తి.

- మొదటి బుక్కరాయలు విజయనగర పట్టణ నిర్మాణాన్ని పూర్తి చేసాడు.

## రెండవ హరిహరరాయ(1377-1404)

- ఇతని బిరుదులు రాజవ్యాస్, విద్యావిలాస, పరమేశ్వర, రాజవాల్మీకి.
- ఇతని మహామంత్రి సాయనాచార్యుడు (విద్యారణ్యస్వామి సోదరుడు)
- ఇతని మంత్రి మాధవుడు గోవాను ఆక్రమించి, భువనైక వీరుడు అనే బిరుదును పొందాడు.
- సాయన మరియు మాధవుడు నాయకత్వంలో వేదాలకు వ్యాఖ్యానాలు రచించబడ్డాయి.
- ఇతని ఇంకొక మంత్రి ఇరుగుప్ప దండనాధుడు, గనిగిట్టి అనే జైన దేవాలయాన్ని నిర్మించాడు.
- ఇరుగుప్ప దండనాధుడు నవరత్నమాల అనే పుస్తకాన్ని రచించాడు.
- రెండవ హరిహరరాయలు యొక్క గురువు దేవనాచారి.

- రెండవ హరిహరరాయలు కాటయవేమారెడ్డి చేతిలో ఓడి, తన కూతురు హరిహరాంబికను అతనికి ఇచ్చి వివాహం చేశాడు.
- రెండవ హరిహరరాయలు శ్రీలంక పై దాడి చేసిన మొట్టమొదటి విజయనగర రాజు
- రెండవ బుక్కరాయలు 1404 నుండి 1406 వరకు పాలించాడు.

## మొదటి దేవరాయలు (1406-23)

- ఇతను ముద్గల్ యుద్ధంలో ఫిరోజ్ షా బహ్మనీచే ఓడించబడి, తన కుమార్తెను ఫిరోజ్ షాకు ఇచ్చి వివాహం చేసాడు.
- ముద్గల్ యుద్ధం ఒక కంసాలి కుమార్తె అయిన నెహాల్ యొక్క మానమర్యాదల కోసం జరిగింది.
- ఈ సందర్భంగా బంకపూర్ అనే ప్రాంతాన్ని ఫిరోజ్ షాకు కట్నంగా ఇచ్చాడు.
- ముద్గల్ యుద్ధం గురించి ఫెరిష్టా వివరించాడు.
- ఇతను తుంగభద్ర నదిపై ఆనకట్టను నిర్మించాడు.
- ఇతను రాజమహేంద్రవరం యుద్ధంలో పెదకోమటి వేమారెడ్డిని ఓడించాడు.

- మొదటి దేవరాయలు 'ధర్మశాసనం'ను వేయించాడు
- మొదటి దేవరాయలను శాసనాలలో ప్రౌఢ దేవరాయలు, ప్రతాపదేవరాయలు అని పేర్కొనబడినవి.
- మొదటి దేవరాయలు విజయనగర ప్రాకారాలను బలోపేతం చేసి, బురుజులను నిర్మించాడు.
- ఇతని ఆస్థానానికి ఇటలీ యాత్రికుడైన నికోలో కాంటి వచ్చాడు.
- ఇతని అనంతరం రెండవ విరూపాక్ష రాయలు 1423-26 మధ్య పరిపాలన చేశాడు.

## రెండవ దేవరాయలు (1426-46)

- ఇతని బిరుదు - గజబేతకార(ఏనుగులను సంహరించే వాడు), ఇరంతరైకొండ(శ్రీలంక నుండి పన్నులు వసూలు చేశాడు) దక్షిణ సముద్రాధీశ్వర (ఇతని సేనాని లక్కన్న శ్రీలంకను ఆక్రమించిన సందర్భంగా)
- ఇతను సంగమ వంశంలో అతిగొప్పవాడు.
- ఇటలీ యాత్రికుడైన నికోలోకాంటి ఇతని కాలంలో అత్యధికంగా ఉన్నాడు.

- ఇతను రెడ్డి రాజ్యాన్ని జయించి, దాన్ని సామంత రాజ్యంగా మార్చాడు.
- ఇతని కాలంలో 1443లో పర్షియారాజు రెండవ ఖుస్రో యొక్క రాయబారిగా అబ్దుల్ రజాక్ విజయనగర ఆస్థానాన్ని సందర్శించాడు.
- అబ్దుల్ రజాక్ విజయనగర సామ్రాజ్యంలోని వేశ్య వ్యవస్థ గూర్చి వివరించాడు.వేశ్యల వద్ద నుండి పన్నులు వసూలు చేసేవారని, ఆ పన్నులు రక్షకభటులకు జీతాలుగా ఇచ్చేవారని ఇతను పేర్కొన్నాడు.
- రెండవ దేవరాయలు వీరశైవ మతాన్ని పాటించాడు.
- ఇతను ఖురాన్ ప్రతిని తన సింహాసనం ముందు పెట్టి పాలించేవాడు.
- ఇతను ముస్లింలను తన సైన్యంలో చేర్చుకున్నాడు.

రెండవ రాయల సేనాధిపతులు :

1. మల్లప్ప ఒడియార్

2. లక్కన్న.

- మల్లప్ప ఒడియార్ కపిలేశ్వర గజపతిని ఓడించారు.
- ఇతని సేనాని లక్కన్న శ్రీలంక పై దాడి చేసి, ఆ దేశం నుండి కప్పంను వసూలు చేశాడు.
- ఇతను ముత్యాలశాల అనే సాహితీ సమావేశంను నిర్వహించే వాడు. ఇతని ఆస్థానంలోని (డింఢిమ భట్టు అరుణగిరినాథ ఢింఢిముడు ను ఓడించిన) శ్రీనాధుడికి కనకాభిషేకం చేసి, అతనికి కవిసార్వభౌమ అనే బిరుదును ఇచ్చాడు.
- రెండవ దేవరాయలు మహానాటకసుధానిధి అనే గ్రంథాన్ని సంస్కృతంలో రచించాడు.
- రెండవ దేవరాయలు 'వృత్తి' అనే మరో సంస్కృత గ్రంథమును కూడా రచించారు.
- చామిడసు ప్రభులింగలీల అనే పుస్తకాన్ని రచించాడు.
- జక్కనాచార్యులు 'మారోండుస్థల' అనే పుస్తకాన్ని రచించాడు.
- రెండవ దేవరాయలు ఆస్థానంలోని

భట్టులంకదేవుడు 'జైన వ్యాకరణంను',

విరూపాక్షి పండితుడు 'చెన్నబసవ పురాణంను',

అయ్యప్ప దీక్షితులు 'శైవార్క మణిదీపిక' ను రచించారు.

- రెండవ దేవరాయలు పాన్ సుపారి బజార్ లో పార్శ్వనాథుడికి ఒక జైన ఆలయమును కట్టించాడు.
- ఇతని తరువాత పాలకులు రెండవ విజయరాయ, మల్లికార్జునుడు.
- సంగమ వంశంలో చివరివాడు ప్రౌడదేవరాయలు
- ఇతని కాలంలో సాళువ నరసింహరాయ ఒక స్వతంత్ర సామంతుడిగా వుండేవాడు.
- మొదటి విరూపాక్షుడి కుమారుడైన ప్రౌఢ దేవరాయలు/మూడవ దేవరాయలు అనేక వ్యసనాలకు బానిస అయ్యాడు. దీనితో సాళువ నరసింహ రాయ తన సేనాని అయిన నరసనాయకున్ని విజయనగరం పైకి పంపాడు.
- దీనితో ప్రౌఢ దేవరాయలు రాజ్యాన్ని వదిలి పారిపోయాడు.
- దీనితో సంగమ వంశం అంతమయ్యింది.
- సంగమ వంశ క్షీణత గురించి గంగాధరుడు రచించిన 'గంగాధర ప్రతాప విలాసం' తెలియజేస్తుంది.

## సాళువ వంశం

- సాళువ వంశస్థులు తెలుగువారు.
- వీరు మొదట చాళుక్య రాజధాని అయిన కళ్యాణ కటకంలో వుండేవారు.
- ఒక పక్షి పేరుమీదుగా వీరికి సాళువ పేరు వచ్చింది.

## సాళువ నరసింహరాయ (క్రీశ 1485-91)

- సాళువ నరసింహరాయలకు 'రాయమహారసు' అనే బిరుదు కలదు.
- సాళువ నరసింహరాయలు యొక్క సేనాధిపతి తుళువ నరస నాయకుడు.
- ఇతని కాలం నుండే విజయనగర పాలకులు వైష్ణవులుగా మారారు.
- ఇతను అరబ్ అశ్వికదారులను తన సైన్యంలో చేర్చుకున్నాడు.
- సాళువ నరసింహరాయలు వేసిన 'దేవులపల్లి శాసనం'సాళువ వంశ రాజుల గురించి వివరిస్తున్నది.

- సాళువ నరసింహరాయలు బొమ్మవరానికి చెందిన సాళువ మల్లియదేవున్ని ఓడించి హెన్రోవర్, భత్కల్, మంగళాపురం ఓడరేవులను ఆక్రమించాడు.
- సాళువ నరసింహరాయలు కళింగ పురుషోత్తమ గజపతి చేతిలో ఓడిపోయి ఉదయగిరి కోటను అతనికిచ్చి సంధి కుదుర్చుకున్నాడు.
- సాళువ నరసింహరాయలు తొలిసారిగా విజయ నగరంలో సాముగారడీలను ప్రవేశ పెట్టాడు.
- ఇతని ఆస్థానంలోని రాజనాధ డింఢిమ, సాళువాభ్యుదయంను రచించాడు.
- పిల్లలమర్రి పినవీరభద్రుడు శృంగార శాకుంతలం,జైమిని భారతం రచించాడు.
- తాళ్ళపాక అన్నమయ్య ఇతనికి సమకాలికుడు
- తాళ్లపాక అన్నమయ్య బిరుదు - ఆంధ్ర పదకవితా పితామహుడు.
- అన్నమయ్య 32000 కీర్తనలు వెంకటేశ్వరస్వామిపై

రచించాడు.

- వీటిని వెలుగులోకి తెచ్చినది రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ.

- అన్నమయ్య భార్య తిమ్మక్క కూడా ఒక కవియిత్రి. తిమ్మక్క రుక్మిణి కళ్యాణం, సుభద్ర కళ్యాణంలను రచించింది.
- సాళువ నరసింహరాయలు మరణానంతరం అతని కుమారుడు ఇమ్మడి నరసింహరాయలు విజయనగర పాలకుడయ్యాడు.
- ఇమ్మడి నరసింహరాయలు కాలంలో 1498 మే 17లో వాస్కోడిగామా కాలికట్ చేరుకున్నాడు.
- తర్వాత కాలంలో పోర్చుగీస్ వారు విజయనగర పాలకులతో మంచి సంబంధాలను ఏర్పరచుకున్నారు
- నరసనాయకుడు (సేనాని) ఇమ్మడి నరసింహ రాయలను పెనగొండ కోటలో బంధించాడు.
- నరసనాయకుని పెద్ద కుమారుడైన వీర నరసింహరాయులు పెనుగొండ కోటలో బందీగా వున్న ఇమ్మడి నరసింహ రాయలను హత్య చేసి, సాళువవంశాన్ని అంతం చేసి, విజయనగరంపై తుళువ వంశాన్ని స్థాపించాడు.

# తుళువ వంశం

- వీరు మైసూర్లోని తుళువనాడు ప్రాంతంనకు చెందిన వారు.
- తుళువ నరసనాయకునికి ముగ్గురు భార్యలు

1. తిప్పాంబ - కుమారుడు వీర నరసింహరాయలు
2. నాగాంబ - కుమారుడు శ్రీకృష్ణ దేవరాయలు.
3. ఒబాంబిక - కుమారులు అచ్యుత దేవరాయలు, రంగరాయలు.

(రంగరాయల కుమారుడు సదాశివరాయలు)

## వీరనరసింహ (1505-09)

- ఇతను పోర్చుగీసుతో మంచి సంబంధాలను ఏర్పరచుకున్నాడు.
- పోర్చుగీసు నుండి గుర్రాలను దిగుమతి చేసుకొనేవాడు.
- వీరనరసింహరాయలు 'కుడియస్తంభ శాసనము'ను వేయించాడు.
- ఈ శాసనంలో వీర నరసింహ రాయలు తండ్రి నరస నాయకుని విజయాల గురించి పేర్కొనడం జరిగింది.
- వీరనరసింహరాయలు పై ఆధోని, ఉమ్మత్తూరు, శ్రీరంగ పట్టణం మొదలైన పాలెగాళ్లు తిరుగుబాటు చేశారు.

- 1509 ఉమ్మత్తూరు పై దాడి చేసిన సందర్భంలో ఇతను మరణించాడు.
- తెలుగు జంటకవులైన నందిమల్లయ్య, గంట సింగన్నలు వరాహపురాణం అనే పుస్తకాన్ని రాసి, నరసనాయకునికి అంకితమిచ్చారు. వీరు ప్రబోధ చంద్రోదయం అనే గ్రంథాన్ని కూడా రచించారు.

## శ్రీకృష్ణదేవరాయలు (1509-30)

- ఇతను మొత్తం విజయనగర సామ్రాజ్యంలో అతి గొప్పవాడు.
- హంపి శిలా శాసనంలో శ్రీకృష్ణ దేవరాయలు యొక్క గుణగణాలను గురించి పేర్కొన్నారు.
- ఇతని బిరుదులు - యవన రాజ్య స్థాపనాచార్య, ఆంధ్రభోజ,దక్షిణాపథ స్వామి, సంగీతసాహిత్య సమరాంగన , సార్వభౌమ గజపతి, గజకూట పాకవేన, పరిభూత సురత్రాణ , మారురాయలగండ, శ్రీకాకుళాంధ్ర మహావిష్ణువు, కవితా ప్రావీణ ఫణీశుడు (నందితిమ్మన ఇచ్చాడు), కలుబురిగే యుద్ధ నిహన

- ఇతను 1509, ఆగస్టు 8వ తేదీన సింహాసనాన్ని అధిష్ఠించాడు. దీని గురించి కుమార ధూర్జటి రచించిన 'కృష్ణరాయ విజయం'లో పేర్కొనబడింది.
- ఇతను ప్రతాపరుద్ర గజపతితో అనేక యుద్ధాలు చేశాడు.
- చివరకు ప్రతాపరుద్ర గజపతి తన పరాజయాన్ని అంగీకరించి, తన కుమార్తె అన్నపూర్ణను శ్రీకృష్ణదేవరాయ లకు ఇచ్చి వివాహం చేశాడు.
- కట్నంగా బాలకృష్ణుని విగ్రహాన్ని ఇచ్చాడు. ఇది హంపి లోని కృష్ణస్వామి దేవాలయంలో ప్రతిష్ఠించబడింది.
- శ్రీకృష్ణదేవరాయలు , బీజాపూర్ సుల్తాన్ అయిన యూసఫ్ అదిల్ షాను కోవెలకొండ యుద్ధంలో ఓడించాడు.
- శ్రీకృష్ణదేవరాయలు బీదర్ పై దాడి చేసి బరీద్ మాలికన్ను ఓడించి, బీదర్ కోటలో బందీగా వున్న నిజమైన బహ్మనీ సుల్తాన్ మహ్మద్ ను రాజుని చేసి యవనరా స్థాపనాచార్య అనే బిరుదును పొందాడు.
- బీజాపూర్ లో ఇస్మాయిల్ ఆదిల్ షాను బందీ చేసిన సేనాపతి కమాల్ ఖాన్ ను ఓడించి ఇస్మాయిల్ ను బీజాపూర్ పాలకుడిని చేశాడు.

- రాబర్ట్ సూయల్ ప్రకారం శ్రీకృష్ణదేవరాయలు కళింగ దండయాత్రలో ఉన్నప్పుడు, బీజాపూర్ సుల్తాన్ ఇస్మాయిల్ అదిల్ షా రాయచూర్ అంతర్వేదిని ఆక్రమించాడు.
- ఈ కారణం చేత శ్రీకృష్ణదేవరాయలు బీపూర్ పై దండయాత్ర చేసి రాయచూర్ సమీపంలో జరిగిన గొబ్బూరు యుద్ధంలో ఇస్మాయిల్ అదిల్ షాను ఓడించి రాయచూర్ అంతర్వేదిని ఆక్రమించాడు.
- గొబ్బూరు యుద్ధంలో పోర్చుగీసు సేనాధిపతి క్రిస్టోసిరి గారిడో శ్రీకృష్ణదేవరాయలకు సహాయం అందించాడు.
- శ్రీకృష్ణ దేవరాయలు ఉమ్మత్తూరు పై దండెత్తినపుడు ఉమ్మత్తూరు పాలకుడు 'గంగరాజు' కావేరీ నదిలో దూకి మరణించాడు.
- శ్రీకృష్ణదేవరాయలు, శ్రీరంగ పట్టణం రాజధానిగా చేసి అక్కడ తన ప్రతినిధిగా సాళువ గోవిందరాజును నియమించాడు.
- శ్రీకృష్ణదేవరాయలు 1510లో పోర్చుగీస్ గవర్నర్ అల్బూకెర్క్ తో ఒక ఒప్పందం కుదుర్చుకొని, గుర్రాలను దిగుమతి చేసుకునే విధంగా మరియు విజయనగర సైనికులకు ఫిరంగి దళాల్లో శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకొన్నాడు.

- ఈ ఒప్పందాన్ని కుదుర్చడంలో కీలకపాత్ర పోషించిన పోర్చుగీసు అధికారి ఫ్రేయర్ లూయిస్
- 1510లో అల్బూక్వెర్క్ గోవాను ఆక్రమించడంలో శ్రీకృష్ణదేవ రాయలు అతనికి సహకరించాడు.
- పోర్చుగీస్ సేనాని క్రిస్టోసిరిఫో గారిడో శ్రీకృష్ణదేవరాయల సైనికులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చుటకు వచ్చాడు.
- శ్రీకృష్ణ దేవరాయలు యొక్క తూర్పు దండయాత్ర లో , శ్రీకృష్ణ దేవరాయలు ఉదయగిరిని ముట్టడించడంతో అతని మొదటి తూర్పు దండయాత్ర ప్రారంభమయినది. ఉదయగిరి ప్రాంతంలో తిరుమల రాయలు పాలకుడిగా ఉండేవాడు.ఈ ఉదయగిరి కోటను ఆక్రమించిన తరువాత శ్రీకృష్ణదేవరాయలు ఈ కోటలో లభించిన బాలకృష్ణుని విగ్రహమును హంపికి తీసుకువచ్చి కృష్ణాలయమును నిర్మించి దానిలో విగ్రహ ప్రతిష్ఠ చేశాడు.ఈ ఉదయగిరి దండయాత్ర విజయానికి గుర్తుగా శ్రీ కృష్ణదేవ రాయలు తిరుమలదేవి, చిన్నాదేవిలతో కలసి తిరుపతిని సందర్శించారు.
- శ్రీకృష్ణ దేవరాయలు ఉదయగిరి దండయాత్ర తరువాత, కొండవీడును ముట్టడించాడు. ఆ ప్రాంత పాలకుడు వీరరుద్ర

గజపతి. కొండవీడు విజయానికి గుర్తుగా శ్రీకృష్ణదేవరాయలు అమరావతిని దర్శించి, తులాపురుష దానంను చేశాడు.

- తరువాత శ్రీకృష్ణదేవరాయలు కొండపల్లిని ముట్టడించాడు.
- ఈ మూడింటినీ ముట్టడించిన తరువాత శ్రీకృష్ణదేవ రాయలు కొండపల్లి, రాజమండ్రి, సింహాచలం, పోట్నూరుతోపాటుగా కళింగ గజపతి ప్రతాపరుద్ర రాజధాని కటకమును ఆక్రమణ చేశాడు.
- దీనివలన ప్రతాపరుద్ర గజపతి శ్రీకృష్ణదేవరాయలకు " తన కుమార్తె అన్నపూర్ణాదేవిని ఇచ్చి వివాహం జరిపించాడు.
- ఈ విజయానికి గుర్తుగా శ్రీకృష్ణదేవ రాయలు పొట్నూరు సింహాచలంలో విజయస్తంభాలు నాటించాడు.
- ఇతని ఆస్థానంలో అష్టదిగ్గజాలు వుండేవాడు.

1. అల్లసాని పెద్దన (ఆంధ్ర కవితా పితామహుడు)

- ✓ మనుచరిత్ర (ఈ గ్రంథానికి గల మరో పేరు ‘‘స్వారోచిష మనుసంభవం'. ఈ గ్రంథంలో నాయికా నాయకుల పేర్లు వరూధుని, ప్రవరాఖ్యుడు. ఈ గ్రంథం శ్రీకృష్ణ దేవరాయలకు అంకితం ఇవ్వబడింది. )
- ✓ హరికథా సర్వస్వం

✓ రామస్తరాజం లను రచించాడు

## 2. నంది తిమ్మన (ముక్కుతిమ్మన)

✓ పారిజాతాపహరణం (శ్రీకృష్ణ దేవరాయలకి అంకితం)

✓ వాణి విలాసం లను రచించాడు

## 3. దూర్జటి

✓ శ్రీకాళహస్తీశ్వర మహత్యం

✓ శ్రీకాళహస్తీశర శతకం లను రచించాడు( ఈ రెండు గ్రంథాలు శ్రీకాళహస్తీశ్వరునికి అంకితం ఇవ్వబడ్డాయి.

## 4. తెనాలి రామకృష్ణ (వికటకవి)

✓ పాండురంగ మహత్యం

✓ ఘటికాచలమహత్యం

✓ ఉద్భటారాధ్య చరిత్ర

✓ కందర్పకేతూ విలాసం

✓ హరిలీలా విలాసం లను రచించాడు

### 5. అయ్యలరాజ రామభద్రుడు

✓ రామభ్యుదయం

✓ సకలనీతి సమ్మతం  లను రచించాడు

### 6. పింగళి సూరన్న

✓ కళాపూర్ణోదయం

✓ రాఘవ పాండవీయం

✓ ప్రభావతీ ప్రద్యుమ్నం లను రచించాడు

### 7. రామరాజ భూషణుడు (భట్టుమూర్తి)

✓ వసుచరితం(తిరుమలరాయలకు అంకితం) కావ్యాలంకార సంగ్రహం(దీనికి గల మరో పేరు సరస భూపాలీయం)

✓  హరిశ్చంద్ర నరోపాఖ్యానం లను రచించాడు

### 8. మాదయ్యగారి మల్లన్న

✓ రాజశేఖర చరిత్రను రచించాడు

- శ్రీకృష్ణదేవరాయలు భువన విజయంలో సాహితీ గోష్టు లను నిర్వహించేవాడు. ఈ భువన విజయాన్ని గజపతులపై విజయానికి చిహ్నంగా నిర్మించారు.
- ఇతని వైష్ణవ గురువులు - తాతాచార్యులు/వ్యాసరాయలు.

- శ్రీకృష్ణదేవరాయలు అనేక పుస్తకాలను రచించాడు.

1. అమూక్తమాల్యద /విష్ణుచిత్తీయం - తెలుగులో (అముక్తమాల్యద అంటే అర్థం విడిచి పెట్టిన దండను తిరిగి ధరించినది. ఈ గ్రంథంలో కథానాయకి గోదాదేవి లేదా ఆండాల్ లేదా చండి) (శ్రీకృష్ణదేవరాయలకు శ్రీకాకుళాంధ్ర మహావిష్ణువు కలలో కనిపించి, ఆదేశించగా ఈ గ్రంథ రచన జరిగిందని కథనం. అముక్త మాల్యదను శ్రీకృష్ణదేవరాయలు తన కుమార్తె మోహనాంగిచే రాయించాడు.

ఈ గ్రంథంలోనే 'దేశ భాషలందు తెలుగు లెస్స' అనే పదమును ఉపయోగించారు. తీర్థయాత్రలకు వెళ్లేవారికి గుర్రాలు అద్దెకు లభించేవని ఈ గ్రంథంలో పేర్కొన బడింది. ఆ 'అమూక్తమాల్యద' తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర స్వామికి - అంకితం చేయబడింది.

2. జాంబవతీ పరిణయం

3. ఉషా పరిణయం

4. సత్యవధు పరిణయం

5. మదాలస చరిత్ర

6. జ్ఞాన చింతామణి

7. రసమంజరి

8. సకల కథా సార సంగ్రహము

**తెలుగులో పంచకావ్యాలు:-**

1. శృంగారనైషధం(శ్రీనాథుడు రచించాడు)

2. మనుచరితం(అల్లసాని పెద్దన)

3. అముక్తమాల్యద (శ్రీకృష్ణ దేవరాయలు)

4. వసుచరిత (రామరాజ భూషణుడు)

5. పాండురంగ మహత్యం (తెనాలి రామకృష్ణుడు)

➢ ఆరుద్ర ప్రకారంగా పాండురంగ మహత్యం బదులుగా పింగళి సూరన రచించిన రాఘవ పాండవీయం పంచరత్నాల్లో ఒకటని పేర్కొన్నాడు.

- మోహనాంగి మారీచి పరిణయం అనే గ్రంథం రచించింది.
- శ్రీకృష్ణ దేవరాయల యొక్క గురువు - వ్యాసాచార్యులు
- శ్రీకృష్ణదేవరాయలకు 'కృష్ణయ్య' వీణ నేర్పించాడు.
- శ్రీకృష్ణదేవరాయలు యొక్క ఆస్థాన విద్వాంసుడు లక్ష్మీనాథుడు, సంగీత సూర్యోదయం అనే గ్రంథాన్ని రచించాడు.
- శ్రీకృష్ణదేవరాయల యొక్క ఇద్దరు భార్యలు చిన్నాదేవి, తిరుమలదేవి శిల్పాలు తిరుమలలో చెక్కబడ్డాయి.
- తిరుమలాంబిక అచ్యుతరాయలు కాలంలో వరదాంబికా పరిణయం అనే గ్రంథాన్ని రచించింది.
- శ్రీకృష్ణదేవరాయలు హంపిలో కృష్ణస్వామి దేవాలయంను, విఠలాస్వామి దేవాలయంను నిర్మించాడు.
- రెండవ దేవరాయల కాలంలోనే హజారా రామ దేవాలయం లేదా రామచంద్రాలయం నిర్మించబడింది.
- ఈ హజారా రామ దేవాలయంను శ్రీకృష్ణదేవరాయలు మరింత విస్తరించాడు. ఈ దేవాలయ ప్రాకారంపై వెయ్యి రాముని ప్రతిమలు దర్శనమిస్తాయి.
- శ్రీకృష్ణదేవరాయలు తన తల్లి నాగాంబ జ్ఞాపకార్థం నాగలాపురం అనే పట్టణాన్ని నిర్మించాడు.

- శ్రీశైలంలోని ప్రధాన గోపురాన్ని లేదా రాజగోపురాన్ని నిర్మించాడు.
- హంపిలో పద్మమహల్ లేదా లోటస్ మహల్ ఇండోఇస్లామిక్ శైలి లేదా ఇండో-అరబిక్ శైలిలో నిర్మించ బడింది.
- విశాఖపట్నం జిల్లాలోని 'పొట్నూరు' వద్ద శ్రీకృష్ణదేవ రాయలు విజయ స్తంభమును ప్రతిష్టించాడు.
- ఇతను విశాఖపట్టణంలోని సింహాచలం వరాహ నరసింహ స్వామికి వజ్రపుహారంను బహూకరించాడు.
- ఇతను మంగళగిరి లక్ష్మీనరసింహ దేవాలయానికి భూమిని దానం చేశాడు.
- ఈ దేవాలయం యొక్క శిఖరం ఆంధ్రలోనే అతి ఎత్తయిన శిఖరంగా పరిగణించబడుతుంది.
- శ్రీకృష్ణదేవరాయలు పురంధర్ దాస్ మఠాన్ని నిర్మించాడు.
- శ్రీకృష్ణదేవరాయలు యొక్క రాజ్య విస్తరణలో చంద్రగిరి ప్రాంతమునకు చెందిన తిమ్మరసు ప్రధాన పాత్ర పోషిం చాడు.
- తిమ్మరసు సాళువ నరసింహరాయలు కాలంలో విజయనగరం లోకి ప్రవేశించాడు.
- తిమ్మరసుకు 'ధర్మప్రతిపాలిక' అనే బిరుదు కలదు.

- 1526లో తన కుమారుడు తిరుమల దేవరాయను తన వారసుడిగా ప్రకటించాడు. కానీ ఇతను హత్యకు గురయ్యాడు.
- దీనికి శ్రీకృష్ణదేవరాయలు, ప్రధాని తిమ్మరసు లేదా అప్పాజీను బాధ్యుడిని చేస్తూ కొంతమంది కుట్రపన్ని అతను రెండు కళ్ళు తీయించేసారు.
- శ్రీకృష్ణదేవ రాయలు 1530లో మరణించాడు.
- శ్రీకృష్ణదేవరాయలు కాలంలో విజయనగరంను సందర్శించిన ముఖ్యమైన పోర్చుగీస్ యాత్రికులు బార్బోజా,డొమింగో పేస్.

## అచ్యుత దేవరాయలు

- ఇతని సేనాని - అళియ రామరాయ
- ఇతని కాలంలో పోర్చుగీస్ యాత్రికుడైనా న్యూనిజ్ విజయనగరాన్ని సందర్శించాడు.
- అచ్యుతరాయలు సింహాసనాన్ని అధిష్టించుటకు అళియ రామరాయతో ఒక శాంతి ఒప్పందం చేసుకోవల్సి వచ్చింది.
- దీని ప్రకారం అచ్యుతరాయలు రాజు కాగా, అళియ రామరాయ సేనాధిపతి అయ్యాడు.

- అళియ రామరాయలు శ్రీకృష్ణదేవరాయల అల్లుడు.
- అచ్యుతదేవరాయ తిరుపతి, శ్రీకాళహస్తిలో పట్టాభిషేకం చేసుకున్నాడు.
- ఇతని తర్వాత పాలకుడు సదాశివరాయలు

## సదాశివ రాయలు

- తుళువ వంశంలో చివరివాడు.
- ఇతని సేనాని కూడా అళియరామరాయ.
- అళియరామరాయ స్వతంత్ర పాలన చేస్తూ బహ్మనీ రాజ్యంలోని అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునేవాడు.
- వారి మధ్య విబేధాలు సృష్టించి, విభజించి పాలించు అనే విధానాన్ని పాటించాడు.
- ఒకసారి విజయనగర సైన్యం అహ్మద్ నగర్ పై దాడి , చేసినప్పుడు అనేక మంది పౌరులు హతమార్చబడి, అనేక మందిపై అకృత్యాలు చేయబడ్డాయి. దీనికి ఆగ్రహించిన బహ్మనీ రాజ్యాలు తమ మధ్య ఉన్న వివాదాలను పక్కనబెట్టి, విజయనగరంకు వ్యతిరేకంగా ఒక కూటమిలా ఏర్పడ్డాయి.

- బహ్మనీ రాజ్యాల్లో ఒక బీరార్ మినహాయించి, మిగతా నాలుగు రాజ్యాలు విజయనగరంకు వ్యతిరేకంగా కూటమిలో పాల్గొన్నాయి.

అప్పటి బహ్మనీ రాజ్య పాలకులు

1. గోల్కొండ - ఇబ్రహీంకులీకుతుబ్ షా
2. అహ్మద్ నగర్ - హుస్సేన్ నిజాం షా
3. బీదర్ - బుల్యాద్ బరీద్ షా
4. బీజాపూర్ - అలీ ఆదిల్ షా
5. బీరార్ - దర్యా ఇమాద్ షా (ఇతను కూటమిలో పాల్గొనలేదు)

**రాక్షస తంగడి/బన్ని హట్టి తల్లికోట యుద్ధం:-(1565 జనవరి 23)**

- బహ్మనీ రాజ్యాల కూటమి విజయనగరంపై యుద్ధం ప్రకటించి, తళ్లికోట అనే ప్రాంతం వద్ద విజయనగరం సైన్యాన్ని ఎదుర్కొన్నారు.
- ఈ యుద్ధంలో అలియ రామరాయ యొక్క ఇద్దరు సోదరులు తిరుమలరాయ, వెంకటాద్రి కూడా పాల్గొన్నారు.
- ఈ యుద్ధం కృష్ణానది, మలివాహరి నదుల మధ్య జరిగింది.
- ఈ యుద్ధంలో విజయనగరం సైన్యం ఓడించబడింది.

- అహ్మద్ నగర్ పాలకుడైన హుస్సేన్ నిజాంషా అలియ రామరాయను హతమార్చాడు.
- విజయనగరం పూర్తిగా ధ్వంసం చేయబడింది.
- ఈ యుద్ధం గూర్చి సూయల్ తన 'ది ఫర్ గటన్ ఎంపైర్' అనే పుస్తకంలో వివరించాడు.
- ఈ యుద్ధాన్ని భోగాపురం యుద్ధం అని కూడా అంటారు.
- ఈ యుద్ధాన్ని నీలకంఠశాస్త్రి రాక్షసతంగడి యుద్ధమని పేర్కొన్నాడు.
- ఈ యుద్ధాన్ని హెచ్.కె. షేర్వాని బన్నిహట్టి యుద్ధమని పేర్కొన్నాడు.
- ఈ యుద్ధాన్ని విజయనగర సామ్రాజ్య వాటర్లూ యుద్ధం అని కూడా అంటారు.
- ఈ యుద్ధంలో విజయనగరం సైన్యం పరాజయం పాలవ్వడంతో తిరుమలరాయలు, సదాశివరాయలను , తీసుకొని పెనుగొండకు పారిపోయాడు.
- 1570లో తిరుమలరాయలు పెనుగొండలో ఆరవీటి వంశాన్ని స్థాపించి, మరలా విజయనగర వైభవాన్ని పునరుద్ధరించుటకు ప్రయత్నించాడు.

# ఆరవీటి వంశం

- తిరుమలరాయలు పెనుగొండలో ఆరవీటి వంశాన్ని స్థాపించాడు
- ఇతను పెనుగొండ రాజధానిగా 2 సం||రాలు పాలన.

చేశాడు .

- ఇతను జయదేవుని గీతగోవిందానికి 'శృతరంజని' అనే పేరుతో వ్యాఖ్యానం రచించాడు.
- తిరుమల రాయలు రాక్షస తంగడి యుద్ధం నుండి పారిపోయి, పెనుగొండకు చేరుకుని పట్టాభిషేకం చేసుకున్నాడు.
- తిరుమల దేవరాయల ఆస్థానంలో 'రామరాజ భూషణుడు' అనే కవి ఉండేవాడు.
- రామరాజ భూషణుడు - 'వసుచరిత్రను' రచించి తిరుమల రాయలకు అంకితం చేశాడు.
- తిరుమల రాయలు తన రాజ్యాన్ని భాషా ప్రాతిపదికన

3 విధాలుగా విభజించాడు.

1. తెలుగు 2. కన్నడ 3. తమిళం

- ఇతను 1572లో మరణించడంతో మొదటి శ్రీరంగరాయ ఆరవీటి వంశపాలకుడయ్యాడు.

## రెండవ వెంకటపతిరాయలు(1585-1614)

- ఇతను ఆరవీటి వంశంలో అతిగొప్పవాడు.
- ఇతను విజయనగరం రాజ్యాన్ని అత్యధిక కాలం పాలించిన రాజు.
- ఇతను రాజధానిని పెనుగొండ నుండి చంద్రగిరికి మార్చాడు. తర్వాత తమిళనాడులోని వేలూరుకి మార్చాడు.
- రెండవ వెంకటపతి రాయలు వేయించిన విలపాక శాసనం తుళువ, ఆరవీటి రాజుల గురించి వివరిస్తున్నది.
- రెండవ వెంకటపతి రాయలను 2వ శ్రీకృష్ణదేవరాయ లుగా పిలుస్తారు.

- రెండవ వెంకటపతి రాయలు చంద్రగిరిలో క్రైస్తవ చర్చి నిర్మాణానికి అనుమతి ఇచ్చాడు.
- పెనుగొండ శాసనం ప్రకారం రెండవ వెంటపతి రాయలు బాబానాథుడు అనే ముస్లిం యోగి దర్గాకు కొన్ని గ్రామాలను దానం చేశాడు.
- ఇతని ఆస్థానంలో వేద విద్వాంసుడైన అప్పన్న ఉండేవాడు.
- ఇతను వెంకటపతి విలాసంలో కవితా గోష్టులు నిర్వహించేవాడు.
- ఇతని పాలనా కాలంలోనే ఆంధ్రా తీరంలో డచ్ వారు (1605), బ్రిటీష్ వారు (1611) తమ మొట్టమొదటి స్థావరాలను నిర్మించుకున్నారు.

భారత దేశ చరిత్రకు సంబంధించిన 7250 పూర్తి ఉచిత ప్రాక్టీస్ బిట్స్ మరియు స్టడీ మెటీరియల్ పొందుటకు ఇక్కడ క్లిక్ చేయండి

## రామదేవరాయలు (1616-1630)

- ఇతని కాలంలో 1616లో తోపూరు యుద్ధం జరిగింది.
- ఈ యుద్ధంలో రఘునాథ నాయకుడు, రామదేవరాయలను ఓడించాడు. దీని తర్వాత ఆరవీటి వంశం పతనమైంది. ఈ
- తోపూరు యుద్ధాన్ని రెండవ తళ్లికోట యుద్ధం అంటారు.

- మూడవ వెంకటపతిరాయలు కాలంలోనే 1639లో మద్రాసు పట్నంను బ్రిటీష్ అధికారి అయిన ఫ్రాన్సిస్ డేకి ఇచ్చాడు.
- ఆరవీటి వంశంలో చివరి వాడు - మూడవ శ్రీరంగరాయ.
- మూడవ శ్రీరంగరాయలు 1646లో బీజాపూర్ సైన్యంచే ఓడించబడ్డాడు. దీనితో ఆరవీటి వంశంతో పాటు, మొత్తం విజయనగర సామ్రాజ్యం అంతమయ్యింది.

## పరిపాలన

- పరిపాలన గురించి 'అముక్త మాల్యద' మరియు శ్రీకృష్ణదేవ రాయలు వేయించిన కొండవీటి శాసనంలో పేర్కొనబడింది.
- విజయనగర సామ్రాజ్యం రాజ్యంగా , రాజ్యం సీమగా, సీమ స్థలంగా, స్థలం గ్రామంగా విభజించబడింది.
- కొన్ని గ్రామాల సముదాయంను 'స్థలం' అని పిలిచే వారు.
- స్థలం మీద రెడ్డి / కరణం / గౌడ అనే అధికారులు ఉండేవారు.
- స్థలం యొక్క కేంద్ర స్థానమును 'చావడి' అని పిలిచేవారు. ఈ స్థలంలో 'కావలిదారు' శాంతిభద్రతలను నిర్వహించే వారు.
- సామ్రాజ్యానికి అధిపతి చక్రవర్తి. ఇతనికి సలహా ఇచ్చుటకు ఒక మంత్రిమండలి ఉండేది. ఇందులో ప్రముఖమైన వాడు ప్రధాని. ఇతనిని సభానాయక, తంత్రనాయక, సర్వశిర అనేవారు.

- సచివాలయాన్ని రాయసం అనేవారు. దీనికి నాయకుడు మహానాయకాచార్య.
- రాజ్యంకు అధిపతి 'దుర్గాదన్నాయకుడు'
- ఇచట అమరనాయక వ్యవస్థ ఉండేది. అమర నాయకులు సొంత సైన్యాన్ని కలిగి ఉండేవారు.
- సీమకు అధిపతిని పారుపత్యగారు అనే వారు.
- సరిహద్దుల్లో, దట్టమైన అడవుల్లో ఉండే సీమ ప్రాంతాలకు అధిపతులుగా పాలెగార్లు ఉండేవారు. వీరు కూడా సొంత సైన్యాన్ని కలిగి ఉండేవారు.
- స్థల అధిపతి గస్థలకపతి(చావడి కావలిదారు)'.
- గ్రామంలో అయ్యగార్ల విధానం ఉండేది.అయ్యగార్లు 12 మంది.

## సమాజం

- విజయనగర కాలంలో చతుర్వర్ణ వ్యవస్థ వుండేది.
- బ్రాహ్మణులకు ఉన్నత స్థానం కల్పించబడింది.బ్రాహ్మణులు నియోగులు, వైదికులుగా చీలిపోయారు

- ప్రాంతాల ఆధారంగా వీరిని వెలనాటి బ్రాహ్మణులని, పాకనాటి, వేంగినాటి, మురికినాటి, తెలగాణ్యులు మొదలగు పేర్లతో పిలిచేవారు. ఈ కాలంలో 'విప్రవినోదులు' అని పిలవబడేవారు
- బ్రాహ్మణ వర్గానికి చెందినవారు రాజాస్థానాలలో ఉండేవారు.
- క్షత్రియులు రాచవారు, చోడ క్షత్రియులుగా పిలువబడ్డారు.

- వైశ్యులు శెట్టి మరియు కోమట్లుగా పిలువబడ్డారు.
- కమ్మ, రెడ్డి, కాపు కులాలవారు సమాజంలో పెత్తనం చెలాయించారు.
- ఈ కాలంలో పాంచాళం అనే కులాల కూటమి ఏర్పడింది.

1. కంసాలి 2. కమ్మరి 3. కాసె 4. స్వర్ణకారి 5. వడ్రంగులు

- ఈ కాలంలో సతీ సహగమనం, బాల్య వివాహాలు, వరకట్న ఆచారం వుండేవి.
- బహుభార్యత్వం ఉండేది.
- అప్పట్లో హోదాలను బట్టి ఉంపుడుగత్తెలను ఉంచుకునేవారు
- సమాజంలో వేశ్యా వ్యవస్థకు చట్టభద్రత కల్పించబడింది.
- ముస్లిం సూఫీ సన్యాసుల సమాధులను దర్గా అనే పేరుతో సందర్శించే సంప్రదాయం ఆంధ్రాలో ప్రారంభమైంది.

# ఆర్థిక వ్యవస్థ

- భూమిశిస్తు ప్రధాన ఆదాయం.
- భూమిశిస్తుకు సంబంధించిన పత్రాలను 'అడువన తంత్రం' అని పిలిచేవారు.
- శ్రీరంగ పట్టణ తామ్ర శాసనం విజయనగర కాలం నాటి పన్నుల వ్యవస్థను గురించి తెలియజేస్తున్నది.
- దేవాలయ లెక్కలను 'కరణం' అనే అధికారి చూసేవాడు.
- ప్రతిదేవాలయ కోశాగారమును 'శ్రీబండార్' అని పిలిచేవారు. వీరి కాలంలో వివిధ రకాల పన్నులు వసూలు చేశారు. వీటి గురించి శ్రీకృష్ణదేవరాయల కొండవీడు శాసనంలో పేర్కొనబడింది.
- విజయనగర సామ్రాజ్య కాలంలో రెవెన్యూ శాఖను 'అరవాణే' అని పిలిచేవారు.
- **వివిధ పన్నులు :-**

1. మగ్గం పన్ను - నేతపనిపై పన్ను
2. ఇల్లరి పన్ను - ఇంటిపన్ను

3. మడిగె-అడికాసు - అంగళ్ళపై పన్ను

4. పుల్లరి పన్ను - పచ్చిక బయళ్ళ పై పన్ను

5. అడ్డాగడ సుంకం - గొర్రెల విక్రయం పన్ను

6. కాసువీసాలు - దేవాలయ ఉత్సవాల కొరకు విధించే , పన్ను

7. ఉప్పరి సిద్ధాయం - ఉప్పుకోటార్లపై పన్ను

8. ఈడిపి సిద్ధాయం - కల్లుగీత పై పన్ను

9. చక్రకానిక - కుమ్మరిపై పన్ను

10. సంపత్తి పన్ను - నిధి నిక్షేపాలతో పన్ను

11. పుత్రోదయ పన్ను - పుత్రుడు జన్మిస్తే చెల్లించే పన్ను.

12. గుడి కళ్యాణం - వివాహ పన్ను

13. భోగం పన్ను - వేశ్యలపై విధించే పన్ను

14. గణాచారి - భిక్షగాళ్లపై పన్ను

- చలివేంద్రాలు, సంతలు పన్ను వసూలు కేంద్రాలుగా వుండేవి.
- పన్నులు ఆదాయంలో 1/3 నుంచి 1/2 భాగం వరకు విధించేవారు.
- న్యూనిజ్ ప్రకారం పన్నుల భారం అధికంగా ఉండేది. ఇతని ప్రకారం 9/10 భాగం పన్నులు వసూలు చేశారు.

- వివాహ పన్నును మొదటిగా వీరనరసింహ పాక్షికంగా రద్దు చేశాడు. అయితే శ్రీకృష్ణదేవరాయలు వివాహ పన్నును పూర్తిగా రద్దు చేశాడు.
- అలియరామరాయ మంగలి వారికి శిస్తు మినహాయింపు ఇచ్చాడు. (కండోజా అనే మంగలి విజ్ఞప్తి మేరకు ఈ మినహాయింపు ఇచ్చాడు)
- శిస్తు వివరాలు కవిలె అనే పద్దు పుస్తకాలలో నమోదు చేయబడేవి.
- విజయనగర రాజులు వ్యవసాయ అభివృద్ధి కొరకు చెరువులు, కాలువలు త్రవ్వించారు. దీని ప్రస్తావన ఈ క్రింది శాసనాల్లో వుంది.

1. పోరుమామిళ్ళ శాసనం (కడప) - భాస్కర భవదూకుడు
2. శిరువేరు తటాక శాసనం - ఒకటవ బుక్కరాయ
3. నరసాంబూది చెరువు శాసనం -సాళవ నరసింహరాయ
4. నాగలాపురం తటాక శాసనం

శ్రీకృష్ణదేవరాయలు చెరువులు అనేవి సప్త సంతానంలో ఒకటిగా పరిగణించేవారు.

- చెరువుల నిర్వహణ కొరకు 1/10వ వంతు భూమిని కేటాయించేవారు. దీని 'దశబంధ మాన్యం ' అనేవారు.
- విజయనగర కాలంలోని ప్రధాన చెరువులు

1. శిరువేరు తటాకం - మొదటి బుక్కరాయలు
2. నరసాంబుధి తటాకం - సాళువ నరసింహరాయలు
3. నాగాలాపురం తటాకం, కంభం చెరువు
4. శ్రీకృష్ణదేవరాయలు తుంగభద్ర నదిపై తొంగల్లు ఆనకట్ట )
5. తుంగభద్రనదిపై ఆనకట్ట - మొదటి దేవరాయలు
6. కమలాపురం నుయ్యి - అహ్మద్ ఖాన్ (రెండవ దేవరాయల ఉద్యోగి)
7. రంగబగ్గ నుయ్యి , బుక్కసాగరం  అనంతసాగరం , బుక్కసాగరం  అనంతసాగరం - మహ్మద్ మియా చిక్కప్ప ఒడయార్

భూమి రెండు రకాలుగా విభజించబడింది:-

1. మీరాంబక (మాగాణి) / నీరారంబం - నీటిపారుదల వసతి ఉంటుంది. ధాన్యరూపంలో పన్ను చెల్లించేవారు.

2. కాదాంభర (మెట్ట) | కడారంబం - - నీటిపారుదల వసతి అంతగా ఉండదు. - ధనరూపంలో పన్ను చెల్లించేవారు.

- భూమిని కొలవడానికి 'కేసరిగడ / కేసరిపాటిగడ' అనే కొలమానం ఉపయోగించేవారు.
- వ్యవసాయపరంగా వరి అనేది ధనికుల ఆహారంగా పరిగణించేవారు. సాధారణ ప్రజలు రాగి, జొన్న , తినేవారు. వీరికాలంలో పొగాకు, వేరుశనగ, మిరపకాయలు , పండించ బడలేదు.
- దూది పరిశ్రమ లేదా నేత పరిశ్రమ బాగా వృద్ధి చెందింది.
- అనంతపురంలోని వజ్రకరూరు వజ్రాలకు ప్రసిద్ధి.
- వినుకొండ లోహపరిశ్రమకు పేరొందింది.
- అప్పటి సమాజంలో చెలామణిలో వున్న కరెన్సీని పవోస్ అనేవారు
- విజయనగరంలో చలామణిలో వున్న పోర్చుగీసు బంగారు నాణేలను పెసాడో అనేవారు.
- భూమిశిస్తును వసూలు చేసే శాఖను అరవాణే అనేవారు.
- మణిగ్రామం, జైకొళ్ళాలు అనే వర్తక శ్రేణులు అప్పట్లో ఉండేవి.

- విజయనగరం కాలంలో అతి ముఖ్యమైన బంగారు నాణెం - ఫానం
- వర్తకులు, దొంగల భయం కారణంగా గుంపులుగా, బయలు దేరేవారు. వీరినే 'భిదారులు' అనేవారు. వర్తక సంఘాలను సమయములు అనేవారు.
- వర్తకులు ప్రభుత్వ అధికారులకు చెల్లించే పన్నును 'హెర్జుకం' అనేవారు.
- విదేశీ వర్తకానికి అతి ముఖ్యమైన ఓడరేవు - భత్కల్

- తూర్పు తీరంలో ప్రధానమైన ఓడురేవు - పులికాట్.
- అబ్దుల్ రజాక్ ఈ విధంగా పేర్కొన్నాడు. 'విజయనగరం లో రత్నాలను రాశులుగా పోసి విక్రయించారు'.
- నికోలో కొంటి ఈ క్రింది విధంగా పేర్కొన్నాడు. 'విజయనగరం 60 మైళ్ళ చుట్టు కొలతతో 7 - ప్రాకారాలతో విరాజిల్లింది''

## మతం

- విజయనగర రాజులు పరమత సహనమును పాటించారు.

- ఆకాశభైరవ కల్పం అనే ప్రముఖ సంస్కృత గ్రంథంలో 'దీపావళి' గురించి వివరించడం జరిగింది.
- సురవరం ప్రతాపరెడ్డి రచించిన 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర' గ్రంథం ప్రకారం విజయనగర ప్రజలు ఏరువాక పౌర్ణమి బాగా జరుపుకునేవారు.
- కదిరిపతి రచించిన 'శుకసప్తతి' ప్రకారం విజయనగర కాలంలో సంక్రాంతి పండుగను 'పనుల పొంగళి' అని పిలిచేవారు.
- విజయనగరమును పాలించిన మొదటి రాజవంశము అయిన సంగమ వంశం శైవ మతాన్ని అనుసరించింది.
- విజయనగర కాలంలో శ్రీశైలం, త్రిపురాంతకం, శ్రీకాళహస్తిలు శైవ మత ప్రధాన కేంద్రాలుగా ఉండేవి.
- విజయనగరమును పాలించిన సాళువ, తుళువ, ఆరవీటి వంశాలు వైష్ణవ మతమును అవలంభించాయి.
- తుళువ, ఆరవీటి వంశరాజులు తిరుపతి శ్రీవేంకటేశ్వర స్వామిని కులదైవముగా భావించారు.
- శ్రీకృష్ణదేవరాయలు తిరుమలలో శ్రీవేంకటేశ్వర దేవాలయ కళ్యాణ మండపమును, ముఖద్వారా ప్రాకారములను నిర్మించాడు.
- అచ్యుతరాయలు తిరుమలలో పట్టాభిషేకం చేసుకున్నాడు.

- రెండవ వెంకటపతిరాయలు తన నాణెముల మీద “ఓం వేంకటేశ్వరాయనమః” అని ముద్రించాడు.
- రెండవ వెంకటపతిరాయల ఆస్థానంలో 'తాతాచార్యులు అనే ప్రముఖ వైష్ణవ మత విద్వాంసుడు ఉండేవాడు.
- ఆరవీటి వంశం వారికి సామంతుడయిన “అనంతరాజు' తిరుమల కొండకు మెట్లను, తిరుపతిలో "గోవింద రాజుల స్వామి దేవాలయము”ను నిర్మించాడు.
- విజయనగర కాలంలో తిరుపతి, కంచి వైష్ణవ మతానికి ప్రధాన కేంద్రాలుగా ఉండేవి.
- ద్వైత విశిష్టా ద్వైతం ప్రకారం వైష్ణవ మతంలో తెంగలై, వడగలై అనే రెండు శాఖలు ఏర్పడినవి.
- వీరశైవ మతస్థుడు అయిన శాంతరంగప్ప జైనులను ఇబ్బందులకు గురి చేయగా, శ్రీకృష్ణ దేవరాయలు అతనిని దండించారు.
- శ్రీకృష్ణదేవరాయలు జనకంచికలోని త్రైలోక్యనాథ్ దేవాలయానికి భూమిని దానం చేశాడు.
- 2వ దేవరాయలు విజయనగరంలో ముస్లింల కొరకు ఒక మసీదును నిర్మించాడు.

- ఆలియ రామరాయలు ముస్లింల కొరకు ప్రత్యేకంగా తురకవాడను ఏర్పాటు చేశాడు.
- ఆరవీటి 2వ వెంకటపతిరాయలు చంద్రగిరి, వెల్లూరులలో చర్చిల నిర్మాణమునకు పోర్చుగీసు వారికి అనుమతిని ఇచ్చాడు.
- పోర్చుగీసు పాలకుడు 3వ ఫిలిప్ విజయనగర పాలకులు క్రైస్తవ మతమును ఆదరిస్తున్నందుకు సంతోషంతో ఒక లేఖను విజయనగర పాలకులకు పంపించాడు.
- విజయనగర కాలంలో ఎక్కలమ్మ, సంధివీరులు, గ్రామాల గంగా, పోతురాజు, కుంబమయ, పుట్టలమ్మ, ధర్మరాజు " మొదలైన దేవుళ్లను ఆరాధించేవారు.
- విజయనగరం కాలంలో వైష్ణవమతం ఎక్కువగా వ్యాప్తి చెందబడింది.

- వీరి కులదైవం - విరూపాక్షుడు
- వీరి శాసనాలులో అంతిమపదం విరూపాక్షాయ నమః అని ఉంటుంది.
- వీరి కులగురువు - కాశీ విలాశ క్రియాశక్తి.

- రెండవ హరిహరరాయలు శ్రీశైలంలో ముఖమండపాన్ని నిర్మించాడు. మొదటి బుక్కరాయలు విజయనగరంలోని పాందుసుపారి బజార్లో పార్శ్వనాథుని దేవాలయంను నిర్మించాడు.
- శ్రీకృష్ణదేవరాయ యొక్క సామంతుడైన విరూపన్న లేపాక్షి దేవాలయంను నిర్మించాడు.

## సాహిత్యం

- విద్యారణ్యస్వామి క్రింది గ్రంథాలను రచించాడు.

1. వివేక చూడామణి
2. సంగీతసారం
3. శంకర విజయం
4. పంచదిశ
5. జీవముక్తి
6. వివేచన

- సాయనాచార్యుడు వేదాంత ప్రకాశిక రచించాడు.
- మాధవుడు ధర్మనాదపురం రచించాడు.

- తిమ్మరసు బాలభారతంపై మనోరమ అనే పేరుతో వ్యాఖ్యానం రచించాడు.
- వెంకటాచార్యులు (అన్నమయ్య మనవడు) శకుంతలా పరిణయం, శ్రీపాద మహత్యం రచించాడు.
- వేదాంత దేశికుడు 'యాదవాభ్యుదయం' రచించాడు.

- మొదటి బుక్కరాయల కాలంలో నాచనసోముడు ఉత్తర హరివంశంను రచించి హరిహరదేవునికి అంకితం చేశాడు.
- నాచనసోముడికి 'అష్టభాషా మహాకవి' అనే బిరుదు కలదు.
- సాళువ నరసింహరాయలు ఆస్థాన కవి అయిన పిల్లలమర్రి పినవీరభద్రుడు 'శృంగార శాకుంతలం' అనే రచనను చిల్లర వెన్నెయ్యమాత్యునికి, 'జైమిని భారతం' అనే రచనను సాళువ నరసింహరాయలకు అంకితమిచ్చాడు.

## విజయనగర రాజ్యాన్ని సందర్శించిన విదేశీ యాత్రికులు

1. ఇబన్ బటూటా

- ✓ ఇతని అసలు పేరు అబ్దుల్లా అబ్దుల్లా
- ✓ ఇతను మొరాకో దేశస్థుడు.

- ✓ మొదటి హరిహరరాయల కాలంలో విజయనగర రాజ్యాన్ని దర్శించాడు.
- ✓ విజయనగర రాజ్యాన్ని సందర్శించిన తొలి విదేశీ యాత్రికుడు.
- ✓ ఇతను రచించిన గ్రంథం కితాబ్-ఉల్- రెహా. ఇందులో విజయనగర రాజ్య స్థాపనా కాలం నాటి పరిస్థితుల గురించి వివరించాడు.

## 2. నికోలో డి కాంటి

- ✓ ఇతడు ఇటలీలోని వెనిస్ నగరవాసి.
- ✓ మొదటి దేవరాయల కాలంలో వచ్చాడు.
- ✓ రెండవదేవరాయ కాలంలో కొనసాగాడు
- ✓ విజయనగరంలో 90వేలమంది సైనికులు ఎల్లప్పుడూ యుద్ధానికి సిద్ధంగా ఉండేవారని తెలిపాడు.
- ✓ మొదటి దేవరాయలకు 12వేలమంది భార్యలున్నారని వెల్లడించాడు.
- ✓ రాజ్యంలో బహుభార్యత్వం, సతీసహగమన ఆచారాలు ఉన్నాయని పేర్కొన్నాడు.
- ✓ విజయనగరంను 'బిజన గలియా' అనే పేరుతో - ప్రస్తావించాడు.

## 3. అబ్దుల్ రజాక్

- ✓ ఇతను పర్షియా (ఇరాన్) దేశస్థుడు.
- ✓ రెండవ దేవరాయల కాలంలో విజయనగరం సందర్శించాడు.
- ✓ ఇతను పర్షియా చక్రవర్తి ఖుస్రొ రాయబారిగా విజయనగరం వచ్చాడు.
- ✓ హంపి నగరంలో రత్నరాశులను రహదారులపై పోసి కొలిచి అమ్మేవారని తెలిపాడు.
- ✓ ప్రజలకు గులాబీలంటే ఇష్టమని పేర్కొన్నాడు.
- ✓ మైసూరులో జరిగే నవరాత్రి ఉత్సవ గొప్పతనం గురించి వివరించాడు.
- ✓ విజయనగర సామ్రాజ్యంలో 300లకు పైగా ఓడరేవులు ఉన్నాయని తెలిపాడు.

## 4. నికిటిన్

- ➢ ఇతడు రష్యా దేశస్థుడు.
- ➢ రెండవ దేవరాయల కాలంలో వచ్చాడు.
- ➢ ఇతను గుర్రాల వ్యాపారి.

- విజయనగర సామ్రాజ్య అశ్వకదళం గురించి తెలిపాడు.

5. డొమింగోపేజ్

- ఇతను పోర్చుగల్ దేశస్థుడు.
- శ్రీకృష్ణదేవరాయల కాలంలో వచ్చాడు.

6. బార్బో జా

- పోర్చుగల్ దేశస్థుడు.
- ఇతడు కూడా శ్రీకృష్ణదేవరాయల కాలంలోనే వచ్చాడు.
- డొమింగో పేజ్ అనంతరం పోర్చుగల్ రాయబారిగా విజయ నగర రాజ్యంలోకి ప్రవేశించాడు.
- దేవదాసీ వ్యవస్థను గురించి వివరణ.

7. ఫెర్నాండో న్యూనిజ్

- పోర్చుగల్ దేశస్థుడు
- అచ్యుత దేవరాయల కాలంలో వచ్చాడు.
- శ్రీకృష్ణదేవరాయల మరణానంతరం విజయనగర రాజ్య స్థితిగతులను గురించి వివరించాడు.

➢ సతీసహగమన ఆచారం అమలులో ఉన్నట్లు పేర్కొ న్నాడు.

# మొఘల్ సామ్రాజ్యం

➢ మొఘల్ సామ్రాజ్యంను బాబర్ స్థాపించాడు

➢ ఇతని అసలు పేరు జహీరుద్దీన్ మొహ్మద్ బాబర్

➢ టర్కీ భాషలో బాబర్ అనగా సింహం

➢ ఇతని తండ్రి పేరు మీర్జా ఉమర్

➢ మీర్జా ఉమర్ ఆఫ్ఘనిస్థాన్ ఉజ్జెకిస్తాన్ లో ఫర్వా్న పాలకుడు.

➢ బాబర్ తండ్రి తరపున తైమూర్ ఇలాంగ్ వంశానికి చెందినవాడు. బాబర్ తల్లి తరపున చెంఘీజ్ ఖాన్ వంశానికి చెందినవాడు.

➢ బాబర్ ఇతాయి తెగకు చెందినవాడు.

➢ బాబర్ 11 సం||ల వయస్సులో ఉమర్ మీరా మరణానంతరం పర్ఘాన పాలకుడయ్యాడు.

➢ బాబర్ మొట్టమొదటిసారిగా 1519లో ఇండియాపై దాడి చేశాడు.

- బాబర్ మొదటి దాడిలో వాయువ్య భారత్ లో భీరా ప్రాంతంపై దాడి చేశాడు.
- బాబర్ భీరా వద్ద (మొట్టమొదటిసారిగా) గన్ పౌడర్ ఉపయోగించాడు.

## బాబర్(1526-30)

### మొదటి పానిపట్టు యుద్ధం (1526 , ఏప్రిల్ 21)

- ✓ మొదటి పానిపట్టు యుద్ధంలో బాబర్ ఇబ్రహీంఖాన్ లోడీని ఓడించి ఢిల్లీలో మొఘలుల పాలనను స్థాపించాడు.
- ✓ ఈ యుద్ధంలో ఇబ్రహీంకు సహకరించింది రాజా విక్రమ్ జిత్ (గ్వాలియర్ పాలకుడు)
- ✓ బాబర్ ఈ యుద్ధంలో  రూమి(గొయ్యి), తులుగుమ (అశ్వక దళం) అనే యుద్ధ తంత్రాలను ఉపయోగించాడు.

### కాణ్వా యుద్ధం (1527)

- ✓ కాణ్వా యుద్ధంలో మేవార్ పాలకుడు రాణా సంగ్రామ్ సింగ్ ను ఓడించాడు.

- ✓ ఈ యుద్ధంలో బాబర్ రాణా సంగ్రామ్ సింగ్ పై జిహాద్ ప్రకటించాడు.
- ✓ ఈ యుద్ధంలో విజయం సాధించిన తర్వాత బాబర్ గాజీ బిరుదు పొందాడు.
- ✓ ముస్లింలపై 'టంగా'(స్టాంప్ డ్యూటీ) అనే పన్ను రద్దు చేశాడు.
- ✓ ఈ యుద్ధ విజయం భారత్ లో బాబర్ స్థానం సుస్థిరం చేసింది.

**రాణా సంగ్రామ్ సింగ్ బిరుదులు :**

1) మాన్ ఆఫ్ హండ్రెడ్ బ్యాటిల్స్

2) ఫ్రాంగ్మెంటెడ్ సోల్జర్

- ✓ రాణా సంగా యొక్క తాత రాణా కుంభా(1433-68) మాళ్వాపై విజయానికి చిహ్నంగా చిత్తోడ్లో కీర్తిస్తంభాను నిర్మించాడు.
- ✓ 1528 లో చందేరీ యుద్ధంలో మాళ్వా పాలకుడు మేధినీ రాయ్ ను ఓడించి, చందేరీ కోటను, మాళ్వాను ఆక్రమించాడు.
- ✓ 1529 లో గోగ్రా యుద్ధంలో నుస్రత్ షా, మొహ్మద్ షా లను ఓడించి బెంగాల్ ను ఆక్రమిం చాడు.

- ✓ 1530 లో బాబర్ మరణించాడు. (ఇతని మరణం గురించి గుల్బదన్ బేగం తన హుమయూన్ నామా పుస్తకంలో పేర్కొంది).
- ✓ బాబర్ తన ఆత్మకథ బాబర్ నామాను టర్కీ భాషలో రచించాడు. దీన్నే తజుక్-ఇ-బాబరి అని కూడా అంటారు.
- ✓ అందువల్లనే బాబర్ను స్వీయ చరిత్రల రారాజు అంటారు.
- ✓ అతని యొక్క అమీరులు అతనికి, బాబర్(సింహం / పులి) అనే బిరుదు ఇచ్చారు.
- ✓ బాబర్ తన స్వీయగ్రంథమైన తజుక్-ఇ-బాబరిలో హిందుస్థాన్ ను "జనంతో నిండిన విశేషమైన ఉత్పత్తి కలిగిన చాలా విశాలమైన దేశం అని" అద్భుత దేశం గా వర్ణించాడు.
- ✓ ఇతను మస్నవీ అనే పుస్తకం కూడా రచించాడు.
- ✓ బాబర్ కాలంలో కాశ్మీర్ పాలకుడైన మీర్జా హైదర్ , తారిక్-ఇ-రషీదీ అనే పుస్తకాన్ని రచించాడు.

## హుమయూన్(1530-40, 1555-56)

- ✓ హుమయూన్ అనగా అదృష్టవంతుడు.
- ✓ 1530 - డిసెంబర్ 29న హుమయూన్ మొఘల్ చక్రవర్తిగా పట్టాభిషేకం చేశాడు.

- ✓ 1532 లో దౌరా యుద్ధంలో మొహమ్మద్ లోడిని ఓడించాడు.
- ✓ 1585 లో మాండాసోర్ యుద్ధంలో గుజరాత్ పాలకుడు బహదూర్ షాను ఓడించాడు.
- ✓ 1537 లో చునార్ యుద్ధంలో షేర్షాను ఓడించి బెంగాల్ లో గౌడ ప్రాంతం వరకు దండయాత్ర కొనసాగిం చాడు.గౌడ లో కొన్ని నెలలపాటు విలాసవంతమైన జీవితం గడుపుతూ దానికి జన్నతాబాద్(స్వర్గాల నగరం) అని పేరు పెట్టాడు.
- ✓ ఆ సమయంలో ఆగ్రాలో హుమయూన్ సోదరుడు హిందాల్ తానే మొగల్ చక్రవర్తినని ప్రకటించుకున్నాడు.
- ✓ 1539లో చౌసా యుద్ధంలో షేర్షా హుమయూన్ ను ఓడించాడు.
- ✓ హుమయూన్ తన ప్రాణాలను రక్షించు కొనుటకు కర్మనాసా నదిలో దూకాడు.అతని జనరల్ నిజాం షా హుమయూన్ ప్రాణాలు కాపాడాడు.
- ✓ 1540 లో బిల్ గ్రామ్/కనౌజ్ యుద్ధంలో షేర్షా హుమయూన్ ను పూర్తిగా ఓడించాడు. దీంతో హుమయూన్ తన రాజ్యం కోల్పోయి మధ్యభారతదేశ అడవులకు చేరాడు.
- ✓ 1541 లో మధ్య భారతదేశ అడవులలో హమీద(భాను) బేగంను వివాహం చేసుకున్నాడు.

- ✓ **1542 లో రాజస్థాన్-సింధ్ లోని అమర్ కోట్ (ప్రస్తుతం పాకిస్తాన్ సింధ్ లోని ఉమర్ కోట్) పాలకుడు రాజా వీర్ సల్/రాణాప్రసాద్ ఆస్థానంలో హుమయూన్, హమీదాబాను బేగంకు అక్బర్ జన్మించాడు.**
- ✓ **అక్బర్ ను మహామంగ పెంచింది.**
- ✓ **1545 లో హుమయూన్, భానుబేగం పర్షియా చేరుకున్నారు.**
- ✓ **అప్పటి పర్షియా పాలకుడు షాథామా/ (సఫావిద్ వంశం) సహాయాన్ని హుమయూన్ అర్థించాడు.**
- ✓ **1553 లో పర్షియా సహాయంతో హుమయూన్ కాబూల్ పాలకుడు కమ్రాన్ ను ఓడించి అతన్ని గుడ్డివాణ్ణి చేశాడు.**
- ✓ **ఇక్కడే హుమయూన్ తను పోగొట్టుకున్న అక్బరను మరలా కలిశాడు.**
- ✓ **అక్బరను పంజాబ్ కు పాలకుడిని చేసి బైరంఖాన్ ను అతనికి సంరక్షకుడిగా నియమించాడు.**
- ✓ **1555 లో మచ్చివార, సర్ హింద్ యుద్ధాలలో సికిందర్ ను ఓడించి మరలా ఢిల్లీపై మొఘలులు పాలనను స్థాపించాడు.**
- ✓ **1556 లో దీపన్వాలో తన వ్యక్తిగత గ్రంథాలయం షేర్ మండ లో మెట్ల పైనుండి జారిపడి ప్రమాదవ శాత్తు మరణించాడు. -**

- ✓ హుమయూన్ తులాభారంను ప్రవేశపెట్టాడు.
- ✓ హుమయూన్ దస్తాన్-ఇ-అమీర్ హంజా అనే పెయింటింగ్ వేయించాడు.
- ✓ హుమయూన్ కు పరమ శత్రువు హుమయూనే. అతనికి గల నల్లమందు తినే వ్యసనం అతని పతనానికి కారణం.
- ✓ ఇతని మరణానంతరం హేమూ ఢిల్లీని ఆక్రమించి కొన్ని రోజులపాటు పాలించాడు.
- ✓ హేమూ ఢిల్లీకి చివరి హిందూ పాలకుడు
- ✓ బెంగాల్ పాలకుడు ఆలీ అదిల్ షా హేమూకు 'విక్రమజిత్' అనే బిరుదును ఇచ్చాడు.
- ✓ హుమయూన్ సమాధిని అతని భార్య హాజీ బేగం/ హమిదాభాను బేగం ఢిల్లీలో నిర్మించింది.
- ✓ పాలరాయి ని మొట్టమొదటిసారిగా ఈ సమాధి నిర్మాణంలో ఉపయోగించారు. దీని ఆధారంగానే తాజ్ మహల్ నిర్మించబడింది.

## సూర్ వంశం(1540-55)

- సూర్ వంశాన్ని షేర్షా(1540-45) స్థాపించినవాడు
- షేర్షా తండ్రి పేరు : హసన్
- ఇతని అసలు పేరు ఫరీద్
- ఇతను ఆఫ్ఘనిస్థాన్కు చెందినవాడు
- ఇతని తండ్రి ఒక రెవెన్యూ అధికారి
- ఇతను జోన్ పూర్ లో సంస్కృతం, పర్షియా భాషలను నేర్చుకున్నాడు.
- బీహార్ పాలకుడు బహర్ ఖాన్ లోహనీ వద్ద ఉపాధ్యాయుడుగా పనిచేశాడు.
- తర్వాత రెవెన్యూ శాఖలో డిప్యూటీ వకీల్ దార్ గా పని చేశాడు.
- బహర్ ఖాన్ లోహనీ, ఫరీద్ కు 'షేర్ ఖాన్' అనే బిరుదు ఇచ్చాడు.
- 1530 లో చునార్ పాలకుడు మరణంతో అతని వితంతువు ల్మా లికను వివాహం చేసుకొని చూనార్ పాలకుడయ్యాడు.

- 1533 లో తన బద్ద శత్రువు నుస్రత్ ను సూరజ్ ఘర్ యుద్ధంలో ఓడించాడు.
- ఇతను నుస్రత్ షా పై జిహాద్ ప్రకటించాడు.
- 1537 లో చునార్ యుద్ధంలో హుమయున్ చే ఓడించబడ్డాడు.
- 1539 లో చౌసా యుద్ధంలో హుమయూన్ ను ఓడించాడు.
- 1540 లో బిల్ గ్రామ్/కనౌజ్ యుద్ధంలో హుమయూన్ను ఓడించి షేర్షా బిరుదు పొంది ఢిల్లీ పాలకుడయ్యాడు.
- 1545 లో కలింజర్ కోటను అక్రమిస్తున్నప్పుడు గన్ పౌడర్ పేలుడులో ప్రమాదవశాత్తు మరణించాడు. (అప్పటి కలింజర్ రాజు కిరాత్ సింగ్)
- షేర్షా తన 5 సం||ల పరిపాలనా కాలంలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టాడు.క్షేత్ర స్థాయిలో ఉన్న ఉద్యోగులపై ప్రధానంగా తన దృష్టిని సారించాడు.
- గ్రామాలలో శాంతి పరిరక్షణ కొరకై ముకద్దమ్ అనే పోలీసు అధికారి ఉండేవాడు.
- గ్రామాలలో జరిగే నేరాలకు ముకద్దమను బాధ్యులను చేసేవాడు.
- బదిలీల విధానంను ప్రవేశపెట్టాడు.

- ఉన్నత అధికారులను ప్రతీ 2 సం||లకు ఒకసారి బదిలీ చేసేవాడు.
- ఇతను భూమిని 3 రకాలుగా విభజించాడు.

1) ఉత్తమం 2) మధ్యమం 3) అధమం

- రెవెన్యూ వసూళ్లలో 3 పద్ధతులను అవలంభించాడు.

1) గల్లాబక్షి - పంట ఆధారంగా శిస్తు వసూలు జరిగేది

2) కంకుట్ - భూమి సారవంతం ఆధారంగా శిస్తు వసూలు జరిగేది

3) జప్తి - ఒప్పందం ఆధారంగా శిస్తు వసూలు జరిగేది

- భూమిని కొలుచుటకు సికిందర్-ఇ-గజ్ ను ఉపయోగించాడు. ఈ కొలత కొరకు జరీబ్ అనే కర్రను ఉపయోగించాడు.
- రైతులకు పట్టాలు ఇచ్చి వారి వద్ద నుండి కుబిలియాత్ పత్రం తీసుకొనేవాడు.

**నిర్మాణాలు :-**

1. పురానా ఖిలా (ఓల్డ్ ఫోర్ట్ ) ఢిల్లీ లో కలదు

2. ససారామ్ (షేర్షా సమాధి. దీని శిల్పి అలీవల్ ఖాన్) బీహార్ లో కలదు

**3. గ్రాండ్ ట్రంక్ రోడ్ - బెంగాల్ లోని సోనారాం నుండి పాక్ లో అటోక్ వరకు వేయించాడు.**

**రహదారులు - ఆగ్రా - మండూ**

**- ఆగ్రా - జోద్ పూర్**

**- ఆగ్రా-చిత్తోర్**

- ➢ షేర్షా వెండి రూపాయి నాణెములను, రాగి నాణెములను ప్రవేశపెట్టాడు.
- ➢ ఇతని కాలంలో బంగారు నాణెములను అష్రఫీ అనేవారు.
- ➢ ఇతని కాలంలో ఆస్థాన చరిత్రకారుడు అబ్బాస్ షేర్వాణీ తాజూక్-ఇ-షేర్షాహీ అనే పుస్తకం రాశాడు.
- ➢ ఇతని ఆస్థాన కవి మాలిక్ మొహ్మద్ జైసీ పద్మావతి పుస్తకం రచించాడు.
- ➢ ఇతని రెవెన్యూ మంత్రి రాజా తోడర్మల్
- ➢ షేర్షా తర్వాత సూర్ పాలకులు

  -ఇస్లాం షా మరియు సికిందర్ సూర్

✓ ఇస్లాం షా 'జలాఖాన్' అనే బిరుదు పొందాడు.

భారత దేశ చరిత్రకు సంబందించిన 7250 పూర్తి ఉచిత ప్రాక్టీస్ బిట్స్ మరియు స్టడీ మెటీరియల్ పొందుటకు ఇక్కడ క్లిక్ చేయండి

## అక్బర్(1556-1605)

- ఇతని అసలు పేరు జలాలుద్దీన్ మహమ్మద్
- అక్బర్ సంరక్షకుడు బైరాంఖాన్
- అక్బర్ గురువు అబ్దుల్ లతీఫ్ (ఇతను అక్బరు సులేకుల్/సర్వ మానవ సౌభ్రాతృత్వంను/ విశ్వ శాంతిని బోధిం చాడు) .
- అక్బర్ భార్యలు -

1) రుకయా సుల్తానా బేగం

2) సల్మా సుల్తానా బేగం (బైరాంఖాన్ భార్య)

3) హర్కాబాయ్ (జోధాబాయ్)

- జోదాభాయ్ బిరుదు - మరియం ఉస్ జమానీ
- అక్బర్ పెంపుడు తల్లి మహం అంగ (కుమారుడు ఆదంఖాన్)
- అక్బరకు పాలిచ్చిన తల్లి - జీజీ అంగ (భర్త అతాగాఖాన్)
- 1556 ఫిబ్రవరి 14న కలనౌ లో పట్టాభిషేకం చేసినపుడు అతని వయస్సు 14 ఏళ్లు.
- 1556 లో 2వ పానిపట్టు యుద్ధంలో బైరాంఖాన్ హేమూను వధించిన తర్వాత అక్బర్ మొఘల్ చక్రవర్తి అయ్యాడు.
- ఈ సందర్భంగా అక్బర్ బైరాంఖాన్ కు ఘాజీ అనే బిరుదు ఇచ్చాడు.

- అక్బర్ పట్టాభిషేకం పంజాబ్ లోని కలశౌర్ లో జరిగింది.
- 1560 లో బైరాంఖాన్ తిరుగుబాటు చేశాడు. కానీ అతను అణిచివేయబడి మక్కాకు పంపబడ్డాడు. మార్గ మధ్యంలో గుజరాత్ - సింధ్ వద్ద బైరాంఖాన్ ఒక పఠాన్ అయిన హాజీఖాన్ మేవాతిచే హత్యకు గురయ్యాడు.
- 1562 లో బానిసత్వంను రద్దు చేశాడు
- 1563 లో తీర్థయాత్రలపై పన్నును రద్దు చేశాడు
- 1564 లో జిజియా అనే మత పన్ను రద్దు చేశాడు
- 1571 లో రాజధానిని ఆగ్రా నుండి ఫతేపూర్ సిక్రీకి మార్చాడు.
- 1575 లో ఇబాదత్ ఖానా అనే ప్రార్థనా మందిరం నిర్మించాడు.
- 1576 లో హల్దీఘాట్ యుద్ధంలో అక్బర్ మన్సబ్ దార్ మాన్ సింగ్ మేవాడ్ పాలకుడైన రాణా ప్రతాప్ సింగను ఓడించాడు.
- 1579 లో గుజరాత్ పై విజయానికి గుర్తింపుగా ఫతేపూర్ సిక్రీలో బులంద్ దర్వాజను నిర్మించాడు.
- 1581 లో ఇబాదత్ ఖానాలో మత చర్చలు అంతమయ్యా యి.
- 1582 లో దీన్-ఇ-ఇలాహి (తాహిద్-ఇ-ఇలాహిను తన వ్యక్తి గత మతంగా ప్రకటించాడు. (షేక్ ముబారక్ యొక్క మర్దర్ ఆధారంగా)

- 1601 లో అక్బర్ చివరిగా ఆసి ఘడ్ కోట ను ఆక్రమించాడు
- 1605 లో అక్బర్ మరనించాడు

## అక్బర్ ఆస్థానంలో ప్రముఖులు

- **అబుల్ ఫజల్ :** ఆస్థాన కవి, అక్బర్ నామ/ ఐనీ అక్బరీని రచించాడు.
- **అబుల్ ఫైజీ :** అబుల్ ఫజల్ సోదరుడు

  భగవద్గీతను పర్షియాలోకి అనువాదించాడు.

- **బదౌనీ :** ఆస్థాన చరిత్రకారుడు. ముక్తకా-ఉల్-తవారిక్ ని రచించాడు.
- **తోడర్ మల్ :**రెవెన్యూ మంత్రి. ఇతని సలహా మేరకు - అక్బర్ ఐనీ దాసలా/బందోబస్తు విధానంను ప్రవేశపెట్టాడు.

ఈ విధానం ప్రకారం ఒక ప్రాంతం యొక్క శిస్తు ఆ ప్రాంతంలో గత 10 సం||ల్లో పండిన పంట, వాటి ధర - ఆధారంగా నిర్ణయిస్తారు.

- **తాన్సేన్:** ఇతను ఆస్థాన సంగీతకారుడు. ఇతని బిరుదు సంగీత సామ్రాట్. ఇతను గ్వాలియర్కు చెందినవాడు ఇతను మేగ్, హిండోల్, రాగదీపిక - రాగాలు రచించాడు.
- **బీర్బల్** - ఇతను ఆస్థాన విదూషకుడు (హాస్యకారుడు) ఇతని అసలు పేరు మహేష్ దాస్ ఇతను అక్బర్ యొక్క దిన్-ఇ-ఇలాహిలో చేరిన మొదటి వ్యక్తి ఇతను కైబర్ కనుమ వద్ద చంపబడ్డాడు.
- **భగవాన్ దాస్, మాన్ సింగ్ :** వీరిద్దరూ ఉన్నత మన్సబ్ దార్లు
- **అబ్దుల్ రహీం ఖాన్-ఇ-ఖానా :** బైరాంఖాన్ కుమారుడు

- ఇతను జహంగీర్ గురువు

-బాబర్ నామాను టర్కీ భాష నుండి పర్షియాలోకి అనువదించాడు. (బాబర్ నామను మొదటిగా జైఖాన్ పర్షియాలోకి అనువదించాడు)

- **ఖ్వాజా అబ్దుల్ సమద్** - చిత్రకారుడు.

✓ ఇతని కలం పేరు షరీన్ కలమ్ (తియ్యని కలం)

- **హుస్సేన్ కాశ్మీరీ** - లిఖితకారుడు. ఇతని కలం పేరు -జరీమ్ కలమ్ (బంగారు కలం)

## అక్బర్ ఆస్థానంలో నవరత్నాలు :

1. అబ్దుల్ రహీంఖాన్-ఇ-ఖాన్
2. అబుల్ ఫజల్
3. బీర్బల్
4. ఫైజీ
5. హమిమ్ హమన్
6. మాన్సింగ్
7. ముల్లా దోపియాజ
8. తాన్సేన్
9. తోడర్మ ల్

- అక్బర్ మన్సబ్ దారీ విధానం ఇది మొఘలుల మిలిటరీ వ్యవస్థ
- దీనిని 1570లో అక్బర్ ప్రవేశపెట్టాడు
- మూడు తరహా మన్సబ్ దార్లు ఉండేవారు

1) **మన్సబ్ దార్ :** 500 కంటే తక్కువ సైనికులకు అధిపతి

2) **అమీర్:** 500-2500 మంది సైనికులకు అధిపతి

3) **అమీర్-ఇ-ఆజమ్ : 2500 కంటే ఎక్కువ మంది సైనికులకు అధిపతి**

**అశ్వక దళంలో 3 రకాల అధిపతులు ఉండేవారు.**

**1) సే ఆస్పా - 3 గుర్రాలు ఉంటాయి**

**2) దో ఆస్పా - 2 గుర్రాలు ఉంటాయి**

**3) నీమ్ సవార్ - 1 గుర్రం ఉంటుంది**

- **అక్బర్ కాలంలో అత్యధిక మన్సబ్ దార్ ర్యాంక్ -7000**

- **7000 ర్యాంక్ పొందిన ఇద్దరు మన్సబ్దార్లు**

  **- మాన్ సింగ్ మరియు మీర్జా అజీజ్ కోకా**

**దీన్-ఇ-ఇలాహి**

- **ఈ మతం ప్రకారం ప్రతి ఉదయం చక్రవర్తి సూర్యున్ని పూజించేవాడు.**

- **తన రాజోద్యోగులలో 'మాన్సింగ్' ఈ మతాన్ని అనుసరించడానికి నిరాకరించాడు.**

- అక్బర్ తన గురువు అబ్దుల్ లతీఫ్ బోధించిన సులేకుల్ ఆధారంగా దీన్-ఇ-ఇలాహిని ప్రకటించాడు.
- ఈ మతాన్ని ప్రకటించక ముందు అక్బర్ ఇబాదత్ ఖానాలో మత చర్చలు నిర్వహించాడు. ఈ మత చర్చల్లో పాల్గొన్నవారు - 1) హిందూ మతం - పురుషోత్తమ్, దేవి

2) క్రిస్టియానిటీ - అక్వావిరా, మాన్సరేట్

3) జైన మతం - హేరవిజయ సూరి(జగద్గురు, యుగప్రదాన్)

4) జొరాస్ట్రియన్ - నవసారి మహారాజు రాణా

- అక్బర్ దీన్-ఇ-ఇలాహి ప్రకటించిన తర్వాత ఇన్సాన్-ఇ - కమీన్ అనీ బిరుదు పొందాడు.
- అక్బర్ మత విషయాల్లో చక్రవర్తిని సర్వాధికారిని చేస్తూ అమోఘుత్వ ప్రకటన జారీ చేశాడు.

## నిర్మాణాలు

1) ఆగ్రాకోట

దీని ఆర్కిటెక్ట్ -ఖాసిం ఇది భారత్ లో అతి పటిష్టమైన కోట దీనిని రాజపుత్రులు కోటల ఆధారంగా నిర్మించాడు దీని లోపల ముఖ్య కట్టడాలు 1) అక్బరీ మహల్ 2) జహంగరీ మహల్ 3) ముసామమ్ బురుజు 4) అమరసింహ ద్వారం

## 2) ఫతేపూర్ సిక్రీ

దీని ఆర్కిటెక్ట్ -బహావుద్దీన్ ఫతేపూర్ సిక్రీలో జామా మసీదు అద్భుతమైన కట్టడం. ఆగ్రాకు దగ్గరలో ఉంది

దీనిలో ముఖ్య కట్టడాలు 1) బులంద్ దర్వాజ 2) ఇబాదత్ ఖానా 3) పంచ్ మహల్ (బౌద్ధ మత ప్రభావం దీనిపై ఉంది) 4) జోదాబాయి ప్యాలెస్ 5) బీర్బల్ భవంతి 6) టర్కీ సుల్తానా ప్యాలెస్

## సాంఘిక సంస్కరణలు

- హిందువుల తిరునాళ్లు, ఉత్సవాలలో అక్బర్ స్వయంగా పాల్గొన్నాడు.
- బాల్య వివాహాలు, చిన్న పిల్లలను చంపటం(బలి) నిషేధించబడ్డాయి.

- హిందూ వితంతు పునర్వివాహం చట్టబద్ధం చేయబడింది.
- సతీ సహగమన నిషేధాన్ని ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించాడు
- జంతువధ నిషేధించబడింది.
- అక్బర్ , ఫతేపూర్ సిక్రీలో ఆడపిల్లలకు పాఠశాలలను స్థాపించాడు.
- షేక్ సలీం చిస్తి ఆశీర్వాదంతో అక్బర్, మరియమ్ కు జన్మించిన బిడ్డకు సలీమ్ అని పేరు పెట్టినప్పటికినీ అక్బర్ ప్రేమగా ఆ బిడ్డను 'షేక్ బాబా' అని పిలుచుకునేవాడు.

## జహంగీర్ (1605-27)

- తల్లి పేరు హీరాకున్వారి లేదా మరియమ్-ఉస్ -జమాని/జోదా (అమీర్ పాలకుడు రాజా బారామల్ కుమార్తె, భగవాన్ దాస్ సోదరి).
- 1605 లో నూరుద్దీన్ మహమ్మద్ సలీం జహంగీర్

(విశ్వాన్ని జయించాడు) అనే బిరుదు పొంది మొఘల్ చక్రవర్తి అయ్యాడు.అదే సం||లో 12 ఇస్లామిక్ చట్టాలను ప్రకటించాడు.

- 1606 లో జహంగీర్ పై తిరుగుబాటు చేసిన అతని పెద్ద

కుమారుడు ఖుస్రూ, మీర్జాకు అర్జున్ దేవ్ సహకరించాడు. దీనితో సిక్కుల 5వ గురువు అర్జున్ దేవ్ ఉరి తీయబడ్డాడు.

- 1608 లో ఈస్ట్ ఇండియా కంపెనీ రాయబారి హాకిన్స్ జహంగీర్ ఆస్థానంను సందర్శించాడు.
- 1611 లో నూర్జహాన్ ను వివాహమాడాడు.
- 1614 లో మేవాడ్ అమరసింహను ఓడించాడు.
- 1615 లో బ్రిటీష్ రాయబారి సర్ థామస్ రో ఇతని ఆస్థానంను సందర్శించాడు.
- 1626 లో జహంగీర్ జనరల్ మహబత్ ఖాన్ తిరుగుబాటు చేసి జహంగీరను బంధించాడు. ఈ సమయంలో నూర్జహాన్ కీలక పాత్ర పోషించి జహంగీర్ను విడిపించి మహబత్ ఖాన్ను అణిచివేసింది.
- 1627 లో జహంగీర్ మరణించాడు.
- జహంగీర్ కాలంలో చిత్రలేఖనం అత్యధికంగా అభివృద్ధి , చెందింది.
- ఇతని కాలంలో 'మసిసుర్' మినియేచర్ పెయింటింగ్ లో ప్రసిద్ధి చెందినవాడు.
- ఉస్తాద్ మన్సూర్ జంతు చిత్రలేఖనంలో ప్రసిద్ధి చెందినవాడు.

- బిషన్ దాస్ పోలికల పెయింటింగ్ కు ప్రసిద్ధి
- జహంగీర్ చివరి రోజుల్లో ఉబ్బసపు వ్యాధితో బాధపడ్డాడు
- జహంగీర్ అతడు శ్రీనగర్ వద్దగల షాలిమార్, నిషాత్ తోటలను ఏర్పరిచాడు.
- భారతదేశంలో అక్బర్ కాలంలో పొగాకు ప్రవేశపెడితే, జహంగీర్ కాలంలో పొగాకు నిషేధించబడింది.
- జహంగీర్ తన స్వీయ చరిత్ర జహంగీర్ నామాను రచించాడు. ఈ రచన ప్రకృతిపై అతనికి గల గాఢమైన అభిమానాన్ని ప్రతిబింబిస్తుంది.
- జహంగీర్ అబుల్ ఫజల్ను హత్య చేశాడు. ఇతను సింహాసనం అధిష్టించేనాటికి ఇతనికి 36 ఏళ్లు.

జహంగీర్ 12 శాసనాలు ప్రవేశపెట్టాడు. వాటిలో ముఖ్య మైనవి

1) ముక్కు చెవులు ఖండించడం ద్వారా అంగ వైకల్యం చేయడమనే క్రూరమైన శిక్షల రద్దు

2) మత్తు పానీయాలు, మత్తు మందు నిషేధం

3) కొన్ని ప్రకటిత దినాల్లో జంతువధ నిషేధం

4) రహదారుల్లో ఉచిత వైద్యశాలలు, మసీదులు, ధర్మశాలల నిర్మాణం.

5) ప్రజలకు న్యాయాన్ని చేకూర్చుటకై బంగారు గొలుసు గంటను అమర్చాడు.

- నేను ఒక గిన్నెడు ద్రాక్షా పానియానికి, ఒక పాత్ర మాంసానికి నా రాజ్యాన్ని నా ప్రియమైన రాణికి అమ్ముకొన్నా' అని - జహంగీర్ తన స్మృతులలో విచారం వ్యక్తం చేశాడు.
- జహంగీర్ అక్బర్ సమాధిని సికిందరా వద్ద నిర్మించాడు.

## నూర్జహాన్

- నూర్జహాన్ మొదటి పేరు మెహరున్నీసా.
- జహంగీర్తో వివాహం అయిన తర్వాత మొదట నూర్ మహల్ (అంత:పుర జ్యోతి) అని, ఆ తర్వాత నూర్జహాన్ (ప్రపంచజ్యోతి) అని పిలవడం జరిగింది.
- మొదటి భర్త షేర్ ఆఫ్ఘాన్
- మొహరున్నీసా, షేర్ ఆఫ్ఘాన్ కు జన్మించిన కుమార్తె లాడ్లీ బేగం
- ఈమె తండ్రి ఘియాజ్ బేగ్. ఇతని బిరుదు ఇతిముద్దేలా

- ఈమె సోదరుడు ఆసఫ్ ఖాన్,
- తన తండ్రి జ్ఞాపకార్థం ఇతిముద్దేలా అనే సమాధిని ఆగ్రాకి ' దగ్గర్లో నిర్మించింది.
- ఈ కట్టడంలో మొట్టమొదటిసారిగా పియత్రాదుర (పిట్రాడ్యూరా) విధానం ఉపయోగించబడింది. (గోడలపై ఖురాన్ శ్లోకాలను, ఇతర చిత్రాలను చెక్కడాన్ని, విలువైన రాళ్లను నగేషులుగా అమర్చడాన్ని పియత్రాదుర అంటారు)
- ఈమె గులాబీల నుండి మొదటిసారిగా సుగంధం

(సెంటు)ను తయారు చేసింది

- ఈమె కుమార్తె లాడ్లీ బేగంను షరయార్ కిచ్చి వివాహం చేసింది.
- ఈమె నూర్జహాన్ జుంటాను ఏర్పాటు చేసింది. దీనిలో సభ్యులు నూర్జహాన్, అసఫ్ ఖాన్, షాజహాన్, షరయార్ మొదలగువారు.

## షాజహాన్(1628-1658)

- షాజహాన్ పూర్తి పేరు 'ఆలా హజరత్ అబుల్ ముజాఫర్ షాహబుద్దీన్ మహమ్మద్ ఖుర్రం'.

- 1628 లో ఖుర్రం షాజహాన్ అనే బిరుదును పొంది సింహాసనంను అధిష్టించాడు.
- తల్లి పేరు తాజ్ బీబీ - బిలిస్ -మకాని (మార్వార్ రాకుమార్తె మన్మతి)
- షాజహాన్ ను అక్బర్ మొదటి భార్య రుకయ్య - సుల్తాన్ బేగం పెంచింది.
- 631-53 లో తాజ్ మహల్ నిర్మాణం జరిగింది.
- 1649 లో కాందహార్ శాశ్వతంగా భారతదేశం నుండి వేరు చేయబడింది.
- 1658 లో ఔరంగజేబు, షాజహాన్ ను తొలగించి మొఘల్ చక్రవర్తి అయ్యాడు.
- షాజహాన్ ఆగ్రా కోటలో ఉంచబడ్డాడు. షాజహాన్ కుమార్తె జహనార షాజహాన్ కు సేవ చేసింది.
- 1666 లో షాజహాన్ మరణించాడు
- ఇతను మన్సబ్ దారీ విధానంలో జమాదాని/నెలవారీ

జీతం విధానం ప్రవేశపెట్టాడు.

- శిస్తు వసూలులో ఇజారా(వేలంపాట) ప్రవేశపెట్టాడు.

## కట్టడాలు

**1) తాజ్ మహల్:**

- ✓ ఇది ముంతాజ్ మహల్ సమాధి
- ✓ ఈమె బిరుదు - మాలిక్-ఇ-జమాలీ
- ✓ దీని ఆర్కిటెక్చర్ -ఉస్తాద్ అహ్మాద్ లహోరి
- ✓ సహాయకుడు -ఉస్తాద్ షా
- ✓ దీని నిర్మాణంలో అతి ఎత్తైనది మధ్యలో ఉన్న గుమ్మటం
- ✓ దీన్ని చెక్క పునాదులతో నిర్మించారు. (భూకంపాల వల్ల .నష్టం ఉండదు)

- ➢ ఇస్లాం సాంప్రదాయం ప్రకారం కయామత్ నాడు దేవుని సింహాసనం తాజ్ మహల్ లాగా ఉంటుందని భావిస్తారు
- ➢ ముంతాజ్ ను మొదటగా బుర్హాన్ పూర్ (మహారాష్ట్రలో గల జైనాబాద్ లో పూడ్చారు. ఈమె బుర్హాన్ పూర్ లో 14వ బిడ్డకు జన్మనిచ్చి మరణించింది. 14వ బిడ్డ పేరు గౌహరాబేగం.
- ➢ ముంతాజ్ మహల్ అసలు పేరు అర్జుమంగ్ బేగం (అంజుమన్ భానుబేగం) లేదా నవాబ్ ఆలియా బేగం.
- ➢ ఈమెను ముంతాజ్ మహల్ (అంత:పుర ఆభరణం) అని కూడా పిలుస్తారు.

- ఈమెకు గుర్తుగా షాజహాన్ తాజ్ మహల్ నిర్మాణం 1631లో ప్రారంభించాడు.
- తాజ్ మహల్ ముంతాజ్ బేగం జ్ఞాపకార్థంగా యమునా నది తీరంలో నిర్మించబడింది.
- తాజ్ మహల్ నిర్మాణానికి 22 సంవత్సరాలు పట్టింది. 3 కోట్ల రూపాయలు ఖర్చయ్యాయి. 22 వేల మంది పనివారు వినియోగించబడ్డారు.

## 2 . ఎర్రకోట:

- ✓ దీని శిల్పి హమీద్
- ✓ దీనిలో నిర్మాణాలు 1) హీరామహల్ 2) మోతీమహల్ 3) రంగామహల్ (అతి ముఖ్య కట్టడం) 4) షీష మహల్ 5) పెర్ల్ మసీదు (ఔరంగజేబు నిర్మించాడు) 6) దివానీ ఖాస్

- ✓ తన ఆస్థానం లో షాజహాన్ కోహినూర్ వజ్రం, నెమలి సింహాసనంను ఉంచాడు.
- ✓ ఇక్కడ ఒక శ్లోకం లభ్యమైంది. "ప్రపంచంలో స్వర్గమంటూ ఉంటే అది ఇదే అది ఇదే'

✓ మీర్ జుమ్లా , షాజహాను కు కోహినూర్ వజ్రం ఇచ్చాడు. (అబ్దుల్లా కుతుబ్ షా మంత్రి)

## షాజహాన్ సంబందించిన ఇతర అంశాలు:

✓ షాజహాన్ పాలన తొలినాటి కాలంలో దక్కన్, గుజరాత్ లో తీవ్రమైన కరువులు సంభవించాయి.

✓ మొగల్ వాస్తు కళకు షాజహాన్ కాలం స్వర్ణయుగంగా చెప్ప వచ్చు.

✓ ఢిల్లీలోని ఎర్రకోటకు కొద్ది దూరంలో ' జామా-ఇ-మసీదు' ప్రపంచంలోని పెద్ద మసీదులలో ఒకటి.

✓ షాజహాన్ అలీమర్షన్ ఖాన్ పర్యవేక్షణలో షాలిమర్ ఉద్యానవనాలు వేయించాడు.

✓ నెమలి సింహాసనం, కోహినూర్ వజ్రం సామ్రాజ్య వైభవాన్ని పెంపొందించాయి.

✓ నేటి ఢిల్లీ నగర స్థాపకుడు, వాస్తుకళా ప్రభువు, ఇంజనీర్ కింగ్ అని షాజహాన్ ను పిలిచారు.

# ఔరంగజేబు(1658-1707)

- పూర్తి పేరు అబుల్ ముజఫర్ మొహిఉద్దీన్ మహమ్మద్
- ఇతను షాజహాన్ యొక్క 3వ కుమారుడు మరియు 6వ సంతానం.
- 1618లో గుజరాత్ లోని దాహోద్ లో జన్మించాడు.
- ఇతను 1637లో దిల్ రాస్ భాను బేగం (రబీవుద్దీన్ దురానీ)ను వివాహం చేసుకున్నాడు.
- ఈమె జ్ఞాపకార్థం మినీ తాజ్ మహల్ లేదా బీబీకా మక్బారాను ఔరంగాబాద్ లో నిర్మించాడు.
- ఇతను మొగల్ ప్రతినిధిగా దక్కన్ లో ఉన్నపుడు వీణ వాయించడం నేర్చుకున్నాడు.
- ఇతను హీరాబాయ్ అనే మహిళను ప్రేమించాడు.
- ఇతని మరో భార్య ఉదయ్ పూరీబాయ్
- 1658 లో సముడ్, ధర్మత్/దియోరాయ్ యుద్ధాలలో ఔరంగజేబు ధారాషుకోను ఓడించి మొఘల్ చక్రవర్తి అయ్యాడు.

## ఇతని బిరుదులు -

1) ఆలంగీర్ (ప్రపంచ విజేత)

2) జిందాపీర్

3) దార్వేష్

- 1660–63 లో శివాజీని పట్టుకొనుటకు షహస్థాఖాన్ మరాఠా రాజ్యా నికి పంపబడ్డాడు.
- 1665 లో ఔరంగజేబు మన్సబ్ దార్ జైసింగ్ , శివాజీని ఓడించి పురందర్ ఒప్పందంపై సంతకం చేశాడు
- 1675 లో సిక్కుల 9వ గురువు తేజ్ బహదూర్ చంపబడ్డాడు.
- 1679 లో జిజియా పన్నును తిరిగి ప్రవేశపెట్టాడు.
- 1686 లో బీజాపూర్ ను ఆక్రమించాడు.
- 1687 లో గోల్కొండను ఆక్రమించాడు.

- 1689 లో సంగమేశ్వర్ యుద్ధంలో శివాజీ కుమారుడు శంభాజీ చంపబడ్డాడు.
- 1707 లో ఔరంగజేబు మరణించాడు.
- ఔరంగజేబు నౌరోజీ ఉత్సవాలను, తులాభారంను, ఝురోకా దర్శన్ ను రద్దు చేశాడు. సతీ సహగమనంను నిషేధించాడు.
- నాణెములపై ఖురాన్ శ్లోకాలను తొలగించాడు.
- ఖురాన్ ను కంఠస్థం చేశాడు.

దక్కన్ విధానం: -

దీనిలో 4 దశలు ఉన్నాయి.

1) 1658-66: ఈ దశలో కేవలం షోలాపూర్ ను ఆక్రమించాడు. శివాజీ ఓడించబడ్డాడు.

2 ) 1666-85: గోల్కొండ, బీజాపూర్, శివాజీల కూటమి కారణంగా ఇతను విజయాలు సాధించలేకపోయాడు. ఈ కూటమిలో కీలకపాత్ర పోషించింది అక్కన్న-మాదన్న

3) 1686-87: 1686లో బీజాపూర్ను, 1687లో గోల్కొండను ఆక్రమించాడు.

4) 1689: సంగమేశ్వర్ యుద్ధంలో శంభాజీ చంపబడ్డాడు.

- జాట్ రాజ్య స్థాపకులు చూరామన్ మరియు బాదన్ సింగ్
- ఔరంగజేబు జాట్స్ నాయకుడైన గోకులను తిల్పోత్ యుద్ధంలో ఓడించాడు.
- జాట్స్ పాలకుడు రాజారాం సికిందరాలోని అక్బర్ సమాధిని దోచుకున్నాడు.

- జాట్స్ నాయకుడు సూరజలను ప్లాటో ఆఫ్ జాట్స్ అంటారు.
- 1707లో ఔరంగజేబు మరణానంతరం మొఘల్స్ బలహీనమయ్యారు. అందువల్లనే ఔరంగజేబు తర్వాత పాలకులను మలి మొఘలులు అంటారు.

మలి మొఘలులు మలి మొగల్ చక్రవర్తులు:

1. బహదుర్ షా - 1 (1707-12)

2. జహందర్ (1712-13)

3. ఫారుక్ సియార్ (1713-19)

4. రఫీ ఉద్ ధర్జట్ -1719

5. రఫి ఉద్దేలా(షాజహాన్-2) (1719)

6. మొహ్మాద్ షా రంగీలా(రోషన్ అక్తర్) (1719-48)

7. అహ్మాద్ షా (1748-54)

8. ఆలంగిర్-2(అజీజుద్దీన్) (1754-59)

9. షాజహాన్-3(1759)

10. ఆలీ గౌహర్ షా ఆలం-2 -1759-1806

11. అక్బర్-2 (1806-37)

12. బహదుర్ షా-2 (1837-62)

## ముహాజం(1వ బహదూర్షా/ 1వ షా ఆలం)

- ఔరంగజేబు మరణం తర్వాత అతని కుమారులైన ముహాజం, ఆజం, మురాత్ మరియు షాషజాల మధ్య వారసత్వ పోరు జరిగింది.
- ముహాజం 10వ సిక్కు గురువైన గురుగోవింద్, అతని సేనాపతి ధరమ్ సింగ్ యొక్క సహాయంతో 'జజవ్' అనే యుద్ధంలో ఆజంను ఓడించాడు.
- ఖజ్వా యుద్ధంలో షాషుజాను ఓడించి సింహాసనాన్ని అధిష్టించాడు.
- ముహాజం గురుగోవింద్ కు 'హింద్ కా పీర్' అనే బిరుదు ఇచ్చాడు.
- ఇతడు అసమర్ధుడైన 64 ఏళ్ల ముసలివాడు అయినందువల్ల ఇతన్ని షా-ఇ-బేఖబర్(యోచన లేని రాజు) అని పిలిచేవారు.

## జహాందర్ (1712-13)

- జహాందర్ ఆస్థానంలో ప్రధాని జుల్ఫికర్ కింగ్ మేకర్ గా ప్రసిద్ధి చెందాడు.

- జహందర్ జిజియా పన్ను రద్దు చేశాడు.
- సవాయి జైసింగ్ జిజ్ మొహమ్మద్ షాహి అనే టేబుల్/ పట్టికను రూపొందించాడు.
- యూక్లిడ్ యొక్క ఎలిమెంట్స్ ఆఫ్ జామెంట్రీను సంస్కృతంలోకి అనువదించాడు.
- జైసింగ్ వితంతు పునర్వివాహమును ప్రోత్సహించాడు.
- మొగల్ ఆస్థానంలో సయ్యద్ సోదరులు (అబ్దుల్లా, హుస్సేన్) కింగ్ మేకర్స్ గా ప్రసిద్ధి చెందారు.
- వీరు జహందర్ను తొలగించి ఫరూక్ సియార్ ని మొఘల్ పాలకున్ని చేశారు.

## ఫరూఖ్ సియర్ (1713-19)

- ఫరూఖ్ సియర్ పాలనా కాలంలో సిక్కుల నాయకుడైన బందా బహదూర్ ఉరితీయబడ్డాడు.
- ఇతను 1717లో బ్రిటిష్ వారికి బంగారు ఫర్మాన్ జారీ చేశాడు .
- ఇతను సయ్యద్ సోదరులచే హతమార్చబడ్డాడు.

- 1719లో ఇతని మరణానంతరం రఫీఉద్ దర్జట్, రఫీ ఉద్ దౌలాలు మొఘల్ పాలకులయ్యారు.

## మొహమ్మద్ షా రంగీలా (1719-48)

- ఇతన్ని రోషన్ అక్తర్ అని కూడా అంటారు.
- ఇతను సయ్యద్ సోదరుల మద్దతుతో పాలకుడయ్యాడు.
- ఇతని పాలనాకాలంలో భారతదేశంలో మొఘల్స్ నుంచి వేరై 4 కొత్త రాజ్యాలు ఆవిర్భవించాయి. అవి

1. హైదరాబాద్ -నిజాముల్ ముల్క్
2. కర్ణాటిక్ -సాదతుల్లాఖాన్
3. అవధ్ -సాదత్ అలీ
4. బెంగాల్ - ముర్షీద్ కులీ ఖాన్

- ఇతని కాలంలో 1739లో నాదిర్ షా కర్నల్ యుద్ధంలో మొఘల్ సైన్యాన్ని ఓడించి ఢిల్లీని ఆక్రమించి, ప్రసిద్ధ కోహినూర్ వజ్రం మరియు షాజహాన్ తయారు చేయించిన నెమలి సింహాసనంను ఎత్తుకుపోయాడు.

- మొహ్మద్ షా రంగీలా కథక్ నాట్యంలో ప్రావీణ్యం గలవాడు.
- ఇతను నిజాముల్ ముల్క్ సహాయాన్ని పొంది, సయ్యద్ సోదరులను హతమార్చాడు.
- ఇతనికి చివరిగా ప్రధాన మంత్రిగా వ్యవహరించినవాడు ఇమాదుల్ ముల్క్

## అహ్మద్ షా (1748-54)

- ఇతను ఇమాదుల్ ముల్క్ సహాయంతో పాలకుడయ్యాడు.
- ఇతనికి, ప్రధాని ఇమాదుల్ ముల్క్ మధ్య విభేదాలు రావడంతో ఇమాదుల్ ముల్క్ అహ్మద్ షాను గ్రుడ్డివాడిని చేసి సింహాసనం నుండి తొలగించాడు.

## 2వ ఆలంగీర్ (1754-59)

- ఇతను కూడా ఇమాదుల్ ముల్క్ సహాయంతో పాలకుడయ్యాడు.
- ఇతను ప్రధానితో విభేదాలు ఏర్పరచుకోవడంతో ఇమాదుల్ ముల్క్ రెండవ ఆలంగిరను హత్యచేసి అతని శవాన్ని యమునా నదిలో పడేశాడు.

- ఇతని తర్వాత నామమాత్రంగా 3వ షాజహాన్ సింహాసనంను అధిష్టించాడు.

భారత దేశ చరిత్రకు సంబందించిన 7250 పూర్తి ఉచిత ప్రాక్టీస్ బిట్స్ మరియు స్టడీ మెటీరియల్ పొందుటకు ఇక్కడ క్లిక్ చేయండి

## 2వ షా ఆలం/ షా గౌహర్ (1759-1806)

- ఇతను ప్రధాని ఇమాదుల్ ముల్క్ కి భయపడి ఢిల్లీని విడిచిపెట్టి అలహాబాదు పారిపోయాడు.
- ఇతని కాలంలోనే 1764లో బాక్సర్ యుద్ధం జరిగింది.
- దీని తరువాత ఇతను అలహాబాద్లో బ్రిటిష్ బందీగా వున్నాడు.
- ఇతని కాలం నుంచే మొఘల్ చక్రవర్తులు బ్రిటిష్ యొక్క పెన్షనర్లుగా మారారు.

## 2వ అక్టర్ (1806-37)

- రెండవ అక్బర్ , రామ్మోహన్ రాయ్ కి రాజా అనే బిరుదు ఇచ్చి, ప్రోత్సహించి అతన్ని లండన్ కు పంపాడు.
- మొగల్ రాజులలో చివరివాడు రెండవ బహదుర్ షా

(1837-58).

- ఇతడు 1857లో జరిగిన తిరుగుబాటులో నాయకత్వం వహించాడు. తిరుగుబాటు అణచివేసిన తర్వాత అంగ్లేయులు బహదుర్ ను ఖైదీగా 'రంగూన్'కు పంపారు. అక్కడే బహదుర్ షా 1862లో మరణించాడు.

## మొఘల్ పరిపాలన

- మొగలుల కాలంలో జాగీర్(అనేది ఒక భూభాగం). ఇది ఢిల్లీ సుల్తాన్ల కాలంలో 'ఇక్తా'ను పోలి ఉంది.
- వీరి పాలనలో వకీల్ - రాజప్రతినిధి
- వజీర్ లేదా దివాన్ - రెవెన్యూ శాఖాధిపతి (ప్రధానమంత్రిగా, ఆర్థిక మంత్రిగా)
- మీర్ బక్షి -సైనిక శాఖాధిపతి
- కాజీ - ఫిర్యాదులను విని తీర్పు చెప్పేవాడు
- అమీల్ - భూమిశిస్తును వసూలు చేసేవాడు

- మొఘలులు సామ్రాజ్యాన్ని సుభాగా, సుభాను సర్కార్, సర్కార్ ను పరగణగా, పరగణాను గ్రామంగా విభజించారు.
- సామ్రాజ్యానికి అధిపతి - షహెన్షా

- సుభా కి అధిపతి - సుబేదార్ / నాజిం
- సర్కార్ కి అధిపతి ఫౌజా వార్
- పరగణ కి అధిపతి షిక్దార్
- గ్రామం కి అధిపతి లంబార్డర్(పంచాయత్)

- మొగల్ పాలనలో దస్తూర్ ఉల్ అమీర్ అనే గ్రంథం రచించబడింది.
- వీరి కాలంలో ప్రామాణిక బంగారు నాణెంను 'మహర్' అనేవారు.
- వీరికి పర్షియన్ భాష రాజభాషగా ఉండేది.
- అక్బర్ సైనికుల గుర్తింపు చిహ్నాలను, గుర్రాలకు ముద్ర వేసే పద్ధతి, పట్టికలలో సైనికుల వివరాలను నమోదు చేసే పద్ధతిని ప్రవేశపెట్టాడు.
- అక్బర్ పరిపాలనలో సాధించిన గొప్ప విజయం భూమిశిస్తు విధానం. దీన్ని రెవెన్యూ మంత్రి తొడర్మల్ ప్రవేశపెట్టాడు. ఈ విధానాన్ని 'బందోబస్తు / ఐనీదాసల' విధానం అని కూడా అంటారు. దీని ప్రకారం శిస్తు ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి నిర్ణయించబడుతుంది.
- దీనిలో ప్రభుత్వానికి చెల్లించాల్సిన శిస్తు సరాసరి ఫలసాయంలో మూడో వంతు నిర్ణయించబడింది.

- కరువు కాలంలో రైతులు కట్టవలసిన శిస్తు తగ్గించి వారికి విత్తనాలు, పశువులు కొనడానికి 'తక్కావీ' ఋణాలు ఇచ్చేవారు.
- మొగలుల కాలంలో నేత పరిశ్రమ మొదటిగా అభివృద్ధి చెందింది.
- దీనికి ఆగ్రా, వారణాసి(బనారస్), పాట్నాలో దీని ఉత్పత్తి కేంద్రాలున్నాయి.
- ఢాకాలో పట్టు పరిశ్రమ, లాహోర్లో శాలువల పరిశ్రమ, సియల్ కోటలో కాగితపు పరిశ్రమలున్నాయి.

భూమి 4 విధాలుగా విభజించబడింది. అవి

1. పోలజ్ : ప్రతి సంవత్సరం పంట పండిస్తారు.
2. పరౌతి : ఒకటి లేదా రెండు సంవత్సరాలు ఖాళీగా ఉంచుతారు.
3. కాచల్ : మూడు లేదా నాలుగు సంవత్సరాలు ఖాళీగా ఉంచుతారు.
4. బంజర్ : ఐదు లేదా అంతకన్నా ఎక్కువ సంవత్సరాలు ఖాళీగా ఉంచుతారు.

- భూములను కొలవడానికి తనబ్ అనే కర్రను ఉపయోగించే వారు.
- దీనిలో 41 అంకెలు ఉంటాయి. 33 ఇంచుల పొడవు ఉంటుంది. దీనిని 'గజ్-ఇ-ఇలాహి' అంటారు.
- అక్బర్ ఆస్థానంలో వచ్చిన రాల్ఫ్ పిచ్ అనే ఆంగ్లేయ యాత్రికుడు ఆగ్రా, ఫతేపూర్ సిక్రీలను రెండు మహానగరాలనీ, రెండూ లండన్ నగరానికన్నా పెద్దవని వర్ణించాడు.
- ఫాదర్ మాన్సరోట్ అనే జెసూట్ మత ప్రచారకుడు లాహోర్ మహానగరాన్ని వర్ణించాడు.

## సమాధులు:

1. బాబర్- కాబూల్ (మొదట్లో ఆగ్రా వద్ద పూడ్చబడ్డాడు)
2. హుమయూన్ - ఢిల్లీ
3. షేర్షా- ససారామ్ (బీహార్)

4. అక్బర్ - సికిందరా

5. జహంగీర్ లాహోర్ (షహాదరా వద్ద),

6. నూర్జహాన్ - లాహోర్

7. షాజహాన్ - ఆగ్రా

8. ఔరంగజేబు - ఔరంగాబాద్ (ఖుల్దాబాద్)

## సాహిత్యం

### బాబర్ కాలంలో : -

✓ బాబర్ : బాబర్ నామా, /తుజీ, బాబరీ (టర్కీ భాషలో),మస్నవి

✓ మీర్జా హైదర్ : తారిక్-ఇ-రషీదీ

### హుమాయూన్ కాలంలో :

✓ గుల్ బదన్ బేగం : హుమయూన్ నామా

✓ నిజాముద్దీన్ అహ్మద్ : తబాకత్-ఇ-అక్బరీ

### షేర్షా కాలంలో :-

✓ అబ్బాస్ షేర్వాణీ : తాజుకీ-ఇ-షేర్షాహీ

✓ మాలిక్ మహ్మద్ జైసి : పద్మావతి (హిందీ)

### అక్బర్ కాలంలో :

- ✓ బదౌనీ : ముక్తకా-ఉల్-తవారిక్, రామాయణంను పర్షియాలోకి అనువదించాడు.
- ✓ అబుల్ ఫజల్ : అక్బర్ నామా/ఐనీ అక్బరీ, పంచతంత్రం ను పర్షియాలోకి అనువదించాడు(కలీలదిమ్న అనే పేరుతో అబుల్
- ✓ ఫైజీ : భగవద్గీతను, గణితశాస్త్ర గ్రంథమైన లీలావతిని పర్షియాలోకి అనువాదించాడు. దమయంతిని కూడా పర్షియాలోకి అనువదించాడు.
- ✓ బదౌనీ, నాకిబ్ ఖాన్: మహాభారతాన్ని పర్షియాలోకి

అనువదించారు(రజంనామా అనే పేరుతో)

- ✓ హాజీ ఇబ్రహీం : అధర్వణవేదంను పర్షియాలోకి అనువదించాడు.
- ✓ నాకిఖాన్, ముల్లా మొహ్మద్, జాఫర్ బేగ్: - తారిక్-ఇ -అల్ఫీ రచించారు. (ఇస్లాం మతాన్ని స్థాపించి 1000సం||లు పూర్తైన సందర్భంగా)
- ✓ అబ్బాస్ షేర్వాణి: తోఫా-ఇ-అక్బర్ షాహీ - తులసీదాస్ : రామచరితమానస్

**జహంగీర్ కాలంలో :**

- ✓ జహంగీర్ : జహంగీర్ నామా
- ✓ ముతామిద్ ఖాన్ : ఇక్బాల్-ఇ-నామా జహంగరీ

**షాజహాన్ కాలంలో :**

- ✓ ఉస్తాద్-హమీద్ లహోరి : బాద్షా నామా (ఆస్థాన చరిత్రకారుడు)
- ✓ మొహ్మాద్ షా/ఇనాయత్ షా : షాజహాన్ నామా
- ✓ జగన్నాథ పండితుడు : రసగంగాధరం(హిందీ),
- ✓ ధారాషుకో : మజ్మ-ఉల్-బహ్రాయిన్

ఇతను ఉపనిషత్తులను, భగవద్గీతను, దోహాస్, యోగవిస్తారను పర్షియాలోకి అనువించాడు. ఇతను షకినత్-ఉల్-ఔలియా పుస్తకాన్ని రచించాడు. ఇందులో సూఫీల స్వీయ చరిత్ర ఉంది.

**ఔరంగజేబు కాలంలో : -**

- ✓ ఔరంగజేబు యొక్క ఉత్తరాలు 'రకాలుత్-ఉల్-ఆలంగిర్'అనే పుస్తకంలో సేకరించబడ్డాయి.

- ✓ కాఫీఖాన్ : ఇతను ఆస్థాన చరిత్రకారుడు. ముక్తక్-ఉల్-లుబాలను రచించాడు. దబిస్తాన్ మహబను కూడా రచించాడు.
- ✓ ముస్తైదీఖాన్ : మజరీ
- ✓ ఆలంగిరి మీర్జా మొహమ్మద్: ఆలంగిర్ నామా

## మొఘల్ సామ్రాజ్యానికి వచ్చిన ఆంగ్ల రాయబారులు/యాత్రికులు

### అక్బర్ కాలంలో

1) మాన్సరేట్ (పోర్చుగీసు)

2) రాల్ఫ్ ఫిచ్ (ఆంగ్లేయుడు) (1588-91)

### జహంగిర్ కాలంలో

1) హాకిన్స్ (1608-13)

2) విలియం ఫిచ్ (1608)

3) జాన్ ఔర్డన్ (1608-18)ఆంగ్లేయుడు, ఆగ్రాను వర్ణించాడు.

4) సర్ థామస్రో (1615-19)

5) నికోలస్ వితింగ్టన్ (1616-19)

(ఇతను సతీసహగమనంను పొగుడుతూ వ్యాసాలు రాశాడు)

## షాజహాన్ కాలంలో:-

1) ట్రావెర్నియర్ (1641-87)(ఫ్రెంచి వజ్రాల వర్తకుడు)

2) పీటర్ ముండీ (షాజహాన్ కాలంలో -కరువును వివరించాడు)

3) బెర్నియర్ (ఫ్రెంచి వైద్యుడు)(దారాషుకో ఉరిని గూర్చి వివరించాడు) .

4) మనుక్కి (ఇటలీ) -దారాషకో యొక్క ఆర్టిలరీ అధికారి

## ఔరంగజేబు కాలంలో

1)నోరిస్ (ఇతను బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ రాయబారి)

## ఉద్యావనాలు :-

- ✓ బాబర్ - చార్బాగ్, కాబూల్ బాగ్, రామ్ బాగ్
- ✓ అక్బర్ - పింజోర్(పంజాబ్), రాంబాగ్ (ఢిల్లీ), నాసింబాగ్ (శ్రీనగర్)
- ✓ జహంగీర్ - నిషామద్ (లాహోర్), షాలిమర్ (శ్రీనగర్)
- ✓ షాజహాన్ - షాలిమర్ (లాహోర్), మొగల్గార్డెన్స్ (ఆగ్రా), అంగూరీబాగ్ (ఆగ్రా)

✓ ముంతాజ్ మహల్ - రోజ్ గార్డెన్ (ఆగ్రా)

కాశ్మీర్ లోని దారా గార్డెన్ ను వజీర్ బాగ్ అంటారు.

## మొఘల రాజధానులు

1. ఆగ్రా (1526 - 1571)
2. ఫతేపూర్ సిక్రీ ( 1571-1585)
3. లాహోర్ (1585-1598)
4. ఆగ్రా ( 1598-1648)
5. ఢిల్లీ / షాజహానాబాద్ (1648-1857)

## భక్తి ఉద్యమం

➢ భక్తి మార్గ ముఖ్య సిద్ధాంతం భగవంతుని పట్ల అచంచలమైన భక్తిని కలిగిఉండడం.

➢ భక్తి 9 రకాలు (నవవిధ భక్తి)

1 శ్రవణ భక్తి

2 కీర్తనా భక్తి

3 స్మరణ భక్తి

4 పాదసేవన భక్తి

5 అర్చన భక్తి

6 వందన భక్తి

7 దాస్య భక్తి

8 సఖ్య భక్తి

9 ఆత్మ నివేదన భక్తి

➢ భక్తి ఉద్యమ ప్రధాన లక్షణాలు

1 ఏకేశ్వరోపాసన

2 విగ్రహారాధన వ్యతిరేకత

3 కుల వ్యవస్థ ఖండన

4 మత కర్మకాండలు, తీర్థయాత్రల పట్ల నిరసన

5 ప్రాంతీయ భాషల్లో బోధన

6 హిందూ మహమ్మదీయుల ఐక్యత

## శంకరాచార్య(788-822)

➢ ఇతను కేరళలో కాలడి వద్ద నంబూద్రి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు.

➢ ఇతని బిరుదులు :- ఆదిగురు మరియు ప్రచ్ఛన్న బుద్ధ/ క్రిప్టోబుద్ధ

➢ ఇతను అద్వైత వేదంను బోధించాడు.

- ఇతని గురువు గోవిందపాల
- ఇతను 4 దిక్కులలో 4 మఠాలు ఏర్పాటు చేశాడు.

తూర్పు - పూరి

పశ్చిమ - - ద్వారకా

ఉత్తరం - బద్రీనాథ్

దక్షిణం - శృంగేరి

- ఇతని మరణానంతరం ఇతని శిష్యులు కంచీ మఠంను స్థాపించారు.

## రామానుజాచార్య(1017-1137)

- ఇతను తమిళనాడులోని శ్రీ పెరంబూర్ లో జన్మించాడు.
- ఇతను భక్తి ఉద్యమ నిజమైన స్థాపకుడు
- చోళ రాజులతో వివాదం ఏర్పడి చోళరాజ్యం వదిలి మహారాష్ట్ర చేరుకున్నాడు.
- మహారాష్ట్రలోని పండరీపూర్ లో గల విఠోబా దేవాలయాన్ని ఆధారంగా చేసుకొని భక్తి ఉద్యమ వ్యాప్తి చేశాడు.
- ఇతను విశిష్ట అద్వైతంను బోధించాడు

- ఇతను శ్రీ వైష్ణవ తెగను స్థాపించాడు.
- ఇతను రచించిన గ్రంథం వేదాంత సమగ్రహ.

## మద్వాచార్య (క్రీ.శ 13వ శతాబ్దం)

- ఇతను కర్ణాటకలోని కెనరాలో జన్మించాడు.
- ఇతను ద్వైత తత్వంను బోధించాడు

## రామానంద(క్రీ.శ. 14, 15 శతాబ్దాలు)

- ఇతను ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగలో జన్మించాడు.
- ఇతని గురువు రాఘవానంద
- ఇతను మొదటిసారిగా హిందీ భాష లో బోధించిన భక్తి ఉద్యమకారుడు.

### ఇతని శిష్యులు

1) కబీర్ (నేతపనివాడు)

2) రాయదాస (చెప్పులు కుట్టేవాడు)

3) సేనదాస (మంగలివాడు)

4) పీప (రాజపుత్రుడు)

5) సాధన(చర్మకారుడు)

6) నరహర్(స్వర్ణకారుడు)

- ఇతని ప్రధాన 12మంది శిష్యులని రామానంద అవధూతలు అంటారు.
- ఇతని మొత్తం శిష్యులని 'బైరాగులు' అంటారు

## వల్లభాచార్యుడు(1459-1531)

- ఇతడు తెలంగాణకు చెందిన బ్రాహ్మణుడు.
- ఇతను ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో జన్మించాడు.
- ఇతని బిరుదు  జగద్గురు మహాప్రభు.
- ఇతను శుద్ధాద్వైతంను బోధించాడు.
- ఇతను పుష్టి మార్గమును స్థాపించాడు.
- ఇతని బిరుదు  ఎపిక్యురియన్ ఆఫ్ ద ఈస్ట్

## బసవేశ్వరుడు

- ఇతను కర్ణాటకలో బిజ్జల రాజ్యా నికి ప్రధాని.

- ఇతను వీర శైవిజమ్ ను స్థాపించాడు.
- ఈ మతాన్ని పాటించే వారిని లింగాయతులు అంటారు.
- వీరి గురువులను జంగములు అంటారు.
- వీరి మత పుస్తకాలను అగములు అంటారు.
- ఈ మతం సాంఘిక సంస్కరణలు బోధించింది. ఉదా|| వితంతు వివాహం జరగాలి మరియు బాల్య వివాహాలు నిషేధం మొదలగునవి

మధ్య యుగంలో భక్తి ఉద్యమం రెండుగా చీలిపోయింది.

1) నిర్గుణ 2) సుగుణ

## కబీర్(1440-1510)

- ఇతనిని మధ్యయుగ కారల్ మార్క్స అంటారు
- ఇతను హిందూ, ముస్లిం ఐక్యతను ప్రోత్సహించాడు
- లౌకికవాదంను బోధించాడు
- రామ్ రహీం ఒకే నాణెం యొక్క రెండు రూపాలని చెప్పాడు.

- హిందువులు, మహమ్మదీయులు ఒకే మట్టితో తయారైన కుండలు' అని కబీర్ వ్యాఖ్యానించాడు.
- హృదయం నిష్కల్మషంగా లేనపుడు, రాతిని పూజించడం వల్ల, గంగానదిలో స్నానం చేయడం వల్ల లాభమేమి?

మోసబుద్ధితో, అపవిత్రమైన హృదయంతో కాబా వైపు నడిస్తే, మక్కా సందర్శించడం వల్ల ప్రయోజనమేమి?

అని కబీర్ ప్రశ్నించాడు.

- ఇతను సికిందర్ లోడికి సమకాలీనుడు.
- ఇతను అత్యధికంగా విగ్రహారాధనను ఖండించాడు.
- ఇతని రచించిన పుస్తకాలు :

సబద్, బిజిక్, దోహా(సూక్తులు), సూళి, రేఖాల్.

- మరణానంతరం అతని మృతదేహంపై ఉన్న పూలను హిందువులు వారణాసి వద్ద, ముస్లింలు మగర్ ' (గోర పూర్)లో పూడ్చారు.

## గురునానక్(1469-1539)

- ఇతను 1469లో పంజాబ్ (పాక్)లోని తాల్వండి (నాన్ కానాసా హెబ్)లో ఖత్రి కుటుంబంలో జన్మించాడు.

- ఇతను సిక్కు మత స్థాపకుడు
- ఇతను లౌకికత్వంను బోధించాడు.
- పద్య రూపంలో ఉన్న అతని బోధనలు 'ఆదిగ్రంథ్'గా సంకలనం చేశారు.
- ఆదిగ్రంథ్ సిక్కుల పవిత్ర గ్రంథం.
- హిందూ-మహమ్మదీయ సమైక్యత నానక్ జీవితాశయం.
- భగవంతుడొక్కడే అని ప్రకటించి, హిందువులు, మహమ్మదీయుల మధ్య భేదాలు తగ్గించడానికి ప్రయత్నం చేశాడు.
- తనకు తాను గురువుగా ప్రకటించుకున్న వెంటనే 'హిందువు లేడు, మహమ్మదీయుడు లేడు' అని నానక్ ప్రకటించాడు.
- అలా ప్రకటించడానికి అతని ఉద్దేశం వారి మధ్య విభేదాలు లేకుండా చేయాలని.
- తన అనుచరులందరూ కుల విభేదాలను విస్మరించి, అందరూ కలసి ఉమ్మడి భోజనశాలలో (అంగర్) భోజనం చేయాలని ఆదేశించాడు.
- సిక్కు మతస్తులందరు 'ఖల్సా'గా వ్యవస్థీకరించబడ్డారు.
- 'ఖల్సా' అంటే 'పవిత్రమైన' అని అర్థం.

- ఇతని అనుచరులు 'సిక్కులు' అని పిలవబడ్డారు. సిక్కులు అనగా 'శిష్యులు'
- ఇతని సంగీత వాయిద్యం రబాబ్
- ఇతని ప్రధాన శిష్యుడు  మదనా
- ఇతని తర్వాత 9 మంది సిక్కు గురువులున్నారు.

## దాదుదయాళ్

- ఇతను గుజరాత్ లోని అహ్మదా బాద్ లో బోధించాడు.
- ఇతని తల్లిదండ్రులు ముస్లింలు.
- ఇతని శిష్యులను నిపక్ పాంథీలు/దాదుపాంథీలు అంటారు.
- ఇతని బోధనలు బనీ అనే పుస్తకంలో సేకరించబడ్డాయి.
- ఇతను బ్రహ్మ పరబ్రహ్మ సాంప్రదాయాన్ని స్థాపించాడు.

## రాయదాస

- ఇతను వారణాసిలో చెప్పులు కుట్టుకునేవాడు
- ఇతని ప్రధాన శిష్యురాలు రాణీ షాలి

## సగుణ సన్యాసులు

- దేవునికి రూపం ఉంది, విగ్రహారాధన, తీర్థయాత్రలు చేయాలని చెప్పారు.
- ముఖ్యమైనవాడు - సూర్దాస్(1483-1563)
- వీరు ప్రధానంగా 3 ప్రాంతాలలో ఉండేవారు.

1) మరాఠా వైష్ణవిజమ్ (మహారాష్ట్ర

2) గౌడ వైష్ణవిజమ్ (బెంగాల్)

3) ఆళ్వారులు నాయనార్లు (దక్షిణ భారతదేశం)

## మరాఠా వైష్ణవిజమ్

- మహారాష్ట్రలో భక్తి ఉద్యమం వ్యాప్తి చేసింది రామానుజాచార్యుడు.
- పండరీపూర్ లో విఠోభా దేవాలయం ఆధారంగా భక్తి ఉద్యమం వ్యాప్తి చెందింది.
- మహారాష్ట్రలో భక్తి ఉద్యమకారులు రెండుగా చీలిపోయారు

1) ధారకారీ తెగ 2) వారకారీ తెగ

### ధారకారీ తెగ:-

- వీరు పండరీపూర్ కి సంవత్సరానికి ఒకసారి తీర్థయాత్ర చేసేవారు.
- ముఖ్యమైన భక్తి సన్యాసి

**రామదాసు(1608-81) :-**

- ఇతను శివాజీ మత గురువు
- రామదాసు యొక్క కాషాయ వస్త్రాన్ని తన అధికారిక పతాకమని శివాజీ ప్రకటించాడు.
- రామదాసు దశబోధ అనే పుస్తకాన్ని రచించాడు.

**వారకారీ తెగ:-**

- వీరు సంవత్సరానికి రెండు సార్లు పండరీపూర్ కి తీర్థయాత్రకి వెళ్లేవారు.

**జ్ఞానేశ్వర్(1271-96):-**

- ఇతను జ్ఞానేశ్వరి అమృత అనుభవ్ భావార్థ దీపిక పుస్తకాన్ని రచించాడు.
- ఇతను మరాఠా సాహిత్య స్థాపకుడు.

**నామదేవుడు(1270-1350):-**

- ఇతను మొదట్లో హత్యలు,దారిదోపిడీలు చేసేవాడు.
- ఇతను దర్జీ కుటుంబంలో జన్మించాడు
- ప్రేమ సందేశాన్ని ప్రబోధించాడు.
- కుల వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించాడు.
- మహమ్మదీయ మతంచే ప్రభావితుడయ్యాడు.
- దేవుడు ఒక్కడే అనే సిద్ధాంతానికి ప్రాముఖ్యతనిచ్చి విగ్రహారాధన , కుల వ్యవస్థను తీవ్రంగా ఖండించారు.

## ఏకనాముడు/ఏక్ నాథ్(1533-99):-

- ఇతను క్రింది వాఖ్యానాలు రాశాడు

1. రామాయణం పై వాఖ్యానం(భావార్ధ రామాయణ)
2. భగవత పురాణంపై వ్యాఖ్య

## తుకారాం (1598-1650)

- ఇతను మొదట్లో సూఫీ సన్యాసి తర్వాత భక్తి సన్యాసిగా మారి మొత్తం మహారాష్ట్ర భక్తి సన్యాసులలో అతి గొప్పవాడుగా పేరుపొందాడు.
- ఇతను శివాజీ, జహంగీర్, షాజహాను లకు సమకాలీకుడు.
- ఇతన్ని మరాఠ కబీర్ అంటారు.

- మరాఠ భక్తి ఉద్యమాలపై వాఖ్యలు రాశాడు.
- ఇతను 'భక్తి పద్యాలు' రచించాడు. వీటినే 'అభాంగాలు' అంటారు.
- ఇతను శివాజీకి ఆధ్యాత్మిక గురువు.

## గౌడ వైష్ణవిజమ్

### చైతన్యుడు(1486-1533):-

- ఇతని బిరుదు  గౌడీయ మహాప్రభు
- ఇతను గౌరంగ్ / బెంగాల్ వైష్ణవంను స్థాపించాడు.
- ఇతని అసలు పేరు విశ్వాంబర మిశ్రా
- ఇతని గురువు కేశవ భారతి
- భక్తి ఉద్యమకారులలో ఇతనికి అత్యధికంగా శిష్యులు ఉన్నారు.
- ఇతని ఆత్మకథ 'చైతన్య చరితామృతం'ను కృష్ణదాస కవిరాజా రచించాడు.
- ఇతను బెంగాలీ, అస్సామీ, ఒరియా భాషలలో బోధించాడు.

### చైతన్యుడు:-

- 'రాగమార్గం' మోక్షానికి ఉత్తమ మార్గమనే సందేశాన్ని ప్రచారం చేశాడు.

- విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని ప్రబోధించాడు.
- బెంగాల్, ఒరిస్సాల్లో చైతన్యుని అనుచరులు వేల సంఖ్యలో ఉన్నారు.

**చండిదాస:-**

- ఇతను జయదేవుని గీత గోవిందంతో, బౌద్ధ మతానికి చెందిన సహాజియా తెగతో ప్రభావితమై భక్తి సన్యాసిగా మారాడు.
- ఇతను చిరుతలకు / చెక్క భజనకు ప్రసిద్ధి.

## ఆళ్వార్లు, నాయనార్లు

**ఆళ్వార్లు:**

- వీరి సాహిత్యాన్ని ప్రబంధాలు అంటారు.
- విష్ణువు పై పాడే పాటను 'పాసుర' అంటారు.
- వైష్ణవులను ఆళ్వార్లు అంటారు.

- 12 మంది ఆళ్వార్ల గురువులు ఉన్నారు.
- ముఖ్యమైనవారు :- రామానుజాచార్య, నింబార్కర్, తిరువళ్ళువర్ మొదలగువారు.
- నింబార్కర్ ద్వైత అద్వైతం బోధించాడు. ఇతను 'వేదాంత పారిజాతసౌరభ' పుస్తకాన్ని రచించాడు. ఇతను కృష్ణ భగవానుడి పరమ భక్తుడు.

## నాయనార్లు:

- శైవులను నాయనార్లు అంటారు
- వీరి సాహిత్యాన్ని 'తేవరమ్' అంటారు.
- 63 మంది నాయనార్ల గురువులు ఉన్నారు.
- ముఖ్యమైన గురువు మెకాండర్
- ఇతను 'శివజ్ఞాన బోధ' పుస్తకాన్ని రచించాడు.
- ఇతను అగామిక్ శైవ తెగను స్థాపించాడు.
- అంటరానిజాతికి చెందిన ఆళ్వార్, నయనార్ గురువులు.

1. తిరుప్పన్ ఆళ్వార్ (వైష్ణవుడు)
2. నందనీ నయనార్ (శైవుడు)

## మీరాబాయి(1498-1546)

- చిత్తోర్ కు చెందిన మీరాబాయి, రాణా సంగ్రామ్ సింగ్ పెద్ద కుమారుడైన భోజ్ రాజ్ భార్య.
- ఈమె (తన మరిది) విక్రమ్ సింగ్ నుండి అనేక కష్టాలు ఎదుర్కొంది.
- భోజ్ రాజ్ మరణానంతరం ఈమె శ్రీకృష్ణుని భక్తురాలిగా మారి శ్రీకృష్ణునిపై అనేక కీర్తనలు ఆలపించింది.
- ఈమె సంగీత వాయిద్యం ఏకతార.
- ఈమె కీర్తనలు పదావళి అనే పుస్తకంలో సేకరించబడ్డాయి .
- ఈమె కృష్ణుని భక్తురాలు.

## సూరదాస్

- ఆగ్రాలో బోధించాడు.
- ఇతనిని ఆగ్రా అందకవి అంటారు.
- ఇతను సూర్సాగర్, సూరరవాళి, సాహిత్యరత్న, సుందర విలాసం అనే గ్రంథాలు రచించాడు.
- సూర్ సాగర్ లో శ్రీకృష్ణుని జన్మనుంచి అతను మధురకు బయలుదేరే వరకు గల కథ పేర్కొనబడింది.

**గోరఖ్ నాథ్ :** ఉత్తరప్రదేశ్ లో బోధించాడు.

ఇతని శిష్యులను నాణ్పెంతీలు అంటారు.

**నరసింహం :** గుజరాత్ లో బోధించాడు.

**నాభాజీ :** భక్తమాల అనే పుస్తకం రచించాడు.

ఇది 200మంది మధ్యయుగ సన్యాసుల గూర్చి వివరిస్తుంది.

## తులసీదాస్(1532-1623)

- ఇతను అక్బర్ సమకాలీకుడు.
- ఇతని బిరుదు : అభినవ వాల్మీకి.
- ఇతని ప్రధాన రచన రామచరిత మానస్.
- ఇతర గ్రంథాలు : కవితావళి, గీతావళి, పార్వతీ మంగళ్, జానకీ మంగళ్,
- ఇతను భజన సాంప్రదాయం ప్రారంభించాడు.

## సూఫీ ఉద్యమం

- 'సూఫీ' అంటే 'ఉన్ని' అని అర్థం.

- ప్రేమతో మానవుడు భగవంతునిలో లీనం కాగలడన్నదే సూఫీ మత ముఖ్య సిద్ధాంతం.
- దైవ సాన్నిధ్య భావనను సృష్టించడానికి సంగీత ప్రాముఖ్యం గల 'సమా'(మహబూబ్-ఇ-ఇలాహీ) పాటలను అనుసరించడం ద్వారా వీరు ప్రజాదరణ పొందారు.
- సూఫీ అనే పదం మొట్టమొదటిసారిగా అబుహాషీం ఉపయోగించారు.
- ఇతను కుఫా(ఇరాక్)కి చెందినవాడు.
- మొట్టమొదటి మహిళా సూఫీ సన్యాసిని రబియా(ఇరాక్)
- భారతదేశంలో సూఫీ ఉద్యమ వ్యాప్తి చేసినవారు మొయినోద్దీన్ చిస్తి

## చిస్తి తెగ

- ప్రధాన కేంద్రం అజ్మీర్
- స్థాపకుడు  మొయినోద్దీన్ చిస్తి (1143-1236)
- ఇతని బిరుదు ఖ్వాజా గరీబుద్దీన్ / ఖ్వాజా గరిబ్ ఉన్ నవాబ్

- మొయినోద్దీన్ చిస్టీ పృథ్వీరాజ్ చౌహాన్ కాలంలో ఇండియా వచ్చాడు.
- ఇతను అజ్మీర్ లో స్థిరపడ్డాడు.
- ప్రసిద్ధ చరిత్రకారుడు జియావుద్దీన్ బరౌనితో సహా అనేకమంది మొయినోద్దీన్ చిస్తీ అనుచరులైనారు.

## ఇతర చిస్థి సన్యాసులు:

1) కుతుబుద్దీన్ భక్తియార్ కాకి

2) బాబా ఫరీద్ (గంజ్-ఇ-షికర్) (ఇతని బోధనలు ఆదిగ్రంలో చేర్చబడ్డాయి).

3) నిజాముద్దీన్ ఔలియా - ఏడుగురి ఢిల్లీ సుల్తానుల పాలనను చూశాడు,ఇతను యోగాసనాలను పాటించాడు. ఇతను ఢిల్లీ సుల్తానుల నుండి బహుమానాలు స్వీకరించాడు.

యోగీలు ఇతన్ని సిద్ అని పిలిచేవారు. అమీర్ ఖుస్రో ఇతని శిష్యుడు.

4) నసీరుద్దీన్-చిరాగ్-ఇ-దెహ్లవీ (లైట్ ఆఫ్ ఢిల్లీ)

మహ్మద్ బిన్ తుగ్లక్ ఇతనిని గౌరవించేవాడు.

నసీరుద్దీన్ యొక్క శిష్యుడు బాబా గేసు దరాజ్.

## సుహ్రావాదీ తెగ

- ప్రధాన కేంద్రం ముల్తాన్
- స్థాపకులు  బహావుద్దీన్ జకారియా (బాబా ఫరీద్ కు సమకాలీకుడు)
- షేక్ షిహబుద్దీన్ సుహ్రావాదీ
- ఇతను వైభవంగా, విలాసవంతంగా జీవించాలని చెప్పాడు.
- సుహ్రోవాది తెగ అనేక శాఖలుగా చీలిపోయింది. అవి ,

1. ముల్తాన్ శాఖ
2. ఉచ్చా శాఖ-మొహమ్మద్ బిన్ తుగ్లక్ దీన్ని అత్యధికంగా గౌరవించాడు.
3. ఫిరదౌసియా

## ఖాద్రీ తెగ

- స్థాపకులు - షానయామతుల్లా / షేక్ నిజామతుల్లా / ముక్తుమ్ మహ్మద్ జిలానీ
- వీరి ప్రధాన కేంద్రం : లాపూర్

- షాజహాన్ కుమారుడైన దారాషుకో ఖాద్రీ " తెగ సన్యాసిగా మారాడు.

## నక్షా బందీ :-

- స్థాపకుడు - బాకీ బిల్లా
- ఔరంగాజేబ్ ఈ తెగను గౌరవించాడు.
- సూఫీ తెగలను సిల్సేలాలు అంటారు.
- అబుల్ ఫజల్ తన ఐనీ అక్బరీలో 16 సిలసిలాలు గురించి పేర్కొన్నాడు.

## వహాబీ ఉద్యమం

- వహాబీ ఉద్యమాన్ని సయ్యద్ వాహీద్ రాయ్ బరేలీ (ఉత్తరప్రదేశ్)లో స్థాపించాడు.

- మొదట్లో ఇది మతపర ఉద్యమం. తర్వాత స్వాతంత్ర్య ఉద్యమంగా ,బ్రిటీష్ కి వ్యతిరేక ఉద్యమంగా మారింది.

## శివాజీ(1627-1680)

- 1627లో షాజీ భోంస్లే, జిజియా బాయిలకు శివాజీ పూనేలోని శివనేర్ కోటలో జన్మించాడు.
- షాజీ భోంస్లే యొక్క తండ్రి మాలోజీ, అహ్మద్ నగర్ పాలకుల వద్ద సైనిక అధికారిగా పని చేశాడు. అప్పుడే మాలోజీకి పూనే జాగీర్ ఇవ్వబడింది.
- మాలోజీ ఒక సూఫీ సన్యాసి అయిన హజరత్ షా షరీఫ్ ను ఆరాధించేవాడు. అతని దీవెనల కారణంగానే మాలోజీకి ఇద్దరు కుమారులు జన్మించారు. మాలోజీ ఆ ఇద్దరు కుమారులకు షాజీ మరియు షరీఫ్ జీ అని పేర్లు పెట్టాడు
- షాజీ భోంస్లేతో పాటు జిజియాబాయి బెంగళూరుకు వచ్చుటకు నిరాకరించింది.పూనేను విడిచిపెట్టనని, పట్టుబట్టింది.
- దీంతో షాజీ భోంస్లే జిజియాబాయి మరియు శివాజీని పూనేలోనే ఉంచి తాను బెంగళూరుకు వెళ్లిపోయాడు.
- శివాజీ సంరక్షకుడు  దాదాజీ కొండదేవ్

- శివాజీ మత గురువు  సమర్థ రామదాస్
- ఆధ్యాత్మిక గురువు తుకారాం
- సమర్థ రామదాసు యొక్క 'దశబోధ' గ్రంథం శివాజీని ఉత్తేజపరిచింది.
- మహారాష్ట్ర భక్తుడు తుకారాంతో శివాజీకి సన్నిహిత సంబంధం ఉంది.
- శివాజీకి ఐదుగురు భార్యలు

1 సాయీ బాయి (నింబాల్కర్)

2 సోయరా బాయి

3 పుతలా బాయి

4 సఫర్ బాయి

5 కాశీ బాయి

- 1627 లో శివాజీ జన్మించాడు
- 1646 లో శివాజీ మొదటి ఆక్రమణ 'తోరణదుర్గం (మహారాష్ట్ర) తర్వాత కందన, పురందర్ ప్రాంతాలను ఆక్రమించాడు.
- 1656 లో శివాజీ మొదటి గొప్ప ఆక్రమణ జావళీ (దీనిని పూణె పాలకుడు చంద్రరావు మోరే నుండి ఆక్రమించాడు).

- 1659 లో శివాజీని బంధించుటకు బీజాపూర్ సుల్తాన్, అఫ్జల్ ఖాన్ ను పంపాడు. కానీ ఇతను, ప్రతాప్ ఘడ్ కోట వద్ద శివాజీచే చంపబడ్డాడు.
- 1660-63 మధ్య శివాజీని పట్టుకొనుటకు ఔరంగజేబు షహిస్థా ఖాన్ ను పంపాడు. కానీ ఇతను విఫలమయ్యాడు.
- ఔరంగజేబు శివాజీని మౌంటెన్ ర్యాట్ అని పేర్కొన్నాడు.
- 1665 లో శివాజీని పట్టుకొనుటకు ఔరంగజేబు జైసింగ్ ను పంపాడు. ఇతను శివాజీని అనేక చిన్న చిన్న యుద్దలలో ఓడించి అతనిచే పురందర్ ఒప్పందంపై సంతకం చేయించాడు.
- దీనిలో అంశాలు:

1) ఔరంగజేబు సైన్యంలో చేరుటకు శివాజీ అంగీకరించాడు.

2) శివాజీ 35 కోటలలో 23 కోటలు ఔరంగ జేబుకు ఇచ్చుటకు అంగీకరించాడు.

3) నష్టపరిహారం చెల్లించుటకు శివాజీ అంగీకరించాడు.

- 1666 లో ఔరంగజేబును కలుసుకొనుటకు శివాజీ ఆగ్రా వెళ్లాడు. కానీ తనకు తక్కువ మన్సబ్ దారీ ర్యాంక్ ఇచ్చుటను

అవమానకరంగా భావించి శివాజీ ఔరంగజేబును దూషించాడు. దీంతో శివాజీ ఆగ్రా కోటలో బంధించబడ్డాడు.

- రోషనారా సహాయంతో శివాజీ ఒక బిచ్చగాడు వేషం వేసుకొని కోట నుండి తప్పించుకున్నాడు. తరువాత తాను పోగొట్టుకున్న కోటలను తిరిగి ఆక్రమించుట ప్రారంభించాడు.

- 1672 లో సూరత్ ను కొల్లగొట్టాడు.
- 1674 లో మహారాష్ట్రలోని రాయ్ గఢ్ లో శివాజీ పట్టాభిషేకం చేయించుకున్నాడు. (శివాజీ రాజధాని రాయ్ గఢ్).
- గాగాభట్ శివాజీకి పట్టాభిషేకం చేశాడు.
- ఈ సందర్భంగా శివాజీ 'ఛత్రపతి' బిరుదు పొందాడు.
- ఈ పట్టాభిషేకానికి హాజరైన ఆంగ్లేయుడు ఆక్సెడెన్
- శివాజీని హైందవ ధర్మోద్దారక(హిందుత్వ రక్షకుడు) అని అంటారు.
- 1676 లో శివాజీ మరియు హసన్ తానీషా మధ్య గోల్కొండ ఒప్పందం జరిగింది.
- 1680 లో శివాజీ మరణించాడు

- 1674-80 మధ్య కాలంలో శివాజీ పరిపాలన పై దృష్టి సారించాడు.
- అష్టప్రధానులు అనే మంత్రిత్వశాఖను ఏర్పాటు చేశాడు
- అష్ట ప్రధానులలో ముఖ్యమైనవాడు పీష్వా
- చౌత్(1/4), సర్దేశముఖి(1/10) అనే పన్నులను వసూలు చేశాడు .
- చౌత్ పన్నును ఇతను గ్రామాలపై దాడి చేయకుండా ఉండటానికి వసూలు చేసేవాడు.
- సర్దేశముఖి పన్నును ఇతరులు ఆ గ్రామాలపై దాడి చేయకుండా రక్షణ కల్పించుటకు వసూలు చేశాడు.
- ఎం.జి.రనడే శివాజీ యొక్క చౌత్, సర్దేశ్ ముఖి పన్నులను బ్రిటిష్ యొక్క సైనిక సహకార విధానంతో పోల్చాడు.

**శివాజీ పరిపాలన:-**

- శివాజీ రాజ్యానికి స్వరాజ్యమని పేరు
- కేంద్ర ప్రభుత్వంలో రాజు, అష్ట ప్రధాన్లు ఉండేవారు

1. ప్రదానిని పీష్వా లేదా ముఖ్య ప్రధాన్ అని
2. ఆర్థికమంత్రి  ని అమాత్య లేదా మజుందార్ అని

3. విదేశాంగమంత్రి ని సుమంత/దాబీర్ అని

4. నిఘా, స్వదేశీ వ్యవహారాలు(హోంమంత్రి) ని మంత్రి వాకియానావిస్ అని

5. సచివ్/సుర్నవిష్ - లేఖల సూపరింటెంట్ / ఉత్తర ప్రత్యుత్తరాలు

6. సైన్యాధిపతి ని సేనాపతి/సారి నోబత్ అని

7. మతాధిపతి ని సదర్/పండిత్ రావు అని

8.న్యాయమూర్తి ని న్యాయాదీష్ అని అనేవారు

- రాజ్యం 4 రాష్ట్రాలు/సుబాలుగా విభజన చేయబడింది.

సుభాకు అధిపతి సుబేదార్/మమ్లత్ దార్

- సుభా పరగణగా, పరగణ తరఫ్ గా, తరఫ్ మౌజాగా విభజించబడ్డాయి.
- జీతాలకు బదులుగా భూమి పన్ను వసూలు హక్కు కల్పించడాన్ని సరంజామి విధానం అంటారు.
- వీరి కాలంలో గ్రామాధికారులను పటేల్, ముఖ్య, కులకర్ణి అని పిలిచేవారు.

- ఇతను గ్రామాల్లో 'బారాబలుతాదార్'(12 అయ్యగార్లు) " విధానం ప్రవేశపెట్టారు.
- భూమిశిస్తు 2/5 వంతు నిర్ణయించబడింది.
- శివాజీ దగ్గర 200 యుద్ధ నౌకలు, 80 ఫిరంగులు ఉండేవి.
- నౌకాదళం 'కొలాబా'లో ఉండేది.
- మధ్య యుగంలో నౌకాదళ నిర్మాణపు అవసరాన్ని గుర్తించిన మొదటి భారతీయ పాలకుడు శివాజీ' అని ఎ.ఎల్.శ్రీవాస్తవ పేర్కొన్నాడు.

## 1680-89 (శంభాజీ పాలన)

- ఔరంగజేబు కుమారుడు అక్బర్ తిరుగుబాటు చేసినపుడు ఇతను అక్బర్ కు ఆశ్రయం కల్పించాడు.
- సంగమేశ్వర్ యుద్ధంలో ఇతను మొగల్ సేనాని ముకారిబ్ ఖాన్ చే చంపబడ్డాడు.
- ఇతని కుమారుడు షాహు ఔరంగజేబు ఆస్థానంలో, బంధించబడ్డాడు.
- ఔరంగజేబు కుమార్తె జబురున్నీసా షాహుకు విద్యను బోధించింది.

## (రాజారామ్ పాలన) 1689-1700

- ఇతను షాహూ చెప్పులను సింహాసనంపై పెట్టిపాలించేవాడు.
- ఇతను ‘‘ప్రతినిధి' అనే పదవిని సృష్టించాడు.
- మొదటి ప్రతినిధి ప్రహ్లాద్ నిరాజ్
- ఇతను రాజధానిని సతారాకు మార్చాడు
- ఇతని భార్య పేరు తారాబాయి

## 3వ శివాజీ పాలన/తారాబాయి యుగం(1700-1708)

- ఈ మధ్యకాలంలో తారాబాయి 3వ శివాజీ యొక్క సంరక్షకురాలుగా ఉంటూ మరాఠా రాజ్యంను పాలించింది.
- 1708లో షాహూ, ఏసూబాయి(తల్లి) చేతిలో ఖేద్ వద్ద పరాజయం పాలై తారాబాయి కొల్హాపూర్ లో స్థిరపడింది.
- వార్నా ఒప్పందం ప్రకారం తారాబాయి కొల్హాపూర్ లో స్వతంత్ర పాలన చేసింది

## షాహూ పాలన(1708-49 )

- షాహూకు విద్య కల్పించినది జెబురున్నీసా (ఔరంగజేబ్ కుమార్తె)

- 1707లో ఔరంగజేబు మరణానంతరం అతని కుమారుడు ముఖాజం బహదుర్షా షాహును విడుదల చేశాడు.
- షాహు పట్టాభిషేకం సతారా వద్ద జరిగింది.
- ఇతని కాలంలో బాలాజీ విశ్వనాథ్ పీష్వాగా నియమించబడ్డాడు .
- ఇతని కాలం నుండి మరాఠా రాజుల ప్రాధాన్యం తగ్గి పీష్వాల ఆధిపత్యం ప్రారంభమైంది.

## రాంరాజా(1749-80 )

- ఇతను సంఘోలా ఒప్పందం ప్రకారం రాజు అయ్యాడు.
- ఇతని కాలంలో పీష్వాలు మొత్తం పాలనను తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

## పీష్వాలు

### బాలాజీ విశ్వనాథ్ (1712-20)

- ఇతని బిరుదు  సేనకర్తె (చంద్రసేన్ జాదవ్ ఈ బిరుదు ఇచ్చాడు)
- పీష్వా పదవిలో వారసత్వమును ప్రవేశపెట్టాడు.

- పీష్వా పదవిని అతి ముఖ్యమైన, శక్తివంతమైనదిగా రూపొందించాడు.
- అసమానమైన సేవకుడు, మహారాష్ట్ర సామ్రాజ్య స్థాపకుడు , ఫరూక్ సియర్ ను సింహాసన భ్రష్టుడిని చేసి మహారాష్ట్రుల

ప్రభావం దక్కన్ అంతా వ్యాప్తి చెందించడం ఈయన పాలనలో ముఖ్య విషయం .

## 1వ బాజీరావు(1720-40)

- ఇతను అతిగొప్ప పీష్వా.
- హిందూ పద్ పద్ షాహీ సిద్ధాంతంను పేర్కొన్నాడు.
- ఇతను నిజాం-ఉల్-ముల్క్ ను పాల్ఖేడ్ యుద్ధంలో ఓడించి ముంగి షిప్ గామ్ అనే ఒప్పందం ప్రకారం చౌత్, సర్దేశ్ ముఖి పన్నులను వసూలు చేసుకొనుటకు హక్కులు పొందాడు.
- శివాజీ తరువాత గెరిల్లా వ్యూహాలకు అతిగొప్ప నాయకుడు.
- ఇతడు పీష్వాలందరిలోకి గొప్పవాడు.
- ఇతని కాలంలో 1761లో ఆఫ్గన్ దండయాత్రికుడు అహ్మద్ షా అబ్దాలీ మరాఠా జనరల్స్ అయిన సదాశివ రావు, విశ్వారావు భావేలను ఓడించాడు.

- ఈ వార్త విన్న బాలాజీ బాజీరావు అనారోగ్యానికి గురై మరణించాడు

## 1వ మాధవరావు(1761-73)

- ఇతను అలహాబాద్లో బందీ
- మలి మొగల్ చక్రవర్తి 2వ షా ఆలంను ఢిల్లీకి తిరిగి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించాడు.

# యూరోపియన్ల రాక

- యూరోపియన్లు ప్రధానంగా సుగంధ ద్రవ్యాలు మరియు సిల్కు కొరకు భారతదేశంతో వర్తకం చేసేవారు.ఈ వర్తకం కొరకు క్రింది మూడు మార్గాలను ఉపయోగించేవారు.

1. యూరప్ కా స్టాంట్ నోపుల్ (టర్కీలోని ఇస్తాంబుల్ - మధ్య ఆసియా - ఇండియా )

2. యూరప్ మధ్యధరా సముద్రం - పశ్చిమ ఆసియా - మధ్య ఆసియా - ఇండియా

## 3. యూరప్ మధ్యధరా సముద్రం - ఆఫ్రికా - ఎర్రసముద్రం - పశ్చిమ ఆసియా- మధ్య ఆసియా - ఇండియా

- 1453లో టర్కీ పాలకుడు రెండవ మహ్మద్ బైజంటైన్ చక్రవర్తి అయిన కాన్స్టాంటైన్- XI ని చివరి క్రూసేడ్ యుద్ధంలో ఓడించి కాన్స్టాంట్ నోపుల్ ను ఆక్రమించి యూరోపియన్ వర్తకులు భారతదేశం లేదా తూర్పు దేశాలతో వర్తకం చేయకూడదని ఆంక్షలు విధించాడు.
- దీనితో యూరోపియన్లు భారతదేశానికి నేరుగా సముద్ర మార్గాన్ని కనుగొనుటకు నిర్ణయించారు.

### హెన్రీ (స్పెయిన్ పోర్చుగల్ రాజు) :

- ''హెన్రీ' మొదటగా యూరప్ లో నౌకాయానాన్ని ప్రోత్సహించాడు.
- ఇతను జీబ్రాల్టర్ జలసంధిని దాటి ఆఫ్రికాలోని మొరాకో దేశం చేరుకొని తిరిగి సురక్షితంగా స్పెయిన్కు చేరుకొన్నాడు.
- ఇతను నావికులకు శిక్షణ కల్పించుటకు అనేక నావికా శిక్షణా కేంద్రాలను ఏర్పాటుచేశాడు. అందువల్లనే హెన్రీకు 'ది నేవిగేటర్' అనే బిరుదు ఇవ్వబడినది.

## బార్తిలోమియో డయాజ్ :

- భారతదేశానికి సముద్ర మార్గాన్ని కనుగొనుటకై బయలు దేరి ఆఫ్రికా దక్షిణ ప్రాంతానికి చేరుకొన్నాడు.
- ఆఫ్రికా దక్షిణ ప్రాంతం వద్ద తుఫానులతో వాతావరణం అల్ల కల్లోలంగా ఉండుటచే డయాజ్ తన ప్రయాణాన్ని కొనసాగించ లేకపోయాడు. డయాజ్ తిరిగి ప్రయాణిస్తూ ఆఫ్రికా దక్షిణ ప్రాంతానికి 'తుఫానుల అగాధం' అని పేరు పెట్టాడు.
- పోర్చుగల్ పాలకుడైన రెండవ జాన్ తుఫానుల అగాధమునకు కేప్ ఆఫ్ గుడ్ హోప్ అని పేరు పెట్టాడు.

## కొలంబస్ :

- భారతదేశంతో సముద్రమార్గాన్ని కనుగొనుటకు బయలుదేరాడు .
- కానీ అట్లాంటిక్ మహాసముద్రంలో తన దిశ మారి కరీబియన్ దీవులకు చేరుకొన్నాడు.
- కొలంబస్ ఈ దీవులకు వెస్ట్ ఇండీస్ అని పేరు పెట్టాడు.

**వాస్కోడగామా:**

- భారతదేశంతో సముద్రమార్గం కనుగొనుటకై పోర్చుగల్ రాజధాని లిస్బన్ నుండి నాలుగు నౌకలు మరియు సుమారు 200మంది నావికులతో బయలు దేరాడు.
- కానీ అట్లాంటిక్ మహా సముద్రంలో ఒక నౌక కొట్టుకు పోయింది.
- మిగతా మూడు నౌకలతో వాస్కోడగామా 'కేప్ ఆఫ్ గుడ్ హూప్' చేరుకొని ఆఫ్రికా ఖండం దక్షిణంలో ఉన్న తీర్పు తీరంలో అన్వేషించాడు.
- అహ్మద్ ఇబన్ మజీద్ సహాయంతో 1498 మే 17న కాలికట్ (కోజీకోడ్) చేరుకున్నాడు.
- ఇతను మూడు నౌకలతో కాలికట్ వచ్చాడు.

1. Sao Gabriel - Vascodagama
2. Sao Rafel - Paulo dagama
3. Caravel Berrio - Nicalau Colho

- వాస్కోడిగామా కాలికట్కు వచ్చినపుడు విజయనగర రాజు ఇమ్మడి నరసింహరాయలు కాగా ఢిల్లీ సుల్తాన్ - సికిందర్ షా లోడీ..
- కాలికట్ పాలకుడు జామోరిన్ (ఇది ఒక వంశం పేరు, అసలు పేరు : రాజా విక్రమనవర్మన్) వారికి స్వాగతం పలికి వారికి కావాల్సిన వస్తువులను కొనిపించి తిరిగి పంపించాడు.
- వాస్కోడగామా ఈ వస్తువులను యూరప్లో అమ్మిన తరువాత అతనికి తన మొత్తం పెట్టుబడిపై 60 రెట్లు లాభం లభించింది.

- కాబ్రల్ స్థావరంపై దాడికి ప్రతీకారం తీర్చుకోవడానికి వాస్కోడగామా 1502 అక్టోబర్ లో రెండవసారి కాలికట్ కి వచ్చాడు. (15 నౌకలు, 800మంది నావికులతో)
- వాస్కోడగామ కాలికట్పై యుద్ధం ప్రకటించి జమోరినన్ను ఓడించి కాలికట్ను ఆక్రమించాడు.
- తర్వాత 1503లో కోచిను ఆక్రమించాడు.

- ఫ్రాన్సిస్ - డీ - అల్మిడాను మొదటి పోర్చుగీసు గవర్నర్ గా నియ మించి కొచ్చిన్ కు పంపారు.
- ఇతను నీలినీటి విధానాన్ని పాటిం చాడు.

- ఇతని తర్వాత వచ్చిన ఆల్ఫన్సో డి అల్బుక్వెర్క్ నీలినీటి విధానాన్ని రద్దుచేసి 1510లో గోవాను, 1511లో మలక్కాను ఆక్రమించాడు.
- అల్బుక్వెర్క్ శ్రీకృష్ణ దేవరాయలతో ఒప్పందం చేసు కొని హోనోవర్, భత్కల్ లో కోటలను నిర్మించాడు.
- వాస్కోడగామ 1524 డిసెంబర్ 24లో కొచ్చిలో మలేరియాతో మరణించాడు.
- St francis Anthony's చర్చి వద్ద సమాధి చేయబడ్డాడు. తరువాత 1539లో ఇతని సమాధి లిస్బన్ కు మార్చబడింది.
- పోర్చుగీసువారు శతాబ్దకాలం పాటు భారతదేశ వర్తకాన్ని శాసించారు.
- పోర్చుగీసువారు భారతదేశం నుండి సరుకులను కొని యూరప్ లో అమ్మేవారు.
- 1594లో స్పెయిన్-పోర్చుగల్ రాజు అయిన 2వ ఫిలిప్, డచ్ వారిపై నిషేధం విధించాడు. దీంతో డచ్ వారు భారతదేశంతో నేరుగా వర్తకం చేయుటకు నిర్ణయించారు.

**యూరోపియన్ల రాక వరుస క్రమం :**

1) పోర్చుగీస్ 2) డచ్ 3) డేన్స్ 4) బ్రిటీష్ 5) ఫ్రెంచ్

## యూరోపియన్ కంపెనీల ఏర్పాటు వరుస క్రమం :

1) పోర్చుగీస్ (1498) (ఇది గుర్తింపబడలేదు.)

2) బ్రిటీష్(1600) (ఇది భారతదేశంలో గుర్తింప బడిన మొదటి ఈస్ట్ ఇండియా కంపెనీ)

3) డచ్(1602)

4) డేన్స్ (1616)

5) ఫ్రెంచ్ (1664)

## బ్రిటీష్

- బ్రిటీష్ వారు భారతదేశానికి వచ్చుటకు సహకరించిన అంశాలు:

  1. 1574-ఫ్రాన్సిస్ బ్రేక్ అతివేగంగా నడిచే తేలికపాటి నౌకలు సముద్రయానానికి అనుకూలమైనదని గమనించడంతో బ్రిటీష్ వారిలో ఆత్మస్థైర్యం పెరిగింది.

3. రాలి ఫిల్స్ అనే ఆంగ్లేయుడిని పర్షియాలో పోర్చుగీసు వారు బంధించి గోవాకి తీసుకువచ్చారు. కాని అతను అక్కడి నుండి తప్పించుకుని బ్రిటన్కి వెళ్లి భారతదేశ సిరిసంపదల గురించి వివరించాడు. దీంతో బ్రిటీష్ వారిలో బలమైన కోరిక ఏర్పడింది.

4. డచ్ దేశస్తుడు కోటెన్ తన రెవె జెఫ్రాస్ట్ మరియు ఇటెనారియో అనే గ్రంథాలు భారతదేశ వర్తకం మరియు వర్తక మార్గాల గురించి వివరించారు.

## బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీని స్థాపించినపుడు

బ్రిటన్ ప్రధాని - విలియం హాకిన్స్

ఇంగ్లాండ్ రాణి - మొదటి ఎలిజబెత్

మొఘల్ చక్రవర్తి - అక్బర్

- 1600లో బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీ ఏర్పడింది. అప్పటి నుండి క్రింది కమాండర్ల నాయకత్వంలో వర్తక నౌకలు పంపబడ్డాయి.

1. జేమ్స్ లంకాస్టర్-1602లో ఇండోనేషియాలోని 'ఆచిన్' నౌకా కేంద్రానికి చేరుకున్నాడు. 'బాంతమ్' లో స్థావరాన్ని నిర్మించాడు.

2. హెన్రీ మిడిల్టన్-1602లో ఇండోనేషియాలోని అంబయానా, బండా దీవులకు చేరుకున్నాడు. డచ్ వారి ప్రతిఘటన ఎదుర్కొన్నాడు.

3. హాకిన్స్-1608లో సూరత్ చేరుకొన్నాడు. ఇతను మొఘల్ చక్రవర్తి అయిన జహంగీర్ను కలుసుకొని సూరత్ లో బ్రిటిష్ స్థావర నిర్మాణానికి అనుమతి కోరాడు.

4. హిప్పన్ (గ్లోబ్ నౌక) 1611లో మచిలీపట్నం చేరుకొన్నాడు. హిప్పన్ కుతుబ్ షాహీ పాలకుడైన మహ్మద్ కులీ కుతుబ్ షాను కలుసుకొని మచిలీ పట్నం వద్ద బ్రిటీష్ స్థావర నిర్మాణానికి అనుమతిని పొందాడు.

5. డేవిడ్ మిడిల్టన్ 1611-12లో ఇండోనేషియాలోని బండానైరా ప్రాంతానికి చేరుకొని అక్కడ బ్రిటీష్ స్థావరాన్ని ఏర్పాటుచేశాడు.

- 1615 లో బ్రిటీష్ చక్రవర్తి 1వ జేమ్స్ సర్ థామసరోను జహంగీర్ ఆస్థానానికి రాయబారిగా పంపాడు.
- సర్ థామో ఈ క్రింది విధంగా పేర్కొన్నాడు. ‘‘యుద్ధము, వ్యాపారం ఒకే చోట సహజీవనం చేయలేవు".

- సర్ థామస్ రో భారతదేశంలో ఎక్కడైనా సరే వర్తకం కొరకు స్థావరాన్ని నిర్మించుకొనే అధికారాన్ని జహంగీర్ నుండి పొందాడు.

- 1639 లో చంద్రగిరి పాలకుడు 3వ వెంకటపతిరాయల మదరాసు పట్టణాన్ని బ్రిటీష్ అధికారి అయిన ఫ్రాన్సిస్ కు ఇచ్చాడు. (దీనిలో మధ్యవర్తిత్వం చేసింది. దామెర్ల సోదరులు వెంకటాద్రి మరియు అయ్యప్ప. వీరి తండ్రి పేరు చెన్నప్ప)
- మదరాసులో నిర్మించిన కోటను సెయింట్ జర్జ్ కోట అంటారు.

- 1657 లో BEIC ,జాయింట్ స్టాక్ కంపెనీగా మారింది (చార్టర్ ఆఫ్ క్రామ్ వెల్ ప్రకారం )
- 1667 లో బెంగాల్ లో వర్తకం చేసుకోవడానికి ఔరంగాజేబ్ బ్రిటిష్ వారికి ఒక ఫర్మాన్ జారీచేశాడు.
- 1668 లో బ్రిటీష్ రాజు 2వ చార్లెస్ సెయింట్ డేవిడ్ లేదా బోంబేను శాశ్వత లీజుకు బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీకి ఇచ్చివేశాడు.

- బాంబే పట్టణ నిర్మాత  గెరాల్డ్ ఆంజియర్.

- 1698 లో కాలీకత, సుతనాటి, గోవిందాపూర్ గ్రామాలను అజిముత్ షా బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీకి ఇచ్చాడు.
- ఈ మూడు గ్రామాలను కలిపి కలకత్తా అంటారు.
- ఇక్కడ నిర్మించిన కోటను ఫోర్ట్ విలియమ్స్ అంటారు.
- 1700 నాటికి బ్రిటిష్ స్థావరాలకు కలకత్తా ముఖ్య స్థావరమైంది. దీని మొదటి అధ్యక్షుడు సర్ ఛార్లెస్ ఐర్.
- 1717 లో ఫోర్ట్ విలియమ్స్ అధ్యక్షుడు జాన్ సుర్మాన్, వైద్యుడు విలియం హామిల్టన్, బ్రిటీష్ అధికారి స్టీఫెన్ 1715లో మొగలు చక్రవర్తి ఫారూఖ్ సియార్ ఆస్థానాన్ని సందర్శించారు. అపుడు ఫారూఖ్ సియార్ ఒక రాచపుండుతో బాధపడుతుండేవాడు.
- వైద్యుడు హామిల్టన్, ఫారూఖ్ సియార్ యొక్క రాచపుండును నయం చేశాడు.
- దీంతో సంతోషపడ్డ ఫారూఖ్ 1717లో బ్రిటీష్ కు బంగారు ఫర్మాన్ లేదా ఫ్రీ దస్తక్ లను ఇచ్చాడు.
- దీని ప్రకారం బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ బెంగాల్, గుజరాత్, దక్కన్ (హైదరాబాద్) లలో యథేచ్ఛగా వర్తకం చేసుకోవచ్చు. దీన్ని 'Magnacarta of the Company' అంటారు.

- **బెంగాల్:** బెంగాల్ లో సంవత్సరానికి రూ.3000 చెల్లించి యదేచ్ఛగా వర్తకం చేసుకోవచ్చు.
- **హైదరాబాద్ :** హైదరాబాద్లో ఉన్న వర్తకపు హక్కులు కొనసాగుతాయి. కేవలం అద్దె మాత్రమే చెల్లించాలి.
- **గుజరాత్ :** సంవత్సరాలనికి రూ.10,000 ఇవ్వాలి. సుంకం ఉండదు.
- **బొంబాయి:** బొంబాయిలో ముద్రించబడుతున్న బ్రిటిష్ నాణేలు మొఘల్ సామ్రాజ్యంలో చెలామణి అవుతాయి.

బ్రిటీష్ వారి స్థావరాలు:

- 1608 లో సూరత్
- 1611 లో మచిలీపట్నం (దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ వారి యొక్క మొట్టమొదటి స్థావరం & తూర్పు తీరంలో బ్రిటీష్ యొక్క మొదటి స్థావరం)

- **1613 లో సూరత్ (బ్రిటీష్ కెప్టెన్ బెస్ట్ పోర్చుగీసు వారిని స్వాహివి యుద్ధంలో ఓడించాడు. దీంతో జహంగీర్ సూరత్ వద్ద శాశ్వత స్థావర నిర్మాణానికి బ్రిటీషు అనుమతి ఇచ్చాడు)**
- **1621 లో పులికాట్**
- **1633 లో బాలాసోర్(తూర్పు భారతదేశంలో బ్రిటీష్ వారి మొట్టమొదటి స్థావరం)**
- **1639-1640 లో మద్రాసు**
- **1651 లో హుగ్లీ**
- **1691 లో సుతనాటి- (దీనిని జాబ్ చార్నోక్ నిర్మిం చాడు. దీనిచుట్టూ నిర్మించబడిన కోటనే ఫోర్ట్ విలియమ్స్ అంటారు)**

## డచ్ (నెదర్లాండ్స్ / హాలెండ్)

- **క్రీ.శ. 1602లో డచ్ ఈస్ట్ ఇండియా కంపెనీ స్థాపించ బడింది. దీని అసలు పేరు VOC(Veerinidge Ostinditche Companie)**
- **దీని స్థాపకుడు జె.వి.ఓల్డెన్ బార్నెవెట్టి.**

- ఆంధ్రలో డచ్ వారి మొదటి స్థావరం 1605లో 'మచిలీపట్నం ' వద్ద నిర్మించబడింది. దీనికి అనుమతి ఇచ్చిన గోల్కొండ కుతుబ్ షాషీ పాలకుడు  మహ్మద్ కులీకుతుబ్ షా
- ఆంధ్రలో డచ్ వారి రెండవ స్థావరం 1610లో పులికాట్ వద్ద నిర్మించబడింది.

**డచ్ వారి స్థావరాలు:**

1605  లో మచిలీపట్నం

1610 లో పులికాట్ -

1616 లో సూరత్

1645 లో  కరైకల్ (తమిళనాడులో)

1653 లో చిన్సూరా (బెంగాల్)

1653 లో  కోచి

1658 లో నాగాపట్నం

- ఆంధ్రా ప్రాంతంలో మొదటిసారిగా నాణెములను ముద్రించడం కోసం అవసరమైన హక్కులను డచ్ వారు పొందారు.

- ఆంధ్రలో డచ్ వారి ఇతర స్థావరాలు - భీమిలి, గొల్లపాలెం, జగన్నాయకపురం, నర్సాపురం.
- 1690 వరకు పులికాట్ డచ్ వారి ప్రధాన కేంద్రంగా ఉండేది.
- వీరు భారతదేశంలో వ్యాపారం కంటే ఇండోనేషియాలో వ్యాపారం మీద అధిక శ్రద్ధ కనబరిచేవారు. ఇండోనేషియాలో వీరి ప్రధాన వర్తక స్థావరం - బటావియా.
- డచ్ వారి యొక్క వర్తకమును 'బటావియన్ వర్తకం' అని కూడా పిలుస్తారు.

## బ్రిటీష్-డచ్ పోరు:

- థామస్ డేలే(బ్రిటీష్) మరియు జాన్ పీటర్సన్ కొయన్ (డచ్) మధ్య పోరు జరిగింది.
- థామస్ డేలే 1619లో డచ్ వారిని జకార్తా నుండి తరిమి వేశాడు. కానీ కొంతకాలానికే కొయన్ జకార్తాను తిరిగి ఆక్రమించాడు.
- 1619లో డేలే మచిలీపట్నంలో మరణించాడు. దీని తర్వాత బ్రిటీష్ వారు ఇండోనేషియాలో బలహీనపడ్డారు.

- డచ్ వారు అంబోయానా సమీపంలోని రున్ దీవి నుండి ఆంగ్లేయుల్ని తరిమివేశారు.
- దీని తరువాత 1623 నుండి బ్రిటీష్ వారు మలక్కా, బండి, అంబోయానా దీవుల్లో వర్తకానికి స్వస్తి పలికారు.

## అంబోయాన హత్యాకాండ(1623) :

- 1623లో బ్రిటీష్, పోర్చుగీస్ మరియు జపనీయులు ఇండోనేషియాలో డచ్ ఆధీనంలో ఉన్న అంబోయాన ప్రాంతాన్ని ఆక్రమించడానికి ప్రయత్నించారు. కానీ డచ్ వారు ఈ ఆక్రమణను తిప్పికొట్టారు.
- ఈ క్రమంలో కొందరు బ్రిటీష్, పోర్చుగీస్ మరియు జపాన్ సైనికులు పట్టుబడ్డారు.
- 1623 ఫిబ్రవరిలో డచ్ కోట ఆక్రమణ నెపంతో ఒక పోర్చుగీసు, 9 మంది జపనీయులు, 10 మంది ఆంగ్లేయులను ఉరితీశారు. దీనినే అంబోయాన హత్యాకాండగా పేర్కొంటారు.
- 1690లో డచ్ ప్రధాన కేంద్రం తమిళనాడులోని నాగపట్నంనకు మార్చబడినది. దీనికంటే ముందు ఆంధ్రాలోని పులికాట్ డచ్ వారి ప్రధాన కేంద్రం.

- 1759లో రాబర్ట్ క్లైవ్ చిన్సూరా/బేదరా యుద్ధంలో డచ్ వారిని ఓడించారు. దీనితో డచ్ వారు భారతదేశంలోని తమ స్థావరాల న్నింటిని వదిలి ఇండోనేషియాకు వెళ్ళిపోయారు.

## డేనిష్ వారు/డేన్స్ (డెన్మార్క్)

- డేన్స్ ఈస్ట్ ఇండియా కంపెనీ 1616లో స్థాపించబడింది.
- ప్రధాన కేంద్రం - సేరంపూర్ (1676) (పశ్చిమ బెంగాల్)
- డేన్స్ యొక్క ఇతర స్థావరము -(1620) ట్రాంకోబార్ (తమిళనాడు)

- డేన్స్ భారతదేశంలో ఉంటూ ప్రధానంగా చైనాతో వర్తకం చేసేవారు. భారతదేశంలో క్రైస్తవ మిషనరీ కార్యకలాపా లలో పాల్గొనేవారు.
- 1845లో బ్రిటీష్ గవర్నర్ జనరల్ 1వ హార్డింజ్ డేన్స్ స్థావరాలైన సేరంపూర్, ట్రాంకోబార్లను 120 లక్షల రూపాయలకు కొనుగోలు చేశాడు. దీంతో డేన్నరు భారతదేశం వదిలి వెళ్లిపోయారు.

## ఫ్రెంచ్

- ప్రధాన కేంద్రం పాండిచ్చేరి
- ఫ్రెంచి ఈస్ట్ ఇండియా కంపెనీని 1664లో ఫ్రెంచి రాజు 14వ లూయీ కాలంలో అతని ప్రధానమంత్రి కోల్బర్ట్ స్థాపించాడు. దీని అసలు పేరు 'Compaignile Des Indies Orientales'
- మొగల్ చక్రవర్తి ఔరంగజేబు నుండి 'నవాబ్' అనే బిరుదు పొందిన మొదటి యూరోపియన్ - డ్యూమాస్ (ఫ్రెంచ్)
- 1668 లో ఫ్రెంచివారు మొట్టమొదటి స్థావరం సూరత్ వద్ద ఫ్రాన్సిస్ కారన్ నిర్మించాడు.
- 1669 లో ఫ్రెంచివారి 2వ స్థావరం మచిలీపట్నం వద్ద మకారా నిర్మించాడు.
- 1673 లో ఆర్కాట్ పాలకుడు షేర్ ఖాన్ లోడి వాలికొండ పురమును ఫ్రెంచి అధికారులైన బెల్లాంజిర్ డీ-లెస్పినే, ఫ్రాంకోయిస్ మార్టిన్లకు ఇచ్చాడు.
- ఫ్రెంచి మొట్టమొదటి గవర్నర్ అయిన ఫ్రాంకోయిస్ మార్టిన్ వాలికొండపురమును పాండిచ్చేరిగా అభివృద్ధి చేశాడు.

- పాండిచ్చేరిని మొదటగా పోర్చుగీస్ వారు 16వ శతాబ్దంలో ఆక్రమించి స్థావరాన్ని నిర్మించారు. కానీ స్థానిక జింజీ పాలకులచే తరిమివేయబడ్డారు.
- తర్వాత డచ్ వారు కూడా స్థావరాలు నిర్మించారు. వీరు కూడా అక్కడి నుండి బహిష్కరించబడ్డారు. చివరకు ఫ్రెంచ్ వారు పాండిచ్చేరిలో శాశ్వత స్థావరాన్ని నిర్మించు కోగలిగారు.

- 1690 లో చంద్రనాగోర్ను షైస్తాఖాన్ నుండి పొందారు.
- 1721 లో ఫ్రెంచి మారిషసను ఆక్రమించినది.
- 1725 లో ఫ్రెంచి యానాం, మాహె, కాలికట్ ప్రాంతా లను పొందినది.
- 1739 లో కరైకలను ఫ్రెంచి కంపెనీ పొందినది.

- 1760- 'వందవాసి' యుద్ధంలో (కర్ణాటకలో) బ్రిటిష్ జనరల్ ఐర్ కూట్ ఫ్రెంచి జనరల్ కౌంట్-డి-లాలీను ఓడించారు. ఈ యుద్ధంతో ఫ్రెంచి భారతదేశంలో పూర్తిగా తన ఆధిపత్యమును కోల్పోయినది. పాండిచ్చేరికి పరిమితమైంది.

- పాండిచ్చేరి అనగా 4 ప్రాంతాలు. అవి,

1. పాండిచ్చేరి (తమిళనాడు)

2. కరైకల్ (తమిళనాడు)

3. యానం (ఆంధ్రప్రదేశ్)

4. మాహే (కేరళ)

## భారత దేశ ఆక్రమణలు మరియు యుద్దాలు

- భారతదేశాన్ని బ్రిటీషువారు వివిధ దశలలో ఆక్రమించారు. మొదటగా కర్ణాటక తర్వాత వరుసగా బెంగాల్, మైసూర్, మరాఠా, సింధ్, పంజాబ్, అవధ్ ను ఆక్రమించారు.

### కర్ణాటక అక్రమణ (లేదా) ఆంగ్లో-కర్ణాటక యుద్ధాలు

- భారతదేశంలో బ్రిటీష్ మరియు ఫ్రెంచి వారి మధ్య జరిగిన యుద్దాలను ఆంగ్లో-కర్ణాటక యుద్ధాలు అంటారు. మొత్తం మూడు ఆంగ్లో- కర్ణాటక యుద్ధాలు జరిగాయి.
- కర్ణాటక రాజ్యమును స్థాపించినది సాదతుల్లాఖాన్
- ఇతని తర్వాత నవాబు - దోస్త్ అలీ అన్వరుద్దీన్ కాలంలో మొదటి, రెండవ కర్ణాటక్ యుద్ధాలు జరిగాయి.

### మొదటి ఆంగ్లో-కర్ణాటక్ యుద్ధం (1746-48)

- ఆస్ట్రియా వారసత్వ యుద్ధం కారణంగా భారతదేశంలో బ్రిటీష్ మరియు ఫ్రెంచి వారి మధ్య మొదటి ఆంగ్లో కర్ణాటక్ యుద్ధం ఆరంభమైంది.
- భారతదేశంలో బ్రిటీష్ జనరల్ అయిన బార్నెట్ , ఫ్రెంచి నౌకలపై దాడి చేసి వాటిని ధ్వంసం చేశాడు.

- భారతదేశంలో ఫ్రెంచి జనరల్ అయిన డూప్లే మారిషస్ లో ఉన్న బోర్డినాయిస్/ బోర్డేను భారత్ కు పిలిపించి, ఇద్దరు కలిసి బ్రిటీషు స్థావరం అయిన మద్రాసును ఆక్రమించారు.
- కానీ బోర్డినాయిస్ లంచం తీసుకొని మద్రాసును బ్రిటీష్ వారికి అప్పగించి తిరిగి మారిషస్ కు వెళ్లిపోయాడు.
- దీంతో అన్వరుద్దీన్ తన డిమాండ్లను పూర్తి చేయవలసిందిగా హెచ్చరిస్తూ 10 వేల మంది సైనికులను మద్రాసు వైపుకు పంపాడు.
- డూప్లే కెప్టెన్ పారడైజ్ నేతృత్వంలో 500 మంది సైనికులను కర్ణాటక్ వైపుకు పంపాడు.
- వీరిద్దరి మధ్య(1748లో) సెయింట్ థోమ్ లేదా అడయార్ (నది) యుద్ధం జరిగింది.
- అన్వరుద్దీన్  సైనికులు ఓడించబడ్డారు.

- **1748లో ఆక్సిలా చాపెల్ (ఫ్రాన్స్ లోని ఒక పట్టణం) ఒప్పందం ప్రకారం యూరప్ లో ఆస్ట్రియా వారసత్వ యుద్ధం అంతమైంది.**
- **దీంతో భారతదేశంలో కూడా మొదటి ఆంగ్లో కర్ణాటక యుద్ధం అంతమైంది. ఈ ఒప్పందం ప్రకారం మద్రాసు తిరిగి బ్రిటీష్ వారికి ఇవ్వబడినది.**

## 2వ ఆంగ్లో-కర్ణాటక్ యుద్ధం (1749-1754)

- **1748లో హైదరాబాద్ నవాబ్ నిజాం ఉల్ ముల్క్ మరణించాడు. ఇతని మరణానంతరం నాజర్ జంగ్ హైదరాబాద్ నవాబు అయ్యాడు.**
- **నిజాం ఉల్ ముల్క్ ఇతని వ్యతిరేకి ముజాఫర్ జంగ్ (నిజాముల్ ముల్క్ మనవడు & భైరున్నీసా కుమారుడు)**
- **కర్ణాటిక లో అన్వరుద్దీన్ యొక్క వ్యతిరేకి చందాసాహెబ్ (అసలు పేరు హుస్సేన్ దోస్త్ అలీ)**
- **ఫ్రెంచి గవర్నర్ డూప్లే ముజాఫర్ జంగ్ నకు, చందా సాహెబ్ నకు మద్దతు పలికాడు.**
- **వీరి కూటమి 1749లో అంబూరు యుద్ధంలో అన్వరుద్దీన్ ను వధించింది.**

- దీంతో చందాసాహెబ్ కర్ణాటిక నవాబు అయ్యాడు.
- 1750లో నాజర్జంగ్ తొలగించబడి ముజాఫర్ జంగ్ హైదరాబాద్ నవాబు అయ్యాడు.
- ముజాఫంగ్ మచిలీపట్నం, యానాం, దివి ఎంతా లను ఫ్రెంచి వారికి ఇచ్చాడు.
- 1751లో ముజాఫంగ్ కడపలోని రాయచోటి దగ్గరకు లక్కిరెడ్డిపల్లి వద్ద కడప, కర్నూలు నవాబులకు నాయకుడైన హిమ్మత్ ఖాన్ చే హత్యకు గురయ్యాడు.
- హైదరాబాద్ లో ఉన్న ఫ్రెంచి అధికారి బుస్సీ, సలాబత్ జంగ్ ను నవాబును చేశాడు.
- దీనికిగాను 1752లో సలాబత్ జంగ్ ఉత్తర సర్కారులను (కొండపల్లి, ఏలూరు, రాజమండ్రి, శ్రీకాకుళం) ఫ్రెంచి వారికి ఇచ్చాడు.
- కర్ణాటిలో అన్వరుద్దీన్ కుమారుడు మహ్మాయిూలీ, తిరుచిరాపల్లిలో బ్రిటీష్ ఆశ్రయమును పొందాడు.
- తిరుచిరాపల్లిలో బ్రిటీష్ సైనికాధికారి అయిన రాబర్ట్ క్లైవ్ 500 మంది సైనికులతో కర్ణాటిక మహ్మాఛిలీ రాజధాని అయిన ఆర్కాట్ పై దాడిచేసి దానిని ఆక్రమించాడు.
- అందువల్లనే రాబర్ట్ క్లైవ్ ను ఆర్కాట్ వీరుడు అంటారు.

- అనేక చిన్న చిన్న యుద్ధాలలో చందాసాహెబ్ మద్దతు దారులు ఓడించబడ్డారు. చివరకు చందాసాహెబ్ పట్టుబడి ఉరితీయబడ్డాడు.
- మహ్మాద్ అలీ కర్ణాటిక నవాబు అయ్యాడు.
- ఇతను 'వల్లాజా' అనే బిరుదు పొందాడు. ఇతని వంశాన్ని వల్లజ వంశం అంటారు.
- చందాసాహెబ్, ఫ్రెంచి వారి పరాజయాలను తెలుసుకున్న ఫ్రెంచి ప్రభుత్వం డూప్లేను వెనకకు పిలిపించి , గదాహోను ఫ్రెంచి గవర్నరుగా భారతదేశానికి పంపినది.
- 1754లో గదాహో పాండిచ్చేరి ఒప్పందమును బ్రిటీష్ తో కుదుర్చుకొని 2వ ఆంగ్లో కర్ణాటిక యుద్ధమును అంతంచేశాడు.

## 3వ ఆంగ్లో-కర్ణాటిక్ యుద్ధం (1756-1763)

- యూరప్ లోని సప్తవర్ష యుద్ధాల కారణంగా భారతదేశంలో 3వ ఆంగ్లో-కర్ణాటిక్ యుద్ధం ప్రారంభమైనది.
- ఫ్రెంచి ప్రభుత్వం కౌంట్-డీ లాలీను గవర్నర్ గా భారత దేశానికి పంపినది.

- కౌంట్-డి-లాలీ భారతదేశానికి వచ్చి హైదరాబాద్ లో ఉన్న బుస్సీని పిలిపించి బ్రిటీషు స్థావరాలపై దాడి చేశాడు
- 1760లో వందవాసి యుద్ధంలో బ్రిటీష్ జనరల్ ఐ కూట్, ఫ్రెంచి జనరల్ కౌంట్-డీ లాలీని, బుస్సీలను ఓడించి ఖైదీలుగా పట్టుకున్నాడు.
- ఈ యుద్ధంతో ఫ్రెంచివారు భారతదేశంలో పూర్తిగా తమ ఆధిపత్యమును కోల్పోయారు.
- 1763లో పారిస్ ఒప్పందంతో సప్తవర్ష యుద్ధాలు యూరప్లో అంతమయ్యాయి.
- దీని ప్రకారం భారతదేశంలో కూడా 3వ ఆంగ్లో కర్ణాటక

యుద్ధం అంతమైంది. ఫ్రెంచివారు పాండిచ్చేరికి పరిమితమైనారు. పాండిచ్చేరి అనగా 4 ప్రాంతాలు

1. పాండిచ్చేరి 2. కరైకల్ 3. యానం 4. మాహే

- కర్ణాటిక నవాబు మహ్మద్ అలీ మద్రాసులోని చెపాక్ భవంతిలో విశ్రాంతి పొందుతూ పాలనా బాధ్యతలను బ్రిటీష కు అప్పగించాడు.

# బెంగాల్ ఆక్రమణ (1764)

- బెంగాల్ రాజ్యమును స్థాపించినది ముర్షీద్ కులీఖాన్.
- ఇతని తర్వాత నవాబులు సజావుద్దీన్, సర్పరాజ్ ఖాన్, ఆలీవర్ధిఖాన్.
- 1756లో ఆలీవర్ధిఖాన్ మరణించడంతో అతని మనుమడు సిరాజ్ ఉద్దౌలా బెంగాల్ నవాబు అయ్యాడు.
- ఇదే సమయంలో దక్షిణ భారత దేశంలో బ్రిటీష్ మరియు ఫ్రెంచివారి మధ్య 3వ ఆంగ్లో కర్ణాటిక యుద్ధం ఆరంభమైనది.
- బెంగాల్ లో బ్రిటీష్ మరియు ఫ్రెంచి తమ స్థావరాల చుట్టూ రక్షణ గోడలను నిర్మించుకోవడం ప్రారంభించారు.
- సిరాజ్ ఈ రక్షణ గోడల నిర్మాణమును ఆపివేయవలసినదిగా ఆజ్ఞలను జారీ చేశాడు.
- చంద్రనాగోర్ లో ఉన్న ఫ్రెంచి వారు దీనిని అంగీకరించగా బ్రిటీష్ వారు తిరస్కరించారు.
- కోపోద్రిక్తుడైన సిరాజ్ ఖాసిం దాడి చేసి బ్రిటీషు స్థావరాలను ధ్వంసం చేసి సుమారు 146 మందిని ఒక చీకటి గదిలో బంధించాడు.(1756 జూన్ 20)

- ఈ దాడి సమయంలో కొంతమంది ఆంగ్లేయులు (వారెన్ హేస్టింగ్, కలకత్తా గవర్నర్తో సహా) ఫాల్టా దీవులకు పారిపోయారు.
- ఈ విషయం మద్రాసులో ఉన్న రాబర్ట్ క్లైవ్ కు తెలిసింది.
- దీనితో రాబర్ట్ క్లైవ్, అడ్మిరల్ వాట్సన్ ముందుగా ఫాలా దీవికి చేరుకొని అక్కడి ఆంగ్లేయులను రక్షించి తర్వాత చీకటి గది యొక్క తలుపులను తెరిచారు.
- 146 మందిలో కేవలం 23 మంది మాత్రమే బ్రతికి ఉన్నారు.
- దీనినే కటి గది ఉదంతం(Black Hole Tragedy) అంటారు. 23 మందిలో ఒకడైన హోల్ వెల్ చీకటి గది ఉదంతమును రాబర్ట్ క్లైవ్ కు వివరించాడు.
- రాబర్ట్ క్లైవ్ కలకత్తా, హుగ్లీలను ఆక్రమించడంతో సిరాజ్ ఆలీనగర్ అనే ఒప్పందమును కుదుర్చుకొని బ్రిటీష్ వారికి పూర్వపు హోదాను కల్పించాడు.
- కానీ రాబర్ట్ క్లైవ్ కుట్రల ద్వారా బెంగాల్ ను ఆక్రమించుటకు నిర్ణయించాడు.

**కుట్రదారులు :**

1) మీర్ జాఫర్ - సిరాజ్ యొక్క సైన్యాధ్యక్షుడు (మిర్ భక్షి)

2) మిరాన్ - మీర్ జాఫర్ కుమారుడు

3) అమీన్ చంద్ - వ్యాపారి, మధ్యవర్తి

4) మాణిక్ చంద్ - కలకత్తా ఇన్చార్జి

5) జగత్ సేర్ - బెంగాల్ లో అత్యంత ధనికుడు

6) రాయదుర్లభై, ఖాదీమ్ ఖాన్ - సిరాజ్ యొక్క సైనికాధికారులు

- 1757 జూన్ 2న ప్లాసీ యుద్ధంలో రాబర్ట్ క్లైవ్ సిరాజ్ ఉద్దౌలాను ఓడించాడు.
- మీర్ మదన్, మోహన్లాల్ అనే సిరాజ్ సైనికులు సిరాజ్ తరపున వీరోచితంగా పోరాడి మరణించారు.
- మిరాన్, పారిపోతున్న సిరాజ్ ను పట్టుకొని ఉరితీశాడు.
- భారతదేశంలో బ్రిటీష్ సామ్రాజ్య స్థాపనకు పునాదిలాంటి యుద్ధం ప్లాసీ యుద్ధం.
- బెంగాలకు చెందిన ప్రముఖ కవి నవీన్ చంద్రసేన్ ప్లాసీయుద్ధం తరువాత కాలమును 'భారతదేశమునకు ఒక నిరంతర వ్యధానిశి (The eternal gloom for India)గా అభివర్ణించాడు.

- 1757లో మీర్ జాఫర్ బెంగాల్ నవాబు అయ్యాడు. 3 కోట్ల రూపాయలను, 24 పరగణాల జమిందారీ,హక్కులను బ్రిటీష కు ఇచ్చాడు.
- 1760 నాటికి బెంగాల్ ఖజానా ఖాళీ అవుటచే మీర్ జాఫర్ బహుమానాలు ఇచ్చుటకు నిరాకరించాడు.
- దీంతో మీర్ జాఫర్ను తొలగించి అతని అల్లుడైన మీర్ ఖాసీంను బెంగాల్ నవాబును చేశారు.
- దీనికిగాను మీర్ ఖాసిం 3 ప్రాంతాలను బ్రిటీషు వారికి ఇచ్చాడు. అవి 1. మిద్నా పూర్

2. చిట్టగాంగ్

3. బుర్ధామాన్

- మీర్ ఖాసిం సమర్థుడైన పాలకుడు. బ్రిటీష్ జోక్యం పరిపాలనలో ఉండకూడదని తన రాజధానిని ముర్షీదాబాద్ నుండి మొంఘీరు కు మార్చాడు.

- బెంగాల్ వర్తకులు ఎవ్వరునూ సుంకములు చెల్లించ వలసిన అవసరం లేదని ప్రకటించుట కారణంగా మీర్ ఖాసీం మరియు బ్రిటీష్ వారి మధ్య వివాదాలు ప్రారంభం మయ్యాయి.

- చిన్న చిన్న యుద్ధాలలో మీర్ ఖాసీం ఓటమిపాలై అవధ్ కు పారిపోయాడు.

- 1763లో మీ జాఫర్ మరలా బెంగాల్ నవాబుగా నియమించబడ్డాడు.
- మీర్ ఖాసీం అవధ్ పాలకుడు అయిన ఫజా ఉద్దేలా, మొగల్ చక్రవర్తి అయిన 2వ షా ఆలంతో బ్రిటీషుకు వ్యతిరేకంగా ఒక కూటమిని ఏర్పాటు చేశాడు.
- 1764లో బ్రిటీష్ జనరల్ మన్రో ఈ కూటమిని బక్సార్ యుద్ధంలో ఓడించాడు.
- దీంతో బెంగాల్ (పశ్చిమ బెంగాల్, బీహార్, బంగ్లాదేశ్, ఒరిస్సా) పూర్తిగా బ్రిటీష్ ఆధీనంలోకి వచ్చింది.
- 1765లో అలహాబాద్ ఒప్పందం తర్వాత రాబర్ట్ క్లైవ్ బెంగాల్ లో ద్వంద్వ ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టాడు.
- 1765లో రాబర్ట్ క్లైవ్ అలహాబాద్ ఒప్పందాన్ని షా ఆలం-2 (మలి మొగల్ చక్రవర్తి) మరియు షుజా ఉదోలాతో చేసుకున్నాడు.
- దీని ప్రకారం బెంగాల్, బీహార్, ఒరిస్సా యొక్క దివానీ హక్కులు బ్రిటిష్ వారికి ఇవ్వబడ్డాయి.

- షా ఆలం-2కి రూ. 26 లక్షల వార్షిక పెన్షన్ ఇవ్వబడింది. తర్వాత రూ. 53 లక్షల వార్షిక పెన్షన్ ఇవ్వబడింది.

## మైసూరు ఆక్రమణ/ఆంగ్లో మైసూరు యుద్ధాలు

- మైసూర్ రాజ్యం క్రీ.శ. 1399లో యడురాయ విజయచే స్థాపించబడింది.
- ఆధునిక మైసూరు రాజ్యమును స్థాపకుడు చిలక కృష్ణరాజ్ ఒడయార్/ 4వ చామరాజ(1731-34)
- ఇతని ఇద్దరు మంత్రులు -నంద్యరాజ్, దేవరాజ్
- హైదర్ అలీ ఒక సాధారణ సిపాయిగా మైసూరు సైన్యంలో చేరాడు.
- తన యుద్ధ నైపుణ్యం కారణంగా అంచెలంచెలుగా ఎదిగి దుండిగల్ ప్రాంతంనందు ఫౌజా దారు (సైనికాధికారి) గా నియమించబడ్డాడు.
- 1755లో ఫ్రెంచి సహాయంతో దుండిగల్ వద్ద ఆధునిక ఆయుధ కర్మాగారాన్ని ఏర్పాటు చేశాడు.
- 1761లో నంద్యరాజ్, దేవరాజ్ లను ఓడించి హైదర్ అలీ మైసూరును ఆక్రమించాడు.

- మైసూరుకు పాలకుడైన తర్వాత హైదర్ అలీ తన రాజ్యమును అన్ని వైపులా విస్తరించాడు.

## మొదటి ఆంగ్లో మైసూరు యుద్ధం (1767-69)

- బ్రిటీష్ గవర్నర్ వెరెల్ట్
- హైదర్ ఆలీ తన రాజ్యమును అన్ని వైపులా విస్తరింపజేయుట కారణంగా బ్రిటీష్, హైదరాబాద్, మరాఠాలు ఈర్ష్య చెందాయి.
- ఈ ఈర్ష్య మొదటి ఆంగ్లో మైసూరు యుద్ధానికి దారితీసింది.
- మొదట్లో హైదర్ అలీ ఓడించబడ్డాడు.
- తర్వాత హైదరలీ తన సైన్యమును పునర్ వ్యవస్థీకరించి బ్రిటీష్ వారిపై విజయాలు సాధించాడు.
- చెంగమ, తిరువన్నమలై యుద్ధాలలో బ్రిటీష్ ను ఓడించాడు.
- బ్రిటీష్ స్థావరం అయిన మద్రాస్ పై దాడి చేశాడు.
- 1769 ఏప్రిల్ 4న జరిగిన మద్రాస్ ఒప్పందంతో మొదటి ఆంగ్లో మైసూరు యుద్ధం అంతమైంది.

## రెండవ ఆంగ్లో మైసూరు యుద్ధం (1780-84)

- బ్రిటీష్ గవర్నర్ జనరల్ వారెన్ హేస్టింగ్స్
- 1770 దశకంలో అమెరికాలో బ్రిటీష్ కు వ్యతిరేకంగా జార్జి వాషింగ్టన్ నేతృత్వంలో అమెరికా స్వాతంత్ర్య పోరాటం ప్రారంభమైంది.
- ఫ్రెంచివారు జార్జి వాషింగ్టన్ కు మద్దతు పలికారు.
- దీని కారణంగా బ్రిటీషు, ఫ్రెంచి వారి మధ్య యుద్ధం ప్రారంభమైంది.
- భారతదేశంలో ఫ్రెంచి స్థావరం అయిన మాహేపై దాడి చేయుటకు బ్రిటీష్ నిర్ణయించింది.
- మాహే, మైసూరు రాజ్యం లోపల ఉంది.
- మైసూరు రాజ్యంలోకి బ్రిటీషు సైన్యం ప్రవేశించకూడదని హైదర్ అలీ బ్రిటీషు వారికి హెచ్చరికలు జారీ చేశాడు.
- కానీ ఈ హెచ్చరికలను బేఖాతరు చేసి బ్రిటీష్ వారు మైసూరు రాజ్యంలోకి ప్రవేశించి మాహేపై దాడి చేసింది. దీంతో రెండవ ఆంగ్లో మైసూరు యుద్ధం ఆరంభమైంది.

- 1781లో పోర్టోనోవో యుద్ధంలో బ్రిటీష్ జనరల్ కూడా హైదరలీని ఓడించాడు. అప్పుడే పొల్లిలూరు యుద్ధం కూడా జరిగింది.
- తర్వాత ఒక విషపూరితమైన ముల్లు గుచ్చుకోవడంతో హైదర్ అలీ 1782 డిసెంబర్ 7న మరణించాడు.
- హైదర్ మరణానంతరం అతని కుమారుడు టిప్పుసుల్తాన్ 2వ ఆంగ్లో మైసూరు యుద్ధాన్ని కొనసాగించాడు.
- 1784 నాటికి ఎవ్వరునూ గెలిచే స్థితిలో లేకపోవుటచే మంగుళూరు ఒప్పందంతో 2వ ఆంగ్లో మైసూరు యుద్ధం అంతమైంది.

**టిప్పుసుల్తాన్:-**

- కొత్త క్యాలెండర్, కొత్త నాణెములను ప్రవేశపెట్టాడు.
- మైసూరు ప్యాలెస్ దగ్గర శ్రీరంగనాథ దేవాలయమును నిర్మించాడు.
- శృంగేరి వద్ద శారదాదేవి ఆలయ నిర్మాణానికి నిధులిచ్చాడు.
- టిప్పుసుల్తాన్ ఫ్రెంచి యొక్క జాకోబిన్ క్లబ్బులో సభ్యుడు

(రాజుకు వ్యతిరేకంగా పోరాటం చేసే సంస్థ)

- వర్తకాన్ని అభివృద్ధి చేయుటకు ఫ్రాన్స్, ఈజిప్టులకు రాయబారులను పంపాడు.
- జనరల్ మెడో మైసూరు పైకి పంపబడ్డాడు. జనరల్ మెడో టిప్పుసుల్తాన్ సైన్యమును అనేక చిన్న చిన్న యుద్ధాలలో ఓడించాడు.
- 1792లో టిప్పుసుల్తాన్ తన పరాజయాన్ని అంగీకరించి శ్రీరంగపట్టణం అనే ఒప్పందంపై సంతకం చేశాడు.

## 4వ ఆంగ్లో మైసూరు యుద్ధం (1799)

- గవర్నర్ జనరల్ వెల్లస్లీ
- ఫ్రెంచి సైన్యం మైసూరులోకి ప్రవేశించినది (మారిషస్ నుండి) అనే నెపంతో టిప్పు పై యుద్ధం ప్రకటించి వెల్లస్లీ జనరల్ స్టువర్ట్ ను మైసూరు పైకి పంపాడు.
- ఇతని ప్రధాన మంత్రి పూర్ణయ్య.
- అప్పటి మైసూర్ బ్రిటీష్ రెసిడెంట్ అధికారి బ్యారీ క్లోజ్.
- 1832లో విలియం బెంటిక్ మైసూర్ ను ఆక్రమించాడు.
- 1882లో లార్డ్ రిప్పన్ మైసూర్ ను వడయార్ కుటుంబానికి తిరిగిఇచ్చాడు. అప్పటి మైసూర్ పాలకుడు చామరాజా-IX.

- ఇతని భార్య ప్రమోదాదేవి యుద్ధవీర్ కృష్ణ దత్త చామరాజ వడయార్ ను దత్తకు తీసుకుని వడయార్ వారసునిగా ప్రకటించింది.

## మొదటి ఆంగ్లో మరాఠా యుద్ధం(1775-82)

- గవర్నర్ జనరల్ వారెన్ హేస్టింగ్
- మాధవరావు మరణానంతరం నారాయణరావు పీష్వా అయ్యాడు
- రఘునాథరావు నారాయణరావును వ్యతిరేకించి అతనిని హత్య చేసి తనకు తాను పీష్వాగా ప్రకటించుకున్నాడు.
- దీనికి భయపడిన రఘోబా బ్రిటీష్ బొంబే ప్రభుత్వ సహాయమును అర్ధిస్తూ సూరత్ అనే ఒప్పందంపై సంతకం చేశాడు.
- కానీ ఈ ఒప్పందం గవర్నర్ జనరల్ వారెన్ హేస్టింగ్స్ కు తెలియకుండా జరగడంతో అతను దీనిని తిరస్కరించి

పురంధర్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాడు. (దీని ప్రకారం బ్రిటీష్ రఘోబాకు సహాయం చేయదు)

- కానీ నానాసాద్నిస్ తెలగామ్ అనే యుద్ధంలో వీరిని ఓడించి బ్రిటీష్ చే 'వడగాం' అనే ఒప్పందంపై సంతకం చేయించాడు.
- కానీ వారెన్ హేస్టింగ్స్ 'వడగాం' ఒప్పందమును తిరస్కరించి జనరల్ గుడార్డ్ ను మరాఠా పైకి పంపాడు.

- మొదటి ఆంగ్లో-మరాఠా యుద్ధంలో జరిగిన ఒప్పందాలు

సూరత్ ఒప్పందం - 1775

పురంధర్ - 1776

వడగాం- 1778

సాల్బాయ్ - 1782 (ఈ ఒప్పందం ప్రకారం సాల్ సెట్టి బ్రిటీష్ వారికి ఇవ్వబడింది. ఇది బొంబాయి దగ్గర ఉంది)

- ఒకటవ బాజీరావు కాలం నుంచి మరాఠాలు అనేక సర్దారులుగా విడిపోయారు.
- 1) పూణె - పీష్వాలు

2) నాగపూర్ - బోంస్లేలు

3) గ్వాలియర్ - సింధియాలు

4) ఇండోర్ - హోల్కారులు

5) బరోడా - గైక్వాడ్లు

- 1802లో ఇండోర్ పాలకుడు జస్వంత్ రావు హోల్కార్ పూణే వద్ద 2వ బాజీరావును కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల ఓడించాడు.
- దీనికి ప్రతీకారం తీర్చుకొనుటకు పీష్వా 2వ బాజీరావు బ్రిటీష్ సహాయమును అర్థిస్తూ బస్సైన్ అనే ఒప్పందంపై సంతకం చేశాడు.
- ఆ తర్వాత జస్వంత్ రావు హోల్కార్ పై (ఇండోర్ పై) బ్రిటీష్ వారు దాడులు చేశారు. కానీ జస్వంత్ రావు హోల్కార్, భరత్ పూర్ రాజు బ్రిటీషు వారి దాడులను తిప్పికొట్టారు.

## 3వ ఆంగ్లో మరాఠా యుద్ధం(1817-18)

- బ్రిటీష్ గవర్నర్ జనరల్ లార్డ్ హేస్టింగ్స్ (లేదా) మార్క్వేస్ హేస్టింగ్స్

- పీష్వా 2వ బాజీరావు బస్సైన్ ఒప్పందం తర్వాత పూర్తిగా తన అధికారాలను కోల్పోయి బ్రిటీషు వారి యొక్క కీలుబొమ్మగా మారాడు.
- జనరల్ మాల్కోన్ ఈ క్రింది యుద్ధాలలో మరాఠాలను ఓడించాడు.

1) కిర్కీ - పీష్వాలను 1817లో

2) సీతల్ బల్డి - బోంస్లేలను 1817లో

3) మహిదీపూర్-హోల్కా ర్లను 1817లో

4) కోరేగాం - పీష్వాలను 1817లో

- మాండసోర్ ఒప్పందం తర్వాత మరాఠా రాజ్యం పూర్తిగా బ్రిటీష్ ఆధీనంలోకి వచ్చింది.
- మరాఠా ప్రతిష్టను కాపాడుటకై సతారా అనే ఒక చిన్న రాజ్యం ఏర్పాటు చేయబడి శివాజీ సంతతికి చెందిన ప్రతాప్ సిన్హాకు అప్పగించబడింది.
- పీష్వా 2వ బాజీరావు కాన్పూర్ (యూపీ) దగ్గర బీతూరు పంపబడ్డాడు.

- **1839లో సింధ్ అమీర్లు బ్రిటీష్ వారితో సైనిక సహకార ఒప్పందమును కుదుర్చుకున్నారు. దీని ప్రకారం సింధ్ సరిహద్దు ప్రాంతాలకు బ్రిటీష్ రక్షణ కల్పించింది.**
- **1843లో రష్యా భారతదేశంపై సింధ్ మీదుగా దాడిచేసే అవకాశం ఉందని భావించి సింధ్ ను ఆక్రమించుటకు బ్రిటీష్ వారు నిర్ణయించారు.**

## పంజాబ్ ఆక్రమణ (లేదా) ఆంగ్లో సిక్కు యుద్ధాలు

- **సిక్కు మతాన్ని స్థాపించినది గురునానక్**
- **సిక్కు మతంలో మొత్తం 10 మంది సిక్కు గురువులు ఉన్నారు.**
- **ఇతని(గురునానక్ ) ప్రధాన శిష్యుడు మదన**
- **అంగద్ (1538-52) :- ఇతను గురుముఖి లిపిని వ్యాప్తి చేశాడు. (పంజాబీ భాష)**
- **మొగల్ చక్రవర్తి హుమాయూన్ ఇతనిని సందర్శించాడు.**

**రామ్ దాస్ (1574-81):-**

- ఇతను రామ్ దాస్ పురా (అమృత్ సర్)ను నిర్మించాడు
- అమృత్ సర్ లో స్వర్ణ దేవాలయ నిర్మాణానికి అక్బర్ భూమిని రామ్ దాసుకు ఇచ్చాడు.
- ప్రతీ సిక్కు తన సంపాదనలో కొంత భాగంతో గుర్రాలను, ఆయుధాలను కొనుగోలు చేసి సిక్కు గురువుకు ఇవ్వాలని పేర్కొన్నాడు.
- ఇతను ప్రధాన కేంద్రాన్ని అమృత్ సర్ నుండి కిరాత్ పూర్ కు మార్చాడు.

**అర్జున్ దేవ్ (1581-1606):-** ఇతను స్వర్ణ దేవాలయమును నిర్మించాడు.

**తేజ్ బహదూర్ (1664-75):-**

- ఇతను ఔరంగజేబుచే చంపబడ్డాడు.

**గురుగోవింద్ (1675-1708):-**

- తన ప్రధాన కేంద్రాన్ని ఆనంద పూర్ వద్ద ఏర్పాటు చేశాడు.
- ఇతను 1699లో ఖల్సాను (ఆనంద్ సాహెబ్ వద్ద) ఏర్పాటు చేశాడు.

- ఇది మొగలులకు వ్యతిరేకంగా పోరాటం చేయడం కోసం ఏర్పాటు చేయబడిన సైనిక దళం.
- ఖల్సాలో చేరినవారు తప్పనిసరిగా కింది వాటిని పాటించాలి.

1. కిర్పన్ - ఖడ్గం
2. కేశ్ - జుట్టు
3. కంగీ - దువ్వెన
4. కర - కడియం
5. కచ్ఛ - అంతర తొడుగు

- గురు గోబింద్ ఔరంగజేబుకు రాసిన చివరి ఉత్తరాన్ని 'జాఫర్' అంటారు.
- ఔరంగాజేబ్ మరణానంతరం మువాజాం పాలకుడు అవ్వడంలో గురు గోవింద్ సహకరించాడు.
- దీంతో మువాజం గురు గోవింద్ కు 'హింద్ కీ పీర్' అనే బిరుదు ఇచ్చాడు.
- ఇతను ఆదిగ్రంథ్ ను 11వ సిక్కు గురువుగా పేర్కొని, దానికి 'గురుగ్రంథ్ సాహెబ్' అని పేరు పెట్టాడు.

- 1708లో మహారాష్ట్రలో గోదావరి నది ఒడ్డున నాందేడ్ వద్ద సహింద్ మొఘల్ అధికారి వజీర్ ఖాన్ ఆదేశాల మేరకు జంషాద్ ఖాన్ మరియు వాసిల్ బేగ్ గురు గోవింద్ ను హత్య చేశారు. ఇతని మరణానంతరం ఇతని శిష్యుడు బందా బహదూర్ లేదా (లచ్చమన్ దాస్) సిక్కులకు నేతృత్వం వహించాడు.

## బందా బహదూర్:-

- ఇతన్ని గురు భక్ష సింగ్ అని కూడా అంటారు.
- ఇతను తనకు తాను సచ్చా బాదుషాగా ప్రకటించుకున్నాడు.
- సిక్కు మతాన్ని పాటించే వారిని సింగ్ (సింహ్)గా పిలవాలని పేర్కొన్నాడు.

- ఫదరాస్ (విజయం కలుగుగాక) అనే పలకరింపును ప్రవేశపెట్టాడు.
- 1716లో మొగలు చక్రవర్తి ఫారుఖ్ సియార్ కాలంలో చంపబడ్డాడు. (ఫారుక్ సియర్ జనరల్ అబ్దుస్ సమద్ ఖాన్ ఇతన్ని చంపాడు)

- ఇతని మరణానంతరం సిక్కులు 12 తెగలు లేదా శాఖలు(మీజిల్స్)గా విడిపోయారు.

ఉదా: సుఖర్ చాకియా ,బంగి, నఖాయి, దాలేవాలియ అప్లూవాలియా, నిషాన్వాలా, నిహాంగ్ షహీద్ మొదలగునవి

- ఈ తెగలలో అతి ముఖ్యమైనది సుఖర్ చాకియా.
- దీనిని స్థాపించినది చరత్ సింగ్.
- సుఖర్ చాకియాలో అతి ముఖ్యమైనవాడు మహరాజా రంజిత్ సింగ్
- లాహోర్ లో ఆధునిక ఆయుధ కర్మాగారాన్ని నిర్మించాడు.
- 1799 లో రంజిత్ సింగ్ లాహోర్ను ఆక్రమించి తన రాజకీయ రాజధానిగా ప్రకటించాడు.
- 1802 లో అమృత్ సర్ ని ఆక్రమించి తన 'మత రాజధాని'గా ప్రకటించాడు.
- 1809 లో బ్రిటీష్ గవర్నర్ జనరల్ 1వ మింటోతో
- 1809 - బ్రిటీష్ గవర్నర్ జనరల్ 1వ మింటోతో

అమృత్ సర్ ఒప్పందమును కుదుర్చు కున్నాడు. (ఈ ఒప్పందం ప్రకారం సట్లెజ్ నది బ్రిటీష్ మరియు పంజాబ్ మధ్య సరిహద్దుగా మారింది)

- 1831 లో బ్రిటీష్ గవర్నర్ జనరల్ విలియం బెంటింగ్ తో 'సింధూనావికా ఒప్పందం' ను కుదర్చు కున్నాడు. (దీని ప్రకారం ఆంగ్లేయులు వర్తకం కోసం సింధూనదిని ఉపయోగించు కోవచ్చు)

- 1838 లో త్రైపాక్షిక ఒప్పందం జరిగింది(రంజిత్ సింగ్, బ్రిటీష్, ఆప్షన్ పాలకుడు షాషుజా). ఈ ఒప్పందం ప్రకారం రంజిత్ సింగ్ ఆఫ్ఘనిస్థాన్లో షాషుజాకు వ్యతిరేకంగా ఉన్న తిరుగుబాట్లను అణిచివేశాడు.
- 1839 లో రంజిత్ సింగ్ మరణించాడు. ఇతని మరణా నంతరం ఖరక్, షేర్ మొదలగు బలహీన పాలకులు పంజాబును పాలించారు.
- 1843 లో రంజిత్ సింగ్ చిన్న కుమారుడు దిలీప్ సింగ్ పంజాబ్ పాలకుడు అయ్యాడు. ఇతని సంరక్షకురాలు రాణి జిందాన్

## మొదటి ఆంగ్లో సిక్కు యుద్ధం (1845-46)

- గవర్నర్ జనరల్ 1వ హార్డింజ్
- 1844లో బలహీనమైన పంజాబ్ ను ఆక్రమించుటకు బ్రిటీష్ నిర్ణయించిరి. సట్లేజ్ నది దాటి పంజాబ్ పై దాడి చేశారు. దీంతో మొదటి ఆంగ్లో సిక్కు యుద్ధం ప్రారంభమైంది.

- మొదటి ఆంగ్లో సిక్కు యుద్ధంలో మొత్తం 5 యుద్ధాలు జరిగాయి.
- 1) ముడ్కి యుద్ధం

2) ఫిరోజా యుద్ధం

3) బుద్దేవాల్ యుద్ధం

4) ఆలీవాల్ యుద్ధం

5) సోబ్రాన్ యుద్ధం (తుపాకుల యుద్ధం)

- సోబ్రాన్ యుద్ధంలో కొన్ని వందల మంది సిక్కులు వధించబడ్డారు. ఈ యుద్ధం తర్వాత సిక్కులు తమ పరాజయాన్ని అంగీకరించారు.

- 1846లో లాహోర్ ఒప్పందంతో మొదటి ఆంగ్లో సిక్కు యుద్ధం అంతమైంది.
- ఈ ఒప్పందంలోని అంశాలు :

1) కోహినూర్ వజ్రం బ్రిటీష్ వారికి ఇవ్వబడింది.

2) 1.5 కోట్లు బ్రిటీషు వారికి ఇచ్చుటకు పంజాబ్ అంగీకరించింది.

3) కాశ్మీర్ బ్రిటీష్ కు ఇవ్వబడింది. (బ్రిటీష్ వారు తర్వాత కాలంలో కాశ్మీర్ ను 50 లక్షల రూపాయలకు గులాబ్ సింగ్ కు అమ్మివేశారు)

4) సట్లెజ్ నది రావి నది మధ్య ఉన్న భూభాగం బ్రిటీష్ కు ఇవ్వబడింది.

- లాహోర్ ఒప్పందానికి కొన్ని మార్పులు చేస్తూ 'బైరోవల్' అనే ఒప్పందం చేయబడినది.
- ఈ ఒప్పందం ప్రకారం పంజాబ్ ను పాలించుటకు 8 మంది సభ్యులతో ఒక కౌన్సిల్ ఆఫ్ రీజెన్సీ ఏర్పాటు చేయబడింది. దీనికి మొదటి అధ్యక్షుడు హెన్రీ లారెన్స్.

## 2వ ఆంగ్లో సిక్కు యుద్ధం(1848-49)

- గవర్నర్ జనరల్ డల్హౌసి
- 1848లో లాహోర్లో చిత్తోర్ సింగ్, ముల్తాన్లో మూల్ రాజ్ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు.
- దీంతో అప్పటి గవర్నర్ జనరల్ డల్హౌసి ఈ తిరుగుబాటులను అణిచివేయుటకు పంజాబ్ పై యుద్ధం ప్రకటించి శ్యాన్ ఆండ్రూస్ అనే జనరల్ ను పంజాబ్ పైకి పంపాడు.
- శాన్ ఆండ్రూస్ లాహోర్, ముల్తాన్లలో తిరుగుబాట్లను అణిచివేసి సిక్కు మద్దతుదారులను రామ్ నగర్, చిలియన్ వాలా, గుజరాత్ యుద్ధాలలో ఓడించాడు.
- ఈ యుద్ధాల తర్వాత పంజాబ్ పూర్తిగా బ్రిటీష్ ఆధీనంలోకి వచ్చింది.

## అవధ్ ఆక్రమణ (1856)

- గవర్నర్ జనరల్- డల్హౌసి
- అవధ్ రాజ్యాన్ని స్థాపించినది సాదత్ అలీ
- చివరి పాలకుడు వాజిద్ అలీషా

- **1856లో వాజిద్ అలీషా తప్పుడు పాలన  చేస్తున్నాడనే నెపంతో బ్రిటీష్ గవర్నర్ జనరల్ డల్హౌసి  అవద్ ను ఆక్రమించాడు.**
- **వాజిద్ అలీషా భార్య, బేగం హజ్రత్ మహల్. ఈమె 1857లో లక్నోలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసింది.**

## సాంఘిక  సంస్కృతిక పునరుజ్జీవన యుగం

- **19 శతాబ్ద ఆరంభంలో భారతదేశంలో అనేక మూఢవిశ్వాసాలు, దురాచారాలు ఉండేవి. ఉదా: సతీసహగమనం, బాల్యవివాహాలు, విగ్రహారాధన, వితంతు వివాహాలు జరగకపోవుట.**
- **ఈ మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం తీసుకువచ్చుటకు చేసిన ఉద్యమాలను సాంఘిక, సాంస్కృతిక పునరుజ్జీవ ఉద్యమాలు అంటారు.**

### రాజారామ్మోహన్రాయ్

- **రాజారామ్మోహన్రాయ్ 1772లో బెంగాల్ లోని రాధా నగరంలో జన్మించాడు.**

- తండ్రి రమాకాంత్ రాయ్.

**బిరుదులు :**

1) రాజా (మొగలు చక్రవర్తి 2వ అక్బర్ ఇచ్చాడు)

2) ఆధునిక భారతదేశ పితామహ

3) పయనీర్ ఆఫ్ న్యూ ఇండియా

4) రామ్ రాయ్

5) యుగకర్త

6) ప్రవక్త

7) నవయుగ వైతాళికుడు

**వార్తాపత్రికలు :**

1. మిరాత్-ఉల్-అక్బర్ (పర్షియా)

2. సంవాద కౌముది (బెంగాలీ)

3. బంగదూత

4. బ్రాహ్మణ్ సేవధి (క్రైస్తవ మతంలోని లోపాలను ఎత్తి చూపాడు).

**పుస్తకాలు :**

1. గిఫ్ట్ టు మోనోథీయిస్ట్ (పర్షియా)

2. Precepts of Jesus

3. Guide to Peace & Happiness

## సంస్థలు :

1. ఆత్మీయ సభ (Friendly Association) (1815)

2. బ్రహ్మసమాజ్ (Society of God) (1828) (మొదట్లో దీనిపేరు బ్రహ్మసభ)

- బ్రహ్మసమాజ్ యొక్క మొదటి సమావేశం 1828, ఆగష్టు 20వ తేదీన జరిగింది.
- బ్రహ్మసమాజ కార్యదర్శిగా "తారాచంద్ర చక్రవర్తి'' పని చేశారు.
- రామ్మోహన్ రాయ్ అత్యధికంగా సతీసహగమనంనకు వ్యతిరేకంగా పోరాటం చేశాడు. ఇతని పోరాట ఫలితంగా బ్రిటీష్ గవర్నర్ జనరల్ విలియం బెంటింగ్ 1829లో సతీసహగమన నిషేధ చట్టాన్ని ప్రవేశ పెట్టాడు.
- ఇతను ఏకేశ్వరోపాసనను బోధించాడు.
- విగ్రహారాధనను ఖండించాడు.

- మహిళా విద్యను, పాలనలో మహిళలు పాల్గొనుటను, ఆంగ్ల విద్యను ప్రోత్సహించాడు.
- బాల్య వివాహాలను ఖండించాడు
- ఏకేశ్వరోపాసనను ప్రోత్సహించుట కొరకై బ్రహ్మ సమాజంలో తరచూ సమావేశాలు జరిగేవి.
- అందు వలనే బ్రహ్మసమాజ్ ను ఏకభగవానుని సమాజం' అంటారు.
- బ్రహ్మ సమాజ్ కు వ్యతిరేకంగా రాధాకాంత్ దేబో 'ధర్మసభను 1829లో స్థాపించాడు.
- తన విదేశీ స్నేహితులైన అలెగ్జాండర్ డఫ్ (స్కాటిష్ మిషనరీ సభ్యుడు) డేవిడ్ హ్యారే (డచ్ వాచీ తయారీదారుడు)లను ప్రోత్సహించి బెంగాల్ లో అనేక ఆంగ్ల కళాశాలలను స్థాపించాడు.

ఉదా: 1817-హిందూ కళాశాల

1825-వేదాంత కళాశాల

- భారత సమాజంలో పాశ్చాత్య భావాలను పెంపొందించుటకు ప్రయత్నించాడు.

- వేదాలు, ఉపనిషత్తులు ఏకేశ్వరోపాసనను గురించి మాత్రమే చెబుతున్నాయని పేర్కొంటూ కొన్ని శ్లోకాలను బెంగాలీలోకి అనువదించి తన వార్తాపత్రికలో ప్రచురించాడు.
- రాజారామ్మోహనరాయ్ సామ్రాజ్యవాద వ్యతిరేకి.
- 1821లో నేపూల్స్ తిరుగుబాటు విఫలమవడంతో తన సమావేశాలను రద్దు చేసుకొని ఒక రోజు ఉపవాసంను పాటించాడు.
- 1823లో దక్షిణ అమెరికాలో స్పానిష్ తిరుగుబాటు విజయవంతం కావడంతో ప్రజావిందును ఇచ్చాడు.
- రాజారామ్మోహనరాయ్ లండన్ ను సందర్శించిన మొట్టమొదటి భారతీయుడు.
- రాజారామ్ మోహన్ రాయ్ శాశ్వత శిస్తు విధానం రైతులను పేదవారిగా చేస్తుందని భావించాడు.
- 1833 సెప్టెంబర్ 27న ఇంగ్లాండ్ లోని బ్రిసాల్ (స్టేపుల్ టన్)లో మెనింజైటిస్ వ్యాధితో మరణించాడు.
- అతని దేహమును "ఆర్నోస్ వాలె"లో ఖననం చేశారు.

## దేవేంద్రనాథ్ ఠాగూర్

- బిరుదు - బ్రహ్మర్షి(ఆంధ్రలో బ్రహ్మర్షి బిరుదు రఘుపతి వెంకటరత్నంకు కలదు)

పత్రిక - తత్త్వబోధిని పత్రిక (దీనిలో ఈశ్వర్ చంద్ర విద్యా సాగర్, రాజేంద్రలాల్ మిత్రాలు వ్యాసాలు రాశారు)

గ్రంథములు :

1. The Brahma Samaj Vindicated
2. బ్రహ్మధర్మ సంస్థ

తత్త్వబోధిని సభ (1839)

- రాజారామ్మోహన్ రాయ్ యొక్క ప్రధాన శిష్యుల్లో దేవేంద్రనాథ్ ఠాగూర్ ఒకడు.
- రాజారామ్మోహన్ రాయ్ మరణానంతరం దేవేంద్రనాథ్ ఠాగూర్ బ్రహ్మసమాజ్ నకు నేతృత్వం వహించాడు.
- బెంగాల్ లో అనేక బెంగాలీ పాఠశాలలను ఏర్పాటు చేశాడు.
- దేవేంద్రనాథ్ ఠాగూర్ యొక్క తండ్రి ద్వారకానాథ్ ఠాగూర్ మొట్టమొదటి ఇండియన్ ట్రేడింగ్ కంపెనీని స్థాపించాడు.

- 1840వ సంవత్సరంలో దేవేంద్రనాథ్ ఠాగూర్ "తత్వబోధిని" అనే పాఠశాలను నెలకొల్పాడు.
- 1842వ సంవత్సరంలో దేవేంద్రనాథ్ ఠాగూర్ బ్రహ్మ సమాజంలో చేరి, తత్వబోధిని సభను బ్రహ్మసమాజంలో విలీనం చేశాడు.

- 1843లో దేవేంద్రనాథ్ ఠాగూర్ "తత్వబోధిని" అనే ఒక వేదాంత పత్రికను ప్రారంభించగా, ఈ పత్రికకు : - "అక్షయ్ కుమార్ దత్త" సంపాదకునిగా పని చేశాడు.
- తరువాత కాలంలో ఈ పత్రిక బ్రహ్మసమాజం యొక్క అధికార పత్రిక అయింది.

రచనలు : శ్లోక అనే పుస్తకాన్ని రచించారు.

సంస్థలు: - Indian Reform Association

- నవవిధానసభ

- సంఘ సభ

- కేశవ్ చంద్రసేన్ వితంతు వివాహాలను ప్రోత్సహించాడు.
- పురోహితుల ఆధిపత్యంను, బాల్య వివాహములను ఖండించాడు.

- కేశవ చంద్రసేన్ ఉపన్యాసాల పట్ల ఆకర్షితుడైన ఆత్మారాం పాండురంగ 1867 సం||లో బొంబాయిలో ప్రార్ధనా సమాజంను స్థాపించాడు.
- శ్రీధర్లు నాయుడు వేద సమాజం పేరును 1871వ సం||లో దక్షిణ భారత బ్రహ్మసమాజంగా మార్చాడు.
- కేశవ చంద్రసేన్ శ్రీదర్బార్ ను ఏర్పాటు చేశాడు.
- 1959 సం||లో బ్రహ్మ విద్యాలయమును ఏర్పాటు చేశాడు.
- బ్రహ్మసమాజ్ లో చేరి అనేక వితంతు వివాహాలను జరిపించాడు.
- 1866 లో బ్రహ్మసమాజంలో దేవేంద్రనాథ్ ఠాగూర్తో కేశవ చంద్రసేను వివాదాలు ఏర్పడుటచే బ్రహ్మసమా రెండుగా చీలిపోయింది.

1) ఆది బ్రహ్మసమాజ్ (దేవేంద్రనాథ్ ఠాగూర్ నేతృత్వంలో)

2) బ్రహ్మసమాజ్ ఆఫ్ ఇండియా (కేశవ చంద్రసేన్ నేతృత్వంలో)

- అంటరానితనంను నివారించుటకు సాధారణ బ్రహ్మ సమాజ్ 'దాస్ ఆశ్రమం'ను స్థాపించినది.

- కేశవ చంద్ర సేన్ తర్వాత కాలంలో మహిళలకు ఉన్నత విద్య ఉండకూడదని, సమాజంలో పరదా విధానం పూర్తిగా తొలగించకూడదని పేర్కొన్నాడు.
- కేశవ చంద్రసేన్ జేమ్స్ లాంగ్ సహాయ సహకారాలతో బ్రిటీష్ ఇండియా అసోసియేషన్ ను ఏర్పాటు చేశాడు.
- 1854 సం||లో ఏసియాటిక్ సొసైటీకి సెక్రటరీగా పని చేశాడు.

- కేశవ చంద్రసేన్ బ్రహ్మసమాజ్ ప్రార్ధనలకు సంబంధించిన "శ్లోక" అనే గ్రంథమును రచించాడు.
- కేశవ చంద్రసేన్ యొక్క కృషి ఫలితంగా బ్రిటీష్ ప్రభుత్వం 1872 సం||లో నేటివ్ మ్యారేజ్ చట్టమును చేసినది. ఈ చట్టం ప్రకారం వివాహమునకు స్త్రీలకు 14 సం||రాలు, పురుషులకు 18 సం||రాలు కనీస వివాహ వయస్సుగా నిర్థారించారు.

- మాక్స్ ముల్లర్ కేశవ చంద్రసేన్ మరణం గురించి ఈ విధంగా వ్యాఖ్యానం చేశాడు. 'భారత సమాజం ఒక విలువైన కుమారుడిని కోల్పోయింది'

భారత దేశ చరిత్రకు సంబందించిన 7250 పూర్తి ఉచిత ప్రాక్టీస్ బిట్స్ మరియు స్టడీ మెటీరీయల్ పొందుటకు ఇక్కడ క్లిక్ చేయండి

## హెన్రీ వివియన్ డిరాజియో (1809-31)

**బిరుదు** - భారతదేశ మొట్టమొదటి జాతీయ కవి

**వార్తాపత్రిక** - ఈస్ట్ ఇండియన్

- హెస్పరెస్

-The Inquirer

- The quill

**సంపాదకీయం** : కలకత్తా గెజిట్ మరియు ఇండియా గెజిట్

**పద్యాలు** : To India - My Native Land

- హెన్రీ వివియన్ డిరాజియో దేశంలోనే మొట్టమొదటి కౌన్సిల్ అయిన "Students Academic Council ను కలకత్తాలోని హిందూ కాలేజీలో ఏర్పాటు చేశాడు.
- బెంగాల్ లో యువ బెంగాల్ ఉద్యమంను ప్రారంభిం చాడు.
- కొన్ని లక్షల మంది బెంగాలీలు ఈ ఉద్యమంలో చేరి , బెంగాల్ సంస్కృతిని వ్యాప్తి చేశారు. బెంగాల్ సంస్కృతిని వ్యాప్తి

చేసినందుకుగాను డిరాజియోను సురేంద్రనాథ్ బెనర్జీ అత్యధికంగా కొనియాడాడు.

- 1826-31 మధ్య బెంగాల్ హిందూ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేశాడు. హిందూ కళాశాలను డేవిడ్ హ్యూరే స్థాపించాడు.

## ఈశ్వరచంద్ర విద్యాసాగర్

బిరుదులు : - పండిత్

- Champion of Women Reformer in India

- విద్యా సాగర్ మరియు బెంగాల్ ఆధునిక గద్యానికి పితామహుడు

వార్తాపత్రిక - సోమ్ ప్రకాష్ (బెంగాలీ భాషలో)

పుస్తకాలు - బహు వివాహ్

- బెంగాలీ ప్రాథమిక వాచకం (దీన్ని బెంగాల్ పాఠశాలలో ఇప్పటికీ బోధిస్తున్నారు.)

సంస్థ - బెడూన్ పాఠశాల (1849లో కలకత్తాలో బాలికల విద్య కొరకు స్థాపించాడు. ఫిలిప్ డ్రింక్ వాటర్ సహకారంతో)

- ఈశ్వరచంద్ర విద్యాసాగర్ జార్ఖండ్ లోని నందన్ కానన్ అడవులలోని సంతాల్ తెగలతో దాదాపు 20 సంవత్స రాల పాటు గడిపాడు.
- విద్యాసాగర్ అత్యధికంగా వితంతు పునర్వివాహం కొరకు పోరాటం చేశాడు.
- ఇతని పోరాట ఫలితంగా అప్పటి గవర్నర్ జనరల్ డల్హౌసీ 1856లో వితంతు పునర్వివాహ చట్టంను ప్రవేశపెట్టాడు.
- దక్షిణ భారతదేశంలో వీరేశలింగం 1881 డిసెంబర్ 11న మొదటి అధికారిక వితంతు పునర్వివాహంను రాజమండ్రిలో జరిపించాడు. (గోకులపాటి శ్రీరాములు, సీతమ్మ )
- మహిళా విద్యను ప్రోత్సహించాడు.
- బాల్య వివాహము లను, బహు భార్యత్వమును ఖండించాడు.
- 35 పాఠశాలలకు ఇన్స్పెక్టర్గా నియమించబడ్డాడు.
- ఈ 35 పాఠశాలల్లో 12 పాఠశాలలను తన సొంత ఖర్చుతో నడిపించాడు.
- బెంగాల్ సంస్కృత కళాశాలకు ప్రిన్సిపాల్ గా నియమించబడ్డాడు.

## దయానంద సరస్వతి

- అసలు పేరు - మూల శంకర్
- బిరుదు - స్వామి మరియు సింధిమరు

### పుస్తకాలు

✓ సత్యార్థ ప్రకాష్ (వేదాలపై దయానంద రాసిన భాష్యం)

✓ వేద భూమిక

✓ వేద రహస్య

✓ వేద భాష్య

### సంస్థలు

✓ ఆర్యసమాజ్ (1875-బొంబాయి)

✓ గో రక్షణ సంఘం (1882)

- ఆర్యసమాజ్ యొక్క మొదటి శాఖను 1875వ సంవత్సరంలో పంజాబ్ లో ఏర్పాటు చేశారు.

- 'స్వరాజ్య' అను పదమును మొట్టమొదటి సారిగా ఆర్యసమాజం ఉపయోగించినది.
- ఎ.ఆర్.దేశాయ్ ఆర్య సమాజమును "భారత జాతీయ .. తొలి పొంగుగా" వర్ణించాడు.
- ఇతను 12-13 సం||ల పాటు దేశసంచారం చేశాడు.
- శృంగేరిలో పరమానంద సరస్వతి వద్ద వేదాలను పఠించాడు.
- మొదటిసారిగా 'స్వరాజ్య', 'ఇండియా ఈజ్ ఫర్ , ఇండియన్స్' అనే నినాదమును దయానంద సరస్వతి ఇచ్చాడు.
- కానీ వీటిని మొదటిసారిగా ఉపయోగించినది మాత్రం బాలగంగధర్ తిలక్
- ఆర్య సమాజ సభ్యులు తమ సంపదలో 10% విద్యాలయాలు, పత్రికలకు దానం చేయాలని స్వామి దయానంద సరస్వతి పిలుపునిచ్చాడు.
- "హరిజన్" అనే పదమును మహాత్మాగాంధీ కన్నా ముందుగా దయానంద సరస్వతి ఉపయోగించారు.
- మధురలో స్వామి విరజానంద యొక్క శిష్యుడిగా మారాడు.
- విరజానంద సలహా మేరకు మూలశంకర్ అనే తన పేరును దయానంద సరస్వతిగా మార్చుకున్నాడు.

- హిందూ మతం ప్రచారం లేకపోవడం కారణంగా హిందూ మతంలో అనేక మూఢ విశ్వాసాలు పుట్టుకొచ్చాయని పేర్కొని శుద్ధమైన హిందూ మతంను ప్రచారం చేయుటకు 1875లో బొంబాయిలో ఆర్య సమాజంను స్థాపించాడు.
- తర్వాత లాహోర్, ఇతర ప్రాంతాలలో అనేక శాఖలు ఏర్పాటు చేయబడ్డాయి.
- హిందూ మతంను శుద్ధి చేయుటకు హిందూ మతం నుండి , వేరొక మతంలో చేరిన హిందువులను తిరిగి హిందూ మతంలో చేర్పించుటకై ఆర్య సమాజంలో 'శుద్ధి' మరియు సంఘూట/సంఘం' అనే ఉద్యమాలు ఆరంభమయ్యాయి.
- ఈ శుద్ధి ఉద్యమము ఫలితంగా కేరళలోని మలబారు ప్రాంతంలో 2000 మందికి పైగా ముస్లింలు హిందూ మతంలో చేరారు.
- 1883 అక్టోబర్ 30న స్వామిదయానంద సరస్వతి రాజస్థాన్ లోని అజ్మీర్ ప్రాంతంలో మరణించాడు.
- సర్వేపల్లి రాధాకృష్ణన్ దయానంద సరస్వతిని 'One of the makers of India' అని అన్నాడు.
- దయానంద సరస్వతి మరణానంతరం విద్యాభివృద్ధి కొరకై ఆర్య సమాజ్ దయానంద ఆంగ్లో వేదిక్ అనే పాఠశాలలను

స్థాపించినది. వీటిని మదన్మోహన్ మాలవ్య ఉత్తరప్రదేశ్ లో, లాలాలజపతిరాయ్ పంజాబ్, లాహోర్లో వ్యాప్తి చేశారు.

- దయానంద ఆంగ్లో వేదిక్ పాఠశాలలో వివాదాలు వచ్చి రెండుగా చీలిపోయింది.

1) గురుకుల పాఠశాలలు

- ✓ హరిద్వార్ లో గురుదత్త స్థాపించాడు.
- ✓ దీనిని అభివృద్ధి చేసినది లాలాముల్లీ రామ్.
- ✓ ఇతనిని స్వామి శ్రద్ధానంద అంటారు.

2) ఆధునిక పాఠశాలలు

- ✓ లాహోర్ లో లాలా హన్సరాజ్ స్థాపించాడు.
- ✓ దయానంద ఆర్యులు టిబెట్ నుంచి వచ్చారని పేర్కొన్నాడు.
- ✓ పరిపాలనకు సంబంధించి 'స్వరాజ్య' అనే పదాన్ని మొట్టమొదటిసారిగా ఉపయోగించాడు.
- ✓ ఆంగ్లేయుల పరిపాలన కంటే స్వపరిపాలన్ ఉత్తమమైనది అని పేర్కొన్నాడు.

✓ హిందీ జాతీయ భాషగా ప్రకటించబడాలని పేర్కొన్న మొట్టమొదటి వ్యక్తి దయానంద సరస్వతి.

## వివేకానంద(నరేంద్రనాథ్)

## (12 జనవరి 1863- 4 జూలై 1902)

బిరుదులు - స్వామి , కర్మయోగి , హిందూ మత ఆధ్యాత్మిక రాయబారి

పుస్తకాలు - ప్రాచ్య పాశ్చాత్య , రాజయోగ , కర్మయోగ , భక్తి యోగ , జ్ఞాన యోగ మరియు నా గురువు

సంస్థ - రామకృష్ణ మిషన్. 1897లో బేలూర్(బెంగాల్) దగ్గర స్థాపించబడినది.

➢ రామకృష్ణ మిషన్ రెండు వార్తాపత్రికలను ప్రచురించిన

1. ప్రబుద్ధ భారత 2. ఉద్బోధన

- 1863 జనవరి 12న సురేంద్రనాథ్ దత్త మరియు భువనేశ్వరీ దేవిలకు వివేకానంద జన్మించాడు.
- రామకృష్ణ పరమహంసను వివేకానంద మొదటిసారిగా 1881లో కలిశాడు.

- స్వామి వివేకానంద గురించి ప్రముఖ వ్యక్తులు ఈ విధంగా వ్యాఖ్యానించారు.

1. సుభాష్ చంద్రబోస్ - ఆధునిక భారత నిర్మాత
2. రవీంద్రనాథ్ ఠాగూర్ - సృష్టికే మేధావి
3. అరబిందో ఘోష్ - భారతదేశాన్ని ఆధ్యాత్మికతతో మేలుకొల్పిన వాడు

4. రాజగోపాలాచారి - వివేకానంద సేవ్ హిందూయిజం, సేవ్ ఇండియా

వివేకానంద ముఖ్యమైన శిష్యురాలు - మార్గరెట్ నోబుల్

- 1886లో ఖేత్రిరాజు సలహా మేరకు నరేంద్రనాథ్ తన పేరును వివేకానందగా మార్చుకున్నాడు.
- 1888 పరిప్రజక లేదా సన్యాసి జీవితాన్ని స్వీకరించాడు.
- 1893 సెప్టెంబర్ 11న అమెరికాలోని చికాగోలో ప్రపంచ సర్వమత సమ్మేళనంలో హిందూ మతం యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేశాడు. ఈ రోజును "వరల్డ్ బ్రదర్ హుడ్ డే"గా పిలుస్తున్నారు.

**మార్గరెట్ నోబుల్ స్థాపనలు :**

1. రామకృష్ణ శారదా మిషన్
2. సిస్టర్ నివేదిత బాలికల పాఠశాల

**పుస్తకాలు:**

1. ది మదర్
2. కాళీ
3. ది మాస్టర్ ఐ సా హిమ్

- కాళీ, ది మాస్టర్ ఐ సాహిమ్, ది మదర్ పుస్తకాల ప్రేరణతో అభనీంద్రనాథ్ ఠాగూర్ భారతమాత చిత్రాన్ని వేశాడు.

- ఈమె 1898లో ఐర్లాండ్ నుండి భారతదేశానికి వచ్చింది.
- ఈమె తన శేష జీవితాన్ని ఆర్.కె.మిషన్ ద్వారా ప్రజా సేవకు అంకితం చేసింది.
- ప్రపంచ మతాల పార్లమెంట్ లో పాల్గొన్న గొప్ప వ్యక్తి వివేకానంద అని 'న్యూయార్క్ హెరాల్డ్ పత్రిక కీర్తించినది.
- స్వామివివేకానంద 1895 సంవత్సరంలో న్యూయార్క్ లో వేదాంత సొసైటీని స్థాపించాడు.
- స్వామి వివేకానంద 1902, జులై 4వ తేదీన పశ్చిమ బెంగాల్ లోని బేలూరు ఆశ్రమంలో మరణించాడు.

## రామకృష్ణ పరమహంస

- అసలు పేరు - గదాధర్ ఛటోపాధ్యాయ
- ఇతను కలకత్తా దగ్గర దక్షిణేశ్వర్ వద్ద ఒక పేద బ్రాహ్మణ అర్చక కుటుంబంలో జన్మించాడు.

- కాళీమాత భక్తుడు తాను తెలుసుకున్న సత్యమును చిన్న చిన్న కథల ద్వారా , ప్రజలకు తెలియజేసేవాడు.
- ప్రపంచంలో అనేక మతాలున్నాయని ప్రతీ మతం యొక్క , అంతిమ లక్ష్యం మోక్షం అని పేర్కొన్నాడు.
- ఈ మోక్షంను సాధించుటకు ఒక్కొక్క మతం ఒక్కొక్క పద్ధతిని అవలంభిస్తుందని పేర్కొన్నాడు.
- ఇతని ఆరాధ్య దైవం శారదాదేవి.
- ఇతని భార్య పేరు కూడా శారదాదేవి.
- రామకృష్ణ పరమహంస తన భార్య శారదాదేవిని "Devine Mother" లేదా "Holy Mother' గా పరిగణించారు.
- "విలియమ్ హాస్టీ" అనే యూరోపియన్, రామకృష్ణ పరమహంసపై తీవ్ర ప్రభావమును చూపాడు.
- ఇతని ప్రధాన శిష్యుడు - వివేకానంద
- ఇతని గురువు - ఈశ్వర్ పూరీ
- బోధనలు:

1. అద్వైత వేదాంతం
2. భగవంతుడొక్కడే సర్వాంతర్యామి
3. జత్ర జీవే తత్ర శివ

- మాముల్లర్ (జర్మన్) రామకృష్ణ పరమహంస జీవితం గురించి వ్యాసాలు రాశారు.
- రామకృష్ణ పరమహంస రామకృష్ణ ఆర్డర్ను స్థాపించాడు.

- రామకృష్ణ వేదాంత సొసైటీని 1923వ సంవత్సరంలో స్వామి అంబెదానంద స్థాపించారు.
- రామకృష్ణ పరమహంస కలకత్తాలోని కాసిపోర్ గార్డెన్ హౌస్లో 1886 సం||లో మరణించాడు.

## దివ్యజ్ఞాన సమాజం(థియోసాఫికల్ సొసైటీ)

- దీనిని 1875లో రష్యా దేశస్తురాలైన హెచ్.పి.బ్లావట్స్కి (1830-91), ఎం.ఎస్.ఆల్కాట్ (1832-1907)లు అమెరికాలోని న్యూయార్క్ లో స్థాపించారు.
- దీనిని ప్రధానంగా మూడు ఉద్దేశాలతో స్థాపించారు

1) విశ్వమానవ సౌభ్రాతృత్వం

2) అన్ని మతాల అంతిమ లక్ష్యం మోక్షం. ఈ మతాల తత్వంను తెలుసుకొనుట కొరకు వాటిని అధ్యయనం చేయాలి.

3) ప్రకృతిలో, మానవునిలోపల ఉండే అంతర్గత శక్తులను పరిశోధన చేయాలి.

- దివ్యజ్ఞాన సమాజం ప్రధాన లక్ష్యము 'మానవసేవ'. ప్రాచీన మతాలైన హిందూ మతం, బౌద్ధ మతం, జుడాయిజం మతాల యొక్క సమ్మేళనం కొరకు ఈ సమాజం ప్రయత్నించినది.
- 1879లో మొదటగా దీని ప్రధాన కేంద్రాన్ని బొంబాయికి మార్చారు.
- కానీ బొంబాయిలో ఖర్చులు అధికంగా ఉండడం వల్ల 1882లో ప్రధాన కేంద్రాన్ని మద్రాస్ దగ్గర అడయార్కు మార్చబడింది.
- హెచ్.పి. బ్లావట్స్కి మరణానంతరం కల్నల్ ఎం.ఎస్. ఆల్కాట్ దివ్యజ్ఞాన సమాజ అధ్యక్షుడు అయ్యాడు.
- హెచ్.పి. బ్లావట్స్కి యొక్క 'రహస్య సిద్ధాంతం' అనే వ్యాసంను చదివిన అనిబిసెంట్ ప్రభావితమై 1889లో దివ్యజ్ఞాన సమాజంలో చేరినది.
- అనిబిసెంటు దీనిని Diamond Soul గా అభివర్ణిస్తారు.
- 1907లో అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజ అధ్యక్షురాలు అయింది.

- ఈమె వితంతు వివాహాలను ప్రోత్సహించింది. అనిబిసెంట్ తరువాత జార్జి అరుం డేల్ దివ్యజ్ఞాన సమాజ అధ్యక్షుడిగా పని చేశాడు.
- జార్జి అరుండేల్ తరువాత సినరాజ దాస అధ్యక్షుడయ్యాడు.
- దివ్యజ్ఞాన సమాజానికి మొదటి భారతీయ అధ్యక్షుడు - సినరాజ దాస.
- అనిబిసెంట్ మద్రాస్ సంఘ సంస్కరణ సభను ఏర్పాటు చేసినది.
- అనిబిసెంట్ భగవద్గీతను భగవాన్ దాస్ సహకారంతో ఆంగ్లంలోకి అనువదించినది.

- విద్యాభివృద్ధి కొరకై బెనారస్ హిందూ పాఠశాలను, వారణాసి సంస్కృత విద్యా పీఠం, మదనపల్లిలో జాతీయ కళాశాలను(బి.టి. కళాశాల), ఆర్కాట్లో ఆర్కాట్ పంచమ పాఠశాలను స్థాపించినది.
- అనిబిసెంట్ వార్తాపత్రికలు - న్యూఇండియా మరియు కామన్వెల్
- అనిబిసెంట్ అసలు పేరు అనీవుడ్
- అనిబిసెంట్ బిరుదులు :

1. ఇండియన్ టామ్ టామ్ (హోంరూల్ ఉద్యమ సమయంలో)

2. గ్రాండ్ ఓల్డ్ లేడీ ఆఫ్ ఇండియా (హోంరూల్ ఉద్యమ సమయంలో)

అనిబిసెంట్ యొక్క నినాదం : England's Difficulty is Indian's Opportunity.

- ఈమె ఐర్లాండ్ కు చెందిన మహిళ
- ఈమె 1893లో భారతదేశానికి వచ్చింది.
- అనిబిసెంట్ 1914లో అఖిల భారత కాంగ్రెస్ లో చేరింది.
- 1916లో ఐర్లాండ్ తరహాలో భారతదేశంలో హోంరూల్ ఉద్యమాన్ని మద్రాస్ నుండి ప్రారంభించింది. (దీనికంటే ముందు తిలక్ హోంరూల్ లీగ్ ఉద్యమాన్ని మహారాష్ట్రలో ప్రారంభించాడు.
- తర్వాత తిలక్ యొక్క హోంరూల్ లీగ్ ఉద్యమం అనిబిసెంట్ యొక్క ఆల్ ఇండియా హోంరూల్ ఉద్యమంలో విలీనం అయినది
- ఆల్ ఇండియా హోంరూల్ లీగ్ యొక్క మొట్టమొదటి కార్యదర్శి జార్జ్ అరుండేల్

- 1916లో లక్నోలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో మితవాదులు, అతివాదులు, ముస్లింలీగ్ విలీనం అవడంలో తిలక్, జిన్నాలతో పాటు అనిబిసెంట్ కూడా కీలకపాత్ర పోషించింది.

- హోంరూల్ ఉద్యమాన్ని గురించి మాంటేగ్ చేసిన వ్యాఖ్య "శివుడు సతిని 52 ముక్కలుగా చేశాడు. కానీ తరువాత శివునికి 52 మంది సతులు కనిపించారు".
- 1917లో కలకత్తా కాంగ్రెస్ సమావేశంలో అఖిల భారత కాంగ్రెస్ కు అనిబిసెంట్ మొట్టమొదటి మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైనది.
- 1921 సంవత్సరంలో అనిబిసెంట్ కు కాశీ హిందూ విశ్వవిద్యాలయం వారు 'డాక్టర్ ఆఫ్ లెటర్స్' బిరుదును ప్రదానం చేశారు.
- లూసిఫేర్ లేదా లిజాఫేర్ జర్నలకు ఈమె ఎడిటర్.
- అనిబిసెంట్ ఉమెన్స్ ఇండియన్ అసోసియేషనకు మొదటి అధ్యక్షురాలిగా పని చేసింది.

- 1898లో అనిబిసెంట్ స్థాపించిన బెనారస్ హిందూ పాఠశాల 1916లో మదన్ మోహన్ మాలవ్యచే బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంగా మార్చబడినది.
- అనిబిసెంట్ 1933 సెప్టెంబర్ 20న మద్రాస్ లోని అడయార్లో మరణించింది.
- అనిబిసెంట్ యొక్క దత్తత కుమారుడు - జిడ్డు కృష్ణమూర్తి

## జిడ్డు కృష్ణమూర్తి

- సిద్ధాంతం గురువు లేకుండా సత్యంను సాధించుట
- జిడ్డు కృష్ణమూర్తి పుస్తకం- At the feet of the master
- జిడ్డు కృష్ణమూర్తిని మోసగా, ప్రవక్తగా, "Vehicle for the expected world Teacher 'గా లీడ్ బీటర్ పిలిచాడు.

## మదన్ మోహన్ మాలవ్య

**బిరుదులు :**

1. మచ్చలేని పండితుడు (The Spotless Pandit)
2. మహామాన్ (మహాత్మాగాంధీ ఇచ్చాడు)

3. Prince of Beggers like(బెనారస్ హిందూ యూనివర్శిటీకి విరాళాల సేకరణం చేయడం వలన ఈ బిరుదు వచ్చింది.)

## సంస్థలు :

1. సనాతన ధర్మమహాసభ
2. హిందూ ధర్మ ప్రవర్ధిని సభ
3. నూతన ధర్మ మహాసభ
4. ఆల్ ఇండియా సేవా సమితి

## పత్రికలు

1. మర్యాద
2. అభ్యుదయ
3. లీడర్

- మదన్మోహన్ మాలవ్య 1934 సంవత్సరంలో ఇండియా నేషనల్ కాంగ్రెస్ కు రాజీనామా చేసి ఎం.ఎస్.మాధవ శ్రీహరితో కలిసి కాంగ్రెస్ నేషన్ పార్టీ' ని స్థాపించాడు.

- బెనారస్ హిందూ యూనివర్శిటీకి 1919 నుండి 1938 వరకు మదన్ మోహన్ మాలవ్య వైస్ ఛాన్స్లర్ గా పని చేశారు.
- ఈయన తరువాత సర్వేపల్లి రాధాకృష్ణన్ పని చేశాడు.

## బంకించంద్ర ఛటర్జీ

- బంకించంద్ర ఛటర్జీ తన 'ఆనంద్ మఠ్ (1882)' ద్వా రా భారతదేశ గొప్పతనాన్ని తెలియ జేశారు. ఈ పుస్తకంలోనే భారత జాతీయ గేయం 'వందేమాతరం' సంస్కృతంలో రచించబడినది.
- వందేమాతరంను ఆంగ్లంలోకి అనువదించినవారు అరబిందో ఘోష్
- 1909 కర్మయోగిన్ అనే గ్రంథంలో ఆనందమఠ్ లో సన్యాసి తిరుగుబాటు గురించి పేర్కొనబడినది.
- ఇతను 'బంగదర్శన్' అనే జర్నల్ ను కటక్ నుంచి ప్రచురించాడు.
- భారతదేశ సంస్కృతిని ప్రజలకు తెలియజేశాడు.

## ఎం.జి.రనడే

- ఇతన్ని మహారాష్ట్ర సోక్రటీస్ అంటారు.
- ఇతను ఇండియన్ నేషనల్ సోషల్ కాన్ఫరెన్స్ ను ఏర్పాటు చేశాడు.
- మహారాష్ట్రలో సాంఘికోద్యమానికి మూల పురుషుడు రనడే.
- ఇతను 'సార్వజనికసభ' పత్రికలో సామాజిక, ఆర్థిక సమస్యల గురించి వ్యాసాలు రాశాడు.
- 1887లో మద్రాసులో ముఖ్యమైన సాంఘిక సమస్యలను చర్చించడానికి, భారత జాతీయ సామాజిక సమావేశాన్ని ప్రారంభించాడు.
- రనడే 'పరిశుద్ధి' ఉద్యమాన్ని ప్రారంభించి ఇతర మతస్తులను చేర్చుకోవడమేగాక, నాట్యవృత్తిని, ఖర్చులతో, కూడిన ఆడంబర వివాహ వేడుకలను వ్యతిరేకించాడు.
- కార్వేతో కలసి రనడే 'స్త్రీ పునర్వివాహ' ఉద్యమాన్ని నడిపాడు.
- ఈ ఉద్యమం మరో ఆశయం వితంతువులకు ఉపాధ్యాయినులుగా, నర్సులుగా శిక్షణ ఇచ్చి వారికి స్వయంశక్తిని కల్పించడం.

- పండిత రమాబాయి సరస్వతి స్త్రీ విద్యను ప్రోత్సహించడానికి, బాల్య వివాహాలను వ్యతిరేకించడానికి పూనేలో "మహిళా ఆర్య సమాజ్"ను స్థాపించింది.
- బొంబాయిలో "శారదా సదన్" అనే వితంతు గృహాన్ని పాఠశాలను ప్రారంభించింది. కరువు బాధితులను ఆదుకోవడానికి "ముక్తి సదన్"ను ప్రారంభిం చింది.
- రమాభాయ్ రనడే పూన సేవాసదన్ స్థాపించింది.

## డి.కె.కార్వే

- 1893లో వితంతు వివాహం చేసుకున్నాడు.
- 1896లో 'హిందూ వితంతు భవనం లేదా విధువ భవన్' ప్రారంభించాడు.
- 1916లో భారతీయ మహిళా విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించాడు.
- సాంఘిక సంస్కరణోద్యమానికి కార్వే చేసిన విశిష్ట సేవకు ప్రభుత్వం "భారతరత్న" బిరుదుతో సత్కరించింది.

# బ్రహ్మసమాజ్

- 1828లో రాజా రామ్మోహన్ రాయ్ చే ఏర్పాటు చేయబడింది.
- ఇది ఏకేశ్వరోపాసనను విశ్వసిస్తుంది.
- విశ్వమానవాళి సృష్టికర్త ఒక్కడే. అతనే భగవంతుడు అని నమ్ముతుంది.
- ఇది భగవంతుని అవతారాలను విశ్వసించదు.
- భగవంతుడు మరియు మానవుడి మధ్య పురోహిత వర్గం మధ్యవర్తులుగా ఉండడాన్ని తిరస్కరిస్తుంది.
- బ్రహ్మసమాజం జంతు బలులను ఖండిస్తుంది.
- కులం, జాతి, రంగుకు ప్రాధాన్యతను ఇవ్వదు.
- మానవత్వానికి ప్రాధాన్యతనిస్తుంది.
- ప్రపంచ అవగాహనకు ఆంగ్లంను ప్రోత్సహించింది.

1886లో బ్రహ్మసమాజ్ రెండుగా చీలింది.

1. ఆది బ్రహ్మసమాజ్(దేవేంద్రనాథ్ ఠాగూర్)
2. బ్రహ్మసమాజ్ ఆఫ్ ఇండియా(కేశవచంద్ర సేన్)

- 1878లో బ్రహ్మసమాజ్ ఆఫ్ ఇండియా రెండుగా చీలింది.

1. నియో బ్రహ్మసమాజ్(కేశవచంద్ర సేన్)
2. సాధారణ బ్రహ్మసమాజ్(శివానందశాస్త్రి)

## వేద సమాజ్

- కె.సి. సేన్ కృషి ఫలితంగా మద్రాలో సుబ్బరాయలు శెట్టి 1864 లో "వేద సమాజ్" అనే ఆస్తిక సభను స్థాపించారు.
- తర్వాత కాలంలో ఇది "దక్షిణ భారత బ్రహ్మ సమాజ్"గా మారిపోయింది.
- తత్వబోధిని పత్రికను ప్రచురించింది.

## ప్రార్థన సమాజ్

- బ్రహ్మ సమాజ్ వల్ల ఉత్తేజితమైంది.
- 1867లో డా|| ఆత్మారాం పాండురంగ నాయకత్వంలో బొంబాయిలో ఈ సమాజ్ ప్రారంభమైంది.
- కేశవ చంద్రసేన్ ప్రోత్సాహం వల్ల ఈ సంస్థ ఉద్భవించింది.
- దీని ప్రధాన ఉద్దేశం కుల వివక్షత ఖండన, మహిళోద్ధరణ.
- ప్రార్థనా సమాజ్ సభ్యులు ఆస్తికవాదులు

- దీనిలో ముఖ్య సభ్యులు ఎం.జి.రనడే, ఆర్.జి.భండార్కర్, నారాయణ్ గణేష్ చంద్రవాద్కార్, పండిత రమాబాయి సరస్వతి.

## ఆర్యసమాజ్

- 1875లో బొంబాయిలో దయానంద సరస్వతి ప్రారంభించాడు.
- దయానంద సరస్వతి 'దేవుడు ఒక్కడే' అని పేర్కొన్నాడు.
- విగ్రహారాధనను తీవ్రంగా ఖండించాడు.
- 'గో బ్యాక్ టు వేదాస్' అనే నినాదం ఇచ్చాడు.
- వేదాల్లో నిజమైన హిందూమతం గురించి ఉందని పేర్కొన్నాడు.
- వేదాల ఖచ్చితత్వం గురించి పేర్కొన్నాడు.
- 'ఇండియా ఫర్ ద ఇండియన్స్' అనే నినాదం ఇచ్చాడు.
- ఆర్యసమాజ్ సభ్యులకి పది సిద్ధాంతాలు బోధించబడతాయి.
- వాటిలో మొదటిది వేదాలు పఠించుట. మిగతా తొమ్మిది ధర్మం, అనైతికత సిద్ధాంతాల బోధన.
- ఆర్యసమాజ్ కులవివక్షతను, బాల్యవివాహాలను ఖండిస్తుంది.
- వితంతు పునర్వివాహాన్ని ప్రోత్సహిస్తుంది.

- ఆర్యసమాజ్ విద్యను బాగా ప్రోత్సహించింది. దీంట్లో భాగంగానే Dayanad Anglo Vedic పాఠశాలలు ఏర్పాటుచేయబడ్డాయి.
- 1886లో లాలా హరదయాళ్ Dayanad Anglo Vedic ఆధునిక పాఠశాలలను లాహోర్లో ప్రారంభించాడు.
- గురుదత్త గురుకుల ఆశ్రమ పాఠశాలలను హరిద్వార్లో స్థాపించాడు.
- ఆర్యసమాజ్ శుద్ధి ఉద్యమాన్ని చేపట్టి మతమార్పిడి చేసుకున్న హిందువుల్ని తిరిగి హిందూమతంలో తీసుకువచ్చుటకు ప్రయత్నించాడు.
- శుద్ధి ఉద్యమానికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలు తబ్లీగ్ మరియు తంజీమ్.

## రామకృష్ణ మిషన్

- 1897లో స్వామి వివేకానంద బేలూరులో స్థాపించాడు.
- దీని నినాదం 'The best way to serve the God is to serve mankind'
- ఇది అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినది.

## రాధాస్వామి సత్సంగ్

- దీన్ని 1861లో తులసిరామ్ (శివదయాల్ సాహెబ్ /స్వామి మహారాజ్) స్థాపించాడు.
- రాధాస్వామి సత్సంగ్ సభ్యులు ఒక మహాశక్తి విశ్వాన్ని నడిపిస్తుందని విశ్వసిస్తారు.
- దేవాలయాలు, ఇతర ప్రార్ధనస్థలాల్ని విశ్వసించరు.
- దానధర్మాలు, సేవ, ప్రార్ధనకి ప్రాధాన్యత ఇస్తారు. వీటిని కర్తవ్యాలుగా భావిస్తారు.

## భారతదేశ జాతీయ సాంఘిక సభ

- దీన్ని 1887లో మహాదేవ్ గోవింద రనడే, రఘునాథ రావులు బొంబాయిలో స్థాపించారు.
- దీన్ని భారత జాతీయ కాంగ్రెస్ యొక్క social reform Cell గా కూడా పేర్కొంటారు.
- బహుభార్యత్వాన్ని ఖండించింది.
- కులాంతర వివాహాలను ప్రోత్సహించింది.

## దేవ సమాజ్

- దీన్ని 1887లో శివనారాయణ్ అగ్నిహోత్రి లాహోర్లో స్థాపించాడు.
- ఈ సంస్థ యొక్క గ్రంథాన్ని 'దేవశాస్త్ర' అంటారు.
- ఈ గ్రంథం మహోన్నతమైన దైవం, ఆత్మ యొక్క శాశ్వతత్వం, గురువు యొక్క ఉన్నత స్థానం గూర్చి పేర్కొంటుంది.

## అరవిపురం ఉద్యమం

- దీన్ని 1888లో శ్రీనారాయణ గురు చేపట్టాడు.
- శివరాత్రి రోజున 1888లో శివుని విగ్రహాన్ని అరవిపురంలో ప్రతిష్టించాడు.
- ఇది బ్రాహ్మణ ఆధిపత్యాన్ని ఖండిస్తూ చేపట్టింది.

## జస్టిస్ పార్టీ ఉద్యమం

- 1917లో జస్టిస్ పార్టీ టి.ఎం నాయర్, వి.త్యాగరాయశెట్టి, సి.యన్ ముదలియార్ స్థాపించారు.
- ఇది బ్రాహ్మణులకు వ్యతిరేకంగా ఏర్పడిన తొలి రాజకీయ పార్టీ.
- జస్టిస్ పార్టీ 1920 ఎన్నికల్లో 63 సీట్లు గెల్చుకొని సుబ్బరాయలు శెట్టియార్ నేతృత్వంలో మద్రాస్లో ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

## ఆత్మగౌరవ ఉద్యమం

- దీన్ని 1929లో ఇ.వి రామస్వామి నాయకర్ బ్రాహ్మణ ఆధిపత్యాన్ని ఖండిస్తూ ద్రవిడ ప్రజల ఆత్మగౌరవం కోసం చేపట్టాడు.

## ది ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్

- దీన్ని 1917లో అనిబిసెంట్ మద్రాస్లో మహిళోద్ధరణ కొరకు స్థాపించింది.

## నిష్కామ్ కర్మ మఠ్

- దీన్ని 1910లో డి.కె కార్వే (ధోండో కేశవ్ కార్వే) స్థాపించాడు.
- లక్ష్యాలు : సాంఘిక సంస్కరణ, మానవాళికి నిస్వార్ధ సేవ, మహిళ విద్యాభివృద్ధి.

## ది సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ

- 1905-06లో గోపాలకృష్ణ గోఖలే దేశ సేవ కొరకు పూణేలో స్థాపించాడు.
- ప్రధాన లక్ష్యాలు :

1. కరవు ఉపశమన చర్యలు తీసుకొనుట

## 2. గిరిజనులు, ఇతర బడుగువర్గాల అభివృద్ధి

### ది సోషల్ సర్వీస్ లీగ్

- దీన్ని 1911లో నారాయణ్ మల్హార్ జోషి స్థాపించాడు.
- ఇతను సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీలో కీలక సభ్యుడు.
- ఈ సంస్థ అనేక Day & Night పాఠశాలలు స్థాపించింది.
- అనేక గ్రంథాలయాలు, ఆసుపత్రులు కూడా స్థాపించింది.
- బాయ్స్ క్లబ్, స్కౌట్స్ కార్ప్స్ ను ప్రారంభించింది.

### ధర్మసభ

- 1829లో రాధాకాంత్ దేబ్ స్థాపించాడు.

ప్రచురించిన పత్రిక - సమాచార చంద్రిక

### బహిష్కృత్ హితకారిణీ సభ

- దీన్ని 1929లో బి.ఆర్ అంబేద్కర్ బొంబాయిలో స్థాపించాడు.
- సాంఘిక సమానత్వం కొరకు, బడుగువర్గాలకు రాజ్యాంగ రక్షణ కల్పించడానికి ఈ సంస్థ కృషిచేసింది.

### కుల మరియు మత ఉద్యమాలు

- మలి వేదకాలంలో (క్రీ.పూ. 1000-600) భారతదేశంలో చతుర్వర్ణ వ్యవస్థ ఆర్యులచే ప్రవేశపెట్టబడింది.
- చతుర్వర్ణం గురించి మొట్టమొదటగా ఋగ్వేదంలోని 10వ మండలంలోగల పురుషసూక్తలో పేర్కొన బడింది.
- దీనిప్రకారం బ్రాహ్మణుడు బ్రహ్మ నోటి నుండి

క్షత్రియుడు బ్రహ్మ భుజాల నుండి ,

వైశ్యుడు బ్రహ్మ తొడల నుండి

శూద్రుడు బ్రహ్మ పాదాల నుండి జన్మించారు.

- శూద్రుడు పై మూడు వర్ణాలవారికి సేవ చేయాలి. ఇతనికి మోక్షం ఉండదు.
- శూద్రుల నుండి 'పంచమ' అనే కులాన్ని ఏర్పాటుచేసి అనేక హీనమైన పనులు వారి కులవృత్తులుగా అప్పగించబడ్డాయి.
- క్రీ.పూ. 6వ శతాబ్దం వరకు భారతదేశంలో బ్రాహ్మనుల ఆధిపత్యం మరియు వర్ణవ్యవస్థ సిద్ధాంతాలు కొనసాగాయి.
- క్రీ.పూ. 6వ శతాబ్దంలో 62 మతాలు ప్రధానంగా బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని ఖండిస్తూ ఆవిర్భవించాయి.
- వీటిలో బౌద్ధ, జైన మతాలు ప్రధానమైనవి.

- ఈ మతాల ఆవిర్భావంతో బ్రాహ్మణుల ఆధిపత్యం మరియు వర్ణవ్యవస్థ తీవ్రత తగ్గాయి.
- క్రీ.పూ. 185లో బ్రాహ్మణుడు అయిన పుష్యమిత్ర శుంగుడు మౌర్య చివరి పాలకుడు అయిన బృహద్రతను హతమార్చి మగధ పాలకుడయ్యాడు. దీనితో మరలా పురోహితుల ఆధిపత్యం వచ్చింది.
- అగ్రకులాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా భారత దేశంలో అనేక ఉద్యమాలు జరిగాయి. ఇవి ప్రధానంగా 1) గుజరాత్ 2) మహారాష్ట్ర 3) కేరళలో జరిగాయి.

## గుజరాత్

- గుజరాత్ లో అగ్రకులాల వారిని 'ఉజాలీపరాలు' అనే వారు.
- నిమ్న కులాల వారిని 'కాలీపరాలు' అనేవారు.
- గుజరాత్ లో హాలీ విధానం ఉండేది. (వంశ పారంపర్యంగా బానిసత్వంలో ఉండుట)
- గుజరాత్ లో అగ్రకులాల ఆధి పత్యానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన మొట్టమొదటి వ్యక్తి  కర్సన్ దాస్ ముల్జీ
- ఇతడు సత్యప్రకాష్ అనే పత్రిక ద్వారా అగ్ర కులాల ఆధిపత్యాన్ని వ్యతిరేకించాడు.

# మహారాష్ట్ర

## 1. బాలశాస్త్రి జంబేకర్:-

- మహారాష్ట్రలో అగ్ర కులాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మొట్టమొదటి వ్యక్తి బాలశాస్త్రి జంబేకర్
- బాలశాస్త్రి సంబేకర్ 'దర్పణ్' అను జర్నల్ ను నడిపాడు.
- మహారాష్ట్రలో కొంతమంది విద్యార్థులు నిమ్న కులాలను ఏకం చేయుటకై స్టూడెంట్ లిటరరీ సొసైటీని ఏర్పాటు చేశారు. దీనిలో 1) మరాఠా జ్ఞాన ప్రకాశ మండలి 2) గుజరాతీ జ్ఞాన ప్రకాశ మండలి ఉన్నాయి.

## 2. తడోబా పాండురంగ తర్మడ్:-

- తడోబా పాండురంగ తర్కడ్ పరమ హంస మండలి/యాదవ సభను ఏర్పాటు చేసి అగ్రకులాల ఆధిపత్యాన్ని ఖండించాడు.
- ఈ పరమహంస మండలిలో అతి ముఖ్య మైన సభ్యులు - గోపాల హరిదేశ్ ముఖ్ (లోకహితవాది)
- గోపాలహరిదేశ్ ముఖ్ ఈ విధంగా రాశారు.

"ఈ పురోహితులు చాలా అపవిత్రులు. మాటల అర్థం తెలియకుండా మంత్రాలు పదేపదే వల్లిస్తుంటారు. విజ్ఞానాన్ని పునరుద్ధరించే మాటల స్థాయికి దిగజార్చారు. పండితులు పురోహితుల కంటే భ్రష్టులు. వారు అజ్ఞానులు, అహంకారులు. బ్రాహ్మణులు ఎవరు? వారు మనకంటే ఏ విధంగా భిన్నమైన వారు? వారికేమైనా ఇరవై చేతులున్నాయా? వారిలో ఉండి మనలో లేనిదేమైనా ఉందా? బ్రాహ్మణులు వారి మూర్ఖమైన భావనల్ని త్యజించాలి. మనుషులందరూ సమానులని వారు అంగీ కరించాలి. ప్రతి ఒక్కరికీ విజ్ఞానం పొందే హక్కు ఉందని వారు అంగీకరించాలి".

4. జ్యోతిబాపూలే :-

- మహారాష్ట్రలో నిమ్న కులాల వారి అభివృద్ధి కోసం అత్యధికంగా పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిబాపూలే
- జ్యోతిబాపూలే పూలు అమ్ముకునే మాలి అనే తెగకు చెందినవాడు.
- జ్యోతిబాపూలే బిరుదు మహాత్మ(1888లో ఇవ్వబడినది)
- జ్యోతిబాపూలే నవల గులాంగిరి (1872)

- 1873లో సత్యశోధక సమాజ్ ను ఏర్పాటు చేసి వెనకబడ్డ తరగతుల వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలకు " తెలియజేశాడు.
- పూలే 1884లో 'దీనబంధు సర్వజనిక్ సభ స్థాపించాడు.
- ఈయన రెండు విమర్శనాత్మక గ్రంథాలు రచించాడు.

1. సర్వజ్లిక్ సత్యధర్మ పుస్తక్ 2. గులాంగిరి ఇషారా అనే పుస్తకంలో నిమ్నకులాల వారి హక్కులను తెలియజేసి అగ్రకులాల ఆధిపత్యాన్ని ఖండించాడు.

- జ్యోతిబాపూలే తన భార్య సావిత్రిబాయిపూలేతో కలిసి పూనే వద్ద వెనకబడిన వర్గాలవారి కోసం ఒక పాఠశాలను ఏర్పాటు చేశాడు.

5. శివరాం జాంబ కాంబ్లే:-

- మహారాష్ట్రలో గోపాల్ బాబా అనంతరం 'శివరాం జాంబ కాంబ్లే' దళిత ఉద్యమాన్ని ప్రారంభించాడు.
- శివరాం జాంబకాంబ్లే నాగ్ పూర్ లో 'అప్రెడ్ ఇండియా అసోసియేషన్' పేరుతో ఒక సంస్థను ప్రారంభించాడు.

➢ దళితుల్లో ఉన్న మూఢాచారాలను, దేవదాసి, పోతురాజు వ్యవస్థలను రూపుమాపేందుకు 1909లో 'సోంవంశి , మిత్ర' అనే పత్రికను పూనా నుంచి ప్రారంభించాడు.

6. అంబేద్కర్ (14-4-1891 నుంచి 6-12-1956):-

➢ మహర్ ఉద్యమాన్ని బాబా వాగ్గేకర్ ప్రారంభించారు.

➢ తర్వాత ఈ ఉద్యమాన్ని బి.ఆర్.అంబేద్కర్ నడిపించాడు.

➢ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ లోని మౌ గ్రామంలో జన్మించారు.

➢ అంబేద్కర్ తండ్రి పేరు రామ్ జీ మాలోజీ సపాల్, తల్లి పేరు భీమాబాయి. వీరిది అంటరాని కులాల్లో ఒకటైన 'మహర్ అనే కులం.

➢ అంబేద్కర్ అసలు పేరు అంబా వాడేకర్.

➢ ఇతని గురువు కృష్ణకేశవ్ అంబేద్కర్.

➢ అంబేద్కర్ తండ్రి బ్రిటిష్ సైన్యంలో పనిచేసేవాడు.

➢ అంబేద్కర్ బాల్యం నుంచే చదువులో మంచి ప్రతిభను కనబరిచేవాడు.

- అంబేద్కర్ మెట్రిక్ పాసైన అనంతరం అతని ప్రతిభను గుర్తించిన బరోడా రాజు షాయాజీరావ్ గైక్వాడ్ నెలకు రూ. 20 స్కాలర్ షిప్ ను మంజూరుచేశాడు.
- అంబేద్కర్ 1912లో బి.ఎ పరీక్ష పాసయ్యాడు.
- అనంతరం బరోడా మహారాజు ఆర్థిక సహకారంతో అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయంలో పి.హెచ్.డి పూర్తి చేశాడు.

- కొల్హాపూర్ షాహు మహరాజు సహాయంతో లండన్ విశ్వవిద్యాలయంలో బార్ ఎట్ లాను పూర్తి చేశాడు.
- అనంతరం భారత్ కు వచ్చిన అంబేద్కర్ న్యాయవాద వృత్తిని చేపట్టి ముంబయి న్యాయస్థానంలో లాయర్ గా పనిచేశారు.
- అంబేద్కర్ దళితుల హక్కుల కోసం పలు ఉద్యమాలు చేశారు.

- అంబేద్కర్ 1924 జులై 20న 'బహిష్కృత హితకారిణి' అనే సభను స్థాపించారు.
- ఈ సభ జల్గావ్, పన్వేల్, అహ్మదాబాద్ పట్టణాల్లో విద్యార్థులకు హాస్టళ్లు నిర్మించింది.

- **1927 మార్చి 17న దళితులకు తాగునీటి హక్కు కోసం మహద్లోని చవేదార్ చెరువు నీళ్ల కోసం అంబేద్కర్ నాయకత్వంలో వేలమంది దళితులు ఊరేగింపు నిర్వహించి చెరువులో నీటిని తాగారు.**
- **ఈ సంఘటన భారతదేశపు సామా జిక జీవితంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది.**
- **1930 మార్చి 2న అంబేద్కర్ నాసిక్ లోని కాలారామ్ దేవాలయంలో అంటరాని వారి ప్రవేశం కొరకు సత్యాగ్రహాన్ని చేపట్టారు.**
- **అంబేద్కర్ లండన్ లో జరిగిన మూడు రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొన్నారు.**
- **ఓటుహక్కును నిర్ణయించడం కోసం బ్రిటిష్ ప్రభుత్వం నియమించిన 'లోథియన్ కమిటీ'లో అంబేద్కర్ సభ్యుడిగా , వ్యవహరించారు.**
- **ఈ కమిటీ 1932 మే 1న నివేదిక సమర్పించింది.**
- **ఈ కమిటీ అంటరానివారికి 'డిప్రెస్ట్ క్లాస్ పేరిట ఓటు హక్కు కల్పించాలని కోరింది. ఇది అంబేద్కర్ సాధించిన గొప్ప విజయం.**
- **1932లో దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటు**

చేస్తూ బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించింది. దీనిని వ్యతిరేకిస్తూ గాంధీ పూనేలోని ఎరవాడ జైల్లో నిరాహార దీక్ష చేపట్టాడు.

- అనంతరం అంబేద్కర్-గాంధీల మధ్య 'పూనే ఒడంబడిక ద్వారా ఒప్పందం కుదిరింది.
- 1936లో అంబేద్కర్ స్వతంత్ర మజ్దూర్ పార్టీ' పేరుతో ఒక రాజకీయ పార్టీని స్థాపించారు.
- అంబేద్కర్ తోపాటు మొత్తం 17మంది ముంబయి శాసనసభకు ఎన్నికయ్యారు. అంబేద్కర్ ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారు.
- 1942 మార్చి క్రిప్స్ కమిటీ భారతదేశానికి వచ్చింది. 1942 మార్చి 30న అంబేద్కర్ క్రిప్స్ కమిటీని కలిసి, 2వ ప్రపంచ , యుద్ధం ముగిసిన వెంటనే రాజ్యాంగ సమితిని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.
- 1945 జూలో దేశ సార్వత్రిక ఎన్నికలు జరిగాయి.
- అంబేద్కర్ తన 'శీతకారి ఫెడరేషన్ పార్టీ' తరపున ఎన్నికల బరిలో నిలిచారు. కానీ ఈ ఫెడరేషన్ అన్ని చోట్లా ఓటమి పాలైంది.
- 1946 డిసెంబర్ 9న రాజ్యాంగ సమితి సమావేశంలో అంబేద్కర్ సలహాదారుగా పాల్గొన్నారు.

- 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం లభించింది.
- ఆగస్టు 29న రాజ్యాంగ ముసాయిదా సమితి ఏర్పాటు చేయ బడింది. అంబేద్కర్ ఈ సమితికి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.
- 1948 ఫిబ్రవరిలో అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదాను రాజ్యాంగ సమితి అధ్యక్షుడు డా. రాజేంద్రప్రసాదు సమర్పించారు.
- 1949 నవంబర్ 26న రాజ్యాంగ సమితి రాజ్యాంగాన్ని ఆమోదించింది.
- 1950 డిసెంబర్లో అంబేద్కర్ హిందూ కోడ్ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లును సంప్రదాయ వాదులు వ్యతిరేకించారు. ఎంతకూ సభలో చర్చకు రాకుండా అడ్డుకున్నారు. దీంతో విసుగుచెందిన అంబేద్కర్ 1951 సెప్టెంబర్ 27న తన మంత్రి పదవికి రాజీనాథ చేశారు.
- 1956 సెప్టెంబర్ 30న అంబేద్కర్ అధ్యక్షతన అఖిల భారత దళిత ఫెడరేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అంబేద్కర్ 'రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా' అనే పార్టీని స్థాపించారు.

➢ 1956 అక్టోబర్ 14న నాగ్ పూర్ లో అంబేద్కర్ బౌద్ధమతం స్వీకరించారు. బౌద్ధ భిక్షువు మహాస్థవిర్ చంద్రమణి నుండి అంబేద్కర్ త్రికరణ-పంచశీలను గ్రహించి దీక్ష తీసుకున్నారు.

➢ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6న ఢిల్లీలో కన్నుమూశారు

అంబేద్కర్ పత్రికలు :

1. మూకనాయక్

2. బహిష్కృత్ భారత్

3. జనతా

పుస్తకాలు :-

1. The Evils of caste system

2. Who were Sudras

3. Gandhi and Gandhism

4. Rise and Fall of Hinduism

5. Annihilation of Caste

6. Essays of Untouchables and Untochability

7. Riddles in Hinduism

8. Philosophy of Hinduism

9. The Untouchables

10. Castes in India: Their Mechanism, Genesis & Development.

11. Budhha and his Dharma

12. Pakistan & Partition of India

13. What Gandhi and Congress have done |

to untouchables

14. A Problem of the Rupee : Its origin and its Solution

15. Waiting for a visa(స్వీయ చరిత్ర)

- అంబేద్కర్ వెనకబడిన తరగతుల వారి అభివృద్ధి కోసం 'బహిష్కృత్ హితకారిణి సభ'ను, అఖిల భారత బడుగు వర్గాల ఫెడరేషన్, పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ఏర్పాటు చేశాడు .

- అంబేద్కర్ ఇండిపెండెంట్ ఇండియన్ లేబర్ పార్టీ ఏర్పాటు చేసి వెనకబడిన వర్గాల వారి రాజకీయ హక్కుల కోసం పోరాటం చేశాడు.

- మహాత్మాగాంధీ వెనకబడిన వర్గాల వారి కోసం మొట్టమొదటిసారిగా 'హరిజన్'(దేవుని బిడ్డలు) అనే పదాన్ని ఉపయోగించాడు.
- గాంధీ 1933లో వెనకబడిన వర్గాల వారి అభివృద్ధి కోసం హరిజన్ సభను ఏర్పాటు చేశాడు.
- గాంధీ 'హరిజన్' అనే వార్తాపత్రిక ద్వారా భారతదేశంలో ఉన్న అంటరానితనంను దూరం చేయుటకు ప్రయత్నించాడు.

- 1932 పూనా ఒడంబడిక ద్వారా వెనకబడిన వర్గాల వారికి ఎక్కువ నియోజకవర్గాలు కేటాయించబడేటట్లు చేశాడు.
- 'ఈతీర్మానం' ప్రకారం అన్ని బహిరంగ ప్రాంతాల్లో నిమ్న కులాలవారికి అనుమతి ఇవ్వబడింది.

# శ్రీనారాయణగురు

- కేరళలో అగ్రకులాల వారిని సవర్ణాలు అని, నిమ్నకులాల వారిని అవర్ణాలు అని పిలిచేవారు.
- కేరళలో నిమ్నకులాల అభివృద్ధి కోసం పోరాటం చేసిన మొట్ట మొదటి వ్యక్తి శ్రీనారాయణగురు
- ఇతను ఎజువా తెగకు చెందినవాడు
- నారాయణగురు అట్టడుగు వర్గానికి చెందినవాడు.
- 1880 సం||లో 'అరవైపురం' దేవాలయంలో తానే విగ్రహ ప్రతిష్ఠ చేసి ఉద్యమాన్ని ప్రారంభించాడు.
- అగ్రకులాల వారి ఆధిపత్యంను ఖండిస్తూ 'జాతి మీమాంస వ్యాసం'ను రాశాడు.
- శ్రీనారాయణగురు ధర్మ పరిపాలన యోగంను 1903లో ఏర్పాటు చేశాడు. దీని ద్వారా కేరళలో వెనకబడిన వారి కోసం అనేక దేవాలయాలను నిర్మించాడు.
- ఇతను ఈ విధంగా పేర్కొన్నాడు - 'మానవాళికి ఒకే దేవుడు, ఒకే మతం, ఒకే కులం ఉంటుంది'

- శ్రీనారాయణగురు శిష్యుడు సహోధరన్ అయ్యప్పన్ ఈ క్రింది విధంగా పేర్కొన్నాడు - మానవాళికి దేవుడు,

మతం, కులం ఉండదు'

- శ్రీనారాయణగురు యొక్క అనుచరులను నియో బుద్ధిస్టులు అంటారు.

## అయ్యంకాళీ

- ఇతను కేరళలో అంటరాని తెగగా పరిగణించబడే పులయార్ వర్గానికి చెందినవాడు.
- ఇతను 1863లో అయ్యాన్ (తండ్రి), మాల (తల్లి)లకు తిరువనంతపురం సమీపంలో గల వెంగనూరు గ్రామంలో జన్మించారు.
- ఇతని భార్య పేరు చెల్లమ్మ
- ఇతనికి ఏడుగురు సంతానం
- ఇతని బిరుదులు : -ఉరి పెళ్లి & మూతపిళ్లై, మహాత్మ

స్థాపనలు:-

- 1904 లో స్వామికల్ బ్రహ్మ నిష్ట మఠం, వెంగనూరు
- 1907 లో సాధు జన పరిపాలన సంఘం స్థాపించారు
- ఇతని గురువు అయ్యావు స్వామికల్

- ఇతను తన గురువు అయిన స్వామికల్ యొక్క ఉపన్యాసాలతో ప్రభావితమయ్యాడు.
- స్వామికల్ కుల వ్యవస్థను ఖండించాడు.
- దీని ద్వారా మత మార్పిడిలను తగ్గించవచ్చని భావించాడు.
- ఇతను అగ్ర కులాలైన నాయర్ల యొక్క ఆంక్షలను తిరస్కరించి నాయర్ల వలె దుస్తులను ధరించాడు, ఎడ్లబండి తోలాడు, నెడుమంగడ్ మార్కెట్లోకి ప్రవేశించాడు.
- ఇతను ప్రధానంగా విద్యను కల్పించుటకు పోరాటం చేశాడు.
- ట్రావెన్ కోర్ రాజ్యంలోని ప్రభుత్వ పాఠశాలలో పులయార్ వర్గానికి చెందిన బాలబాలికలకు ప్రవేశం కల్పించడానికి డిమాండ్ చేశాడు.
- ఇతని పోరాట ఫలితంగా ట్రావెన్కోర్ ప్రభుత్వం కేరళలోని అవర్ణాలకు(దళితులు) ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం కల్పించింది.

- అందువల్లనే స్వామి వివేకానంద వెంగనూరు ప్రాంతం గురించి తెలుసుకుని దీనిని 'మ్యాడ్ హౌస్ ఆఫ్ క్యాస్ట్' అని పేర్కొన్నారు.
- ప్రముఖ చరిత్రకారుడు సనల మోహన్, అయ్యంకాళీని "The most Important dalit Leader of Modern India" అన్నాడు.

ఈయనను ప్రభావితం చేసిన వ్యక్తులు

1. అయ్యపు స్వామికల్ (స్వామికల్ పేరు మీద అయ్యంకాళీ వెంగనూర్ లో 'బ్రాహ్మ నిష్ఠమఠం' అనే సంస్థను ఏర్పర్చాడు.)
2. నారాయణ గురు

## వైకోమ్ సత్యాగ్రహము

- దీనిని 1924లో కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె.పి.కేశవమీనన్, టి.కె. మాధవన్ వైకోమ్ లోని శ్రీ పార పరమేశ్వర దేవాలయంలో ప్రారంభించారు.

- ఈ ఆలయ ప్రవేశ ఉద్యమానికి భారతదేశమంతటి నుంచి మద్దతు లభ్యమైంది. భారతదేశ నలుమూలల నుంచి అనేకమంది జాతలు వచ్చారు.
- దీనిని ఇ.వి.రామస్వామి నాయకర్ (పెరియార్) మధురై నుంచి వైకోమ్ వరకు చేపట్టారు.
- ఇ.వి.రామస్వామి నాయకర్ తమిళనాడులో లేదా మద్రాస్ - ప్రెసిడెన్సీలో బ్రాహ్మణుల ఆధిపత్యంను ఖండించాడు.
- ఇ.వి.రామస్వామి నాయకర్ 'కుడి అరసు', 'విధుతులై అనే పత్రికలను ప్రారంభించాడు.
- 1917లో త్యాగరాయశెట్టి, ముదలియార్, టి.ఎం. నాయర్ లు జస్టిస్ పార్టీని స్థాపించారు. (బ్రాహ్మణులకు వ్యతిరేకంగా భారతదేశంలో స్థాపించిన మొట్టమొదటి రాజకీయ పార్టీ)
- జస్టిస్ పార్టీ సౌత్ ఇండియా లిబరల్ ఫెడరేషన్ అనే సంస్థ నుంచి పుట్టింది.

## శ్రీ గురువాయూర్ ఉద్యమం

- దీనిని 1931లో కె.కేలప్పన్ (కేరళలోని రాజకీయ ఖడ్గం) శ్రీ గురువాయూర్ లో శ్రీకృష్ణుని దేవాలయంలో ఈ ప్రారంభించాడు .

- దీనికి మద్దతుగా వచ్చిన ముఖ్యమైన జాత - సుబ్రమణ్య తింబుంబు జాత. దీనిని కాలికట్ నుంచి శ్రీ గురువాయూర్ వరకు తింబుంబు చేపట్టాడు.

## ఎ.కె.గోపాలన్

- ఇతను కేరళలో 500ల కంటే ఎక్కువ సమావేశాలలో నిమ్న కులాల వారి హక్కులను తెలియజేస్తూ ప్రసంగించాడు.
- ప్రతీ సమావేశంలో ఇతని పై లాఠీచార్జి జరిగింది.

## ముస్లింలలో సంస్కరణలు

### సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్:-

- ముస్లింల సంస్కరణ కోసం పోరాటం చేసిన మొదటి వ్యక్తి - సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్
- సయ్యద్ అహ్మద్ ఖాన్ మురాదా బాద్, గాజీపూర్, అలీఘర్లో మూడు మదర్సాలను ఏర్పాటు చేశాడు.
- ముస్లింల అభివృద్ధికి బ్రిటీష్ వారి మద్దతు అవసరం అని

భావించి బ్రిటీష్ కు మద్దతుగా ఈ క్రింది వ్యాసాన్ని ప్రచురించాడు.

'లాయల్ మహ్మదీయన్స్ ఆఫ్ ఇండియా' (అస్బబ్-ఇ-భగావత్-ఇ-హింద్)

- ఇతని వార్తాపత్రిక 'తహరిక్-ఇ-ఆబ్లక్'

- 1857 తిరుగుబాటుకు సంబంధించి 'ద కాజస్ ఆఫ్ ఇండియన్ మ్యూటిని' అనే పుస్తకాన్ని రచించాడు.
- ఈ పుస్తకంలో 1857 తిరుగుబాటును 'సిపాయిల ముస్లింల అభివృద్ధికి విద్య అతి ముఖ్యమైనదని భావించి అలీఘడ్లో మహ్మదీయన్ ఆంగ్లో ఓరియంటల్ పాఠశాలను 1875లో ఏర్పాటు చేశారు.
- దీని మొదటి పేరు మద్రసతుల్ ఉలూమ్ ముసల్మానన్-ఇ-హింద్.
- దీనికి లార్డ్ లిట్టన్ పునాది వేశారు.
- తర్వాత ఇది కళాశాలగా మారింది. ఈ కళాశాల ప్రిన్సిపాల్ థియోడర్ బేక్.
- థియోడర్ బేక్ అలీఘర్ లో 1888వ సంవత్సరంలో 'యూనియన్ ఇండియన్ పేట్రియాటిక్ అసోసియేషన్' ను స్థాపించాడు.

➢ ఆ తర్వాత 1920లో అలీఘడ్ విశ్వవిద్యాలయంగా మారింది. దీని మొదటి వైస్ ఛాన్సలర్ సుల్తాన్ షాజహాన్ బేగం

➢ అలీఘడ్ లో ఇతను ప్రారంభించిన ఈ పాఠశాల విద్యను అలీఘడ్ ఉద్యమం అని పేర్కొంటారు.

➢ 1864లో ఆలీగడ్లో Translation Society ను స్థాపిం చాడు. ఇదే తర్వాతూలంలో Scietific Societyగా మారింది.

➢ ఈయన 'హిందూ, ముస్లింలు భారతదేశమనే అందమైన వధువుకు రెండు నేత్రాలు' అని అభివర్ణించాడు.

➢ సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ముస్లింలలో పరదా పద్ధతికి వ్యతిరేకంగా పోరాటం చేశాడు.

➢ సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ (Back to Quran) ఖురాన్ వైపు మరలండి అని పిలుపునిచ్చాడు.

➢ ఇతని చరిత్రను రాసినవాడు విలియం గ్రహమ్

## మహ్మద్ ఇక్బాల్

➢ విద్యాభివృద్ధి ద్వారా ముస్లింలలో సంస్కరణలు తీసుకొని రావచ్చు అని భావించాడు.

- 'సారే జహాసె అచ్చా' అనే గీతాన్ని రచించాడు.
- దీనికి స్వరకల్పన చేసినది విష్ణు దిగంబర పలుష్కార్ (శాస్త్రి)
- పంజాబ్, కాశ్మీర్, సింధు, బెలూచిస్తాన్ లను కలిపి ఒక ముస్లిం దేశం ఏర్పాటు చేయాలని మొదటిసారిగా పేర్కొన్నాడు.
- 'పాకిస్తాన్' అనే పదాన్ని మొదటిగా ఉపయోగించినవాడు 'రహమత్ అలీ' (లండన్ నుంచి)

## అహమ్మదీయ ఉద్యమం

- స్థాపకుడు మీర్జా గులాం అహమ్మద్
- ఇస్లాం మత రక్షకునిగా ఆర్య సమాజం మరియు క్రైస్తవ మత ప్రచారకుల దాడుల నుంచి ఇస్లాం మతాన్ని రక్షించేందుకు ఈ ఉద్యమం ప్రారంభించాడు.
- బ్రహ్మ సమాజం వలె అహ్మదీయ మతం కూడా మానవాళికి చెందిన విశ్వమానవ సూత్రాలపై ఆధారపడి ఉంది.
- ఈ ఉద్యమ ఫలితంగా భారతీయ ముస్లింలలో పాశ్చాత్య ఉదార విద్యావ్యాప్తి చెందడమేగాక, మహమ్మదీయుల సేవకై అనేక పాఠశాలలు, కళాశాలలు ప్రారంభించడం జరిగింది.

## నవాబ్ అబ్దుల్ లతీఫ్

- 1863లో కలకత్తాలో మహమ్మదియన్ లిటరరీ సొసైటీని స్థాపించాడు.
- దీని లక్ష్యాలు : విద్యావ్యాప్తి, బహుభార్యత్వం, పరదా విధానం రద్దు.

## వహాబి ఉద్యమం

- మన దేశంలో వహాబి ఉద్యమ స్థాపకుడు రాయబరేలికి చెందిన ఫకీర్ అహమ్మద్ బెరిల్వీ (సయ్యద్ అహ్మద్ వాహీద్)
- అరబ్బు మత సంస్కర్త అయిన అబ్దుల్ వహాబీ అనుచరులే వహాబీలు.
- ఇస్లాం మత సంస్కరణోద్యమంగా ప్రారంభమమై చివరకు వహాబీ ఉద్యమం వ్యవసాయిక తిరుగు బాట్లుగా, బ్రిటీష్ వారిపై యుద్ధ స్వరూపం దాల్చింది.

- వహాబి ఉద్యమం వలీవుల్లా ఉద్యమంగా కూడా పిలువబడింది.
- సయ్యద్ అహ్మద్ లక్ష్యం 'పంజాబు నుంచి సిక్కులను, బెంగాలు నుంచి బ్రిటీష్ వారిని తరిమివేసి, భారతదేశంలో ముస్లిం అధికారాన్ని పున:ప్రతిష్టాపన చేయడం''

## టితు మిర్ ఉద్యమం

- మీర్ నిథార్ అలీ(టితుమీర్) సయ్యద్ అహ్మద్ బరేల్వీ యొక్క శిష్యుడు.
- ఇతను జమిందార్లు మరియు బ్రిటిష్ నీలిమందు యజమానులకి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడు.
- 1831లో బ్రిటిష్ వారిచే చంపబడ్డాడు.

## అలీగర్ ఉద్యమం

- స్థాపకుడు  సర్ సయ్యద్ అహమ్మద్ ఖాన్(1817-98)
- మహమ్మదీయులలో రాజకీయ చైతన్యాన్ని పెంపొందిం చడం, ఆధునిక విద్యను ప్రచారం చేయడం ఈ ఉ ద్యమ ప్రధాన ఆశయం.
- 1875లో మహమ్మదీయ ఆంగ్లో-ఓరియంటల్ కళాశాలను అలీగర్ లో స్థాపించాడు.

- హైదరాబాద్ ప్రధాని సాలార్ జంగ్ ప్రోత్సాహంతో ముస్లింల కేంద్ర విద్యాసంస్థగా రూపొందింది.
- 1920 నాటికి ఈ కళాశాల అలీగర్ విశ్వవిద్యాలయంగా రూపొందింది.
- ఈ ఉద్యమ ప్రభావం వలన భారతదేశంలో ముస్లింలకు ఉర్దూ జాతీయభాష అయింది.
- 1871లో విలియం హంటర్ ఇండియన్ ముసల్మాన్ అనే పుస్తకాన్ని రచించాడు.

## అహోర్ ఉద్యమం

- పంజాబ్ లో ముస్లిం జాతీయవాదుల్ని అహోర్లు అంటారు.
- వీరు మజ్లిస్-ఇ-అహోర్-ఇ-ఇస్లాం అనే పేరుతో ఉద్యమాన్ని చేపట్టారు.
- వీరిలో అధికంగా ఖిలాఫత్ ఉద్యమంలో పాల్గొన్న నాయకులు ఉన్నారు.
- మొదటి అహోర్ సభ 1931 జులై 31న జరిగింది.
- ఈ సమావేశంలో రెండు తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

మొదటిది భారతదేశ స్వాతంత్ర్యం కాగా,

రెండవది హిందూ, ముస్లింలతోపాటు వివిధ వర్గాల మధ్య ఐక్యత.

## దియోబంద్ ఉద్యమం

- ఉత్తరప్రదేశ్ లోని షహరన్ పూర్ జిల్లాలో 'దియోబంద్' అనే ప్రాంతం వద్ద 1867 సంవత్సరంలో మౌలానా ఉస్సేన్ అహ్మాద్, మరికొందరు కలసి దారుల్ ఉలుమ్ అనే విద్యా సంస్థను స్థాపించి, దియోబంద్ ఉద్యమమును ప్రారంభించారు.
- దియోబంది నాయకులు సిల్కు లేఖల ఉద్యమమును

ప్రారంభించారు.

- బ్రిటీష్ పాలన లేని భారత్ ఏర్పాటు కోసం, టర్కీ, జర్మనీ, ఆఫ్ఘనిస్తాన్ సహాయం పొందాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ ఉద్యమమును ప్రారంభించారు.
- ఒబైదుల్లా సింధి ఈ ఉద్యమ నాయకుడిగా వ్యవహించాడు.
- సిల్కు బట్టపై లేఖలు రాయడం వలన ఈ ఉద్యమానికి సిల్క్ లేఖల ఉద్యమం అనే పేరు వచ్చింది.

## ఫరైజి ఉద్యమం

- బెంగాల్ లో ముస్లిం సమాజంలో చొచ్చుకువచ్చిన సామాజిక కులవివక్షతలకి వ్యతిరేకంగా ఈ ఉద్యమం జరిగింది.
- ఫరైజి ఉద్యమ నాయకుడు హాజీ షరియతుల్లా, షరియతుల్లా మరణం తరువాత ఈ ఉద్యమమునకు మహమ్మద్ ముషిన్ లేదా దాదూ మియాన్ నాయకత్వం వహించాడు.
- ఈ ఉద్యమమునకు ప్రధాన కేంద్రాలుగా బహదూర్ పూర్, బారసలు ఉండేవి.
- 1840 నుండి ఇది హింసాత్మకంగా మారింది.
- హిందూ జమిందార్లు, బ్రిటిష్ పోలీసులపై దాడులు జరిగాయి.

## పాగల్ పంథి ఉద్యమం

- పాగల్ పంథి ఉద్యమ నాయకులుగా కరీంషా, టిప్పు,మీర్ నసీలీ మరియు టిటు మియాలను పరిగణిస్తారు.
- ఈ ఉద్యమ ప్రధాన కేంద్రముగా పాట్నా ఉండేది

భారత దేశ చరిత్రకు సంబంధించిన 7250 పూర్తి ఉచిత ప్రాక్టీస్ బిట్స్ మరియు స్టడీ మెటీరీయల్ పొందుటకు ఇక్కడ క్లిక్ చేయండి

## పార్శీ సంస్కరణలు

- పార్శీ పురోహితుడు అయిన థాలా సూచన మేరకు 1910వ సంవత్సరంలో పార్శీ మహాసభ ఏర్పాటు అయినది.
- బెహరమ్ జీ మలబారీ పార్శీ మహిళల యొక్క అభివృద్ధికి సేవా సదన్లను ఏర్పాటు చేసింది.
- బెహరమ్ జీ మలబారీ యొక్క కృషి ఫలితంగానే Age : of Consent Act 1891 వచ్చినది.
- పార్శీలలో బహు భార్యత్వం, పరదా విధానం ఉండేవి.
- మహిళలకు ఆస్తి హక్కు ఉండేది కాదు
- క్రీ.శ. 1850లో బొంబాయిలోని పార్శీలలో మత సంస్కరణోద్యమం మొదలైంది.
- పార్శీ సంస్కరణల కొరకు 'నౌరోజీ ఫెర్దూంజీ', 'రెహ్నూమాయి మజదాయసన సభ'ను ఏర్పాటు చేశాడు.

- పార్శీలు 'రాస్తే గాఫ్టర్' అనే వారపత్రికను ప్రారంభించారు.
- నౌరోజీ పుర్దోజీ, దాదాబాయ్ నౌరోజీ, ఎస్.ఎస్.బెంగాలీలు ప్రముఖ పార్శీ సంస్కర్తలు.

- మలబారీ అనే పార్శీ నాయకుడు స్త్రీలు, పిల్లలు, సామాజికాభివృద్ధి కార్యక్రమం కోసం 'సేవాసదన్'ను ప్రారంభించాడు.

- భారత్ లో పార్శీలు అందరికంటే ఎక్కువగా పాశ్చాత్య సభ్యతను అలవర్చుకున్న వర్గంగా రూపొందారు.
- పాడియా, టాటా మొదలగువారు 'ద పార్శీ' అనే పత్రిక ద్వారా సంస్కరణ కొరకు ప్రయత్నించారు.

## సిక్కు సంస్కరణలు

### నిరంకారీ ఉద్యమం:-

- 1840లలో బాబా దయాల్ దాస్ స్థాపించాడు.
- సిక్కు మతంలోకి ప్రవేశించిన హిందూ సాంప్రదాయాల్ని ఖండించాడు.
- విగ్రహారాధన, కర్మకాండల్ని ఖండించాడు.
- దేవునికి రూపం లేదని (నిరంకారీ) పేర్కొన్నాడు.
- మాంసాహారం భుజించుట, మత్తుపానీయాలు సేవించుటను ఖండించాడు.

భారత దేశ చరిత్రకు సంబంధించిన 7250 పూర్తి ఉచిత ప్రాక్టీస్ బిట్స్ మరియు స్టడీ మెటీరియల్ పొందుటకు ఇక్కడ క్లిక్ చేయండి

## నామ్ ధారీ ఉద్యమం:-

- కూక ఉద్యమాన్ని బాలక్ సింగ్ ప్రారంభించాడు. దీని నుండి పుట్టుకువచ్చిన ఉద్యమమే నామ్ ధారీ ఉద్యమం.
- దీన్ని బాలక్ సింగ్ యొక్క శిష్యుడైన బాబా రామ్ సింగ్ ప్రారంభించాడు.

## సింగ్ సభ ఉద్యమం:-

- 1875లో ఠాకూర్ సింగ్ సంత్ వాలియా మరియు జ్ఞాని

జ్ఞాన్ సింగ్లు అమృత్ సర్ లో స్థాపించారు.

- దీని లక్ష్యా లు :

1. సిక్కుల్లో పాశ్చాత్య విద్య తీసుకువచ్చుట.

2. ఖల్సా పాఠశాలల ద్వారా సిక్కుల్లో అవగాహన కల్పించి క్రైస్తవ మరియు హిందూ సంస్థల నుండి సిక్కు మతాన్ని కాపాడుట.

# గిరిజన మరియు రైతు తిరుగుబాట్లు

## గిరిజన తిరుగుబాట్లకు కారణాలు:

- డికూలు (మైదాన ప్రాంతం నుంచి అటవీ ప్రాంతం లోకి ప్రవేశించి గిరిజన భూములను ఆక్రమించేవారు) ముట్టదారి, కుంతకట్టి విధానాలు రద్దు అవుట (ఉమ్మడి కుటుంబ విధానం రద్దు అవుట) .
- పుల్లరి, ముల్లవి పన్నులు గిరిజనులపై విధించుట క్రిస్టియన్ మిషనరీ కార్యకలాపాలు

## ఫకీర్ మరియు సన్యాసి తిరుగుబాటు : -

- 18వ శతాబ్దంలో ముజ్నాషా ఫకీర్ నాయకత్వంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తూర్పుబెంగాల్ లో ఫకీర్ తిరుగుబాటు జరిగింది. అప్పట్లో ఫకీర్లు(సన్యాసులు) పెద్ద పెద్ద గ్రూపులుగా ఏర్పడి భిక్షాటన ద్వారా జీవనాన్ని కొనసాగించేవారు.
- వీరిపై బ్రిటీష్ వారు ఆంక్షలు విధించడంతో ఈ తిరుగుబాటు జరిగింది.

## పాగల్ పంథి తిరుగుబాటు (1825-1835)

- ఈ తిరుగుబాటు చేపట్టిన తెగలు గారో మరియు హజోంగ్.
- వీరికి నాయకుడు కరంషా(దార్వేష్).
- ఇతని తర్వాత టిప్పు నాయకత్వం వహించాడు.

## అహోం తిరుగుబాటు (1828-1833) :

- అహోం తిరుగుబాటు అస్సాంలో జరిగింది.
- దీనికి గోందార్ కోణ్వార్ నాయకత్వం వహించాడు.
- బ్రిటీష్ వారు మొదటి బర్మా యుద్ధం (1824-26) తరువాత అస్సాం నుండి వెళ్లిపోతామని పేర్కొన్నారు.
- కానీ యుద్ధం తరువాత బ్రిటీష్ వారు అహోం భూభాగాలను కంపెనీ భూభాగాలలో విలీనం చేయడానికి ప్రయత్నించారు.
- చివరగా కంపెనీవారు అస్సాం ఉన్నత భూభాగాలను మహారాజా పురంధర సంగ్ నరేంద్రకు ఇచ్చివేసి, ఆ ప్రాంతాన్ని అస్సాం రాజ్యంలో భాగం చేయడం జరిగింది.

## కోల్ తిరుగుబాటు (1831-1832) :

- ఈ తిరుగుబాటు ప్రధానంగా రాంచీ, సింగ్భమ్, హజారీబాగ్, పలమౌ, మన్భమ్ పశ్చిమ ప్రాంతాలలో జరిగింది.
- దీనికి బుద్ధు భగత్ నాయకత్వం వహించాడు.
- కోల్ తెగ అధిపతి (ముండాస్) దగ్గర ఉన్న భూమిని బయటి ప్రదేశం వారు అయిన సిక్కు ముస్లిం రైతులకు బదిలీ చేయడం. సైనిక చర్యల ద్వారా ఈ తిరుగుబాటును అణచివేయడం జరిగింది.

## ఖాసీ తిరుగుబాటు (1829-1833)

- ఈ తిరుగుబాటు ప్రస్తుత మేఘాలయ రాష్ట్రంలో గారో,ఖాసీ మరియు జయంతియా కొండలలో తెగలు నివసించే ప్రాంతాలలో జరిగింది.
- ఈ ప్రాంతంలో ఖాసీ, గారో, ఖమ్ టి, సింగ్ పోస్ అనే తెగలు నివసించేవారు.
- బ్రిటీష్ వారు బ్రహ్మపుత్ర నదీలోయను సైహిట్ (బంగ్లాదేశ్) ప్రాంతంతో కలిపే రహదారిని నిర్మించడం ఈ రహదారి నిర్మాణం కారణంగా విదేశీ ప్రజలు దేశంలోకి చొరబడడానికి మార్గం సులువు అవుతుంది.

- బ్రిటీష్ సైనిక దళాలు 1833వ సంవత్సరంలో ఈ తిరుగుబాటును అణచివేశారు.

## సంతాల్ తిరుగుబాటు (1855-1856) :

- సంతాల్ తెగ ప్రధానంగా బిరభమ్, సింగ్భమ్, బంకుర, హజారీబాగ్, బాగల్పూర్, ముంజేర ప్రాతాలలో ఉంటారు.
- సంతాలు ప్రధానంగా వడ్డీ వ్యాపారస్థుల, వలస పాలకుల దోపిడీలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు.
- డికు వ్యాపారస్థులు అనగా బయటి ప్రాంతాల నుంచి వచ్చినవారు.
- వీరు ఋణాలపై 50% నుండి 500% మధ్య వడ్డీలను విధించి వడ్డీలకు బదులుగా వారి భూములను లాక్కునేవారు.
- సంతాల్ ప్రజలు సిద్ధు, కన్హు నాయకత్వంలో 1855వ సంవత్సరంలో 10వేల మంది సంతాలు ఒక సమావేశమును ఏర్పాటు చేసి వలసదారుల దోపిడీ నుంచి బయట పడాలని, తమ సొంత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని సంతాల్ తెగ ప్రజలను దోపిడీల నుండి రక్షించాలని నిర్ణయించుకున్నారు.

- సంతాల్ తిరుగుబాటుదారులు పోస్టల్, రైల్వే మొదలైన సమాచార వ్యవస్థలను భాగల్ పూర్ మరియు రాజ్ మహల్ ప్రాంతాలలో నిర్వీర్యం చేశారు.
- సంతాల్ తిరుగుబాటుదారులు వడ్డీ వ్యాపారస్థులు, జమీందారులు, రైల్వే ఇంజనీర్లు, బ్రిటీష్ అధికారుల నివాసాలపై దాడులు చేశారు.

## ముండా తిరుగుబాటు (1899 - 1900) :

- ముండా తిరుగుబాటు దక్షిణ రాంచీ ప్రాంతంలో జరిగింది.
- దీనికి బిర్సాముండా నాయకత్వం వహించారు.
- ఈ ఉద్యమం ఫ్యూడల్,జమీందారీ విధానాలు మొదలైన వాటి కారణాలతో మొదలై చివరకు మత, రాజకీయ ఉ ద్యమముగా మారినది.
- ఈ తిరుగుబాటుదారులు బ్రిటీష్ వారి చేతిలో ఓడిపోవడం, జైలులో ఉన్న బిర్సా చనిపోవడం కారణంగా ఈ ఉద్యమం అంతమయినది.
- 1908లో చోటానాగపూర్ టెనాన్సీ యాక్ట్ ను రూపొందించి ఉమ్మడి వ్యవసాయ హక్కులు అందించడమే కాకుండా, వెట్టిచాకిరీ నిర్మూలన చేయడం జరిగింది.

## చౌర్ తిరుగుబాటు(1766-1772, 1795-1816)

- చౌర్ తిరుగుబాటు బెంగాల్ రాష్ట్రంలోని మిద్నాపూర్ జిల్లాలో దుర్జన్ సింగ్ నాయకత్వంలో జరిగింది.
- ఈ తిరుగుబాటుకు ప్రధాన కారణాలు కరువు కాటకాలు, భూ రెవెన్యూను పెంచడం.
- చోటానాగ్ పూర్ జిల్లాలోని ముండా తిరుగుబాటుదారులు కంపెనీకి వ్యతిరేకంగా ఈ తిరుగుబాటు చేశారు.

## రామోసీ తిరుగుబాటు(1822, 1825-1826)

- 1822 సంవత్సరంలో రామోసీస్ చిత్తూర్ సింగ్ నాయకత్వంలో సతారా ప్రాంతంలో రెవెన్యూ లెక్కించే పద్ధతులు, రెవెన్యూ వసూలు చేసే విధానాలు మొదలైన వాటిని వ్యతిరేకిస్తూ తిరుగుబాటు చేశారు.
- 1825-1826 సంవత్సరంలో కరువు కాటకాలు, అధిక

రెవెన్యూ వసూళ్లు కారణంగా "ఉమాజీ" నాయకత్వంలో మరోసారి తిరుగుబాటు చేయడం జరిగింది.

- ఈ తిరుగుబాటు 3 సంవత్సరాల పాటు కొనసాగింది. చివరకు ప్రజలకు భూమి గ్రాంట్లు మరియు హిల్ పోలీస్ అనే ర్యాంకులలో అనుమతించడంతో ఈ తిరుగుబాటు ముగిసినది.

## నైకడా తిరుగుబాటు :

- మధ్యప్రదేశ్ మరియు గుజరాత్ ప్రాంతాలలో ఆటవిక తెగలే ఈ నైకడా ప్రజలు.
- వీరు బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా 1868 సంవత్సరంలో పోలీస్ స్టేషన్ల పై దాడి చేశారు.
- వీరు "ధర్మరాజ్'' అనే వ్యవస్థను ఏర్పాటు చేయుటకు ప్రయత్నించారు.

## కార్వార్ తిరుగుబాటు :

- కార్వార్ తిరుగుబాటు అనేది 1870లలో ఏకేశ్వరోపాసన బోధించడం, అంతర్గత సంస్కరణలు అనే అంశాల కారణంగా ప్రారంభమై చివరకు రెవెన్యూ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారు.

## ఖిల్ తిరుగుబాటు:

- గోవింద్ గురు నాయకత్వంలో దక్షిణ రాజస్థాన్ ప్రాంతంలో భిల్లులు సంస్కరణల కోసం తిరుగుబాటు చేశారు.
- 1913లో "ఖిల్ రాజ్" అనే వ్యవస్థను ఏర్పాటు చేశారు.

## కిట్టూరు తిరుగుబాటు (1924-1929) :

- కిట్టూరు అనేది కర్ణాటకలోని ప్రాంతం.
- ఈ కిట్టూరు ప్రాంతం చీఫ్ యొక్క దత్తత కుమారుడు అధికారము చేపట్టడమునకు బ్రిటీష్ వారు అంగీకరించలేదు.
- ఈ కిట్టూరు ప్రాంత చీగా విధవరాలయిన చెన్నమ్మ వ్యవహరిస్తుండేది.
- ఈ ప్రాంత తిరుగుబాటుదారులు కిట్టూరును స్వతంత్ర్య రాజ్యంగా చేయాలని భావించారు.

## రంపా తిరుగుబాటు :

- అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో వడ్డీ వ్యాపారస్థులు, అటవీ చట్టాలకు వ్యతిరేకంగా గోదావరి జిల్లాలో ఈ తిరుగుబాటు జరిగింది.

- అల్లూరి సీతారామరాజు సహాయ నిరాకరణ ఉద్యమం ద్వారా ప్రేరణ పొందాడు.
- మహాత్మాగాంధీని ఆరాధిస్తాడు, కానీ తెగల యొక్క లక్ష్యాలను సాధించాలంటే హింస అనేది అవసరం అని అల్లూరి సీతరామరాజు తెలియజేశాడు.
- 1924 సంవత్సరంలో రామరాజు చనిపోయిన తరువాత రంపా తిరుగుబాటు అంతమయింది.

### గంజాం తిరుగుబాటు (1835) :

- గంసూర్ జమీందారు అయిన ధనంజయ భంజ ఒడిశాలోని గంజాం జిల్లాలో తిరుగుబాటు చేశాడు.

### మైసూర్ తిరుగుబాటు (1840-1841) :

- టిప్పు సుల్తాన్ మరణం తరువాత "ధోండ్ జీవాగ్" తిరుగుబాటు చేశాడు.

### సావంత్ వాడి తిరుగుబాటు (1844) :

- మరాఠా చీఫ్ పోండ్ సావంత్, ఇతర సర్దారుల సహాయంతో బ్రిటీష్ వారిపై తిరుగుబాటు చేశారు.

- తిరుగుబాటు దారులు పోర్ట్ లను ఆక్రమించుకోవడానికి ప్రయత్నించి గోవాలో పట్టుబడ్డారు

## గడ్కారీ తిరుగుబాటు (1844) :

- మరాఠా రాజ్యంలో వంశపారపర్యంగా సేవ చేసే సేవకులను గడ్కారీలు అంటారు.
- వీరు బ్రిటీష్ వారి యొక్క భూ రెవెన్యూ విధానం, రెవెన్యూ వసూలు చేయు పద్ధతితో అసంతృప్తి చెందారు.
- దీని కారణంగా గడ్కరీలు వారి సేవలను వదులు కోవలసి వచ్చేది.
- అప్పట్లో మమ్లటార్ అనే అధికారి ఉండేవాడు. ఈ భూములను ఇతడు పర్యవేక్షించాల్సిందిగా బ్రిటీష్ వారు తెలియజేశారు.
- ఈ కారణాల చేత గడ్కారీలు 1844 సంవత్సరంలో కొల్లాపూర్లో తిరుగుబాటు చేశారు.

## రైతు ఉద్యమాలు

- రైతు ఉద్యమాలు రావడానికి గల కారణాలు :

### తీన్ కథియా :

- ✓ దీని ప్రకారం రైతు తన వద్ద ఉన్న భూమిలో 3/20 వంతు భూమిలో నీలిమందును పండించాలి.
- ✓ ఈ నీలిమందును బ్రిటీషు వారు నిర్ణయించిన ధరకు ముఫాజల్ (మార్కెట్)లో మాత్రమే విక్రయించాలి.

### శాశ్వత శిస్తు పరిష్కార చట్టం (లేదా) జమిందారీ చట్టం :(1793)

- ✓ దీని ప్రకారం రైతు భూమి యొక్క యాజమాన్యపు హక్కులను కోల్పోయాడు.
- ✓ కేవలం కౌలుదారుడుగా మిగిలాడు.
- ✓ శిస్తు వసూలు చేసేవారికి యాజమాన్య హక్కులు ఇవ్వబడ్డాయి. అతనినే **జమిందారు** అంటారు.
- ✓ జమిందారు తను సేకరించిన శిస్తులో 1/11 వంతు తన వద్ద ఉంచుకొని మిగతా 10/11 వంతు శిస్తును బ్రిటీషు వారికి పంపించేవాడు.

పన్నులు :

నజరానా - పునరుద్ధరణ రుసుము

బెదాల్లి - శిస్తు చెల్లించకపోతే బలవంతంగా భూమి నుంచి తొలగించడం

వెట్టి - ఉచితంగా పనులు చేయడం

✓ జోతేదార్ అనే అధికారులు అనేక రకాలైన ఇతర పన్నులను చట్ట వ్యతిరేకంగా రైతుల నుంచి వసూలు చేసేవారు.

## తూర్పు భారతదేశంలో రైతు ఉద్యమాలు

➢ గోవిందాపూర్(1859-60) (కలకత్తా దగ్గర ఉంది) - విష్ణు బిశ్వాస్, దిగంబర బిశ్వాస్ ల నాయకత్వం లో జరిగింది.

➢ పాట్నా (1874) (పశ్చిమ బెంగాల్ లో) కుడిమల్ల ఇషాన్చంద్రరాయ్ హరీష్ చంద్రముఖర్జీ హిందూ పేట్రియాట్ అనే పత్రిక - ద్వారా రైతుల సమస్యలను తెలియజేసేవాడు.

➢ (భరతేందు హరిశ్చంద్రను ఆధునిక హిందీ పితామహుడు అంటారు) దీనబంధుమిత్ర నీతో దర్పణ్ అనే నాటకం ద్వారా బ్రిటీష్ వారి యొక్క అణచివేత విధానాలను, రైతుల సమస్యలను తెలియజేసేవాడు.

## ఉత్తర భారతదేశం

### ఉత్తరప్రదేశ్ కిసాన్ సభ(1918) :

✓ గౌరీశంకర్ మిశ్రా, ఇంద్రనారాయణ్ త్రివేదిలు స్థాపించారు.

✓ మదన్మోహన్ మాలవ్య ఇందులో సభ్యుడిగా చేరి దీని యొక్క 500 శాఖలను ఉత్తరప్రదేశ్ లో ఏర్పాటు చేశాడు.

### ఆల్ ఇండియా కిసాన్ సభ (1936):

✓ స్వామి సహజానంద, ఎన్.జి.రంగాలు స్థాపించారు.

✓ దీనియొక్క మొట్టమొదటి సమావేశం లక్నోలో జరిగింది.

✓ ఎన్.జి.రంగా ఆంధ్రప్రదేశ్ లో రైతుల శిక్షణ కొరకు నిడుబ్రోలు వద్ద ఒక శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేశాడు.

దీని సమావేశాలు

1. 1936 - లక్నో

2. 1937 - ఫైపూర్

3. 1938 - కోమిల్లా (వ్యవసాయ విప్లవ తీర్మానం చేశారు )

- ఆరంబాగ్ గాంధీ అని ప్రపుల్లా సేన్ అంటారు.
- గోరఖ్ పూర్ గాంధీ అని బాబా రాఘవదాసను పేర్కొంటారు.

**బాబా రామచంద్ర :**

- 20వ శతాబ్ద ఆరంభంలో ఉత్తరప్రదేశ్ లో రైతు , ఉద్యమాలను చేపట్టాడు.
- ఇతను అవధ్ కిసాన్ సభను ఏర్పాటు చేశాడు.

**పంజాబ్ నవజవాన్ భారత్ సభ :**

- దీన్ని 1926లో భగత్ సింగ్, యశ్ పాల్, చబిల్ దాస్ స్థాపించారు.
- పంజాబ్ నవజవాన్ భారతసభ మొదటి కార్యదర్శిగా భగత్ సింగ్ పని చేశాడు.
- ఆయన పంజాబ్ నవజవాన్ భారత సభ యొక్క రెండు నియమాలు పేర్కొన్నాడు.
- మతతత్వ సంస్థలతోగాని మత భావాలను ప్రచారం చేసే ఇతర పార్టీలతో గాని ఎలాంటి సంబంధం ఉండకూడదు.

- మతాన్ని మానవుని యొక్క వ్యక్తిగత విశ్వాసంగా పరిగణించి ప్రజలలో సాధారణ సహనశీలతా స్ఫూర్తిని పెంచాలి".
- పంజాబ్ రైతు ఉద్యమ కాలంలో బంకా దయాళ్ రచించిన 'పగిడి సంబాల్ ఓ జట్టా' అనే పాట అత్యంత ఆదరణ పొందింది.

## పశ్చిమ భారతదేశం

### గుజరాత్ :

ఖేదా(1917-18) : మోహన్లాల్ పాండ్యా, తర్వాత గాంధీజీ చేపట్టాడు.

బోర్సాద్ (1924) : వల్లభాయ్ పటేల్ నేతృత్వం బార్డోలి (1928)

- ముందుగా పట్టీదార్ యువక్ మండలి సభ్యులు కున్వర్జీ మెహతా, కల్యాణ్ జీ మెహతా (పంటకు సరైన మద్దతు ధర కోసం) చేపట్టాక, తర్వాత వల్లభాయ్ పటేల్ నేతృత్వం వహించాడు.

### మహారాష్ట్ర :

పూనా సార్వజనిక్ సభ(1876) : మహాదేవ గోవింద రనడే (ఎం.జి.రనడె-గోఖలేకు గురువు) స్థాపించాడు.

**రామోసిస్(1879) : వాసుదేవ బల్వంత ఫాడ్కే చేపట్టాడు.**

- ఇతనిని Father of Indian Millitant Nationalism అంటారు
- వాసుదేవ బల్వంత్ ఫాడ్కే శిష్యులు - తిలక్, చాపేకర్ సోదరులు (బాలకృష్ణ, దామోదర్)

**దక్షిణ భారతదేశం మోప్లా (1921-22):**

- మలబార్ ప్రాంతం(కేరళ)లో కుస్‌ఆహ్మద్ హాజ్ చేపట్టాడు.
- కానీ మతపరమైన కారణాలు పేర్కొంటూ బ్రిటీషు వారు దీనిని అణచివేశారు.
- మోప్లా అనగా అల్లుడు.
- అరబ్ మరియు స్థానిక కేరళీయుల మిశ్రమ సంతతి ఫలితంగా పుట్టుకు వచ్చిన తెగయే మోప్లా.
- ఈ తిరుగుబాటు సందర్భంగా హిందూ జమిందార్లు, బ్రిటిష్ వారిపై దాడులు జరిగాయి.
- కానీ బ్రిటిష్ వారు దీన్ని ఒక మతపరమైన ఉద్యమంగా పేర్కొని అణచివేశారు.
- ఈ తిరుగుబాటుపై స్ట్రాంజ్ అనే కమిటీ ఏర్పాటు చేయబడింది.

# 1857 సిపాయిల తిరుగుబాటు

## 1806 - వెల్లూరు తిరుగుబాటు

- ఈస్ట్ ఇండియా కంపెనీ సైనికుల ఆచార వ్యవహారాల్లో జోక్యం చేసుకొనడమే కాకుండా సాంప్రదాయంగా వస్తున్న సైనికుల వస్త్రధారణను మార్చింది.
- ఈ మార్పులు తమ మత విశ్వాసాలకు వ్యతిరేకంగా ఉండడంతో వెల్లూరు సైనికులు అసంతృప్తి వ్యక్తం చేశారు.
- తమ నిరసనను తెలియజేసిన ఇద్దరు సైనికులను కంపెనీ ఉద్యోగాలు నుంచి తొలగించింది.
- 1806 జులై 10వ తేదీన సైనికులు తిరుగుబాటు చేసి 14మంది అధికారులతో సహా 69వ రెజిమెంట్ కు చెందిన 115మందిని హతమార్చి వెల్లూరు కోటను ఆక్రమించారు.
- ఈ తిరుగుబాటును అణచివేసిన వారు: రోలో గిలెస్పీ
- అప్పటి గవర్నర్ జనరల్ - జార్జ్ బార్లో

## పాయకా తిరుగుబాటు

- 1817లో ఒరిస్సాలోని హుర్దాలో పాయకా తిరుగు బాటు జరిగింది.
- సామాజిక, రాజకీయ, ఆర్థిక కారణాలతో జరిగిన ఈ తిరుగుబాటుకు భక్షి జగబంధు విద్యాధర మహాపాత్ర నాయకత్వం వహించారు.
- పాయకా తిరుగుబాటును బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా జరిగిన మొదటి సైనిక తిరుగుబాటుగా గుర్తించాలని ఇటీవల డిమాండ్లు రాగా అందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది.

## బరక పూర్ సిపాయిల తిరుగుబాటు

- అప్పటి హిందూ మత విశ్వాసం ప్రకారం సముద్రం దాటితే మతాన్ని కోల్పోతారు.
- అయితే బంగాళాఖాతం దాటి బర్మాను ఆక్రమించాలని అప్పటి గవర్నర్ జనరల్ ఆమెరెస్ట్ ఆదేశించాడు.
- దీనికి వ్యతిరేకంగా 1824లో బరక పూర్ సిపాయిల తిరుగుబాటు జరిగింది.
- 1844-భారత్ లోని 7 రెజిమెంట్స్ వారు తమ జీతాల పెంపు కోసం తిరుగుబాటు జరిగింది.

➢ గవర్నర్ జనరల్ ఎల్జెరో దీన్ని అణిచివేసాడు.

## 1857 తిరుగుబాటు

### కారణాలు

**సామాజిక - సాంస్కృతిక కారణాలు :**

➢ ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారులు తమ వద్ద పనిచేస్తున్న భారత అధికారులు, సైనికుల పట్ల జాతి వివక్షత చూపేవారు. పదోన్నతులు, జీతాల పెంపు విషయంలో ఇంగ్లీష్ వారికే ప్రాధాన్యతనిచ్చేవారు. దీంతో భారతీయులలో క్రమంగా అసంతృప్తి పెరిగింది

➢ నాడు భారతీయ సమాజంలోని దురాచారాలను తొలగించడానికి బ్రిటిష్ వారు పలు చట్టాలు చేశారు.

ఉదా : 1. 1829 - సతీసహగమన నిషేధ చట్టం (విలియం బెంటింగ్)

2. 1856 - వితంతు పునర్ వివాహ చట్టం

➢ భారతీయుల ఆచార వ్యవహారాలు, మత సాంప్రదాయాలలో బ్రిటిష్ వారు జోక్యం చేసుకోవడం నాటి సమాజంలో అలజడికి కారణమైంది.

## మతపరమైన కారణాలు :

- ఈస్ట్ ఇండియా కంపెనీ 1813 చట్టం ద్వారా క్రైస్తవ మిషనరీలను అధికారికంగా భారత్ లోకి ఆహ్వానించింది.
- ఈ మిషనరీలు మతమార్పిడిలను ప్రోత్సహించాయి. దీంతో అనేకమంది హిందువులు క్రైస్తవాన్ని స్వీకరించారు. అంతేకాకుండా మత మార్పిడి చేసుకున్న వారికి ఆస్తిలో హక్కు ఉండేలా నాటి గవర్నర్ జనరల్ డల్హౌసి 1850లో - చట్టం చేయడం జరిగింది.
- ఈ పరిణామాలు తమ మత అస్తిత్వానికి ప్రమాదకరమని హిందువులలో ఈ భయాందోళనలు వ్యక్తమయ్యాయి.

## ఆర్థిక కారణాలు :

- ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనలో వ్యవసాయం, గ్రామీణ వృత్తులు ధ్వంసమయ్యాయి.
- బ్రిటిష్ వారి భూమి శిస్తు విధానాలు, తీన్ కథియా విధానం ద్వారా రైతులను ఆర్థికంగా దోచుకోబడ్డారు. స్వేచ్ఛ వాణిజ్య విధానం వల్ల బ్రిటన్ ఉత్పత్తులు చౌకధరలకే భారత మార్కెట్లో లభ్యమవుతుండడంతో చేనేతకారులు నష్టపోయారు. దీంతో

స్వయంసమృద్ధమైన భారత గ్రామీణ వ్యవస్థ కోలుకోలేని దెబ్బతింది.

## సైనిక కారణాలు :

- సిపాయిలు చులకనగా చూడబడ్డారు.
- ఇండియన్ పోస్టల్ యాక్ట్ - 1854 ఈ చట్టం ద్వారా భారత సిపాయిలకు అందిస్తున్న ఉచిత తపాలా సర్వీసులు రద్దు చేయబడ్డాయి.
- జనరల్ ఎప్లాస్ట్ మెంట్ యాక్ట్ 1856 ప్రకారం సముద్రం దాటడం తప్పనిసరి చేయబడింది.

## రాజకీయ కారణాలు :

- రాజ్య సంక్రమణ సిద్ధాంతం 1848 - (డాక్ట్రిన్ ఆఫ్  లాప్స్) - దీని ప్రకారం సంతానం లేని సంస్థానాల రాజులు , తీసుకునే దత్తతలు చెల్లవు. అలా అనేక సంస్థానాలను బ్రిటిష్ వారు ఆక్రమించారు.

ఆక్రమణ చేసిన రాజ్యా లు :

1. సతారా (తొలి ఆక్రమణ) రాజ్యం - 1848
2. జైత్పూర్-1849
3. సంభల్ - 1850
4. భత్ - 1850
5. ఉదయ్ పూర్ - 1852
6. ఝాన్సీ - 1853
7. నాగపూర్-1854

### తక్షణ కారణం :

- 1857 తిరుగుబాటుకు తక్షణ కారణము ఆవు మరియు పందికొవ్వుతో చేసిన తూటాలు.
- ఈ తూటాలను ఎన్ఫీల్డ్ తుపాకులలో ఉపయోగిస్తారు. ఎన్ ఫీల్డ్ తుపాకులను వూల్ వ్రచ్ లో తయారు చేస్తారు.
- మీరట్ లోని సంతలో మీరట్ రెజిమెంట్ సిపాయిలు కొంత మంది మహిళలచే ధూషించబడ్డారు. దీనితో ప్రభావితమైన మీరట్ సిపాయిలు బ్రిటీషు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయుటకు నిర్ణయించారు.

- 1857 మే 10వ తేదీన మీరట్ రెజిమెంట్ సిపాయిలు " తమ 85 మంది సహ ఉద్యోగులను విడిపించి బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా తిరుగుబాటును ప్రకటించి ఢిల్లీ పయనించారు.

- 1857 మే 11వ తేదీన ఢిల్లీ చేరుకొని ఎర్రకోటలోని బ్రిటీష్ రెసిడెంట్ అధికారి అయిన సైమన్ ఫ్రేజర్ ఇతర ఆంగ్లేయులను వధించి మొగల్ చక్రవర్తి అయిన 2వ బహదూర్ షాను, షహెన్ షా-ఇ-హిందూస్థాన్ (భారతదేశ చక్రవర్తి)గా ప్రకటించారు.
- 2వ బహదూర్షా సహాయమును అర్థిస్తూ భారతదేశంలోని సంస్థానాలకు ఉత్తరాలు వ్రాశారు.
- 1857 తిరుగుబాటు సమయంలో సిపాయిలు "మారో ఫిరంగి కో" అనే నినాదమును చేశారు.

- 1857 మార్చి నెలలో పశ్చిమ బెంగాల్ లోని బరక పూర్ 34వ నేటివ్ ఇన్ఫాంట్రీ రెజిమెంట్ కి చెందిన మంగళ్ పాండే ఈ తూటాలను (ఆవు మరియు పందికొవ్వుతో చేసిన తూటాలు)ఉపయోగించుటకు నిరాకరించి అధికారులు హ్యూగ్సన్, బాగ్ పై కాల్పులు జరిపాడు. నాటి 34వ నేటివ్ ఇన్ ఫాంట్రీ రెజిమెంట్ కమాండర్ కల్నల్ మిచెల్ .

- మంగళ్ పాండేను అరెస్టు చేయుటకు జందరి ఈశ్వరీపాండే అనే సైనికుడు నిరాకరించాడు. దీంతో మంగళ్ పాండేతోపాటు ఈశ్వరీపాండే ఉరి తీయబడ్డారు.

## తిరుగుబాటు జరిగిన ప్రదేశాలు

### ఢిల్లీ

తిరుగుబాటుదారుడు -భక్త ఖాన్

అణిచివేసినవాడు - హడ్సన్

ఢిల్లీలో తిరుగుబాటును అణిచివేయుటకై జనరల్ నికోల్సన్ పంపబడ్డాడు. కానీ ఇతను చంపబడ్డాడు.

- జనరల్ హడ్సన్ ఢిల్లీలో తిరుగుబాటును అణిచివేసిన తర్వాత రెండవ బహదూర్షా భార్య జీనత్ మహల్ ను, అతని కుమారులను (జీవనభక్తి మినహాయించి) హత్య చేశాడు.
- 2వ బహదూర్ షా మరియు జీవన్ భక్త లు రంగూన్ (బర్మా రాజధాని) కు " పంపబడ్డారు.
- 1862లో రెండవ బహదూర్ షా రంగూన్ లో మరణించాడు.

## కాన్పూర్

**తిరుగుబాటుదారులు**

- నానాసాహెబ్ (అసలు పేరు :- ధోండూ పండిత్, చివరి పీష్వా రెండవ బాజీరావు దత్త కుమారుడు) ,తాంతియాతో పే, అజీముల్లా

అణిచివేసినవాడు - క్యాంప్ బెల్

- కాన్పూర్ లో నానాసాహెబ్, అతని సైన్యాధికారులు తాంతియాతో పే, అజీముల్లా తిరుగుబాటు చేశారు.
- అలహాబాద్ లోని ఒక భవంతిలో ఉన్న 400 మంది ఆంగ్లేయులను నానాసాహెబ్ మరియు నానాసాహెబ్ సైనికులు వధించుట కారణంగా ఈ తిరుగుబాటు తీవ్రరూపమును దాల్చింది.
- బ్రిటీష్ ప్రభుత్వం జనరల్ క్యాంప్ బెల్ ను కమాండర్ ఇన్ చీఫ్ (సిఐసి)గా భారత్ దేశానికి పంపింది.
- జనరల్ క్యాంప్ బెల్ గోర్ఖా సైనికుల సహాయంతో కాన్పూర్ లో తిరుగుబాటును అణిచివేశాడు.
- నానాసాహెబ్ నేపాలకు పారిపోయాడు.

- తాంతియాతోపే మధ్య భారతదేశ అడవులకు పారిపోయి గెరిల్లా యుద్ధం ద్వారా బ్రిటీష్ వారిని ప్రతిఘటించాడు.
- ఝూన్సీ లక్ష్మీభాయ్ కి మద్దతుగా తాంతియాతోపే సైనికులను పంపించాడు.
- తన జమిందారీ స్నేహితుడు మాన్ సింగ్ యొక్క నమ్మక ద్రోహంచే తాంతియా తోపే బ్రిటీష్ వారికి పట్టుబడ్డాడు. తక్షణమే ఉరితీయబడ్డాడు.
- జనరల్ విండ్ హామ్, తాంతియాతో పేను గ్వాలియర్ లో బంధించి ఉరితీశాడు.
- తాంతియాతోపే  ను గొప్ప గెరిల్లా యుద్ధవీరుడు అని " అభివర్ణించినది  మాలిసన్

లక్నో (అవద్ రాజధాని):-

తిరుగుబాటుదారు - బేగం హజరత్ మహల్

అణిచివేసినది - క్యాంప్ బెల్

- బేగం హజ్రత్ మహల్ తన కుమారుడు బిర్జిస్ ఖాదిర్ ను అవధ్ పాలకుడిగా పేర్కొని తిరుగు బాటును ప్రకటించింది.

- ఈ తిరుగుబాటులో హజ్రత్ మహల్ కు అన్ని వర్గాల నుంచి మద్దతు లభ్యమైనది.
- జనరల్ హెన్రీలారెన్స్ అవధ్ లో చంపబడ్డాడు.
- తర్వాత లక్నోలోని తిరుగుబాటును అణిచివేయుటకు , జనరల్ హేవలాక్, నీల్ మొ|| అవధ్ కు చేరుకున్నారు. కానీ విఫలులైనారు.
- చివరిగా జనరల్ క్యాంప్ బెల్ అవధ్ లోని తిరుగుబాటును అణిచివేశాడు.
- అవధ్ తిరుగుబాటు సందర్భంగా చంపబడిన బ్రిటిష్ అధికారులు : హెన్రీ లారెన్స్, నీల్, హేవ్లాక్

## ఝాన్సీ (యు.పి.)

తిరుగుబాటుదారు - లక్ష్మీభాయ్ (మనికర్ణిక అని కూడా పేరు)

అణిచివేసినది - జనరల్ హ్యూగ్రేస్

- లక్ష్మీభాయ్ శ్రీ గంగాధర్ రావు యొక్క వితంతువు ( భార్య)

- గంగాధర్ రావు యొక్క దత్తత కుమారుడు దామోదర్ రావు.
- ఝాన్సీ తిరుగుబాటు సంద ర్భంగా జూన్ హత్యాకాండ /జోఖనా బాగ్ హత్యాకాండ / డిజైన్ భాగ్ హత్యాకాండ సంభవిం చింది.
- ఈమె తాంతియాతోపే సైనికుల, ఆఫ్ఘన్ పఠానం సహాయంతో గ్వాలియర్ ను ఆక్రమించింది.
- బ్రిటీష్ వారు ఝాన్సీ లక్ష్మీబాయిని "భారతదేశపు జోన్ , ఆఫ్ ఆర్క్" అని అభినందించారు.
- 'ఈ స్త్రీ తిరుగుబాటుదారులలో ఏకైక పురుషుడు' అని ఝాన్సీ లక్ష్మీభాయికి హ్యూగ్రోజ్ నివాళులు అర్పించాడు.

అర్రా లేదా జగదీషాపూర్ (బీహార్) :-

తిరుగుబాటుదారుడు - కున్వర్ సింగ్ (ఇతని బిరుదులు:బీహార్ కేసరి, భీష్మాచార్య)

అణిచివేసినది - టేలర్, ఐర్

- కున్వర్ సింగ్ 90 సం||లు వృద్ధుడు.

- ఇతను అర్రా ప్రాంతానికి జమీందార్.
- అర్రా జమీందారీ పదవి నుంచి తొలగించబడ్డ కారణంగా ఇతను బ్రిటీష్ కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి షహబాదను ఆక్రమించాడు. ఆంగ్లేయులు ఇతనిని అణచివేసి ఇతని సోదరుడు , అమర్ సింగ్ ను అర్రా జమిందారను చేశారు.

### ఫైజాబాద్ (యు.పి.):-

తిరుగుబాటుదారుడు - మౌల్వీ అహ్మదుల్లా

అణిచివేసినది - జగన్నాథ్ సింగ్ (పుల్వాన్ రాజు)

- మౌల్వీ అహ్మదుల్లా మద్రాసు నుంచి వచ్చి బ్రిటీష్ కు వ్యతిరేకంగా ఫైజాబాద్ లో తిరుగుబాటు చేశాడు.
- పుల్వాన్ రాజు జగన్నాథ్ సింగ్ మౌల్వీ అహ్మదుల్లాను అణిచి వేసి బ్రిటీష్ వారి నుండి 50 వేల రూ|| రివార్డును పొందాడు.

### ఇతర తిరుగుబాట్లు

- మేవ లో ఒక రైతు నసీరుద్దీన్ బ్రిటిష్ పై తిరుగుబాటు చేశాడు
- మహారాష్ట్రలో రంగ బాపూజీ గుప్త బ్రిటిష్ పై తిరుగుబాటు చేశాడు. రంగారావు పాగీ & దిలీప్ సింగ్లు నాందేడ్ లో తిరుగుబాటు చేశారు.

- హైదరాబాద్ లో తుర్రేబాజ్ ఖాన్, చిదాఖాన్ ను విడిపించుటకై రెసిడెన్సీ ఆఫీస్ పై దాడి చేశాడు.
- ఆంధ్రాలోని పర్లాకిమిడిలో రాధాకృష్ణ దండ సేనుడు గోదావరి ఏజెన్సీలో కోరుకొండ సుబ్బారెడ్డి, కడపలో షేక్ పీర్ సాహెబ్ లు తిరుగుబాటు చేశారు
- అలహాబాద్ - మౌల్వీ లియాఖత్ ఆలీఖాన్

బరేలీ - ఖాన్ బహదూర్ ఖాన్

గోరఖ్ పూర్ - గజాధర్ సింగ్

అస్సాం - మణీరాం దత్త

ఒరిస్సా - ఉజ్వల్ షాహి, సురేందర్ షాహి

## తిరుగుబాటు విఫలమవడానికి కారణాలు

1) కేంద్రీకృత నాయకత్వం లేకపోవుట

2) బ్రేక్ వాటర్స్ (1857 తిరుగుబాటు కాలంలో భారతీయులను ఆంగ్లేయులకు మద్దతు పలికిన అప్పటి గవర్నర్ జనరల్ కానింగ్ బ్రేక్ వాటర్స్ అని పేర్కొన్నాడు

భారతదేశంలో ఉన్న ముఖ్య పాలకులలో ఒక శాతానికి మించి 1857 తిరుగుబాటులో పాల్గొనలేదు. వీరి గురించి గవర్నర్ జనరల్ కేనింగ్ ఈ విధంగా వ్యాఖ్యానించాడు. వీరంతా “ఒక్క

కెరటం ఊపుతో మమ్మల్ని తుడిచిపెట్టగల : తుఫాను తాకిడికి ఒక అడ్డుకట్టలా నిలబడ్డారు'') .

3) సమాచార వ్యవస్థ లోపం

4) తిరుగుబాటు కలసికట్టుగా జరగకపోవుట, కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమై ఉండుట

5) అన్ని వర్గాల వారు పాల్గొనకపోవుట. ప్రధానంగా మేధావి , వర్గం దీనిలో పాల్గొనలేదు.

6) భారతీయ సిపాయిలు సంప్రదాయ ఆయుధాలను ఉ పయోగించుట, ఆంగ్లేయులు ఆధునిక ఆయుధాలు ఉపయోగించుట.

7) క్రమశిక్షణ కలిగిన బ్రిటీష్ సైన్యం

8) తిరుగుబాటు నాయకుల్లో జాతీయభావాలు లోపించుట

## తిరుగుబాటు ఫలితం

- 1858 చట్టం ప్రకారం బ్రిటీష్ ఈస్ట్ ఇండియా పాలన , అంతం చేయబడినది. భారతదేశం బ్రిటీష్ సామ్రాజ్యంలో ఒక భాగం అని ప్రకటించబడినది. ఈ విషయాన్ని అప్పటి గవర్నర్ జనరల్ లార్డ్ కానింగ్ అలహాబాద్ దర్బార్ నుండి ప్రకటించాడు.

- కలసికట్టుగా పోరాటం చేయుటకు మేధావి వర్గం నిర్ణయించినది. ఇది తరువాత కాలంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఏర్పాటుకు తోడ్పడినది.
- 1857 తిరుగుబాటుకు ప్రధాన కారణము ముస్లింలు అని భావించి బ్రిటీష్ వారు ముస్లిం వ్యతిరేక విధానాలను చేపట్టారు . బ్రిటీష్ వారు భారతీయులపై వారి అధికారమును నిలబెట్టుకొనేందుకు తమకు వారికి మధ్య కొంత దూరం పాటించడం అవసరమని నమ్మి, వారికి దూరముగా ఉన్నారు.

- 1857 తిరుగుబాటు అప్పుడు ఇరువైపులా జరిగిన అత్యాచారాలు బ్రిటీష్ వారికి భారతీయులకు మధ్యగల

అగాధాన్ని మరికొంత పెంచాయి.

- రైలు బోగీలు, రైల్వే స్టేషన్లలో, విశ్రాంతి గదులు, పార్కులు, హోటళ్లు, స్విమ్మింగ్ పూల్స్, క్లబ్బులు మొదలైనవి యూరోపియన్లకు రిజర్వ్ చేయబడేవి.
- దీనితో భారతీయులు అవమానింపబడినట్లు భావించారు.

స్టేట్మెంట్స్ :-

- 'భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం' - వి.డి.సావర్కర్ (వినాయక్ దామోదర్), కారల్ మార్క్స్
- దీనికి విరుద్ధంగా ఆర్.సి.మజుందార్ దీన్ని ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం కాదు అని పేర్కొన్నాడు.
- 'సిపాయిల తిరుగుబాటు' - సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్,

- 'సాంప్రదాయ శక్తులు క్రిస్టియానిటీకి వ్యతిరేకంగా చేసిన యుద్ధం' - రీస్
- 'జాతీయ తిరుగుబాటు' - డిజ్రాయిలీ
- ''ఇది కేవలం భూస్వాముల తిరుగుబాటు'' - జె.ఎల్.నెహ్రూ (ది డిస్కవరీ ఆఫ్ ఇండియా గ్రంథంలో)
- * ఇది సైనిక, పౌర తిరుగుబాటుల కలయిక - ఎస్.బి. చౌదరి,

- "1857 తిరుగుబాటు అనే వరదకు భారతరాజులు ఆనకట్టగా పనిచేశారు'' - లార్డ్ కానింగ్.
- ''బెంగాల్ సైన్యం ఇంచుమించు తిరుగుబాట్లకు సంసిద్ధంగా ఉండేది. ఎప్పుడూ తిరుగుబాటు అంచుమీదే ఉండేది. కవ్వింపు, దానికి తోడు సరియైన అదను కలిసివస్తే ఏదో ఒకనాడు

తప్పకుండా తిరగబడి ఉండేది'' అని . బెంగాల్ లెఫ్ట్ నెంట్ గవర్నర్ గా ఉన్న ఫ్రెడరిక్ హాలిడే 1858లో పేర్కొన్నాడు.

- 1857 తిరుగుబాటులో హిందూ, ముస్లింలు సఖ్యత పోషించిన పాత్ర ప్రాముఖ్యాన్ని గుర్తించిన ఒక సీనియర్ బ్రిటీష్ అధికారి అయిచిసన్ 'ఈ సారి మాత్రం ముస్లిములకు, హిందువులకు మధ్య చిచ్చు పెట్టలేక పోయాం' అంటూ బాధపడ్డాడు.

- స్వదేశీ సంస్థానాల మద్ధతుని ఉపయోగించుకోవాలని బ్రిటీష్ పాలకులు నిర్ణయించారు. "అప్పటి నుండి సామ్రాజ్యాన్ని, సంస్థానాల్ని రక్షణ బురుజులుగా ఉపయోగించుకొనడం బ్రిటీష్ విధానమయింది'' అని పి.ఇ.రాబర్ట్ పేర్కొన్నారు.

తిరుగు బాటుపై పుస్తకాలు:-

- The History of Sepoy war in India – కాయే
- History of Indian Mutiny- టి.ఆర్. హోమ్స్
- Indian Mutiny of 1857- మాలిసన్
- The sepoy Revolt, it's causes and it's consequencs - H.మేడ్

- The Causes of India Mutiny - సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్
- ప్రధమ భారత స్వాతంత్ర్య సంగ్రామం - వి.డి. సావర్కర్
- The Sepoy Mutiny & the revolt of 1857

-ఆర్.సి.మజుందార్

- 1857 The Great Revolution -అశోక్ మెహతా

## జాతీయోధ్యమం - మితవాదుల యుగం

- భారతదేశాన్ని ఆక్రమించిన బ్రిటీషువారి దాస్య శృంఖలాల

నుంచి విముక్తి పొందుటకు జాతీయ స్థాయిలో మన నాయకులు చేపట్టిన ఉద్యమాన్ని జాతీయ ఉద్యమం

అంటారు.

- 1885లో INC స్థాపనతో ఈ జాతీయ ఉద్యమం ప్రారంభమైందని పేర్కొంటారు.
- 1885 నుండి 1947 మధ్య కాలంలో మన నాయకులు బ్రిటీషుకు వ్యతిరేకంగా పోరాటం చేయుటకు అవలంభించిన పద్ధతుల ఆధారంగా వారిని క్రింది విధంగా విభజిస్తారు.

**మితవాదులు (Moderates) -1885-1905**

**అతివాదులు (Extremists) -1905-1920**

**విప్లవాత్మక తీవ్రవాదులు (Revolutionary Terrorists) -1897-1931**

**గాంధీయుగం(Gandhian Era) -1920-1947**

## మితవాదులు

- భారతదేశంలో జాతీయ ఉద్యమం లేదా మితవాద ఉద్యమం 1885లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఏర్పాటుతో ప్రారంభమైంది

### పద్ధతులు :

- P.P.P. (Pray, Petition, Protest) (ప్రార్ధన- విజ్ఞాపన నిరసన)
- వార్తాపత్రికలు ప్రచురించుట
- పుస్తకాలు రచించుట
- పట్టణాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రసంగాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించుట

# గోపాలకృష్ణ గోఖలే

**బిరుదు:**

1) భారత జాతీయ ఉద్యమ పితామహుడు

2) దేశభక్తులలో రారాజు మరియు

3) Companion of the Order of the Indian Empire (దీనిని లార్డ్ కర్జన్ ఇచ్చారు.)

- వార్తాపత్రిక - రాష్ట్రసభ సమాచార్

ఈ క్రింది పత్రికలకు సంపాదకీయం చేశాడు.

1. సుధారఖ్ (జి.జి.అగార్కర్)
2. Quarterly

**పుస్తకము** - The Principles of Political Science

**సంస్థ**

- ✓ దక్కన్ సభ(ఎం.జి. రనడేతో కలిసి)
- ✓ The Servavts of India Society (1905లో బొంబాయిలో స్థాపించారు. ఈ సంస్థ నాగపూర్ నుండి ప్రచురించిన పత్రిక - **హితవాద**.)

గురువు - మహాదేవ గోవింద రెనడే (ఎం.జి.రనడే)

✓ గాంధీజీ యొక్క రాజకీయ గురువు - గోఖలే

✓ గోపాలకృష్ణ గోఖలే పూనా సార్వజనీక సభకు కార్యదర్శిగా , పని చేశాడు.

✓ పూనా సార్వజనీక సభ యొక్క పత్రిక 'Quarterly (ఇంగ్లీషు)కు సంపాదకుడిగా పని చేశాడు.

✓ 1895 సంవత్సరంలో పూనా సార్వజనీక సభ యొక్క నాయకత్వం బాలగంగాధర్ తిలక్ చేతుల్లోకి వెళ్లడముతో ఎం.జి.రనడేతో కలసి 'దక్కన్ సభ'ను స్థాపించాడు.

✓ గోపాలకృష్ణ గోఖలే 'రాష్ట్ర సభ సమాచార్' అనే పత్రికను నిర్వహించాడు.

✓ గోపాలకృష్ణ గోఖలే "బ్యూరోక్రసి నిర్మొహమాటంగా స్వార్థ . పరత్వం పెంచుకుంటోంది. భారత జాతీయ వాంఛలకు వ్యతిరేకంగా కత్తిగట్టింది" అని పేర్కొన్నాడు.

✓ గోఖలే పై వ్యాఖ్యానములు :

1. గోఖలే పవిత్రమైన గంగానది, గోఖలే ది గుడ్ - -మహాత్మాగాంధీ.

2. భారతదేశ వజ్రం, మహారాష్ట్ర రత్నం, మహారాష్ట్ర మణిపూస - తిలక్.

3. గోఖలే ప్రథమ రాజనీతిజ్ఞుడు - కె.యం.ఫణికర్

- నిర్బంధ ప్రాథమిక విద్యను డిమాండ్ చేసిన మొట్టమొదటి వ్యక్తి - గోఖలే (భారతదేశ సంస్థానము లలో బరోడా మొట్టమొదటిసారిగా నిర్బంధ ప్రాథమిక విద్యను , ప్రవేశపెట్టింది)

## దాదాబాయ్ నౌరోజీ

**బిరుదులు :**

- ✓ భారతదేశ కురువృద్ధుడు
- ✓ మొదటి ఆర్థికవేత్త (First Economistof India)
- ✓ Father of Drain Theory
- ✓ First Indian British Parliamentarian
- ✓ Indian Gladstone

**వార్తాపత్రికలు :**

- ✓ వాయిస్ ఆఫ్ ఇండియా (లండన్లో ఇంగ్లీష్ లో)
- ✓ రాస్ట్ గోఫర్ (మహారాష్ట్రలో పార్శీ భాషలో)

**పుస్తకము**

✓ **Poverty and Unbritish Rule in India**

✓ **Debt to India**

**సంస్థలు**

✓ ఈస్ట్ ఇండియా అసోసియేషన్(లండన్లో)

✓ Parsi Reform Association (మహారాష్ట్రలో పార్శీ సంస్కరణల కొరకు)

✓ జ్ఞానప్రకాశ మండలి

నోట్:-

✓ భారతదేశ కురువృద్ధుడు - దాదాబాయి నౌరోజీ

✓ రాయలసీమ కురువృద్ధుడు - కల్లూరి సుబ్బారావు

✓ దక్షిణ భారతదేశ కురువృద్ధుడు -సుబ్రహ్మణ్య అయ్యర్

➢ దాదాబాయి నౌరోజీని 'ఇండియన్ గ్లాడ్ స్టోన్' అని పిలుస్తారు.

➢ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కు మూడు సార్లు అధ్యక్షుడైన మొట్టమొదటి వ్యక్తి - దాదాబాయ్ నౌరోజీ

1906 - కలకత్తా

1893 - లాహోర్

1886- కలకత్తా

- 1906 కలకత్తాలో జరిగిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సమావేశంలో నౌరోజీ అధ్యక్షతన 4 తీర్మానాలు ఆమోదించబడ్డాయి. అవి

1) స్వరాజ్య తీర్మానం

2) స్వదేశీ తీర్మానం

3) బహిష్కరణ తీర్మానం

4) జాతీయ విద్య తీర్మానం

భారత దేశ చరిత్రకు సంబంధించిన 7250 పూర్తి ఉచిత ప్రాక్టీస్ బిట్స్ మరియు స్టడీ మెటీరియల్ పొందుటకు ఇక్కడ క్లిక్ చేయండి

- దాదాబాయి నౌరోజీ మహ్మద్ అలీ జిన్నాకి గురువు మరియు ఎ.ఓ. హ్యూమ్ కి రాజకీయ గురువు.
- దాదాబాయి నౌరోజీ లార్డ్ వెలీ కమీషన్లో సభ్యునిగా పని చేశారు.
- నౌరోజీ లండన్ లో ఫిన‌బెరి నియోజకవర్గం నుంచి లిబరల్ పార్టీ తరపున పోటీ చేసి పార్లమెంటుకు ఎన్నికయ్యాడు.
- ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కు 'కాంగ్రెస్' అనే పదాన్ని ఇచ్చాడు.

- అంతకుముందు ఇండియన్ నేషనల్ యూనియన్ అని పిలిచేవారు.
- బ్రిటీష్ పరిపాలన 'శాశ్వతంగా పాతుకుపోయి, నిత్యం పెరుగుతూపోయే ఒక విదేశీ దురాక్రమణ' అని దాదాబాయి నౌరోజీ ప్రకటించారు.
- దాదాబాయి నౌరోజీ "స్వాతంత్ర్యం మా ఊపిరి, మాకు స్వాతంత్ర్యం కావాలి' అనే నినాదమును ఇచ్చాడు.

## సురేంద్రనాథ్ బెనర్జీ

**బిరుదు**

- ✓ దేశకోత్తమ
- ✓ Silver tongue Orator
- ✓ ఇండియన్ సిసిరో(సిసిరో రోమన్ తత్వవేత్త)
- ✓ ఇండియన్ డెమస్తనీస్ (డెమస్తనీస్ గ్రీక్ రాజనీతిజ్ఞుడు)
- ✓ జాతిగురు (The Teacher of nation)

పత్రిక - బెంగాలీ

పుస్తకము - A nation in the Making

## సంస్థ

- ✓ ఇండియన్ అసోసియేషన్ (ఆనంద మోహన్ బోష్ తో కలిసి)
- ✓ రిప్పన్ కళాశాల(కలకత్తా)

- ➢ సురేంద్రనాథ్ బెనర్జీకి ఇష్టమైన వ్యక్తి జోసెఫ్ మాజినీ (ఇటలీ)
- ➢ సురేంద్రనాథ్ బెనర్జీ గిరీష్ చంద్రఘోష్ నుంచి 1879లో

'బెంగాలీ' అనే పత్రికను కొనుగోలు చేశాడు.

- ➢ ఇతను కలకత్తాలో రిప్పన్ కళాశాలను స్థాపించాడు.
- ➢ ఎస్.ఎన్.బెనర్జీ ఒక ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి
- ➢ రాజకీయ ఆశయాలు నేత పరిశ్రమను ఆర్థికంగా ప్రోత్సహించడానికి 'జాతీయ నిధి' ఏర్పరచాలని సూచించిన మొదటి నాయకుడు.
- ➢ 1895లో పూనేలోను, 1902లో అహ్మదాబాద్ , సమావేశంలోను రెండుసార్లు కాంగ్రెస్ అధ్యక్షుడయ్యాడు.
- ➢ జాతీయ ఉద్యమంలో కీలకంగా పాల్గొంటున్నాడనే నెపంతో బ్రిటీష్ ఎస్.ఎన్.బెనర్జీని ఇండియన్ సివిల్ సర్వీస్ నుండి తొలగించింది.

- ఇండియన్ అసోసియేషన్ యొక్క శాఖ అయిన ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ బ్రిటీష్ వద్ద నుంచి పరిపాలనా సంస్కరణలను డిమాండ్ చేసింది.
- 1917 ఆగస్టు డిక్లరేషన్ (1919 చట్టానికి సంబంధించినది)ను సమర్థిస్తూ 1918లో నేషనల్ లిబరల్ పార్టీని ఏర్పాటు చేశాడు.
- 1905 బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా విభజన ఉద్యమాలను మొట్టమొదటిగా ఎస్.ఎన్.బెనర్జీ, కృష్ణకుమార్ మిత్రాలు ప్రారంభించారు.
- కె.కె.మిత్రా యొక్క సంజీవని వార్తాపత్రికలో మొదటిసారిగా 'బహిష్కరణ' అనే పదం పేర్కొనబడింది

## కలకత్తా భారతీయ సంఘం (Indian Association)

- 1876లో సురేంద్రనాథ్ బెనర్జీ ప్రోత్సాహంతో ఏర్పడింది.
- సివిల్స్ వయోపరిమితిని 21 సం|| నుంచి 19 సం||లకు తగ్గించడంతో ఇండియన్ అసోసియేషన్ ఈ చర్యను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించింది.
- 1886లో ఈ సంస్థ ఐఎన్సీలో విలీనమైంది.
- 1883లో కలకత్తాలో జరిగిన ప్రథమ జాతీయ సమావేశంలో వందలమంది హిందూ, ముస్లింలు పాల్గొన్నారు.

- భారతీయ సంఘం రెండవ సమావేశం 1885 డిసెంబర్ , 25, 26, 27 తేదీల్లో కలకత్తాలో జరిగింది.
- భారతీయ సంఘం రెండు జాతీయ సమావేశాల్లో చర్చించినవారు ఆనందమోహన్ బోస్

## ఆనందమోహన్ బోస్

- ఇతను కూడా ఒక ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి.

**స్థాపనలు:**

- ✓ ఇండియన్ సొసైటీ(లండన్)
- ✓ ఛాత్ర సమాజ్(కలకత్తా స్టూడెంట్స్ అసోసియేషన్)
- ✓ సిటీ స్కూల్ అండ్ కాలేజ్ (కలకత్తా)

- 1905 బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా కలకతా సమావేశానికి అధ్యక్షత వహించాడు.
- ఈ సమావేశం తర్వాత కలకత్తాలోని టౌన్హాల్ వద్ద "బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమాలను, వందేమాతరం, స్వదేశీ ఉద్యమాలను బెంగాల్ అంతటా వ్యాప్తి చేయుటకు నిర్ణయించాడు.

- ఆనంద మోహన్ బోస్ శివనాథశాస్త్రి, సురేంద్రనాథ్ బెనర్జీతో కలసి 'కలకత్తా స్టూడెంట్ అసోసియేషన్'ను స్థాపించాడు.
- 1879 ఏప్రిల్ 27న ఆనందమోహన్ బోస్ బ్రహ్మ సమాజంలో విద్యార్థి విభాగముగా 'చాత్ర సమాజ్ ను స్థాపించాడు.
- 1879 సంవత్సరంలో ఆనంద మోహన్ బోస్ కలకత్తా లో సిటీ స్కూల్ మరియు సిటీ కళాశాలను స్థాపించాడు.
- లార్డ్ రిప్పన్ 1882లో విద్యపై నియమించిన హంటర్ కమీషన్లో ఆనంద మోహన్ బోస్ సభ్యుడిగా పని చేశారు.
- బెంగాల్ విభజన రోజున సురేంద్రనాథ్ బెనర్జీతో కలసి కలకత్తాలో నిర్వహించిన సభకు ఆనంద మోహన్ బోస్ అధ్యక్షత వహించారు.

## బద్రుద్దీన్ త్యాబ్జి

- ఇతను భారత జాతీయ కాంగ్రెస్ మొట్టమొదటి ముస్లిం అధ్యక్షుడు.
- ఇతను విద్యావ్యాప్తి కొరకు “అంజుమన్-ఇ-ఇస్లాంను ." స్థాపించాడు.

# మౌలానా అబుల్ కలామ్ ఆజాద్

- ఇతను సౌదీ అరేబియాలో మక్కాలో జన్మించాడు

వార్తాపత్రికలు

- ✓ అల్ హిలాల్
- ✓ బిల్ హిలాల్
- ✓ అల్ బలగ్

పుస్తకము

- ✓ India Wins Freedom
- ✓ గబ్బార్-ఇ-ఖాతిర్

- 1945లో గవర్నర్ జనరల్ వేవెల్ ఏర్పాటు చేసిన సిమ్లా సమావేశమునకు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధిగా మౌలానా పాల్గొన్నాడు.
- స్వతంత్ర భారతదేశమునకు మొట్టమొదటి విద్యామంత్రి మౌలానా ఆజాద్
- ఆజాద్ జన్మదినమైన నవంబర్ 11ను జాతీయ విద్యా దినోత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించింది.

## ఫిరోజ్ షా మెహతా

**బిరుదులు** - సర్ మరియు మకుటంలేని బొంబాయి రాజు

**స్థాపించిన పత్రిక** - బోంబే క్రానికల్

- ఇతను బద్రుద్దీన్ త్యాబ్జి, కె.టి. తెలాంగ్ లతో కలిసి **బోంబే ప్రెసిడెన్సీ అసోసియేషన్** ను స్థాపించాడు.

## డబ్ల్యు.సి బెనర్జీ

**బిరుదులు**

- ✓ జాతీయోద్యమ మహాపిత
- ✓ ఎ ఫర్గాటెన్ పేట్రియాట్

- భారత జాతీయ కాంగ్రెస్ **తొలి అధ్యక్షుడు.**

**Note:-**

**1893లో జరిగిన సంఘటనలు:**

- ✓ గాంధీజీ దక్షిణాఫ్రికా వెళ్లుట
- ✓ వివేకానంద చికాగో సర్వ మత సమ్మేళనంలో  ప్రసంగించుట

- ✓ అనిబిసెంట్ ఐర్లాండ్ నుండి భారతదేశానికి వచ్చుట
- ✓ అరమిందో ఘోష్ 14 సం||ల తర్వాత లండన్ నుండి భారత్ కు వచ్చుట
- ✓ తిలక్ మహారాష్ట్రలో గణేష్ ఉత్సవాలను ప్రారంభించుట

## అతివాదుల కాలం (1905-1920)

- ➢ 1905 నుండి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్లో అతివాదుల ఆధిపత్యం కొనసాగింది.
- ➢ అతివాదుల డిమాండ్ మేరకు 1905లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ గోఖలే నేతృత్వంలో వారణాసి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సమావేశంలో బెంగాల్ కు వర్తించే విధంగా స్వరాజ్య తీర్మానం ఆమోదించబడింది.
- ➢ 1906లో అతివాదుల డిమాండ్ మేరకు దాదాబాయ్ నౌరోజీ నేతృత్వంలో కలకత్తా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సమావేశంలో మొత్తం భారతదేశం వర్తించే విధంగా స్వరాజ్య తీర్మానం ఆమోదించబడింది.
- ➢ 1907లో రాష్ బిహారీ ఘోష్ అధ్యక్షతన సూరత్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సమావేంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్

అధికారికంగా రెండుగా చీలిపోయింది. ఈ (మితవాదులు-అతివాదులు)

### అతివాదుల లక్ష్యాలు:

1. మితవాదులకు గల అన్ని లక్ష్యాలు
2. స్వరాజ్యము
3. బ్రిటన్ పరిశ్రమల నుంచి భారతీయులు చేనేతకారు లను రక్షించుట
4. గణేష్, శివాజీ ఉత్సవాలను జరిపించడం
5. వార్తాపత్రికలు
6. సంస్థలు
7. పుస్తకాలు
8. పట్టణాల్లో సమావేశాలు నిర్వహించుట

### వందేమాతర ఉద్యమం(1905-11)

- అతివాద నాయకులు భారతదేశంలో మొదటిగా చేపట్టిన ఉద్యమం వందేమాతర ఉద్యమం

- 1905లో బెంగాల్ విభజన కారణంగా 'వందేమాతర ఉద్యమం' ప్రారంభం అయింది.
- విభజన అనే భావనను మొదటిసారిగా 1898 సంవత్సరంలో అస్సాం చీఫ్ కమిషనర్ గా ఉన్న 'విలియం వార్డ్' ప్రవేశపెట్టారు.

- బెంగాల్ లోని జాతీయ ఉద్యమ భావాలను అణచివేయుటకు అప్పటి గవర్నర్ జనరల్ 'లార్డ్ కర్జన్' బెంగాల్ ను రెండుగా విభజించాలని నిర్ణయించాడు.
- 1905లో బెంగాల్ విభజన ప్రకటించబడింది.
- సమరశీల జాతీయవాద ఆవిర్భావానికి పరిస్థితులు పరిపక్వమయ్యాయి.
- 1905 జూలై 20న లార్డ్ కర్జన్ బెంగాల్ రాష్ట్రాన్ని రెండుగా విభజిస్తూ ప్రకటన జారీ చేశాడు.
- పరిపాలనా సౌలభ్యం కొరకు దీనిని రెండు భాగాలు విభజిస్తున్నట్లు లార్డ్ కర్జన్ 1905 జులై 19న అధికారిక ప్రకటన చేశాడు.
- తక్షణమే ఈ ప్రతిపాదనను ఖండిస్తూ. ఎ.యన్. బెనర్జీ, కె.కె మిత్రాలు బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమాలను చేపట్టారు.

- కె.కె మిత్ర యొక్క 'సంజీవని' పత్రికలో మొట్టమొదటగా 'బాయ్ కాట్' లేదా 'బహిష్కరణ' అనే పదం పేర్కొనబడింది.
- బెంగాల్ లో బ్రిటీష్ వారి పాలనా కాలంలో జరిగిన దురాగతాల మీద పెర్సివల్ స్పియర్ ' అనే ఒక బ్రిటీష్ చరిత్రకారుడు "బాహాటంగా సాగిన సిగ్గుమాలిన దోపిడి రోజులవి. ఒకప్పుడు సకల సంపదలతో తులతూగిన బెంగాల్ క్రమంగా సర్వనాశనమైపోయింది" అని తెలియజేశాడు.
- 1905 సెప్టెంబర్ లో మద్రాస్ బీచ్ లో 'సుబ్రమణ్యం అయ్యర్' అధ్యక్షతన ఒక సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో

1. సుబ్రమణ్య భారతి తమిళ పద్యాలు ఆలపించాడు.
2. కేళా శ్రీరామ్మూర్తి వందేమాతర గీతం ఆలపించాడు.
3. సి. హెచ్ సుబ్బారావు నేతృత్వంలో ఉద్యమ వ్యాప్తికి జాతీయనిధి ఏర్పాటుచేయబడింది.

- 1905 అక్టోబర్ 16న బెంగాల్ విభజన అమలులోకి వచ్చింది.
- బెంగాల్ విభజన అమలు సమయంలో భారత రాజ్య కార్యదర్శిగా జాన్ బ్రోడ్రిక్ ఉన్నారు.

- దీని ప్రకారం బెంగాల్ రెండు భాగాలుగా (పశ్చిమ బెంగాల్, తూర్పు బెంగాల్)గా విభజించబడినది.
- పశ్చిమ బెంగాల్ లో ముస్లిములు మైనార్టీలు కాగా, తూర్పు బెంగాల్ లో హిందువులు మైనార్టీలు అయ్యారు.
- విభజనకు ముందు బెంగాల్ జనాభా - 8 కోట్లు.
- విభజన తర్వాత పశ్చిమబెంగాల్ 5 కోట్లు, తూర్పు బెంగాల్ 3 కోట్ల జనాభాను కలిగి ఉన్నది.

- ఈ అక్టోబర్ 16వ తేదీను బెంగాల్ లోని ప్రజలు 'బ్లాక్ డే లేదా మౌర్నింగ్ డే(నిరసన దినం)'గా పాటించారు.
- ఈ  అక్టోబర్ 16వ తేదీన ప్రజలు పాదరక్షలు లేకుండా వీధులలోకి వచ్చి స్థానిక జలాశయాలలో పవిత్ర స్నానాలు చేసి సోదర భావత్వాన్ని పెంపొందించుట కొరకు రాఖీ ఉత్సవాలు జరుపుకొన్నారు.
- ఇక నుండి విదేశీ వస్తువుల ఉపయోగాన్ని బహిష్కరించి కేవలం స్వదేశీ వస్తువులను మాత్రమే ఉపయోగించాలని బెంగాల్ లోని ప్రజలు అదే రోజున (అక్టోబర్ 16)న ప్రతిజ్ఞ చేశారు.

- జోగేంద్ర చంద్రఘోష్, బెంగాల్ రాష్ట్రంలో స్వదేశీ రంగంలో పరిశ్రమలు నెలకొల్పుటకు ఒక సంస్థను ఏర్పాటు చేసినాడు

- వంగలక్ష్మి కాటన్ మిల్లు 1906లో బెంగాల్ లో నెలకొల్పబడిన నూలుమిల్లు.
- స్వదేశీ పరిశ్రమలు నెలకొల్పిన వారికి ఉదారంగా ధన సహాయం అందించినది మునీంద్ర నంది (కాశీంబజార్)
- దీనితో 'స్వదేశీ ఉద్యమం' ప్రారంభం అయింది.
- ఉద్యమకారులు వందేమాతర గీతాన్ని ఆలపిస్తూ బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమాలను చేపట్టారు.
- దీనితో ఈ ఉద్యమానికి వందేమాత ఉద్యమం అని పేరు వచ్చింది.
- స్వదేశీ ఉద్యమానికి వందేమాతర ఉద్యమం అని , నామకరణం చేసింది అశ్వనీకుమార్ దత్త.
- మొదట్లో వందేమాతర ఉద్యమం మితవాదుల ఆధీనంలో ఉండేది.

- 1906లో వందేమాతర ఉద్యమం అతివాదుల చేతులలోకి వచ్చింది.

- వందేమాతర ఉద్యమాన్ని భారతదేశం అంతా వ్యాప్తి చేసి దీనిని ఒక జాతీయ ఉద్యమంగా మార్చాలని అతివాదులు నిర్ణయించారు.

- వందేమాతర ఉద్యమ కాలంలో ఆంధ్రలో సంఘటనలు

1. రాజమండ్రి ప్రభుత్వ కళాశాల సంఘటన
2. కాకినాడ సంఘటన
3. కోటప్పకొండ సంఘటన
4. తెనాలి బాంబు కేసు

## స్వదేశీ ఉద్యమం

- 1905 అక్టోబర్ 16న బెంగాల్ విభజన అమలులోకి వచ్చినపుడు బెంగాల్ ప్రజలు ఇక నుండి విదేశీ వస్తు వుల ఉపయోగాన్ని బహిష్కరించి స్వదేశీ వస్తువులను మాత్రమే ఉపయోగించాలని ప్రతిజ్ఞ చేశారు.

- 1906 డిసెంబర్ లో దాదాబాయి నౌరోజీ అధ్యక్షతన ఐ.యన్.సి వార్షిక సమావేశం కలకత్తాలో జరిగింది. ఈ

సమావేశంలో స్వరాజ్యం, స్వదేశీ, బహిష్కరణ, జాతీయ విద్య అనే నాలుగు తీర్మానాలు ఆమోదించ బడ్డాయి.

- 1905 అక్టోబర్ 16న కలకత్తా ఫెడరల్ మాల్ శంకుస్థాపన ఆనంద మోహన్ బోస్ ఆధ్వర్యంలో జరిగింది
- దీనితో భారతదేశంలో స్వదేశీ ఉద్యమం ప్రారంభమయింది.
- స్వదేశీ ఉద్యమం ఒక ఆర్థికపరమైన ఉద్యమం. స్వదేశీ వస్తువులను ఉపయోగించడం దీని ప్రధాన లక్ష్యం.
- ఈ సమావేశానికి హాజరైన నాయకులు తమ ప్రాంతాలకు వెళ్లిన తరువాత వందేమాతర ఉద్యమాన్ని తమ ప్రాంతాలలో వ్యాప్తి చేయాలని అతివాదులు పిలుపు ఇచ్చారు.దీంతో వందేమాతర ఉద్యమం భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో వ్యాపించింది.

- బిపిన్ చంద్రపాల్ ఆంధ్రాలో వందేమాతర ఉద్యమాన్ని వ్యాప్తి చేశాడు.
- రాజమండ్రిలో బిపిన్ చంద్రపాల్ ఉపన్యాసాన్ని చిలకమర్తి లక్ష్మీ నర సింహం తెలుగులోకి అనువాదించాడు.

- భారతదేశంలోని క్రింది ప్రాంతాలలో స్వదేశీ ఉద్యమం ప్రధానంగా జరిగింది.

1. బెంగాల్ - అరబిందో ఘోష్, బి.సి. పాల్, అక్షయ్ కుమార్ దత్(ఇతను 'బారిసాల్'లో స్వదేశీ బందన్ సమితి' అనే సంస్థను స్థాపించాడు.

2. మద్రాస్ - చిదంబరం పిళ్(ఇతను 'స్వదేశీ స్టీమ్ నావిగేషన్' అనే సంస్థను స్థాపిం చాడు)

3. బాంబే - తిలక్

4. ఢిల్లీ - హైదర్ రాజా 2.

5. పంజాబ్, లాహోర్, కాశ్మీర్ - అజిత్ సింగ్, లాలా -లజపతిరాయ్

- 1905 బెంగాల్ విభజన ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థు లను అణచివేయడానికి అప్పటి ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్ సిప్లు రాకుండా చేయడం, ఆ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు ఏ విద్యాసంస్థకు చెందుతారో ఆ . విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయడం వంటి కార్యక్రమాలను చేసింది.
- దీనికి సంబంధించి 1905 అక్టోబర్ 22న బెంగాల్ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీగా ఉన్న కార్లయిల్ ఒక సర్క్యులర్ జారీ చేశాడు. ఈ సర్క్యులర్ 'కార్లయిల్ సర్క్యులర్'గా ప్రసిద్ధి చెందింది.

## వందేమాతర ఉద్యమం లో రబీంద్రనాథ్ ఠాగూర్

- 1905లో బెంగాల్ విభజన జరిగినపుడు రబీంద్రనాథ్ ఠాగూర్ అమర్ సోనార్ బంగ్లా అనే గీతాన్ని రచించాడు. ఆ ప్రస్తుతం ఇది బంగ్లాదేశ్ యొక్క జాతీయగీతం
- 1911లో బెంగాల్ విభజన రద్దయినపుడు రబీంద్రనాథ్ ఠాగూర్ జనగణమన గీతాన్ని బెంగాలీ, సంస్కృతంలో రచించాడు. ఇది ప్రస్తుతం భారతదేశం యొక్క జాతీయ గీతం .
- బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా రక్షాబంధన్ కు పిలుపునిచ్చింది రవీంద్రనాథ్ ఠాగూర్.

- సామూహిక ఆందోళనకార పితామహుడు (Father of mass agitation) అని రవీంద్రనాథ్ ఠాగూర్ ని  పిలుస్తారు.
- బెంగాల్ విభజనను రద్దు చేసిన సమయంలో వైశ్రాయ్ గా లార్డ్ హార్డింజ్-2 పని చేస్తున్నారు. ఆ సమయంలో భారత కార్యదర్శిగా 'The Earl of Crewe' పని చేస్తున్నారు.

### వందేమాతర ఉద్యమం అంతం

- **1911లో బ్రిటిష్ చక్రవర్తి జార్జ్ - V మరియు అతని భార్య మేరీ ఇండియాలో పర్యటించారు. ఈ సందర్భంగా గవర్నర్ జనరల్ రెండవ హార్డింజ్ ఢిల్లీ దర్బార్ను నిర్వహించాడు.**

- ఈ ఢిల్లీ దర్బార్ లో 5వ జార్జ్ స్వయంగా క్రింది ప్రకటనను చేశాడు.

1) రాజధానిని కలకత్తా నుండి ఢిల్లీకి మార్పు

2) బెంగాల్ విభజన రద్దు

- బెంగాల్ విభజనను రద్దు చేస్తున్నట్లు జార్జ్-5 అధికారికంగా ప్రకటించడంతో వందేమాతర ఉద్యమం పూర్తిగా అంతమయింది.

- బెంగాల్ విభజన రద్దు తర్వాత బెంగాల్ నుండి మూడు రాష్ట్రాలు ఏర్పటుచేశారు.

1. బెంగాల్
2. అస్సాం
3. బీహార్

- స్వదేశీ ఉద్యమం భారతీయులలో నిజంగా రాజకీయ చైతన్యాన్ని కలిగించి జాతీయభావాన్ని ఉధృతం చేసింది అని వ్యాఖ్యానించింది గాంధీజీ (దక్షిణాఫ్రికాలో).
- బెంగాల్ విభజనపై ప్రముఖులు ఈ విధంగా వ్యాఖ్యానాలు చేశారు.

1. బెంగాల్ విభజన రోజును బ్రిటీష్ సామ్రాజ్య విభజన రోజుగా ప్రకటించాడు. - గాంధీ

2. బెంగాల్ విభజన ఒక మోసం - ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్
3. 'బాంబ్ షెల్' - సురేంద్రనాథ్ బెనర్జీ
4. విభజన అనేది పాశవిక చర్య - సర్ సలీముల్లా

- 1919 ఫిబ్రవరిలో రబీంద్రనాథ్ ఠాగూర్ మదనపల్లిలో జనగణమనను ఆంగ్లంలోకి అనువాదించాడు.
- జనగణమనకు స్వరకల్పన చేసినది - మార్గరెట్ కజిన్

- రవీంద్రనాథ్ ఠాగూర్ తన మరణానికి 3 నెలల ముందు 1941లో చెప్పినట్లుగా 'ఇంగ్లీషు వారు ఏదో ఒకనాటికి భారత

సామ్రాజ్యాన్ని వదిలివెళ్ళక తప్పదు. వారు వదలివెళ్లే భారతదేశం ఏ స్థితిలో ఉంటుంది? ఎంతటి దయనీయమైన, దైన్యస్థితిలో ఉంటుంది? శతాబ్దాల - పాటు సాగిన వారి పాలనా స్రవంతి ఎంత కుళ్లుని, మురికిని వదిలివెళతారు?'.

## బాలగంగాధర్ తిలక్

**23-07-1856(రత్నగిరిలో) నుండి 1-08-1920**

**బిరుదులు :**

- ✓ మరాఠా కేసరి
- ✓ లోకమాన్య
- ✓ భారత అశాంతి జనకుడు(పితామహ) (వాలైంటైన్ చిరోల్ ఈ బిరుదును ఇచ్చాడు Indian unrest అనే పుస్తకంలో పేర్కొన్నాడు)

**వార్తాపత్రికలు :**

- ✓ మరాఠీ భాషలో కేసరి (సంపాదకుడు జి.జి. )
- ✓ ఆంగ్ల భాషలో మరాఠా (సంపాదకుడు - కేల్కర్)

పుస్తకాలు

- ✓ గీతారహస్య
- ✓ ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ వేదాస్

సంస్థలు - తిలక్ అనేక లాఠీ క్లబ్బులను ఏర్పాటు చేసి గోవధ నిషేధమును అమలు పరిచాడు. దీనినే అఖరాలు అంటారు.

- ✓ దక్కన్ ఎడ్యుకేషన్ సొసైటీ(మొదటి నూతన ఆంగ్ల పాఠశాల). దీనిని తిలక్, విష్ణు శాస్త్రి .. చిప్లుంకర్, అగార్కర్లు స్థాపించారు.

- ➢ ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వచ్చారని పేర్కొన్నాడు.
- ➢ 1893లో గణేష్ ఉత్సవాలను ప్రారంభించాడు.
- ➢ 1894లో తిలక్ 'ఇంగ్లాండ్ నుండి వచ్చే ఉత్పాదిత వస్తువులన్నింటినీ బహిష్కరించాలని' కేసరి పత్రికలో రాశాడు. అదే సంవత్సరం పూణే సార్వజనిక సభలో బ్రిటీష్ వస్తు దిగుమతులను సుంకం నుంచి మినహాయించడాన్ని విమర్శిస్తూ,

మాంచెస్టర్ వస్తువులను బహిష్కరించాలని గోఖలే కూడా పిలుపునిచ్చాడు.

- 1895లో శివాజీ ఉత్సవాలను ప్రారంభించాడు.
- 1896లో మొదటిసారిగా విదేశీ వస్త్రాలను పూణే వద్ద దహనం చేశాడు.
- 1897లో ప్లేగు కమిషన్ ఛైర్మన్ రాండ్ కు వ్యతిరేకంగా తన వార్తాపత్రికలో అనేక వ్యాసాలను ప్రచురించాడు.
- దీనికి ప్రభావితులైన చాపేకర్ సోదరులు (బాలకృష్ణ,దామోదర్) రాండ్ మరియు ఐరెస్టు హత్య చేశారు.
- దీనిపై విచారణ జరిగి తిలకకు సంవత్సరంన్నర (18 నెలలు) జైలుశిక్ష విధించబడింది.
- 1902లో మరాఠీ పత్రిక 'అరుణోదయ' విదేశీ వస్తు బహిష్కరణను సమర్థిస్తూ రాసింది.
- అహ్మదాబాద్ లో 'దేశీయ ఉత్పాదిత వస్తు సంరక్షణ సమితి' ఏర్పడింది.
- 1905లో ఆర్య సమాజ్ సభ్యుడు తహల్ రామ్ గంగారామ్ విదేశీ వస్తు బహిష్కరణ గురించి ప్రతి సాయంత్రం కాలేజ్ ,

చౌరస్తాలో ఉపన్యాసాలిస్తూ యువకులను, విద్యార్థులను ఉత్తేజపరిచేవాడు.

- 1908లో ప్రఫుచాకీ, కుడీరామ్ బోస్లు, ముజాఫరాపూర్ జడ్జి అయిన కింగ్ ఫోర్డ్ ను హత్య చేయుటకు ప్రయత్నించారు.కానీ విఫలమైనారు.వీరికి మద్దతుగా తిలక్ తన పత్రికలలో అనేక వ్యా సాలు ,ప్రచురించాడు.
- దీంతో తిలక్ పై దేశద్రోహం కేసు నమోదై , విచారణ జరిగి 6 సంవత్సరాల జైలుశిక్ష విధించబడింది
- 1908 నుంచి 1914 వరకు మయన్మార్ లోని మాండలే జైలులో నిర్బంధించబడ్డాడు.
- 1916 ఏప్రిల్ లో తిలక్ మహారాష్ట్రలో హోమ్ రూల్ లీగ్ ఉద్యమాన్ని ప్రారంభించాడు.
- మహ్మద్ అలీ జిన్నా తిలక్ యొక్క హోమ్ రూల్ లీగ్ ఉద్యమాన్ని అలహాబాద్, లక్నో మొదలైన ప్రాంతాల్లో వ్యాప్తి చేశాడు.
- తిలక్ స్థాపించిన హోంరూల్ లీగ్ యొక్క ప్రధాన కేంద్రం ముంబాయి. దీని యొక్క అధ్యక్షుడు జోసఫ్ బాప్టిస్టా మరియు జనరల్ సెక్రటరీ ఎన్.సి.కేల్కార్.

- హోంరూల్ లీగ్ ఏర్పాటును గురించి తిలక్ ఈ విధంగా వ్యాఖ్యానించాడు. "కాంగ్రెస్ ఒక జగన్నాథరథం, దానిని కదిలించి ముందుకు తీసుకెళ్లడానికి కొంత సమయం పడుతుంది. కావున సన్నాహక కృషి చేయడానికి లీగ్ అవసరం".

- లక్నో ఒప్పందంగా ప్రసిద్ధి చెందిన కాంగ్రెస్ లీగ్ ఒప్పందంపై సంతకం చేయడం ద్వారా కాంగ్రెస్ లీగుల మధ్య ఐక్యత సాధించడం జరిగింది. కాంగ్రెస్ ని, లీగుని హిందూ, ముస్లిం ఐక్యత ద్వారా భారతదేశం స్వయం పరిపాలన సాధించగలుగుతుందని లోకమాన్య తిలక్, మహమ్మద్ అలీ జిన్నాలు నమ్మారు.
- జిన్నా 'ముందు భారతీయులం ఆ తర్వాతే ముస్లింలము' అనే నినాదాన్ని ఇచ్చాడు.
- జాతీయవాదులలో అత్యధికుల హిందూ, ముస్లిం ఐక్యతకు అనుకూలంగా ఉండేవారు.
- అనిబిసెంట్ ఛార్లెస్ బ్రాడ్లా పరిచయంతో సోషలిసు భావాలను అందిపుచ్చుకున్నది. ఈ సందర్భంలో ఈమె ప్రచురించిన కరపత్రాలు :

1 నవభారత్ రాజకీయ కరపత్రాలు

2.జాతీయ సమ్మేళన పత్రావళి,

3.జాతీయ హోంరూల్ పత్రావళి.

- అనిబిసెంట్ యొక్క హోంరూల్ ఉద్యమంలో జవహర్లాల్ నెహ్రూ సభ్యత్వం తీసుకున్నారు.
- 1916లో లక్నో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సమావేశంలో తిలక్, జిన్నా, అనిబిసెంట్ ప్రయత్నాల ఫలితంగా మితవాదులు, అతివాదులు మరియు ముస్లిం లీగ్ ఏకమైనారు. ఈ సమావేశానికి అధ్యక్షుడు ఎ.సి.మజుందార్ (అంబికా చరణ్ మజుందార్)
- 1916 లక్నో కాంగ్రెస్ సమావేశాన్ని అదృష్ట సమావేశంగా తిలక్ వర్ణించాడు.
- 1920లో తిలక్ మరణించాడు. దీంతో అతివాద ఉద్యమం కూడా అంతమైంది.
- తిలక్ మరణం గురించి విన్న గాంధీజీ ఈవిధంగా " పేర్కొన్నారు..''భారత సింహం మూగబోయింది.''

- తిలక్ బ్రిటీషు వారిచే రూపొందించబడిన బాల్య వివాహాల నిషేధ చట్టమైన Age of Consent Actను వ్యతిరేకించి తన కుమార్తెకు బాల్య వివాహం జరిపించాడు.
- కేశవ్ చంద్ర సేన్ కూడా తన కుమార్తెకు బాల్య వివాహం చేశాడు.

స్టేట్ మెంట్స్ :

- స్వరాజ్యం నా జన్మహక్కు దానిని సాదించి తీరుతాను.
- స్వరాజ్యం ఒక మూలం.
- స్వదేశీ మరియు బహిష్కరణ దాని యొక్క శాఖలు. . .
- ఇప్పటి అతివాదులు రేపటి మితవాదులు. ఎలాగైతే ఇప్పటి

మితవాదులు నిన్నటి అతివాదులో అలాగ.

- ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సంవత్సరానికి ఒకసారి కప్పలాగ అరిస్తే ఏమీ సాధించలేము.
- ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సమావేశాలను హాలిడే రిక్రియేషన్ అని పేర్కొన్నాడు.

## లాలాలజపతిరాయ్

28-1-1865(ఫిరోజ్ పూర్లో) --- 17-11-1928

## వార్తాపత్రిక

- ✓ పంజాబీ
- ✓ వందేమాతరం
- ✓ The Pupil (ఆంగ్ల భాషలో)
- ✓ The Political future of India
- ✓ England Debt to India

## పుస్తకాలు

- ✓ Unhappy India
- ✓ The sotry of My Deportation
- ✓ ఆర్యసమాజ్
- ✓ అప్పనా-ఇ-బర్మా (మాండలే జైలులో ఉన్నప్పుడు బర్మా గురించి)
- ✓ The United States of America : A Hindu's Impression
- ✓ Hindu Orphan Relief Organisation,
- ✓ Indian Information Bureau-1919(Newyork)

✓ **AITUC (All India Trade Union Congress) యొక్క మొట్టమొదటి అధ్యక్షుడు లాలాలజపతిరాయ్ (ఏఐటీయూసీని స్థాపించినది ఎన్.ఎం. జోషి (1920లో))**

- **ఆర్య సమాజ్ యొక్క శుద్ధి సంఘం ఉద్యమాలను ,పంజాబ్, లాహోర్లో వ్యాప్తి చేశాడు.**
- **లాలాలజపతిరాయ్ 1882 సంవత్సరంలో ఆర్య సమాజంలో చేరాడు.**
- **ఇతను మదన్ మోహన్ మాలవ్యతో కలసి 'హిందూ - సంఘటన్' అనే ఉద్యమమును నడిపాడు.**
- **ఎ.ఓ.హ్యూమ్ రచించిన 'An Old Man's Hope - Star in the East' అనే గ్రంథం లాలాలజపతి రాయ్ ని ప్రభావితం చేసినది.**
- **లాలాలజపతిరాయ్ 1917 సంవత్సరంలో Indian Home Rule League, 1919 సంవత్సరంలో ఇండియన్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలను న్యూయార్క్ కేంద్రంగా స్థాపించారు.**
- **లాలాలజపతిరాయ్ కారల్ మార్క్స్ యొక్క "కమ్యూనిస్ట్**

మానిఫెస్టో' అనే గ్రంథమును చదివి సోషలిస్టుగా మారి సైనికత్వం, సామ్రాజ్యవాదం అనేవి పెట్టుబడిదారీ వ్యవస్థకు జన్మించిన కవల పిల్లలు అని చెప్పాడు.

➢ గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమం నిలిపివేసినప్పుడు (Catalymatic and Unexpected) ఊహించనిది, జలప్రళయం వంటిది అని లజపతిరాయ్ వ్యాఖ్యానించారు.

➢ లాలాలజపతిరాయ్ సైమన్ కమీషన్ వ్యతిరేక ప్రదర్శన సందర్భముగా "మన మీద పడుతున్న ఒక్కొక్క లాఠీదెబ్బ బ్రిటన్ స్వయంగా నిర్మించుకుంటున్న తన శవపేటిక మీద మేకై దిగుతుంది" అని వ్యాఖ్యానించారు.

➢ గవర్నర్ జనరల్ 2వ హార్డింజ్ లజపతిరాయ్ ను అత్యంత అపాయకరమైన కుట్రదారుడు అని పేర్కొన్నాడు.

➢ 1928లో సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా లాహోర్ లో సైమన్ గోబ్యాక్ ఉద్యమాన్ని చేపట్టాడు.

➢ ఈ సందర్భంగా లాహోర్ ఏసీపీ శాండర్స్ లజపతిరాయ్ పై లాఠీచార్జి జరిపించాడు.

- దీంతో గాయాలకు గురైన లజపతిరాయ్ మరణించాడు.
- దీనికి ప్రతీకారంగా HRA (Hindusthav Republican Association) సభ్యులైన భగత్ సింగ్, రాజ్ గురు, చంద్రశేఖర్ ఆజాలు శాండర్సను హత్య చేశారు. దీనినే లాహోర్ కుట్ర అంటారు.

## బిపిన్ చంద్రపాల్

బిరుదులు : -

- ✓ Father of Indian Revolutionary Thought
- ✓ బెంగాల్ డాంటన్(బంకించంద్ర ఛటర్జీ పేర్కొన్నాడు) (నోట్: బిపిన్ చంద్రపాల్ బంకించంద్ర ఛటర్జీని వాల్టర్ స్కాట్ అని పేర్కొన్నాడు)

పుస్తకాలు

- ✓ నా జీవితకాలం నాటి జ్ఞాపకాలు
- ✓ భారత జాతీయవాదం
- ✓ బ్రహ్మసమాజ్
- ✓ స్వాతంత్రానికి యుద్ధం

పత్రికలు

✓ వందేమాతరం (అరబిందో ఘోష్ కి అప్పగించాడు.)

✓ న్యూ ఇండియా(ఇంగ్లీష్)

✓ ఇండిపెండెంట్

✓ హిందూ రివ్యూ, పారదర్శక్(బెంగాలి)

- బ్రహ్మ సమాజ్ యొక్క ముఖ్య వక్తగా యూరప్ ,అమెరికాలను సందర్శించాడు.
- వందేమాతరం అనే పత్రికను ప్రచురించాడు. తరువాత

ఈ పత్రికను అరబిందో ఘోష్ కు అప్పగించాడు.

- 1902 సంవత్సరంలో బిపిన్ చంద్రపాల్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ మరియు లండన్ లో ఉన్న బ్రిటీష్ కమిటీని బెగ్గింగ్ ఇన్స్టిట్యూషన్ (బిక్షాటన చేసే సంస్థలు)గా పేర్కొన్నారు.
- వందేమాతరం ఉద్యమాలను బి.సి. పాల్ బెంగాల్, ఆంధ్రాలలో వ్యాప్తి చేశాడు.
- ఆంధ్రాలో ఇతని ప్రసంగాలను తెలుగులో అనువదిం చినవారు చిలకమర్తి లక్ష్మీనరసింహం
- బిపిన్ చంద్రపాల్ ను భారతదేశంలో 'తీవ్రవాద ఆలోచనా ధోరణికి పితామహుడు'గా పరిగణిస్తారు.

- ఇతను 'పారదర్శక్' అనే బెంగాలీ పత్రికను ప్రచురించాడు.

- 'ది బెంగాలీ పబ్లిక్ ఒపినియన్' మరియు 'ది ట్రిబ్యూన్ పత్రికలకు సహాయ సంపాదకుడిగా కూడా వ్యవహరించాడు.

- బిపిన్ చంద్రపాల్ 'నా జీవితకాలం నాటి జ్ఞాపకాలు . (Memories of My Life and time) అనే స్వీయ చరిత్రను రచించాడు.

## అరబిందో ఘోష్

**13-8-1872 ------- 5-12-1950**

బిరుదు - స్వామి

వార్తాపత్రిక - వందేమాతరం ఆర్య(మాసపత్రిక)

పుస్తకాలు

- ✓ New Lamps for the Old ('ఇందు ప్రకాశ్' అనే పత్రికలో ప్రచురించారు.)
- ✓ భవానీ మందిర్
- ✓ సావిత్రి
- ✓ Life Devive

సంస్థ - ఆరావళి ఆశ్రమము (పాండిచ్చేరిలో)

- లండన్ లో 14 సం||లు గడిపిన తర్వాత 1893లో | భారతదేశానికి వచ్చాడు.
- బెంగాల్ లోని జాతీయ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్నాడు.

- ఇతని సోదరుడు భరీంద్ర కుమార్ ఘోష్ మరియు వివేకానంద సోదరుడు భూపేంద్ర దత్త 'యుగాంతర్' అనే పత్రికను ప్రచురించారు. వీరిరువురూ విప్లవ ఉ ద్యమాన్ని కూడా ప్రచారం చేశారు.
- బరీంద్రకుమార్ ఘోష్ మరియు ప్రమోద్ మిత్రాలు కలకత్తాలో ఒక శక్తివంతమైన విప్లవ సంస్థ 'అనుశీలనా సమితి' ని స్థాపించారు.

- అరబిందో ఘోష్ ఆలీపూర్ (పశ్చిమ బెంగాల్) కుట్రలో ఇరికించబడ్డాడు. ఈ కేసులో అరబిందో ఘోష్ తరపున వాదించినవారు సి.ఆర్.దాస్

- ఈ కుట్ర తర్వాత అరబిందో ఘోష్ దక్షిణ భారతదేశంలో పాండిచ్చేరిలో స్థిరపడ్డాడు.

"నాకు తెలుసు నా దేశం నా తల్లి లాంటిది. నేను ఆమెను ఆరాధిస్తాను. నేను ఆమెను పూజిస్తాను. (I know my country as my mother. I adore her. I worship her) అని ఘోష్ తెలియజేశారు.

- అరవిందోఘోష్ "విదేశీపాలన నుండి స్వతంత్ర్యం" అనే నినాదమును ఇచ్చాడు మరియు జాతీయవాదం గురించి మాట్లాడుతూ ' జాతీయవాదం ఒక మతం. అదే దేవుడు ఇచ్చిన కానుక' అని పేర్కొన్నాడు.

## అశ్వని కుమార్ దత్

- ఇతను బారిసాల్ లో స్వదేశీ బంధన్ సమితిని ఏర్పాటు చేశాడు.
- బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమానికి వందేమాతర ఉద్యమమని పేరు ప్రతిపాదించాడు.

- 1897 అమరావతిలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాన్ని 'మూడునాళ్ల తమాషా' అని పేర్కొన్నాడు.

## విప్లవాత్మక తీవ్రవాదులు (1897-1931)

**లక్ష్యం :**

✓ విప్లవాత్మక తీవ్రవాదుల యొక్క ఏకైక లక్ష్యం ఆంగ్లేయులను భారతదేశం నుంచి తరిమివేయుట.

**పద్ధతులు:**

✓ విదేశాల సహాయంతో ఆంగ్లేయులను తరిమివేయుటకు , ప్రయత్నించుట తప్పు చేసిన ఆంగ్లేయులను దండించుట/ శిక్షించుట

✓ రష్యా యొక్క నిహిలిస్ట్ (సైనికదళం), ఐర్లాండ్ యొక్క సిన్ ఫేన్ (సైనికదళం) సైనికుల్లా బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేయుట.

✓ రహస్య సంస్థలను ఏర్పాటు చేయుట

✓ పత్రికలు స్థాపించుట (భవానీ మందిర్, వర్తమాన రణనీతి, కోల్, యుగాంతర్ మొ||)

- విప్లవాత్మక తీవ్రవాదాన్ని భారతదేశంలో 2 దశలుగా వర్గీకరించవచ్చు. అవి

1) మొదటి దశ (1897-1919)

2) రెండవ దశ (1919-1931)

## మొదటి దశ (1897-1919)

**1897:**

✓ చాపేకర్ సోదరులు (బాలకృష్ణ, దామోదర్) ప్లేగ్ కమిషన్ చైర్మన్ రాండ్, అతని అంగరక్షకుడు లెఫ్టినెంట్ ఐరెస్టు హత్య చేశారు. (చాపేకర్ సోదరులు 1893లో హిందూ ధర్మ సంరక్షిణి సభను ఏర్పాటు చేశారు)

**1907:**

✓ కొంతమంది విప్లవాత్మక తీవ్రవాదులు బెంగాల్ గవర్నర్ ను హత్య చేయుటకు ప్రయత్నించారు కానీ విఫలమైనారు. (ట్రెయిన్ లో బాంబ్ పేల్చుట ద్వారా)

**1908:**

- ✓ ప్రఫుల్లాచాకీ, కుదీరామ్ బోస్ ముజఫరాపూర్ జడ్జి కింగ్స్ ఫోర్డ్ ను హత్య చేయుటకు ప్రయత్నించారు.
- ✓ కానీ ఇద్దరు మహిళలు మరణించారు , ప్రఫుల్లాచాకీ తనను తాను కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుదీరామ్ బోస్ ను(15 సం||ల వయస్సు) ఉరి తీశారు.

- ➢ అభినవ్ భారత్ సొసైటీకి చెందిన అనంతలక్ష్మణ్ కార్కారే నాసిక్ జడ్జి అయిన జాక్సన్ (స్టీఫెన్ సన్)ను ఔరంగాబాద్ వద్ద హత్య చేశాడు. దీనిని నాసిక్ కుట్ర అంటారు (ఈ కేసులో ప్రధాన నిందితుడు వి.డి.సావర్కర్)

**1911:**

- ➢ దక్షిణ భారతదేశంలో ఏకైక తీవ్రవాద సంస్థ అయిన భారతమాత అసోసియేషనను నీలకంఠ బ్రహ్మాచారి, వంచీ అయ్యర్లు స్థాపించారు.
- ➢ వంచీ అయ్యర్ తిరునల్వేలి (తమిళనాడు) న్యాయమూర్తి ఆష్ ను హత్య చేశాడు.
- ➢ వంచీ అయ్యర్ తరపున టంగుటూరి ప్రకాశం వాదించాడు.

**1912:**

- రాస్ బిహారీ బోస్, అవధ్ బిహారి, అమిర్ చంద్ర, బసంతకుమార్ బిశ్వాస్లు గవర్నర్ జనరల్ 2వ హార్డింజ్ ను ఢిల్లీలోని చాందినీ చౌక్ వద్ద హత్య చేయుటకు ప్రయత్నించారు. కానీ విఫలమైనారు.
- రాస్ బిహారీ బోస్ జపాను పారిపోయాడు.
- ఈ హత్యా ప్రయత్నం రాజధానిని కలకత్తా నుండి ఢిల్లీకి మార్చిన సందర్భంగా జరిగే ఉత్సవాలలో జరిగింది
- ఈ కేసులో ఉరితీయబడింది భాయ్ బాల్ ముకుంద్.
- 20వ శతాబ్ది ఆరంభంలో విప్లవాత్మక తీవ్రవాదాన్ని అనేక వార్తాపత్రికలు బహిరంగంగా ప్రోత్సహించాయి. పత్రిక పేరు

స్థాపకుడు

1. కోల్ - పరంజీత్ (మహారాష్ట్రలో)
2. సంధ్య- బ్రహ్మాబందోప్ ఉపాధ్యాయ
3. యుగాంతర్- భూపేంద్రదత్త (బెంగాల్), భరీంద్ర కుమార్ ఘోష్
4. అమృత్ బజార్ -సుశీల్ కుమార్ఘోష్ (బెంగాల్)

5. వర్తమాన రననీతి- భరీంద్రకుమార్ ఘోష్(బెంగాల్). ఇతను యుగాంతర్ సమితిని స్థాపించాడు.

6. సర్క్యులర్-ఇ-ఆజాదీ - రామనాథ పూరీ

7. జగత్ మిత్ర, జగత్ ప్రేమ - ఎస్.ఎస్.గంగూలీ

8. డాన్ సొసైటీ - సతీష్ ముఖర్జీ

9. జమిందార్ - జాఫర్ అలీఖాన్

## కలకత్తా అనుశీలన సమితి- 1902

- దీనిని స్థాపించింది భరీంద్ర కుమార్ ఘోష్, ప్రమోద్ మిత్ర, సతీష్ చంద్రబోస్
- దీనిలో సభ్యుడు అరబిందో ఘోష్.
- ఈ సంస్థ గ్రంథం భవానీ మందిర్
- ఈ సంస్థ పత్రిక - యుగాంతర్
- దీనిలో అత్యధికంగా మహిళలు పాల్గొన్నారు.

## ఢాకా అనుశీలనా సమితి -1902

- దీనిని స్థాపించినది పులిని బీహారీదాస్

## ఇతర సంస్థలు

- కామ్ గార్ హితవర్ధక్ సభ - ఎస్.కె.బోస్
- స్వదేశీ సేవక్ హోమ్ -జి.డి.కుమార్
- హిందూ మేళా - రాజానారయణ్, నవగోపాల్ మిత్ర

## రెండవ దశ (1919-1931) :

- 1919 జలియన్ వాలాబాగ్ సంఘటన తర్వాత, భారతదేశంలో విప్లవాత్మక తీవ్రవాదం తీవ్ర రూపమును దాల్చింది.
- 1924 - సచిన్ సన్యాల్, జోగేష్ ఛటర్జీ, రాంప్రసాద్ బిస్మిల్, సచీంద్రనాథ్ భక్షిలు కాన్పూర్ వద్ద HRA ను స్థాపించారు.
- 1925 ఆగస్టు 9 (కాకోరికుట్ర) :

HRA సభ్యులు అయిన రామ్ ప్రసాద్ బిస్మిల్, రాజేంద్ర నహారి, రోషన్ సింగ్, అప్పకుల్లాలు బ్రిటీష్ రైల్వే సొమ్మును కాకోరి ప్రాంతం (ఉత్తరప్రదేశ్) వద్ద దోచుకున్నారు.
తర్వాత నలుగురూ అరెస్ట్ చేయబడి ఉరి తీయబడ్డారు.

- రామ్ ప్రసాద్ ఉరికంబంపై 'బ్రిటీష్ సామ్రాజ్య పతనాన్ని నేను కోరుతున్నాను' అని పలికాడు.

- ఇతను మెయినపురి కుట్ర(1918) లో కూడా పాల్గొన్నాడు.
- రామ్ ప్రసాద్ బిస్మిల్ 'How did America win the Freedom' అనే పుస్తకాన్ని రచించారు.
- రామ్ ప్రసాద్ బిస్మిల్ 'A message to countrymen' అనే వ్యాసాన్ని రచించాడు.
- ఇతని కలం పేర్లు రామ్, బిస్మిల్, అగ్యాత్
- ఇతను మైత్రివేది, శివాజీ సమితి అనే సంస్థలను స్థాపించాడు.
- ఇతని ప్రాణ స్నేహితుడు అష్ఫకుల్లాఖాన్. అష్ఫకుల్లా ఖాన్ కూడా ఒక కవి.ఇతని కలం పేర్లు : హస్రత్, వార్సి.
- భారతదేశ స్వాతంత్రం కొరకు ప్రాణాలు అర్పించిన ఒక నిస్వార్థ పోరాట వీరుడు.
- ఇతను భగత్ సింగ్ కు స్పూర్తినిచ్చాడు. ఉరికంబాన్ని లేదా చావుని తన భార్యగా స్వీకరించాడు.
- ఇతను ఉరిశిక్ష అమలుపరిచేముందు ఇలా పలికాడు 'నేను భారతదేశాన్ని స్వేచ్ఛారాజ్యంగా చేయవలెనని తలచాను. ఈ ప్రయత్నం నా చావుతో ముగియదు'.
- 1927 డిసెంబర్ 19న రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫకుల్లా ఖాన్లను ఒకేరోజున ఒకే సమయంలో ఉరితీశారు.

- రాంప్రసాద్ బిస్మిల్ ను గోరఖ్ పూర్ లో, అష్ఫకుల్లా ఖాన్ ను ఫైజాబాలో ఉరితీశారు.

## 1928-లాహోర్ కుట్ర:

- భగత్ సింగ్, రాజ్ గురు, చంద్రశేఖర్ ఆజాదు లాసూర్ ఎస్ఎపి స్కాట్ ను చంపాలను కొన్నారు.
- కానీ లాహోర్ ఏసీపీ శాండర్సను హత్య చేశారు. అదేసమయంలో చంద్రశేఖర్ ఆజాద్ చనన్ సింగ్ అనే పోలీసును కాల్చిచంపాడు.

## 1929 ఏప్రిల్ 8:

- ఢిల్లీలోని సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ పై భగత్ సింగ్, బాతుకేశ్వర్ లు దాడి చేశారు. ఈ సమయంలో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదం కొరకు ప్రవేశపెట్టబడ్డాయి.

1) ట్రేడ్ డిస్ప్యూట్ బిల్లు

2) పబ్లిక్ సేఫ్టీ బిల్లు

- ఈ బిల్లులు కమ్యూనిస్టులను అణచివేయుటకు స్ప్రాట్ అనే బ్రిటీష్ కమ్యూనిస్టు నాయకుడిని భారతదేశం నుండి

ఇంగ్లండ్ కు పంపుటకొరకు ప్రవేశపెట్టబడ్డాయి.

**1929:**

- జతిన్దాస్/జతీంద్రనాథ్ దాస్ (1904-1929 సెప్టెంబర్ 13) లాహోర్ జైలు సంస్కరణల కొరకు 62 రోజులు నిరాహారదీక్ష చేసి 63వ రోజున మరణించాడు.
- దీనికి నిరసనగా రాజీనామా చేసిన ఎమ్మెల్యేలు

1. మొహమ్మద్ ఆలం
2. గోపీచంద్ భార్గవ

**1930:**

- సూర్యాసేన్ చిట్టగాంగ్ లో బ్రిటీషుకు వ్యతిరేకంగా తిరుగు బాటు చేశాడు.
- ఇతను 10-15 సం||ల పిల్లలతో ఇండియన్ రిపబ్లికన్ ఆర్మీ అనే సైనిక దళాన్ని ఏర్పాటు

- ఈ దళంతో చిటగాంగ్ లోని ఆయుధ కర్మాగారం, ఆఫీసర్స్ క్లబ్, టెలికమ్యూనికేషన్స్ స్థావరాలను తన ఆఫీసర్స్ క్లబ్,

టెలికమ్యూనికేషన్స్ స్థావరాలను తన ఆధీనంలోకి తీసుకున్నాడు.

- దీనినే చిట్టగాంగ్ కుట్ర అంటారు.
- బ్రిటీష్ వారు ఈ తిరుగుబాటును దారుణంగా అణచివేసి సూర్యాసేన్ ను ఉరి తీశారు. ఆ ఇతనికి సహకరించిన మహిళ ప్రీతీలత వడ్డేదార్.

1931 ఫిబ్రవరి 27: అలహాబాద్లోని ఆల్ఫ్రెడ్ పార్క్ వద్ద ఆంగ్లేయులు చంద్రశేఖర్ ఆజాద్, తివారీను ముట్టడించుట కారణంగా ఆజాద్ తనకు తాను కాల్చుకుని మరణించాడు.

- భగత్ సింగ్ తన లేఖలో సోషలిజంపై తనకు గల ధృఢం విశ్వాసాన్ని ప్రకటిస్తూ, ఈ విధంగా రాశాడు. "రైతులు విదేశీ బానిసత్వం నుండే గాక భూస్వాములు, పెట్టుబడిదారుల బానిసత్వం నుండి కూడా తమకు తాము విముక్తి కల్పించుకోవాలి"

- 1931 ఫిబ్రవరి 2న భగత్ సింగ్ రాసిన చివరి రాజకీయ వీలునామాలో ఈ విధంగా ప్రకటించారు. "బయటికి నేను టెర్రరిస్టులా కనిపించాను. కాని నేను టెర్రరిస్టు కాను. నేను

మనస్ఫూర్తిగా ధృఢ సంకల్పంతో చెబుతున్నాను. నేను, నా విప్లవ జీవిత ప్రారంభ కాలంలో తప్ప టెర్రరిస్టునికాను. ఈ పద్ధతుల ద్వారా మనమేమీ సాధించలేము''.

- 1931 మార్చి 3న భగత్ సింగ్ ఇచ్చిన తుది సందేశంలో

"కొద్దిమంది దోపిడీదారులు తమ స్వప్రయోజనాల కొరకు సాధారణ ప్రజల్ని దోచుకున్నంత కాలం పోరాటం కొనసాగుతుంది. ఈ దోపిడీదారులు పూర్తిగా బ్రిటీషు పెట్టుబడిదారుల, కలయిక ఉన్న బ్రిటీషు భారత పెట్టుబడి దారులా లేక పూర్తిగా పెట్టుబడిదారులా అనే దానితో సంబంధం లేదు''.

- 1931 మార్చి 23వ తేదీన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్దేవ్‌లను ఉరి తీశారు.
- చనిపోయేముందు వారు ముగ్గురు జైలు అధికారికి సంయుక్తంగా ఒక లేఖ రాస్తూ 'అనతికాలంలోనే అంతిమ యుద్ధం ప్రారంభం కాగలదు. అది నిర్ణయాత్మకమైనది కాగలదు. ఈ పోరాటంలో మేము పాల్గొన్నందుకు గర్విస్తున్నాం' అని పలికారు.

- భగత్ సింగ్ రాసిన ఒక పుస్తకం-Why am I an Athiest

- Philosophy of Bomb అనే పుస్తకాన్ని భగపతి చరవాహా రచించాడు.
- History of Hindu chemistryను పి.సిరే రచించాడు.

## రాంప్రసాద్ బిస్మిల్

- ఇతని గురువు స్వామి సోమ్ దేవ్.
- ఇతను 'మా త్రివేది' అనే విప్లవ సంస్థను స్థాపించాడు.
- ఇతను జెండాలాల్ దీక్షిత్ తో కలసి యువత కోసం శివాజీ సమితిని ఏర్పాటు చేశారు.

### ఇతని గ్రంథాలు :

- ✓ ద బోల్షివిక్స్ ప్రోగ్రామ్
- ✓ కలర్స్ ఆఫ్ స్వదేశ్
- ✓ రివల్యుషనరీ లైఫ్
- ✓ ద సాలీ ఆఫ్ ది మైండ్

## చంపక్ రామన్ పిల్లె

- ఇతను 1908 సంవత్సరంలో ఉన్నత విద్య కోసం జర్మనీకి వెళ్ళి అక్కడ మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో భారతీయ స్వచ్ఛంద సేవా దళాన్ని ఏర్పాటు చేశారు.
- ఇతను బెర్లిన్ పీడిత జాతుల సంఘంను ఏర్పాటు చేసి వలస జాతి ప్రజలకు ఒక వేదికను ఏర్పాటు చేశాడు.
- బెర్లిన్ లో భారతీయ స్వాతంత్ర్య కమిటీని ఏర్పాటు చేశాడు.

## సచింద్రానాథ్ సన్యాల్

- ఇతను హిందూస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్ స్థాపకుల్లో ఒకరు.
- 1925లో కాకోరి కుట్ర కేసులో ఇతనిని పోర్టు బ్లెయిర్ లోని సెల్యూలార్ జైలుకు పంపారు.
- ఈ జైల్లో బంధీజీవన్ అనే రచన చేశారు.

## సుఖ్ దేవ్ థాపర్

- ఇతను భగత్ సింగ్, రాజ్ గురు, బాతుకేశ్వర్ దత్ లతో కలసి నవజవాన్ భారత సభను (1926) లాహోర్ లో స్థాపించాడు.

## గోపీనాథ్ సాహా

- ఇతను బెంగాల్ సమరయోధుడు.
- భారత విప్లవకారులను హతమార్చడానికి బ్రిటీష్ నియమించిన ఇన్ స్పెక్టర్ - "జనరల్ చార్లెస్ టెగర్ట్".
- 'టెగర్ట్'ని అంతం చేయడానికై ఆజాద్ చే సాహా నియమించబడ్డాడు.
- సాహా టెగర్ట్ పై కాల్పులు జరపగా గురి తప్పి టెగర్ట్ అనుచరుడు ఎర్నెస్ట్ డే మరణించాడు.
- సాహాకు మరణదండన విధించగా 'నా శరీరంలోని ఈ ఒక్కొక్క రక్తపు బొట్లు దేశ స్వాతంత్రానికి బీజమై పెరగాలి', అన్నాడు. ఈ మాటలే నేతాజీకి ప్రేరణ కలిగించాయి.

భారత దేశ చరిత్రకు సంబందించిన 7250 పూర్తి ఉచిత ప్రాక్టీస్ బిట్స్ మరియు స్టడీ మెటీరియల్ పొందుటకు ఇక్కడ క్లిక్ చేయండి

## గాంధీ యుగం ( 1920- 1947 )

- 1869 అక్టోబర్ 2న గుజరాత్ లోని సౌరాష్ట్రలో గల పోరుబందర్ లో జన్మించాడు.

- తండ్రి పేరు - కరంచంద్ , తల్లి పేరు - పుత్తిబాయ్ (కరంచంద్ యొక్క 4వ భార్య)
- గాంధీజీ రాజ్ కోట్ లో ఆల్ ఫ్రెడ్ హై స్కూల్, భావనగర్ లో సమర్ దాస్ కాలేజిలో చదువుకున్నాడు.
- గాంధీజీకి ఇంగ్లాండు వెళ్ళి బారిష్టర్ చదవమని మంజీదవే సూచించారు
- ఇంగ్లాండు పంపడానికి గాంధీజీచే 3 వాగ్దానాలు చేయించిన వ్యక్తి భేచర్జి స్వామి.
- గాంధీజీ బ్రిటన్ వెళ్లడానికి సహకరించిన జైన సన్యాసి ఋషభనాదనంద.
- ఇంగ్లాండులో గాంధీకి వసతి కల్పించిన వారు ప్రాంజీవన్ మెహత.
- 1883లో తన 13వ యేట 14 సంవత్సరాల కస్తూర్బా మఖాంజీని వివాహమాడాడు.
- 1888లో లండన్కు వెళ్లి యూసిఎల్ యూనివర్శిటీ లోని లా ఇన్నర్ టెంపుల్ లో 'లా'ను పూర్తి చేసి 1891 జూన్లో భారతదేశానికి తిరిగి వచ్చాడు.
- గాంధీజీ మొదటిగా బాంబేలో లా ప్రాక్టీస్ చేశాడు. విజయం సాధించలేక పోయాడు.

- **గాంధీజీకి ప్రేరణ కలిగించిన గ్రంథాలు :**

1. ది మదర్ (మాక్సిమ్ గోర్కీ)

2. భగవద్గీత

3. శాసనోల్లంఘనము (హెన్రీ డేవిడ్ తోరో)

- గాంధీజీ దక్షిణాఫ్రికాలోని ట్రాన్స్ వాల్ రాష్ట్రంలో ఉన్నప్పుడు తోరో యొక్క ఈ రచనకు ప్రభావితుడయ్యాడు.
- భారతదేశంలో ఈ పేరుమీదగానే ఉప్పు సత్యాగ్రహం మొదలు పెట్టాడు.

4. The Perfect of Diet (కింగ్ ఫోర్డ్)

5. Ethics of Diet (హోర్వర్డ్ విలియమ్స్)

- గాంధీజీ ఇంగ్లాండ్లో ఉన్నప్పుడు లైట్ ఆఫ్ ఏషియా(ఎడ్విన్ అర్నాల్డ్),

కీటూ థియోసఫి (మేడమ్ బ్లావట్ స్కీ),

ది కింగ్డమ్ ఆఫ్ గాడ్ విత్ ఇన్ యూ (లియో టాల్ స్టాయ్)

మొదలైన పుస్తకాలను చదివారు.

- జాన్ రస్కిన్ యొక్క ప్రముఖ గ్రంథం 'అన్ టూ ద లాస్ట్' ను గాంధీజీ సర్వోదయ అనే పేరుతో గుజరాతీ భాషలోకి అనువాదం చేశారు.
- ఈ అన్ టూ ద లాస్ట్ గ్రంథంను గాంధీజీ దక్షిణాఫ్రికాలో ఉన్నప్పుడు పొలాక్ అనే వ్యక్తి గాంధీజీకి ఇచ్చాడు.
- గాంధీజీ కుమారులు: హరిలాల్ (1888), మణిలాల్

## బిరుదులు

- ✓ జాతిపిత (సుభాష్ చంద్రబోస్ ఇచ్చాడు)
- ✓ మహాత్మ(రవీంద్రనాథ్ ఠాగూర్ ఇచ్చాడు)
- ✓ బాపూజీ (జవహర్ లాల్ నెహ్రూ ఇచ్చాడు)
- ✓ కైజర్-ఇ-హింద్ /హిందుస్థాన్ చక్రవర్తి ( బ్రిటీష్ వారు ఇచ్చారు)
- ✓ హిందూదేశ సింహం అనికూడా అంటారు.

## వార్తాపత్రికలు

- ✓ Young India
- ✓ Indian Opinion (దక్షిణాఫ్రికాలో)

- ✓ **హరిజన్**
- ✓ **నవజీవన్**

**పుస్తకాలు :-**

- ✓ **The Story of My Experiments with Truth (గుజరాత్ భాషలో)**
- ✓ **సర్వోదయ**
- ✓ **Hind Swaraj**
- ✓ **Satyagraha**
- ✓ **Indian Struggle**
- ✓ **Concept of Self Rule**

**స్థాపించిన సంస్థలు:-**

- ✓ **సబర్మతి (గుజరాత్),**
- ✓ **వార్ధా, నివేదిత ఆశ్రమాలు (మహారాష్ట్ర)**
- ✓ **All India Spinners Association - All India Depressed Class Association**

- గాంధీజీ శిష్యురాళ్లు

1. మీరాబెహన్

2. సరళా బెహన్

3. అనసూయ బెహన్

- గాంధీజీ యొక్క తాత్విక గురువు టాల్ స్టాయ్
- గాంధీజీ రాజకీయ గురువు గోపాలకృష్ణ గోఖలే
- గాంధీజీని తన రాజకీయ గురువుగా మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ (అమెరికా) చెప్పుకున్నాడు.

## దక్షిణాఫ్రికాలో గాంధీజీ ఉద్యమం:

- గాంధీజీ దాడే అబ్దుల్లా యొక్క వ్యాపారంలో చట్టపర మైన సమస్య లను పరిష్కరించుటకై ఒక సంవత్సరం కాంట్రాక్టు పైన 1893లో దక్షిణాఫ్రికాకు చేరుకున్నాడు.

- దర్బన్ నుండి జోహన్బర్గ్ మీదుగా ప్రిటోరియా (ప్రస్తుతం ష్వానే) వెళ్లుటకు గాంధీజీ ఫస్ట్ క్లాస్ రిజర్వేషన్ చేయించుకున్నాడు. Standarton అనే ప్రాంతం చేరినపుడు ఆంగ్లేయులు గాంధీజీని ఫస్ట్ క్లాస్ కంపార్ట్ మెంట్ నుండి బయటకు నెట్టివేశారు. ఆ రోజు రాత్రి గాంధీజీ దగ్గరలో ఉన్న St.Peter Maritzberg రైల్వే స్టేషన్లో గడిపాడు.

- దక్షిణాఫ్రికాలో ఉన్న జాతి వివక్షతను చూసిన గాంధీజీ ఒక సం||నికి బదులు 22 సం||లు దక్షిణాఫ్రికాలో ఉండి పోయాడు.
- దక్షిణాఫ్రికాలో గాంధీజీ ఉద్యమాన్ని 2 దశలుగా విభజించవచ్చును.
- అవి 1) మొదటి దశ (1893-1906)

2) రెండవ దశ(1906-1915)

## మొదటి దశ (మితవాద దశ):

- ఈ దశలో గాంధీజీ బ్రిటీషు వారికి పిటిషన్లను పంపేవాడు.
- ఈ దశలోనే ఇండియన్ ఒపీనియన్ అనే పత్రికను, 1894లో నాటల్ ఇండియన్ కాంగ్రెస్ ను స్థాపించాడు.

## రెండవ దశ (ప్రతిఘటన దశ):

- 1906లో బ్రిటీష్ దక్షిణాఫ్రికా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చట్టమును ప్రవేశపెట్టింది. దీని ప్రకారం దక్షిణాఫ్రికా లోని ప్రతి ఆసియావాసి తన వేలి ముద్రలతో ఒక సర్టిఫికెట్ ను పొందాలి. ఈ సర్టిఫికెట్ లో తన వ్యక్తిగత సమాచారం ఉంటుంది.
- దీనికి వ్యతిరేకంగా గాంధీజీ మొట్టమొదటిసారిగా 1906లో సత్యాగ్రహాన్ని ప్రారంభించాడు.
- గాంధీజీకి దక్షిణాఫ్రికాలో సత్యాగ్రహమనే పదాన్ని సూచించిన మొదటి వ్యక్తి 'మదలాల్ గాంధీ'. సత్యగ్రహం అసలు పేరు 'సదాగ్రహం'. ఇతనే గాంధీజీ మొదటి శిష్యుడు.
- దక్షిణాఫ్రికాలో బాలస్వామి అనే కూలీపై బ్రిటీష్ వారు దాడి చేయగా గాంధీ దీనిని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్ళి అతన్ని జైలుకు పంపాడు.

- గాంధీజీ దక్షిణాఫ్రికాలో సత్యాగ్రహీల కుటుంబాల కొరకు ఫినిక్స్ కాలనీ/టాల్ స్టాయ్ ఫార్మ్ ను ట్రాన్స్వాల్ లో ఏర్పాటు చేశాడు. (దీనిలో గాంధీజీకి సహకరించినది జర్మన్ దేశస్తుడు అయిన అలెన్బెక్)

- దక్షిణాఫ్రికాలో గాంధీజీని 'భాయ్' అని పిలిచేవారు.
- తర్వాత ఈ రిజిస్ట్రేషన్ చట్టం వెనకకు తీసుకోబడింది. 1913లో బ్రిటీష్ దక్షిణాఫ్రికా ప్రభుత్వం రెండు చట్టాలను ప్రవేశపెట్టింది.
- అవి 1) క్రిస్టియనేతర తరహాలో జరిగిన వివాహాలు రద్దు అవుతాయి.

2) సరైన పత్రాలు లేకుండా దక్షిణాఫ్రికాలో ప్రవేశించిన ఆసియావాసులకై 3 పౌండ్ల పన్ను విధించుట.

- ఈ చట్టాలకు వ్యతిరేకంగా 1913లో గాంధీజీ 2వ సారి సత్యాగ్రహాన్ని చేపట్టాడు.
- అప్పటి బ్రిటీష్ దక్షిణాఫ్రికా గవర్నర్ జనరల్ స్మట్స్ చే గాంధీజీ అరెస్ట్ చేయబడ్డాడు.
- 1914లో రిలీఫ్ చట్టంతో పై చట్టాలు విరమించబడ్డాయి. ఇది బ్రహ్మాండమైన విజయం . దక్షిణాఫ్రికా లోని భారతీయులకు గాంధీ ఏకైక నియుక్తుడయ్యాడు
- గాంధీ సత్యాగ్రహం అనగా 'శాంతియుత ప్రతిఘటనగా నిర్వచించాడు. అహింసా విధానం సత్యాగ్రహ ఉద్యమానికి మూలం. 'హింస కన్నా అహింస పరమోత్కృష్టమైనది. శిక్షించడం కన్నా క్షమించడం ధైర్యవంతుల లక్షణం' అని గాంధీజీ పలికాడు.

- మహాత్మాగాంధీ దృష్టిలో అహింస పిరికివాని /బలహీనుని ఆయుధం కాదు. బలవంతుడు, సాహసవంతుడు మాత్రమే అహింసని పాటించగలడు.
- పిరికితనం కంటే హింస ఎన్నదగినది.
- 1915లో స్మట్స్ గాంధీజీని విడుదల చేశాడు.
- 1915 జనవరి 9వ తేదీన గోఖలే అభ్యర్థనపై గాంధీజీ భారత్ కు చేరుకున్నాడు. అందువల్లనే ప్రస్తుతం జనవరి 9ని 'ప్రవాస భారతీయ దివస్'గా జరుపుతున్నారు.
- అప్పటి భారత గవర్నర్ జనరల్ 2వ హార్డెంజ్
- 1916లో సబర్మతీ ఆశ్రమాన్ని గుజరాత్ లోని అహ్మదాబాద్ వద్ద స్థాపించాడు.

## హోంరూల్ ఉద్యమం (1916-1917)

- భారతదేశంలో మొదటిగా హెంరూల్ ఉద్యమం చేపట్టినవారు తిలక్

- **1916 ఏప్రిల్ లో తిలక్ హెూం రూల్ లీగ్ ఉద్యమాన్ని పూనే' నుంచి ప్రారంభించి స్వరాజ్యం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తిలక్ క్రింది ప్రఖ్యాత నినాదాన్ని ఇచ్చాడు.**
  - ✓ **స్వరాజ్యం నా జన్మహక్కు దానిని సాధించి తీరుతాను'**
  - ✓ **తిలక్ యొక్క హోంరూల్ లీగ్ ఉద్యమాన్ని 'మహ్మద్ ఆలీ జిన్నా' ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్, లక్నో,అలహాబాద్లో వ్యాప్తి చేశాడు.**
  - ✓ **జిన్నా ఈ క్రింది నినాదాన్ని ఇచ్చాడు. 'ముందు మనం భారతీయులం. ఆ తరువాతే ముస్లిములం'**

- **1916 ఏప్రిల్ లో 'అనిబిసెంట్' ఆంధ్రలో పర్యటించి చిత్తూరు, కాకినాడ, గుంటూరు మొదలగు సభలలో ప్రసంగించింది.**
- **1916 మే నెలలో బి.టి కళాశాలను మదనపల్లిలో స్థాపించింది.**
- **ఐర్లాండ్ కు చెందిన పాత్రికేయుడు జె. హెచ్ కజిన్స్ , బి.టి కాలేజ్ కు మొదటి ప్రిన్సిపాల్ అయ్యాడు.**
- **జె. హెచ్ కజిన్స్ భార్య మార్గరెట్ కజిన్స్ జనగణమనకు స్వరకల్పన చేసింది)**

➢ అనిబిసెంట్ 1916 సెప్టెంబర్ లో ఐర్లాండ్ తరహా హోంరూల్ ఉద్యమాన్ని మద్రాస్ లోని 'గోఖలే హాల్' నుండి ప్రారంభించింది. దీనిని 'అఖిల భారత హోంరూల్ ఉద్యమం' అని పేర్కొంటారు.

ఈ ఉద్యమం ప్రధాన లక్ష్యాలు

1. స్వపరిపాలన

2. బాధ్యతాయుతమైన ప్రభుత్వం

3. స్థానిక ప్రభుత్వం

4. ఉన్నత పదవులలో భారతీయులను నియమించుట

➢ తిలక్ యొక్క హోంరూల్ ఉద్యమం, అనిబిసెంట్ యొక్క హోంరూల్ ఉద్యమంలో విలీనమయింది.

➢ దాని కార్యదర్శి జార్జ్ అరుండేల్.

➢ ఆంధ్రాలో ఉద్యమ నాయకుడు / కార్యదర్శి గాడిచర్ల హరిసర్వోత్తమరావు (ఇతని బిరుదు - ఆంధ్రా తిలక్)

➢ అనిబిసెంట్ ఆంధ్రలో అనేకసార్లు పర్యటించి క్రింది సంస్థల ద్వారా హోంరూల్ ఉద్యమాన్ని వ్యాప్తి చేసింది.

1) బాయ్స్ స్కౌట్స్ అసోసియేసన్

2) యంగ్ మెన్స్ ఇండియన్ అసోసియేషన్

3) Order of Sons of India

- బ్రిటిష్ వారు జస్టిస్ పార్టీకి మద్దతు పలికి హోంరూల్ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు ప్రయత్నించారు.కానీ అనేక బ్రాహ్మణేతర నాయకులు తాము హోంరూల్ ఉద్యమంతో ఉన్నామని ప్రకటించారు.
- 1917 ఆగస్టులో అప్పటి గవర్నర్ జనరల్ 'చెమ్స్ ఫోర్డ్' ఆగస్ట్ డిక్లరేషన్(1919 చట్టానికి సంబంధించినది)ను ప్రకటించాడు.

- భారతదేశానికి స్వపరిపాలన, బాధ్యతాయుతమైన ప్రభుత్వం మరియు స్థానిక ప్రాతినిధ్యం కల్పించడానికి, ఉన్నత పదవులలో భారతీయులను నియమించడానికి బ్రిటిష్ ప్రభుత్వం సుముఖతతో ఉందని ఈ ఆగస్టు డిక్లరేషన్లో పేర్కొనబడింది.

- అనిబిసెంట్ యొక్క హోంరూల్ ఉద్యమ ప్రధాన లక్ష్యాలన్నీ ఆగస్ట్ డిక్లరేషన్ ద్వారా త్వరలోనే నెరవేరబోతున్నాయని తెలియడంతో హోంరూల్ ఉద్యమం నెమ్మదిగా అంతమయింది.

## 1917 (చంపారన్ సత్యాగ్రహం)

- బీహార్లోని చంపారన్ ప్రాంతంలో తీన్ కథియా విధానం ఉండేది.
- దీని కారణంగా చంపారన్ రైతులు అనేక సమస్యలను ఎదుర్కొనేవారు.
- నీలి మందు సాగు చేసే రైతులపై స్థానిక జమీందార్లు షరాబేషి లేదా తవాన్ అనే పన్నును విధించేవారు. షరాబేషి అనగా శిస్తు పెంచడం, తవాన్ అనగా ఏకమొత్తంలో నష్ట పరిహారం చెల్లించడం.

- 1914 బీహార్ రాష్ట్ర కాంగ్రెస్ సమావేశంలో రైతాంగ నాయకుడైన బ్రిజ్ కిషోర్ రైతుల కోసం ఒక కమిటీని నియమించాలని ప్రభుత్వానికి విన్నవించాడు.
- ఈ పరిస్థితులు బెంగాల్ లో ఇంతకుముందే ఉండగా , 1859-61లో రైతులు తిరుగుబాటు చేసి తోట యజమానుల పీడ

నుంచి విముక్తులైనారు. ఈ విప్లవాన్ని 'నీలి విప్లవం'గా పిలుస్తారు.

- రాజ్ కుమార్ శుక్లా లక్నో నుంచి గాంధీజీని చంపారన్ ప్రాంతాన్ని సందర్శించవలసిందిగా పిలుపునిచ్చాడు.
- రాజేంద్రప్రసాద్, మహాదేవ్ దేశాయ్, ఆచార్య కృపలానీ , మొదలగు వారితో బయలుదేరి గాంధీజీ చంపారన్ చేరుకున్నాడు.
- కానీ చంపారన్ జిల్లా యంత్రాంగం గాంధీజీపై నిషేధ ఆజ్ఞలను విధించింది. వెంటనే గాంధీజీ సత్యాగ్రహాన్ని ప్రారంభించాడు.
- చంపారన్ ప్రజలు గాంధీజీ యొక్క సత్యాగ్రహంలో చేరారు.
- దీనికి భయపడిన చంపారన్ జిల్లా యంత్రాంగం గాంధీజీ పై ఉన్న నిషేధ ఆజ్ఞలను ఎత్తివేసి, గాంధీజీని కార్యదర్శిని చేస్తూ 'ఫ్రాక్స్ రాయ్ కమిటీ'ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ నివేదిక ఆధారంగా చంపారన్లో తీనకథియా విధానం రద్దు చేయబడినది.

## అహ్మదాబాద్ మిల్లు కార్మికుల సమ్మె (1918 మార్చి 26)

- ✓ మిల్లు కార్మికులు వేతనాల పెంపు కొరకు సమ్మె చేపట్టారు.
- ✓ అహ్మదాబాద్ మిల్లు కార్మికులు సమ్మె చేపట్టడానికి గల ప్రధాన కారణాలు :
- ✓ నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల
- ✓ కరువు భత్యం తగ్గించడం

- ✓ 1917లో ప్లేగు వ్యాధి వ్యాపించినప్పుడు కార్మికులు అహ్మదాబాద్ విడిచి తమ గ్రామాలకు వెళ్ళిపోయారు వారిని ఆకర్షించడానికి మిల్లు యజమానులు వారి వేతనాన్ని 75% పెంచారు. ప్లేగువ్యాధి అంతరించాక యజమానులు పూర్వపు వేతనమే ఇవ్వడానికి సిద్ధపడ్డారు. దీంతో కార్మికులు మరియు యజమానుల మధ్య ఘర్షణ మొదలైంది.
- ✓ ఈ ఘర్షణలో ప్రభుత్వానికి, కార్మికులకు మధ్య "ఆనందశంకర ధృవ" మధ్యవర్తిగా ఉన్నాడు.
- ✓ అనసూయ అనే మహిళ పిలుపు మేరకు గాంధీజీ ఈ సమ్మెలో పాల్గొన్నాడు.
- ✓ ఈ ఉద్యమంలో భాగంగా గాంధీ 1918 మార్చి 26న తొలిసారి ఉపవాస దీక్ష ప్రారంభించాడు.

✓ ఈ ఉద్యమ సమయంలో “శంకర్ లాల్” అనే వ్యక్తి గాంధీజీకి అనుచరుడిగా మారాడు.

✓ గాంధీజీ ఈ సమ్మెకు మద్దతు ప్రకటిస్తూ మొట్టమొదటి సారిగా నిరాహారదీక్ష అనే అహింసా ఆయుధాన్ని ఉపయోగించారు

✓ దీంతో మిల్లు యాజమాన్యం 35% ప్లేగ్ బోనస్ ఇచ్చింది. .

➢ 1919లో జరిగిన సంఘటనలు

1. రౌలత్ చట్టము

2. జలియన్ వాలాబాగ్ సంఘటన

3. ఖిలాఫత్ ఉద్యమం

## రౌలత్ చట్టం

➢ మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో(1914-1918) ఇండియాలో ఉన్న అత్యవసర చట్టాలను సమీక్షించుటకై బ్రిటిష్ ప్రభుత్వం నలుగురి సభ్యులతో జస్టిస్ రౌలత్ కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీని సెడిషన్ కమిటీ అంటారు. దీనిలోని సభ్యులు

1. కుమార స్వామి శాస్త్రి - మద్రాస్ హైకోర్టు జడ్జి

2. ప్రకాశ్ చంద్ర మిట్టల్ - న్యాయవాది బ్రిటిష్ వారు

3. సర్ బాసిల్ స్కాట్ - బొంబాయి హైకోర్టు జడ్జి

4. సర్ వెర్నిలోవెట్- ఉత్తరప్రదేశ్ రెవెన్యూ బోర్డు సభ్యుడు

➢ రౌలత్ కింది అంశాలతో నివేదికను సమర్పించాడు.

1) మొదటి ప్రపంచ యుద్ధకాలంలో ఉన్న అన్ని అత్యవసర చట్టాలు కొనసాగాలి.

2) అనుమానితులను అరెస్ట్ చేసి రెండు సంవత్సరాల పాటు ఎటువంటి విచారణ లేకుండా నిర్బంధించ వచ్చు.

3) విచారణ కొరకు ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటు చేయవచ్చు.

➢ బ్రిటిష్ ప్రభుత్వం రౌలత్ యొక్క నివేదికను ఆమోదించి దానిని ఒక చట్టంగా మార్చింది. దీనినే 'రౌలత్ చట్టం' అని అంటారు. దీనినే 'బ్లాక్ యాక్ట్' అని కూడా అంటారు. ఈ చట్టం అసలు పేరు 'Anarchial & Revolutionary Crime Act'

➢ రౌలత్ చట్టం 1919 మార్చిలో అమలులోకి వచ్చింది. తక్షణమే భారతదేశంలో రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టబడ్డాయి. మహాత్మాగాంధీజీ 1919 సంవత్సరంలో రౌలత్ చట్టాలను ఎదుర్కొనడానికి ఆర్య సమాజ్ నాయకుడైన

స్వామి శ్రద్ధానంద భాగస్వామ్యంతో సత్యగ్రహ సభను ఏర్పాటు చేశారు.

➢ 1919 ఏప్రిల్ 4వ తేదీన ఢిల్లీలోని జామా మసీదులో స్వామి శ్రద్ధానంద ప్రార్ధనలు జరిపించారు.

➢ అమృత్ సర్ లోని స్వర్ణ దేవాలయం యొక్క తలుపుల తాళాలను సైఫుద్దీన్ కిచ్లకి అందజేశారు.

➢ 1919 ఏప్రిల్ 6న భారతదేశంలో 'హర్తాళ్' జరగాలని గాంధీజీ పిలుపు ఇచ్చాడు.

➢ హర్తాళ్ అనే పదాన్ని , మొట్టమొదటి సారిగా గాంధీజీ వాడారు.

➢ అనిబిసెంట్ సత్యగ్రహంను నిలిపివేయాలని గాంధీజీకి సలహా ఇచ్చింది.

➢ రౌలత్ చట్టంనకు సంబంధించిన వ్యాఖ్యానాలు :

1. The Rowlatt Act is a Preventive Murder - డిసేయిలీ (బ్రిటీష్ ప్రధానమంత్రి)

2. Black Act (నల్లచట్టం) - గాంధీ

3. రౌలత్ చట్టం విషపూరితమైన వ్యాధికి తొలి లక్షణం - మహాత్మాగాంధీ.

## జలియన్ వాలాబాగ్ సంఘటన(1919 ఏప్రిల్ 13)

- జలియన్ వాలాబాగ్ సంఘటన సమయంలో వైశ్రాయ్ గా చేమ్స్ ఫర్డ్, రాజ్య సెక్రటరీగా ఎడ్విన్ మాంటెగ్ ఉండేవారు.
- రౌలత్ చట్ట వ్యతిరేక ఉద్యమాల తీవ్రత పంజాబ్ లోని అమృత్ సర్ లో అధికంగా ఉండేది.
- సైఫుద్దీన్ కిచ్లూ, సత్యపాల్ అమృత్ సర్ లో రౌలత్ చట్ట వ్యతిరేక ఉద్యమాన్ని చేపట్టారు. వీరిద్దరూ అరెస్ట్ చేయబడ్డారు.
- పంజాబ్ గవర్నర్ ఓ డయ్యర్, అమృత్ సర్ లో ఉద్యమ తీవ్రత ఎక్కువగా ఉండడంతో అమృత్ సర్ పట్టణాన్ని ఈ 'జనరల్ డయ్యర్'కు అప్పగించాడు. * 'జనరల్ డయ్యర్' వచ్చీరాగానే అమృత్ సర్ లో నిషేధ ఆజ్ఞలు జారీచేశాడు.
- ఏప్రిల్ 13న పంజాబీల కొత్త సంవత్సరం 'బైసాఖీ' రోజున అమృత్ సర్ లోని జలియన్ వాలాబాగ్ లో సమావేశమై తమ నాయకుల అరెస్టు ఖండించవలెనని ప్రజలు నిర్ణయించారు.
- 'కన్నయ్య లాల్' అధ్యక్షతన జలియన్ వాలాబాగ్ లో సైఫుద్దీన్ కిచూ, సత్యపాల్ ను విడిపించడానికి ఒక సమావేశంను ఏర్పాటు చేశారు.

- ఏప్రిల్ 13న అమృత్ సర్ ప్రజలు , జనరల్ డయ్యర్ విధించిన నిషేధ ఆజ్ఞలను ఉల్లంఘించి జలియన్ వాలాబాగ్లో సమావేశ మయ్యారు.
- 'హన్సరాజ్' అనే వ్యక్తి ప్రసంగిస్తున్నపుడు జనరల్ డయ్యర్ జలియన్ వాలాబాగ్ చేరుకొని ఎటువంటి ముందస్తు హెచ్చరికలు జారీచేయకుండా సమావేశమైన వారిపై కాల్పులకు ఆదేశించాడు.
- క్షేత్రస్థాయిలో కాల్పులు జరిపించిన అధికారి పేరు బ్రిగ్స్.
- బ్రిటిష్ లెక్కల ప్రకారం ఈ కాల్పుల్లో 379మంది మరణించారు.
- కాంగ్రెస్ పార్టీ నియమించిన కె.శాంతారాం కమిటీ ప్రకారం సుమారు 1200 మంది మరణించారు.

- 'జలియన్ వాలాబాగ్' సంఘటన గురించి తెలుసుకొన్న వెంటనే రవీంద్రనాథ్ ఠాగూర్ తన 'సర్ లేదా నైట్ హుడ్' బిరుదును బ్రిటిష్ వారికి తిరిగి ఇచ్చివేశాడు.
- గవర్నర్ జనరల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడైన శంకరన్ నాయర్ తన సభ్యత్వానికి రాజీనామా చేశాడు.

- బ్రిటిష్ బోధకురాలు మిస్ షేడ్ 1919 ఏప్రిల్ 19న సైకిల్ పై వెలుతుండగా భారతీయులు కింద పడవేయడం వల్ల ఆమె మృతి చెందినదని భావించి ప్రతి వ్యక్తి పొట్టను నేలకు అనించి ప్రాకుతూ పోవాలని డయ్యర్ ఉత్తర్వులు జారీ చేశాడు
- జలియన్ వాలాబాగ్ సంఘటన తరువాత జనరల్ డయ్యర్ అమృత్ సర్ లోని ప్రజలపై అనేక అకృత్యాలను చేశాడు.

- ఐ.యన్.సి జనరల్ డయ్యర్ పై చర్య తీసుకోవలసిందిగా డిమాండ్ చేయడంతో బ్రిటిష్ ప్రభుత్వం జలియన్ వాలాబాగ్ సంఘటన పై 'హంటర్ కమిటీ'ని నియమిం చింది. దీన్నే Disorder Enquiry Committee' అని , కూడా అంటారు. ఈ కమిటీ జనరల్ డయ్యర్ నిర్దోషి అని పేర్కొన్నది.

- దీనితో గాంధీజీ హంటర్ కమిటీని 'వైట్ వాష్' అని పేర్కొన్నాడు.
- పంజాబి సిక్కువాడైన 'ఉధమ్ సింగ్' జనరల్ డయ్యర్ మరియు ఒ. డయ్యర్ లను హతమార్చాలని నిర్ణయించుకొన్నాడు.

- 1940లో ఉధమ్ సింగ్ వీరిని చంపడానికి లండన్ కు వెళ్లాడు. కానీ అప్పటికే జనరల్ డయ్యర్ అనేక బాధాకరమైన రోగాలతో మరణించాడు.
- ఉధమ్ సింగ్ , మైఖేల్ ఓ .డయ్యర్ ని హతమార్చాడు
- మైఖేల్ ఒ డయ్యర్ కి బ్రిటిష్ ప్రభుత్వం 'డిఫెండర్ ఆఫ్ బ్రిటిష్ ఎంపైర్ ఇన్ ఇండియా' అనే బిరుదు ఇచ్చింది.
- దక్షిణ భారత దేశ జలియన్ వాలాబాగ్ అని చిక్కబల్లాపూర్లోని విధురశ్వథను పేర్కొంటారు.
- ఆంధ్రాకు చెందిన దామరాజు పుండరీకాక్షుడు జనరల్ డయ్యర్ పై 'పాంచాల పరాభవం' అనే నాటకాన్ని రచించాడు.

## ఖిలాఫత్ ఉద్యమం

- మొదటి ప్రపంచ యుద్ధంలో 'టర్కీ' ఓడిపోయిన దేశం , అప్పట్లో ముస్లిములకు మత, రాజకీయ పెద్ద అయిన 'ఖలీఫా' టర్కీలో ఉండేవాడు.
- బ్రిటన్ మొదటి ప్రపంచయుద్ధంలో విజయం సాధించిన తరువాత టర్కీలోని 'ఖలీఫా' పదవిని రద్దు చేసింది తక్షణమే

మొత్తం ప్రపంచంలోని ముస్లింలు ఖలీఫా పదవి పునరుద్ధరణ కొరకు ఉద్యమాలు చేపట్టారు.

- భారతదేశంలో కూడా ఖలీఫాకు మద్దతుగా ఉద్యమ ప్రారంభమయింది. దీనినే ఖిలాఫత్ ఉద్యమం అని పేర్కొంటారు.
- భారత్ లో ఖిలాఫత్ ఉద్యమాన్ని ప్రారంభించింది అలీ సోదరులు (మహ్మద్ ఆలీ, శౌకత్ఆలీ)
- తర్వాత హస్రత్ మొహాని, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ మొదలగువారు 'ఖిలాఫత్ ఉద్యమం'లో చేరారు.
- 1919 అక్టోబర్ 17ను 'ఖిలాఫత్ డే'గా ప్రకటించారు.
- దీంతో ఈ ఉద్యమం భారతదేశం అంతా విస్తరించింది.
- 1920-21లో టర్కీ నూతన పాలకుడు అయిన 'ముస్తఫా కెమాల్ పాషా' టర్కీలో ఆధునీకరణ లేదా అనేక సంస్కరణలను ప్రవేశపెట్టాడు.
- ఖిలాఫత్ ఉద్యమ కాలంలో గాంధీజీ యొక్క వ్యాఖ్యలు.

ప్రాచీన కాలంలో భారతీయ సమాజం, సంస్కృతి ఉన్నతమైన ఆదర్శ శిఖరాలను చేరుకున్నదని, కానీ ముస్లిముల పాలన, ఆధిపత్యం కారణంగా మధ్య యుగంలో ఉన్నత శిఖరాలపై ఉన్న భారతీయ సమాజం, సంస్కృతి క్రమముగా క్షీణించాయి అనే

భ్రమపై హిందూ మతతత్వవాదుల చారిత్రక దృక్పథం ఆధారపడింది.

## సహాయ నిరాకరణ ఉద్యమం(1920-22)

- 1919లో జరిగిన సంఘటనల కారణంగా భారత దేశంలో పూర్తిగా బ్రిటిష్ వ్యతిరేక భావాలు ఏర్పడ్డాయి.
- గాంధీజీ ఈ పరిస్థితులను అనుకూలంగా మార్చుకొని , స్వపరిపాలన సాధించడానికి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఒక మహత్తర ఉద్యమాన్ని అహింసా మార్గంలో ప్రారంభించాలని నిర్ణయించాడు.
- 1920 డిసెంబర్ లో ఐ.యన్.సి వార్షిక సమావేశం 'నాగపూర్'లో విజయ రాఘవాచారి అధ్యక్షతన జరిగింది.
- ఈ సమావేశంలో సహాయ నిరాకరణ ఉద్యమం ఆమోదించబడింది. దీని తరువాత సహాయ నిరాకరణ ఉద్యమం భారతదేశం అంతా విస్తరించింది.
- ప్రభుత్వానికి, ప్రభుత్వ చట్టాలను అత్యంత శాంతియుత పద్ధతులలో తిరస్కరించాలనే నిర్ణయానికి 1920 డిసెంబర్ నాగపూర్ కాంగ్రెస్ సదస్సు ఆమోదం తెలిపింది. "బ్రిటీష్ వారు న్యాయం చేయకపోతే సామ్రాజ్యాన్ని ధ్వంసం చేయటం ప్రతి

భారతీయుని కర్తవ్యమవుతుందని బ్రిటీష్ వారు గుర్తించాలి”.

అని నాగపూర్ కాంగ్రెస్ సదస్సులో గాంధీజీ హెచ్చరించాడు.

- సహాయ నిరాకరణ ఉద్యమం యొక్క 4 దశలు :

1. 1921 జనవరి నుండి మార్చి
2. 1921 ఏప్రిల్ నుండి జూన్
3. 1921 జులై నుండి నవంబర్
4. 1921 డిసెంబర్ నుండి 1922 ఫిబ్రవరి

## మొదటి దశ(1921 జనవరి - మార్చి)

- ఈ దశలో ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, న్యాయస్థానాలు, ప్రభుత్వ ఉద్యోగాలను బహిష్కరించాలని గాంధీజీ పిలుపునిచ్చాడు.
- ఈ సమయంలోనే ఆంధ్రాకు చెందిన గరిమెల్ల సత్యనారాయణ 'మాకొద్దీ తెల్లదొరతనం' అనే గీతాన్ని రచించి ఆరునెలలు జైలుశిక్ష అనుభవించాడు.

## రెండవ దశ(1921 ఏప్రిల్ - జూన్)

- 1921 మార్చి 31 మరియు ఏప్రిల్ 1 వ తేదీలలో , విజయవాడలో గాంధీజీ అధ్యక్షతన అఖిల భారత కాంగ్రెస్ , కమిటీ సమావేశం జరిగింది.
- మాడపాటి హనుమంతరావు తెలంగాణ ప్రత్యేక ప్రతినిధిగా ఈ సమావేశంలో పాల్గొన్నాడు.
- ఈ సమావేశానికి 'అద్దేపతి రామశేషయ్య' అధ్యక్షతన ఒక ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయబడింది.
- ఈ సమావేశంలో క్రింది నిర్ణయాలు తీసుకోవడ్డాయి.

1) కోటి రూపాయల తిలక్ నిధిని సేకరించుట

2) కోటిమందిని సహాయ నిరాకరణ ఉద్యమంలో చేర్పించుట

3) 20లక్షల చరఖాలను (లేదా) రాట్నాలను ఏర్పాటు చేయుట

4) సారాకు వ్యతిరేకంగా ఉద్యమించుట

- గాంధీజీ విజయవాడలోనే తిలక్ నిధిని సేకరణను ప్రారంభించాడు.
- యామినీ పూర్ణతిలకం అనే వేశ్య తన యావదాస్థిని , గాంధీజికి విరాళంగా ఇచ్చింది.

- మాగంటి అన్నపూర్ణమ్మ తన మొత్తం నగలను గాంధీజికి విరాళం ఇచ్చింది.

## మూడవ దశ

- ప్రిన్స్ ఆఫ్ వేల్స్ నవంబర్ లో భారతదేశంలో పర్యటించాడు
- ఇతని పర్యటనను వ్యతిరేకిస్తూ భారత్ లో అనేక ప్రాంతాలలో హర్తాళ్ నిర్వహించబడింది.
-

## నాలుగవ దశ (1921 డిసెంబర్ - 1922 ఫిబ్రవరి)

- 1922 ఫిబ్రవరి 5న ఉద్యమకారులు అహింసా మార్గంలో ఉత్తరప్రదేశ్ లోని 'చౌరా-చౌరీ' అనే గ్రామంలో ఊరేగింపుగా వెళుతున్నపుడు పోలీసులు వారిపై లాఠీచార్జి జరిపారు.
- ఈ లాఠీచార్జ్ లో అంబికారాయ్ చౌదరి(అస్సాం కేసరి), భగవాన్ అహిర్ (గొప్ప కవి)లు తీవ్రంగా గాయపడ్డారు.
- దీనికి ఆగ్రహించిన ఉద్యమకారులు చౌరా-చౌరీ పోలీస్ స్టేషన్ పై దాడి చేసి దానికి నిప్పు పెట్టారు.పోలీస్ స్టేషన్లో ఉన్న 21మంది పోలీసులు సజీవ దహనం అయ్యారు. (వీరంతా భారతీయులే)
- ఈ వార్త తెలుసుకొన్న గాంధీజీ ఫిబ్రవరి 11న సహాయ నిరాకరణ ఉద్యమాన్ని విరమిస్తున్నట్లు 'బార్డోలి' నుండి

ప్రకటించాడు.

దీనినే 'బార్డోలీ తీర్మానం' అంటారు. దీనితో సహాయ నిరాకరణ ఉద్యమం అంతం అయ్యింది.

- సైమన్ సలహా మేరకు బ్రిటన్లోని జేమ్స్ పాలెస్ లో మూడు రౌండ్ టేబుల్ సమావేశాలు జరిగాయి.

## మొదటి రౌండ్ టేబుల్ సమావేశం

- మొదటి రౌండ్ టేబుల్ సమావేశము 1930 నవంబర్ 12వ తేదీ నుండి 1931 జనవరి 19 వరకు జరిగినది.
- ఈ సమావేశమునకు అప్పటి బ్రిటన్ ప్రధాని రామ్ సే మెక్ డొనాల్డ్ అధ్యక్షత వహించారు.
- ఆ సమయంలో లార్డ్ ఇర్విన్ బ్రిటీష్ వైశ్రాయ్ గా ఉన్నారు. ఈ సమావేశాలను లండన్లోని జేమ్స్ ప్యాలెస్లో కింగ్ జార్జ్-(V) ప్రారంభించారు.
- ఈ సమావేశానికి బ్రిటీష్ ఇండియా ప్రతినిధులు 57 మంది, బ్రిటీష్ ప్రతినిధులు 16 మంది, స్వదేశీ సంస్థానాల ప్రతినిధులు

16 మంది హాజరయ్యా రు. ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధుల మొత్తం సంఖ్య 89

➢ ఈ సమావేశంలో పాల్గొన్నవారు

1. ముస్లిం లీగ్ కు సంబందించిన వారు - మహమ్మద్ అలీ, ఈమహమ్మద్ షఫీ , ఆగాఖాన్, ఫజల్ ఉల్ హక్, మహ్మద్ అలీ జిన్నా

2. హిందూ మహాసభ కు సంబందించిన వారు - మూంజే, యన్.సి కేల్కర్,జయకర్

3. లిబరల్స్ పార్టీ కు సంబందించిన వారు - శ్రీనివాస చింతామణి,తేజ్ బహదూర్ సప్రూ

4. బడుగు వర్గాల కు సంబందించిన వారు - బి.ఆర్ అంబేద్కర్

5. సంస్థానాలు

✓ అక్బర్ హైదరీ (హైదరాబాద్ ప్రధాని),

✓ మీర్జా ఇస్మాయిల్ (మైసూర్ ప్రధాని)

6.క్రైస్తవులు - కె.టి పాల్

7.సిక్కులు - సంపూర్ణ సింగ్

## మొదటి రౌండ్ టేబుల్ సమావేశం లో సిఫార్సులు :

- ✓ సైన్యములో భారతీయుల సంఖ్యను పెంచాలి.
- ✓ నార్త్ వెస్ట్ ఫ్రాంటియర్ ప్రావిన్సు కు ఒక మంత్రిని నియమించాలి.
- ✓ భారత్ నుండి బర్మాను వేరు చేయాలి.
- ✓ బొంబాయి ప్రెసిడెన్సీ నుండి సింధును వేరు చేయాలి.
- ✓ అఖిల భారత సమాఖ్య ఏర్పాటు చేయాలి. * సంస్థానాలకు స్వయం ప్రతిపత్తిని కల్పించాలి.
- ✓ ఐసిఎస్ మరియు ఐపిఎస్ స్థాయి ఉద్యోగుల నియమాకమును భారతదేశమే చేపట్టాలి.

## ఫలితం:

- ✓ ఐ.యన్.సి మొదటి రౌండ్ టేబుల్ సమావేశాన్ని బహిష్కరించింది. దీనితో మొదటి రౌండ్ టేబుల్ సమావేశం విఫలమైంది.

# రెండవ రౌండ్ టేబుల్ సమావేశం

- రెండవ రౌండ్ టేబుల్ సమావేశంలో ఐ.యస్.సి తప్పనిసరిగా పాల్గొనాలని బ్రిటిష్ ప్రధాని రామ్సే మెక్ డొనాల్డ్ గవర్నర్ జనరల్ ఇర్విన్ పై ఒత్తిడిచేశాడు.
- దీనితో 1931 మార్చి 5న గాంధీ మరియు ఇర్విన్ మధ్య ఢిల్లీలో ఒక ఒడంబడిక జరిగింది. దీనినే 'ఢిల్లీ ఒడంబడిక అంటారు. (ఇర్విన్-గాంధీ ఒడంబడిక).
- ఎం.ఎ.అన్సారీ, జయకర్ మరియు తేజ్ బహదూర్ సప్రూల మధ్యవర్తిత్వం వహించారు
- ఢిల్లీ ఒడంబడికలోని ప్రధాన అంశాలు

1. గాంధీజీ తన శాసనోల్లంఘన ఉద్యమాన్ని తాత్కాలికంగా నిలిపివేసి రెండవ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరవుతారు.

2. దీనికి బదులుగా బ్రిటిష్ వారు శాసన ఉల్లంఘన ఉద్యమ కాలంలో అరెస్ట్ అయిన వారందరినీ విడుదల చేస్తారు. జప్తు చేసిన ఆస్తులు కూడా తిరిగి ఇవ్వబడుతాయి.

- గాంధీ-ఇర్విన్ లేదా ఢిల్లీ ఒడంబడిక ప్రకారం గాంధీజీ తన శాసన ఉల్లంఘన ఉద్యమాన్ని నిలిపివేసి 1931 నవంబర్,

డిసెంబర్లో జరిగిన రెండవ రౌండ్ టేబుల్ సమావేశాలలో పాల్గొన్నాడు.

- రెండవ రౌండ్ టేబుల్ సమావేశం రెండవ రౌండ్ టేబుల్ సమావేశము 1931 సెప్టెంబర్ 7 నుండి డిసెంబర్ 1 వరకు జరిగింది.
- ఈ సమావేశము నకు బ్రిటన్ ప్రధాని రామ్ సే మెక్ డొనాల్డ్ అధ్యక్షత వహించారు. ఆ సమయంలో బ్రిటీష్ వైస్రాయ్ గా లార్డ్ వెల్లింగ్టన్, సెక్రటరీ ఆఫ్ స్టేట్ గా డబ్లూ బెన్ పనిచేస్తుండే వారు. లండన్లోని జేమ్స్ ప్యాలెస్లో ఈ సమావేశము జరిగినది.
- మహాత్మా గాంధీ కాంగ్రెస్ తరపున రెండవ రౌండ్ టేబుల్ సమావేశమునకు హాజరయ్యాడు.
- ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అంబేద్కర్, సరోజనీ నాయుడు, మహమ్మద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

- రెండవ రౌండ్ టేబుల్ సమావేశంలో బడుగు వర్గాల వారి రిజర్వేషన్లకు సంబంధించి విభేదాలు ఏర్పడుట కారణంగా ఇది విఫలమైంది.

- రెండవ రౌండ్ టేబుల్ సమావేశం విఫలమయిన తర్వాత 1932 జనవరిలో గాంధీజీ బ్రిటన్ నుండి ఇండియాకు తిరిగివచ్చాడు.
- దీనితో గాంధీజీని అరెస్ట్ చేసి 'పూనే'లోని ఎరవాడ జైలుకు తరలించారు.

- 1932 ఆగస్టులో బ్రిటిష్ ప్రధాని రామ్సే మెక్ డొనాల్డ్ - కమ్యూనల్ అవార్డును ప్రకటించాడు. దీని ప్రకారం ఇండియాలోని ప్రజలు వివిధ గ్రూపులుగా విభజించబడ్డారు.
- దీని ప్రకారం ఇండియాలోని ప్రజలు వివిధ గ్రూపులుగా విభజించబడ్డారు.
- హిందూ మతం అగ్రవర్ణాలు, బడుగు వర్గాలుగా విభజించబడింది.
- ప్రతి గ్రూపుకు ప్రత్యేక ఎలక్టోరేట్ కల్పించబడింది బడుగువర్గాల వారికి కూడా ప్రత్యేక ఎలక్టోరేట్ కల్పించబడింది.
- తక్షణమే దీనిని ఖండిస్తూ గాంధీజీ ఎరవాడ జైలులో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాడు.
- కమ్యూనల్ అవార్డును బి.ఆర్ అంబేద్కర్ స్వాగతించాడు.

- గాంధీజీ నిరాహార దీక్ష కారణంగా 'కమ్యూనల్ అవార్డ్' విరమించబడుతుందేమోనని అంబేద్కర్ ఆందోళనకు గురయ్యాడు.
- దీనితో గాంధీ, అంబేద్కర్ మధ్య మదన్ మోహన్ మాలవ్య మధ్యవర్తిత్వం చేశాడు. దీని ఫలితమే 'పూనా ఒడంబడిక'.
- గాంధీ, అంబేద్కర్ మధ్య జరిగిన పూనా ఒడంబడిక ప్రకారం బడుగు వర్గాల ప్రత్యేక ఎలక్టోరేటకు బదులు ద్వంద్వ ప్రాతినిధ్యం ఎలక్టొరేట్ ప్రవేశపెట్టబడింది.
- గతంలో బడుగువర్గాలవారికి కేటాయించిన 74 సీట్లు 148కి పెంచబడ్డాయి.

## మూడవ రౌండ్ టేబుల్ సమావేశం

- మూడవ రౌండ్ టేబుల్ సమావేశము 1932 నవంబర్ 17 నుండి 1932 డిసెంబర్ 25 వరకు జరిగింది.
- ఈ సమావేశమునకు అప్పటి బ్రిటన్ ప్రధాని రామ్ సే మెక్ డొనాల్డ్ అధ్యక్షత వహించాడు.
- ఈ సమయంలో బ్రిటీష్ వైస్రాయ్ గా లార్డ్ వెల్లింగ్టన్, సెక్రటరీ ఆఫ్ గా సామ్యూల్ హోర్ ఉన్నారు.

- ఈ సమావేశమును కాంగ్రెస్ పార్టీ, లేబర్ పార్టీలు బహిష్కరించాయి.
- ఈ సమావేశము నకు ప్రత్యేక ఆహ్వానితుడుగా సైమన్ పాల్గొన్నాడు.
- కేవలం 46మంది ప్రతినిధులు మాత్రమే హాజరయ్యారు.
- మూడవ రౌండ్ టేబుల్ సమావేశంలో సైమన్ కమిషన్ నివేదిక చర్చించబడింది. దీని ఆధారంగా 1935 చట్టానికి తుది రూపాన్ని ఇచ్చారు.
- అంబేద్కర్ మరియు జిన్నాలు మూడవ రౌండ్ టేబుల్ సమావేశాలలో పాల్గొన్నారు.

- 1933-34లలో గాంధీజీ ప్రధానంగా దళితుల ఉద్ధరణ కొరకు కృషి చేశారు. భారతదేశ అనేక ప్రాంతాల్లో పర్యటించి కులవివక్షతను ఖండిస్తూ దళితు లకు ఆలయ ప్రవేశం కల్పించాలని డిమాండ్ చేశాడు.
- దళితులను హరిజనులు అనగా దేవుని బిడ్డలు అని పేర్కొన్నాడు.
- దళిత ఉద్ధరణ కొరకు హరిజన్ అనే పత్రికను ప్రచురించి స్వయంగా సంపాదకీయం చేశాడు.

- ఆలిండియా డిప్రెస్డ్ క్లాస్ అసోసియేషన్ ను దళితులకొరకు స్థాపించాడు.
- 1933లో ఆంధ్రాలో పర్యటించి కృష్ణా జిల్లాలోని గుడివాడ తాలూకాలోగల సిద్ధాంతం అనే గ్రామంలో ఆలయ ప్రవేశ ఉద్యమాన్ని చేపట్టాడు.
- 1934లో హైదరాబాద్ లో పర్యటించి కుల వివక్షతను ఖండించాడు.

శాసన ఉల్లంఘన ఉద్యమం విరమించబడిన తరువాత ఆవిర్భవించిన సోషలిస్ట్ లేదా కమ్యూనిస్ట్ పార్టీలు

## కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ(సి.ఎస్.పి) - 1934

- దీనిని 1934లో ఆచార్య నరేంద్రదేవ్, జయప్రకాష్ నారాయణ, రామ్ మనోహర్ లోహియా, మిన్నూ మాసానీలు బొంబాయిలో స్థాపించారు.
- మొదటి కార్యదర్శి - ఆచార్య నరేంద్ర దేవ్
- ఆంధ్ర సోషలిస్ట్ పార్టీ కార్యదర్శి - తెన్నేటి విశ్వనాథం

- సి.ఎస్.పి క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో కీలకపాత్ర పోషించింది.

## ఆంధ్ర సోషలిస్ట్ పార్టీ(ఎ.ఎస్.పి) - 1934

- దీనిని 1934లో యన్.జి రంగా విజయవాడలో స్థాపించాడు.
- ఆంధ్రా సోషలిస్ట్ పార్టీ మొదటి అధ్యక్షుడు యన్.జి రంగా
- ఆంధ్రా సోషలిస్ట్ పార్టీ కార్యదర్శి - మద్దూరి అన్నపూర్ణయ్య.
- తరువాత కాలంలో ఎ.ఎస్.పి కమ్యూనిస్టుల వశం అయింది.
- మద్దూరి అన్నపూర్ణయ్య - కాంగ్రెస్ పత్రిక స్థాపించాడు

- మద్దూరి అన్నపూర్ణయ్య 1940లో సుభాష్ చంద్రబోస్ స్థాపించిన "ఫార్వర్డ్ బ్లాక్' పార్టీలో చేరిన మొదటి తెలుగువాడు.
- ఆంధ్ర స్వరాజ్య పార్టీని గాడిచర్ల హరిసర్వోత్తమరావు స్థాపించాడు

## ఐ.యన్.సి ప్రభుత్వం(1937-39)

- 1935 చట్టం ప్రకారం 1937లో ఎన్నికలు జరిగాయి.

- ఈ ఎన్నికల్లో భారతదేశంలోని మతతత్వ పార్టీలు ఘోరపరాజయాన్ని చవిచూశాయి.
- ముస్లిం లీగ్ మరియు హిందూ మహాసభ ఈ ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయాయి.
- దీనితో ఈ రెండు పార్టీలు తమ ఉనికిని చాటుకోవడానికి మతతత్వాన్ని ప్రోత్సహించాయి.
- 1938లో వి.డి సావర్కర్ హిందూ మహాసభకు అధ్యక్షుడై హిందూ రాష్ట్రం అనే సిద్ధాంతాన్ని వ్యాప్తి చేశాడు.
- జిన్నా ద్విజాతి సిద్ధాంతాన్ని తీసుకొచ్చాడు.

- అప్పుడు భారతదేశంలో మొత్తం 11 గవర్నర్ ప్రావిన్సెస్ / రాష్ట్రాలు ఉండేవి.
- ఈ ఎన్నికలలో ఐ.యన్.సి 8 రాష్ట్రాలలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగా, ఒక రాష్ట్రంలో సంకీర్ణ ప్రభుత్వం, మిగిలిన రెండు రాష్ట్రాలలో ఐ.యన్. సి యేతర ప్రభుత్వాలు ఏర్పడ్డాయి.
- సంకీర్ణ ప్రభుత్వం - సింధ్ - అల్లాబక్షి సిఎం

## భారత జాతీయ కాంగ్రెసేతర ప్రభుత్వాలు

1. బెంగాల్ - ఫజల్-ఉల్-హక్(ఇతను ప్రజా క్రిషక్ పార్టీకి చెందినవాడు,

2. పంజాబ్ - హయత్ ఖాన్( ఇతను యూనియనిస్ట్ పార్టీకి చెందినవాడు)

## భారత జాతీయ కాంగ్రెస్ ప్రభుత్వాలు

1. మద్రాస్ ప్రెసిడెన్సీ లో రాజాజీ

2. బాంబే ప్రెసిడెన్సీ లో బి.జి ఖేర్

3. సెంట్రల్ ప్రావిన్స్ లో ఎన్.వి ఖరే

4. యునైటెడ్ ప్రావిన్స్ లో జి.బి పంత్

5. బీహార్ లో శ్రీకృష్ణ సిన్హా

6. ఒరిస్సా లో హరికృష్ణ మెహతాబ్

7. అస్సాం లో బర్దొలి

8. వాయువ్య సరిహద్దు ప్రాంతం లో ఖాన్ సాహెబ్ లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు

- మహాత్మాగాంధీజీ రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో జాతీయోద్యమం యొక్క లక్ష్యాలను వైస్రాయికి లేఖ ద్వారా వివరించారు.

"నాజీల విజయాన్ని బ్రిటీషువారు ఎంత వ్యతిరేకిస్తు న్నారో కాంగ్రెస్ కూడా అంతగా వ్యతిరేకిస్తుంది. వారి అభ్యంతరాన్ని యుద్ధంలో వారి భాగస్వామ్యం వరకు సాగదీయ కూడదు. యుద్ధ ప్రయత్నానికి భారతదేశం స్వచ్ఛందంగా సహకరిస్తుందని మీరూ, భారత రాజ్య కార్యదర్శి ప్రకటించి ఉన్నారు. గనుక భారతదేశంలోని అత్యధిక ప్రజానీకానికి దానిలో ఆసక్తి లేదని స్పష్టం చేయడం అవసరమయింది. నాజీయిజానికి భారత దేశాన్ని పాలిస్తున్న ద్విగుణీకృత నిరంకుశత్వానికి మధ్య తేడాని వారు గుర్తించారు".

- 1939 సెప్టెంబర్ లో జర్మన్ హిట్లర్ పోలాండ్ పై దాడి చేశాడు. తక్షణమే బ్రిటన్ జర్మనీపై యుద్ధం ప్రకటించింది.
- దీనితో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం అయింది.
- భారత జాతీయ కాంగ్రెసు సంప్రదించకుండా అప్పటి భారత గవర్నర్ జనరల్ లార్డ్ లిన్ లిత్ గో భారతదేశం కూడా రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొం టుందని ప్రకటన చేశాడు.

- తక్షణమే భారత జాతీయ కాంగ్రెస్ దీనిని ఖండిస్తూ నిరసనగా తన ఎనిమిది రాష్ట్రాలలోని ప్రభుత్వాలకు రాజీనామా చేసింది.
- ఐ.యన్.సి తన ప్రభుత్వాలకు రాజీనామా చేయడంతో ముస్లిం లీగ్ నాయకుడు మహమ్మద్ అలీ జిన్నా దీన్ని ఒక విముక్తి లేదా డెలివరెన్స్ గా పరిగణించాడు.
- ఈ సందర్భంగా 1939 డిసెంబర్ 22న డే ఆఫ్ డెలివరెన్స్ నిర్వహించారు.
- బొంబాయిలో జిన్నాతోపాటు బి.ఆర్ అంబేద్కర్ ఈ డే ఆఫ్ డెలివరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నాడు.

## వ్యక్తిగత సత్యాగ్రహం(1940 అక్టోబర్ 17)

- భారత జాతీయ కాంగ్రెస్ తన ప్రభుత్వాలకు రాజీనామాలు చేసిన తరువాత స్వాతంత్ర్యం కొరకు అన్నిరకాల చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.
- దీనిలో భాగంగా 1940 అక్టోబర్ 17న మహారాష్ట్రలోని వార్తాలో గల 'పల్లనార్ / పౌనార్' అనే గ్రామం నుండి గాంధీజీ వ్యక్తిగత సత్యాగ్రహంను ప్రారంభించాడు.

- ఈ సందర్భంగా గాంధీజీ 'ఆచార్య వినోబాభావే'ను మొదటి సత్యాగ్రాహి మరియు జవహర్లాల్ నెహ్రూను రెండవ సత్యాగ్రాహిగా ప్రకటించాడు.
- ఆంధ్రాలో వావిలాల గోపాలకృష్ణయ్య వ్యక్తిగత సత్యాగ్రహం చేపట్టాడు. ఈ సత్యాగ్రహాన్నే 'ఢిల్లీ ఛలో సత్యాగ్రహ' అని కూడా

అంటారు.

## క్రిప్స్ రాయబారం(1942)

- రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభంలో జర్మన్ హిట్లర్ సంకీర్ణ సేనలను అతిదారుణంగా ఓడించాడు.
- ఈ సంఘటనలు అమెరికా మరియు చైనా దేశాలను ఆందోళనకు గురిచేశాయి.
- యూరప్లో హిట్లర్ను నియంత్రించడానికి మరియు జపాన్ దాడిని అడ్డుకొనడానికి భారతదేశం మద్దతు కోరవలెనని అమెరికా అధ్యక్షుడు 'రూజ్ వెల్ట్' మరియు చైనా ప్రధాని 'చాంగై షేక్'లు బ్రిటిష్ ప్రధాని 'విన్స్టన్  చర్చిల్'పై ఒత్తిడి చేశారు.

- దీనితో చర్చిల్ కు ఇష్టం లేకపోయి నప్పటికీ భారత్ మద్దతు పొందటానికి క్రిప్స్ రాయబారం పంపాడు.
- ఇందులో క్రింది అంశాలు ఉన్నాయి.
- రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత భారతీయులే భారత రాజ్యాంగాన్ని రూపొందించు కొనే అవకాశం కల్పించబడును
- గాంధీజీ క్రిప్స్ రాయబారాన్ని తిరస్కరించి క్రింది విధంగా పేర్కొన్నాడు. 'ముందస్తు తేదీ వేసిన చెక్క (A post date cheque) జవహర్లాల్ నెహ్రూ పై పదాలకు క్రింది పదాలను చేర్చాడు 'దివాలా తీసిన బ్యాంకులో(On a crashing bank)
- దున్నే వాడికే భూమి అనే సూత్రమును మహాత్మాగాంధీ ఆమోదిస్తూ 1942లో "పొలంలో పనిచేసే వానికే గాని మరొకరి కాదు'' అని స్పష్టం చేశాడు.
- క్రిప్స్ రాయబారాన్ని తిరస్కరించిన తరువాత ఇండియాలో బ్రిటిష్ కు వ్యతిరేకంగా చివరి మహత్తర ఉద్యమాన్ని చేపట్టాలని గాంధీజీ నిర్ణయించాడు.
- ఈ మహత్తర ఉద్యమానికి 'క్విట్ ఇండియా' అని పేరు పెట్టాడు.
- జపాన్ భారతదేశం పై దాడి చేయుటకు సిద్ధంగా ఉండుటచే ఈ పేరు పెట్టాడు

- అఖిల భారత కాంగ్రెస్ కమిటీ 1942 ఆగస్టు 8న బొంబాయిలో సమావేశమయింది. క్విట్ ఇండియా తీర్మానం ఆమోదించింది. లక్ష్యం సాధించేందుకు గాంధీ నాయకత్వంలో అహింసాయుత ప్రజాపోరాటం ప్రారంభిం చాలని ప్రతిపాదించింది. ఈ తీర్మానంలో ఈ విధంగా పేర్కొనబడింది.

'భారతదేశం కొరకు, మిత్ర రాజ్యాల విజయం కొరకు భారతదేశంలో బ్రిటీషు పాలన అంతం కావడం తక్షణ అవసరం. భారతదేశం సమస్యకి కీలక అంశం. ఎందు కంటే భారతదేశ స్వతంత్ర్యంతో ఆసియా, ఆఫ్రికా ప్రజల ఆంక్షలు నెరవేరతాయి. భారతదేశ స్వతంత్రాన్ని బట్టి బ్రిటన్, అమెరికాలను అంచనా వేయవలసి ఉంటుంది. కనుకసర్వశక్తుల్ని ఒడ్డి విజయం సాధించేందుకు స్వతంత్ర భారతదేశం హామీ ఇవ్వగలదు'.

- మహాత్మాగాంధీ 1942 ఆగష్టు 8వ తేదిన కాంగ్రెస్ ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ విధంగా చెప్పారు. "నేను తక్షణమే స్వతంత్ర్యాన్ని కోరుతున్నాను. ఈ రాత్రే,

తెల్లవారక ముందే వైస్రాయితో నేను మంత్రివర్గాలు . వగైరాల కోసం ఒప్పందానికి రావలనుకోవడం లేదు. సంపూర్ణ స్వరాజ్యానికి తక్కువదేదీ నాకు సంతృప్తి కలిగించదు. ఇక్కడొక చిన్న మంత్రం ఉంది. చాలా చిన్నది ,మీకు చెబుతాను. దానిని మీ హృదయాలలో ఈ ముద్రించుకోండి. మీ ప్రతి శ్వాస దానిని వ్యక్తీకరించాలి.

- మంత్రం : 'విజయమో, వీరస్వర్గమో' (Do Or Die)
- మనం భారతదేశాన్ని విముక్తి చేయాలి. లేక ఆ ప్రయత్నంలో మరణించాలి. మన బానిసత్వం కలకాలం - కొనసాగటాన్ని చూసేందుకు మనం జీవించం".
- 1942 ఆగస్టు 8న బాంబేలోని 'గవాలియా ట్యాంక్' నుండి క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమయింది.
- క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభాన్ని ఆగస్టు తీర్మానం (లేదా) వార్ధా తీర్మానం అంటారు.
- క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభం అయిన వెంటనే భారత జాతీయ కాంగ్రెస్ నాయకులు అందరూ అరెస్ట్ చేయబడ్డారు.
- గాంధీజీని 'ఆగాఖాన్ ప్యాలెస్'లో గృహనిర్బంధం చేశారు.
- దీనితో క్విట్ ఇండియా ఉద్యమం నాయకుడు లేని ఉద్యమంగా మారింది. కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీకి చెందిన రామ్ మనోహర్ ,

లోహియా, జయప్రకాష్ నారాయణ, ఆచార్య నరేంద్రదేవ్ మొదలగువారు క్విట్ ఇండియా ఉద్యమవ్యాప్తిలో కీలకపాత్ర పోషించారు.

- అరుణా అసఫ్ అలీ భారత్ అంతా పర్యటించి క్విట్ ,ఇండియా ఉద్యమ వ్యాప్తికి కృషిచేసింది.
- దుర్గాబాయ్ దేశ్ ముఖ్, ఉషా మెహతా, సరోజిని నాయుడు మొదలగు మహిళలు రహస్య కార్యకలాపాల ద్వారా క్విట్ ఇండియా ఉద్యమాన్ని వ్యాప్తి చేశారు.
- ఉషా మెహతా బాంబేలో ఒక రేడియో సర్వీసు ద్వారా ఉద్యమాన్ని వ్యాప్తి చేసింది.
- క్విట్ ఇండియా ఉద్యమం భారతదేశంలో అత్యంత హింసాత్మకంగా జరిగిన ఉద్యమం.
- అమెరికా సలహా మేరకు బ్రిటీష్ ప్రభుత్వం గాంధీజీని గృహ నిర్బంధం నుండి విడుదల చేసింంది.
- భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటు కొరకు మంచి పరిస్థితులను ఏర్పరచుకోవలసిందిగా బ్రిటీష్ వారు భారత జాతీయ కాంగ్రెస్ కు సూచించారు.

- దీనితో మంచి పరిస్థితులను ఏర్పరచడానికి జిన్నాతో గాంధీజీ చర్చలు జరిపాడు. కానీ ఈ చర్చలు విఫలమయ్యాయి.

## రాజాజీ ప్రణాళిక(1944)

- ఈ ప్రణాళికలోని ప్రధాన అంశాలు

1. భారత జాతీయ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ముస్లిం లీగ్ దీనికి మద్దతు ఇవ్వాలి.

2. దీనికి బదులుగా రెండవ ప్రపంచ యుద్ధం అంతమైన తరువాత ముస్లిములు అధికంగా ఉన్న ప్రాంతాలలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించ బడుతుంది. ఒకవేళ ముస్లింలు వేరుగా ఉంటామని తమ నిర్ణయాన్ని తెలియజేస్తే వారికి స్వయంప్రతిపత్తి కల్పించబడుతుంది.

- భారత జాతీయ కాంగ్రెస్ మరియు ముస్లిం లీగ్ రాజాజీ ప్రణాళికను తిరస్కరించాయి.
- కానీ గాంధీజీ రాజాజీ ప్రణాళికకు మద్దతు ప్రకటించాడు.
- ఈ ఫార్ములాను ఉద్దేశించి మహ్మద్ అలీ జిన్నా ఈ విధంగా వ్యాఖ్యానించాడు. 'బండి ముందు గుర్రం వెనుక'

## వేవెల్ ప్రణాళిక (లేదా) సిమ్లా ప్రణాళిక(1945)

- భారత జాతీయ కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య సయోధ్య సాధించడానికి మరియు తాత్కాలిక ప్రభుత్వ చర్చ జరుపుటకు అప్పటి గవర్నర్ జనరల్ వేవెల్ నిర్ణయించాడు.
- 1945 జూన్ 14న వేవెల్ తన ప్రణాళికను బహిర్గతం చేశాడు.
- వేవెల్ ప్రణాళికలో అంశాలను జూన్ 25న సిమ్లాలో చర్చించారు.
- ఈ సమావేశానికి భారత జాతీయ కాంగ్రెస్ తరపున మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, పూలాబాయ్ దేశాయ్ పాల్గొనగా ముస్లిం లీగ్ తరపున జిన్నా, లియాకత్ - ఆలీఖాన్ పాల్గొన్నాడు.

**అంశాలు:**

1. గవర్నర్ జనరల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ లో గవర్నర్ జనరల్ జిజి మరియు సిఐసి (కమాండర్ ఇన్ ఛీఫ్) మినహాయించి సభ్యులందరూ భారతీయులే ఉంటారు.
2. గవర్నర్ జనరల్ మరియు రక్షణ శాఖ మాత్రమే బ్రిటీష్ ఆధీనంలో ఉంటుంది.
3. అగ్రకుల హిందువులు మరియు ముస్లింలకు సమాన ఈ

ప్రాతినిధ్యం కల్పించబడుతుంది.

4. బడుగు వర్గాలు, సిక్కులు మరియు ఇతర వర్గాలకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించబడు తుంది.

## కేబినెట్ మిషన్ ప్రణాళిక(1946 మార్చి - మే)

- అప్పటి బ్రిటిష్ ప్రధాని లార్డ్ అట్లీ (లేబర్ పార్టీ) తన మంత్రివర్గం లేదా కేబినెట్ లోని మంత్రులను భారతదేశానికి పంపి భారతదేశంలోని స్థానిక పరిస్థితులను అధ్యయనం చేసి తగిన సూచనలు చేయవలసిందిగా పేర్కొన్నాడు.

## కేబినెట్ మిషన్ సభ్యులు

1. పెథ్విక్ లారెన్స్ (అధ్యక్షుడు)

2. ఎ.వి. అలెగ్జాండర్

3. స్టాఫర్డ్ క్రిప్స్

- 1946 మేలో కేబినెట్ మిషన్ సిమ్లాలో తన ప్రణాళికను ప్రకటించింది.

1. తక్షణమే భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడాలి.

2. రాజ్యాంగాన్ని రచించడానికి రాజ్యాంగ పరిషత్ ఏర్పాటుచేయాలి.

3. భారతదేశంలో రాష్ట్రాలు ఎ,బి,సి అని గ్రూపులుగా విభజించబడతాయి(ఇది అమలులోకి రాలేదు)

భారత దేశ చరిత్రకు సంబందించిన 7250 పూర్తి ఉచిత ప్రాక్టీస్ బిట్స్ మరియు స్టడీ మెటీరియల్ పొందుటకు ఇక్కడ క్లిక్ చేయండి

## ప్రత్యక్ష చర్య(1946 ఆగస్టు 6)

- 1946 జులైలో జిన్నా గవర్నర్ జనరల్ వేవెల్ ను కలుసుకొని ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతి కోరాడు. కానీ భారత జాతీయ కాంగ్రెస్ లేకుండా ప్రభుత్వ ఏర్పాటు కుదరదని వేవెల్ పేర్కొన్నాడు.
- 1946 ఆగస్టులో భారత జాతీయ కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు సుముఖత చూపడంతో వేవెల్ ప్రభుత్వ ఏర్పాటుకు భారత జాతీయ కాంగ్రెస్ కు అనుమతి ఇచ్చాడు.
- తక్షణమే దీనిని ఖండిస్తూ ఆగస్టు 16వ తేదీన బంద్ జరగాలని జిన్నా పిలుపునిచ్చాడు. ఈ సందర్భంగా జిన్నా క్రింది నినాదాన్ని ఇచ్చాడు. 'లేకర్ రహేంగే పాకిస్తాన్, లడ్ కర్ లేయింగే పాకిస్తాన్'

- 1946 ఆగస్టు 16వ తేదీన ముస్లింలీగ్ ఆధిపత్యం ఉన్న ప్రాంతాలలో మాత్రమే బంద్ జరిగింది.
- అగస్టు 16వ తేదీన కలకత్తాలో రెండు వర్గాల మధ్య ఈ జరిగిన చిన్న గొడవ మతకల్లోలంగా మారి బెంగాల్, పంజాబ్ లతో పాటు ఉత్తర భారతదేశం అంతా వ్యాపించింది.

- ఈ ఒక్కరోజులో జరిగిన మత కల్లోలాల్లో ఇరువర్గాలకు చెందిన అనేక వేలమంది అమాయక ప్రజలు మరణించారు. దీనినే 'Direct Action Day'గా పేర్కొంటారు.
- 1946 సెప్టెంబర్ లో భారత జాతీయ కాంగ్రెస్ జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది.
- 1946 అక్టోబర్ లో ముస్లింలీగ్ ఈ ప్రభుత్వంలో చేరింది.
- ముస్లింలీగ్ కు చెందిన 'లియాఖత్ ఆలీఖాన్' కొంతకాలం ఈ తాత్కాలిక ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేసాడు.
- 1946 డిసెంబర్ 9న రాజ్యాంగ పరిషత్ మొదటి సమావేశం జరిగింది.
- 1947లో గాంధీజీ జన్మదినం సందర్భముగా ఒక జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు జవాబుగా 'తాను ఎక్కువ కాలం జీవించాలని కోరుకోవడం లేదని, ఒక మనిషి హిందువు కావచ్చు, ముస్లిం

కావచ్చు, మరెవరైనా కావచ్చు.మొరటుగా మారి సాగిస్తున్న కసాయి తనానికి నిస్సహాయంగా మౌనసాక్షిలా మిగిలేకంటే ఈ కన్నీటి కడలి నుండి తనను తీసుకొని పోవలసిందిగా భగవంతుడి అర్థిస్తున్నానని' చెప్పాడు.

## మౌంట్ బాటన్ ప్రణాళిక(1947 జూన్ 3)

- 1947 ఫిబ్రవరి 20న బ్రిటిష్ ప్రధాని అట్లీ '1948 జూన్ 30లోపు భారతదేశానికి స్వాతంత్ర్యం , ఇవ్వబడుతుంది అని ప్రకటించాడు
- ఈ ప్రక్రియని పూర్తి చేయడానికి లార్డ్ మౌంట్ బాటన్ చివరి బ్రిటిష్ గవర్నర్ జనరల్ గా పంపబడ్డాడు.
- 1947 మార్చిలో మౌంట్ బాటన్ భారతదేశానికి గవర్నర్ జనరల్ గా వచ్చాడు.
- మొదటిగా అఖండ భారత దేశాన్ని ఏర్పాటుచేయాలని ఇతడు ప్రయత్నించాడు. కానీ స్థానిక పరిస్థితులను గమనించిన తరువాత భారత్ ను రెండుగా విభజించాలని నిర్ణయించాడు.
- వి.పి మీనన్, ముఖర్జీ అనే అధికారుల సహాయంతో మౌంట్ బాటన్ భారతదేశ స్వాతంత్ర్యం మరియు విభజన ప్రణాళిక రూపొందించి బ్రిటన్కు పంపాడు.

- **1947 జూన్ 3న లార్డ్ అట్లీ మౌంట్ బాటన్ ప్రణాళికను బ్రిటిష్ పార్లమెంట్ లో చదివాడు.అందువల్లనే మౌంట్ బాటన్ ప్రణాళికను 'జూన్ 3 ప్రణాళిక' అని కూడా అంటారు.ఈ ప్రణాళికను డిక్కీబర్డ్ ప్రణాళిక' అని కూడా అంటారు.**

**జూన్ 3 ప్రణాళికలో ప్రధానాంశాలు:**

**1. 1947 ఆగస్టు 15 స్వాతంత్ర్య దినం ఈ రోజు రెండు స్వతంత్ర్య దేశాలు ఏర్పడతాయి.**

**1) ఇండియా 2) పాకిస్తాన్**

**2. ఇండియా మరియు పాక్ మధ్య సరిహద్దు నిర్ణయించుటకు సర్ సిరిల్ రాడ్ క్లిప్ నేతృత్వంలో రెండు సరిహద్దు కమీషన్లను ఏర్పాటు చేశారు.**

**బెంగాల్ సరిహద్దు కమీషన్ : .**

**1. రాడ్ క్లిఫ్ (ఛైర్మన్)**

**2. బిశ్వాస్**

## బెంగాల్ సరిహద్దు కమీషన్ :

1. రాడ్ క్లిఫ్ (ఛైర్మన్)

2. బిశ్వాస్

3. ముఖర్జీ

4. మహ్మద్ అక్రం (ముస్లీం లీగ్)

5. ఎస్.ఎ. రెహమాన్ (ముస్లీం లీగ్)

## పంజాబ్ సరిహద్దు కమీషన్ :

దీనిలో గల 5 గురు సభ్యులు :

1. రాడ్ క్లిఫ్ (ఛైర్మన్)

2. మెహర్ చాంద్ మహాజన్

3. తేజసింగ్ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్)

4. దిన్ మహ్మద్ (ముస్లిం లీగ్)

5. మహ్మద్ మునీర్ (ముస్లిం లీగ్)

3. బెంగాల్ మరియు పంజాబ్ లో హిందువులు మరియు

ముస్లిములు ఉన్న ప్రాంతాలలో వేర్వేరుగా ప్రజాభి ప్రాయ సేకరణ నిర్వహించబడుతుంది. ఆ ప్రాంత ప్రజలు ఏది నిర్ణయిస్తే అదే జరుగుతుంది.

- తూర్పు బెంగాల్ మరియు. పశ్చిమ పంజాబ్ పాకిస్తాన్ లో విలీనం కాగా, పశ్చిమ బెంగాల్ మరియు తూర్పు పంజాబ్ ఇండియాలో విలీనమయ్యాయి

4.సింధ్ అసెంబ్లీ తన నిర్ణయం తీసుకుంటుంది (సింధ్ పాక్ లోవిలీనం)

5. బెలూచిస్తాన్ ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియ జేస్తారు. (పాకిస్తాన్లో ఉండుటకు నిర్ణయం)

6. సంస్థానాలు భారత్ లేదా పాకిస్తాన్లో విలీనం అవ్వాలి. వీటికి స్వతంత్ర్య హోదా కల్పించబడదు. భారత స్వాతంత్ర్య - చట్టం ప్రకారం సంస్థానాలకు స్వతంత్రంగా ఉండే , అవకాశం కల్పించబడింది.

- బ్రిటిష్ పార్లమెంట్ మౌంట్ బాటన్ ప్రణాళికను భారతం స్వాతంత్ర్య చట్టంగా మార్చి తన ఆమోదాన్ని తెలియజేసింది.1947 జులై 18న అప్పటి బ్రిటిష్ చక్రవర్తి జార్జ్

-VI భారత స్వాతంత్ర్య చట్టానికి రాచరికపు ఆమోదాన్ని (Royal assent) ఇచ్చాడు.

- దీనితో 1947 ఆగస్టు 14న పాకిస్తాన్, 1947 ఆగస్టు15న ఇండియా స్వాతంత్ర్య పొందాయి.

- 1947 ఆగస్టు 15 నుండి 1950 జనవరి 26 వరకు 6వ జార్జ్ భారతదేశంలో 'King of UK and India' అనే హోదాలో కొనసాగాడు.

- 1947 ఆగస్టు 14 నుండి 1952 ఫిబ్రవరి వరకు 6వ

జార్జ్ పాకిస్తాన్ కు 'King of UK and Pak' అనే హోదాలో కొనసాగాడు.

- 1952 ఫిబ్రవరిలో జార్జ్ మరణానంతరం ఆయన పెద్ద కుమార్తె రెండవ ఎలిజబెత్ పాక్ లో 'Queen of UK and Pak' అనే హోదాలో కొనసాగింది,

- భారతదేశ మొదటి ప్రధాని - జవహర్ లాల్ నెహ్రూ

(ఆగస్టు 15వ తేదీన మౌంట్ బాటన్ జవహర్ లాల్ నెహ్రూను ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయించాడు)

- స్వతంత్ర్య భారతదేశ మొదటి గవర్నర్ జనరల్ - మౌంట్ బాటన్ .
- భారతదేశ చిట్టచివరి గవర్నర్ జనరల్ - రాజగోపాలాచారి
- స్వతంత్ర్య భారతదేశ తొలి మరియు చివరి భారతీయ గవర్నర్ జనరల్ మరియు ఏకైక భారతీయ గవర్నర్ జనరల్ - రాజాజీ
- భారత రాజధాని - న్యూఢిల్లీ

- పాక్ మొదటి ప్రధాని - లియాకత్ ఆలీఖాన్
- పాక్ గవర్నర్ జనరల్ - మహ్మద్ ఆలీ జిన్నా
- పాక్ రాజధాని - కరాచీ( తరువాత ఇస్లామాబాదు కు మార్చబడింది.)
- 1948 జనవరి 30న గాంధీజీ ఢిల్లీలో హత్యకు గురయ్యాడు.
- మహాత్మాగాంధీ హత్య విచారణ నిమిత్తం కపూర్ కమీషన్ ను నియమించడం జరిగింది.

## గాంధీజీ మరణంపై ప్రముఖుల వ్యాఖ్యానాలు

- విశ్వమానవ చరిత్రపై గాంధీజీ ప్రభావం హిట్లర్ మరియు స్టాలిన్ కంటే ఎక్కువ మరియు శాశ్వతం అని ఆర్నాల్డ్ టాయన్ బీ.

- 20వ శతాబ్దంలో రక్త మాంసాలచే ఇలాంటి గొప్ప వ్యక్తి ఉన్నాడంటే భవిష్యత్ తరంవారు నమ్మలేనటువంటి గొప్ప వ్యక్తి అని ఆల్బర్ట్ ఐన్ స్టీన్.
- భారతీయులలో బుద్ధుని తరువాత గొప్ప మహాపురుషుడు, క్రీస్తు తరువాత ప్రపంచం కనీవినీ ఎరుగని మహా మనిషి అని డా|| హోమ్స్.

లు పేర్కొన్నారు

## గాంధీజీ నాయకత్వం వహించిన ఇతర ఉద్యమాలు:-

### సహాయ నిరాకరణ ఉద్యమకాలంలో భారతదేశంలో జరిగిన ఉద్యమాలు:-

### పంజాబ్:-

- సిక్కులు గురుద్వారాల సంస్కరణల కొరకు మహంతులకు వ్యతిరేకంగా అకాలీ ఉద్యమాన్ని చేపట్టారు.
- ఈ ఉద్యమ ఫలితంగా అవినీతిపరులైన మహంతులను గురుద్వారాల నుండి తొలగించి గురుద్వారాల పరిపాలన కొరకు శిరోమణి గురుద్వార ప్రబంధక్ కమిటీ ఏర్పాటు

ఆంధ్ర :-

- చీరాల-పేరాల ఉద్యమం - దుగ్గిరాల గోపాలక్రిష్ణయ్య
- పల్నాడు సత్యాగ్రహం - కన్నెగంటి హనుమంతరావు
- పెదనందిపాడు ఉద్యమం - పర్వతనేని వీరయ్య చౌదరి ల నాయకత్వంలో జరిగాయి

కేరళ:-

- మోప్లా ఉద్యమం కేరళలోని మలబార్ తీరంలో జరిగింది.
- దీని నాయకుడు కున్ అహ్మద్ హాజ్
- మోప్లా ఉద్యమం బ్రిటీష్ మరియు జమీందార్లకు వ్యతిరేకంగా జరిగింది

సహాయ నిరాకరణ ఉద్యమంలో ఏర్పడిన విద్యా సంస్థలు:

1 జామియా మిలియా ఇస్లామియా

2 గుజరాత్ విద్యా పీర్

3 కాశీ విద్యాపీర్

## రంపా తిరుగుబాటు(1922-24)

- అల్లూరి సీతారామరాజు 1897 జులై 4న పశ్చిమ గోదావరి జిల్లా మాగల్లు / చెంగల్లులో వెంకట రామరాజు, సూర్యనారాయణమ్మలకు జన్మించాడు.
- అల్లూరి సీతారామరాజు 14వ ఏట తండ్రి వెంకట రామరాజును కోల్పోయాడు.
- పినతండ్రి రామరాజు ఇతనిని చదివించాడు
- అల్లూరి సీతారామరాజు తణుకు, భీమవరం, కాకినాడ, విశాఖలలో విద్యాభ్యాసం చేశాడు.
- విశాఖ ఎ.వి.యన్ కళాశాలలో చదువుకొన్నాడు.
- ఈ కళాశాలలోనే అతనికి సీత అనే అమ్మాయితో పరిచయం ఏర్పడింది. అల్లూరి సీతారామరాజు సీత పేరు మీదుగానే సీతారామ రాజుగా మారాడు.

- అల్లూరి సీతారామరాజు విశాఖపట్నంలోని కృష్ణదేవిపేట మండలంలోగల 'తాండవ'నదీ తీరాన గల చిక్కాల గడ్డ అనే

గిరిజన గ్రామంలో ఒక ఆశ్రమాన్ని నిర్మించుకొని నివసించసాగాడు.

- సమీపంలో గల నీలకంఠేశ్వర ఆలయం వద్ద తపస్సు చేసేవాడు.
- గిరిజనుల యొక్క సమస్యలను అల్లూరి సీతారామరాజు తన సలహాలతో పరిష్కరించేవాడు.
- అప్పటి కృష్ణదేవిపేట మండలం తహశీల్దార్ బాస్టియన్, స్థానిక గిరిజనులపై అనేక అరాచకాలు చేసేవారు.
- దీనితో అల్లూరి సీతారామరాజు బాస్టియన్ కు వ్యతిరేకంగా గ్రామాలలో పంచాయతీలు నిర్వహించాడు.
- ఈ విషయాన్ని తెలుసుకొన్న బాస్టియన్ అల్లూరి సీతారామరాజును అరెస్ట్ చేయించి అడ్డతీగల దగ్గరగల 'పైడిపుట్టి' అనే గ్రామానికి తరలించాడు.
- 1921లో సీతారామరాజు నేపాల్ లోని హిమాలయాలలో తపస్సు చేయడానికి వెళ్తున్నానని పేర్కొని పైడిపట్ట గ్రామాన్ని వదలి బంగ్లాదేశ్ లోని చిట్టగాంగ్ కు వెళ్లాడు.
- అక్కడ బెంగాల్ విప్లవ వీరుడు అయిన 'పృధ్వీసింగ్'ను కలుసుకొని గెరిల్లా యుద్ధవిద్యలు నేర్చుకున్నాడు.

- అల్లూరి సీతారామరాజు చిట్టగాంగ్ నుండి మన్యంనకు బయలుదేరి మార్గంమధ్యలో 'పర్లాకిమిడి'లోని సవరజాతి వారిని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఏకం చేసినాడు.
- అల్లూరి సీతారామరాజు మన్యంలో అనేక మంది అనుచరులను ఏర్పరచుకొన్నాడు.
- అల్లూరి సీతారామరాజు మన్యంలో అనేక మంది అనుచరులను ఏర్పరచుకొన్నాడు. వారు

1) గంటం దొర

2) మల్లు దొర

3) వీరయ్య దొర

4) అగ్గిరాజు(పేరిచర్ల సూర్యనారాయణరాజు)

5) ఎండుపడాలు

- 1922 ఆగస్టు 22న అల్లూరి సీతారామరాజు మొట్టమొదటగా చింతపల్లి పోలీస్ స్టేషన్ పై దాడి చేసి ఆయుధాలను తీసుకొనిపోయాడు.
- దీని తరువాత ఆగస్టు 23న కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ పై,

ఆగస్ట్ 24న రాజబొమ్మంగి పోలీస్ స్టేషన్ పై దాడి చేశాడు.

- రాజబొమ్మంగి పోలీస్ స్టేషన్లో బందీగా ఉన్న వీరయ్య దొరను విడిపించాడు.
- దీనితో అప్రమత్తమైన బ్రిటిష్ వారు టైమర్పర్, స్కాట్ కవర్ట్, హైటాస్ అనే సైనిక అధికారుల నేతృత్వంలో సైన్యాన్ని మన్యంలోకి పంపారు.
- 1922 సెప్టెంబర్లో దామన్ఘాట్ / పంజారిఘాట్ వద్ద జరిగిన సంఘర్షణలో స్కాట్ కవర్ట్ మరియు హైటాన్లు మరణించారు.
- వీరి శవాలను అప్పగించడానికి అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వారి నుండి శిస్తును వసూలుచేశాడు.
- దీని తరువాత రంపచోడవరం పోలీస్ స్టేషన్ పై దాడి చేసినాడు.
- అల్లూరి సీతారామరాజును పట్టుకొనడానికి ప్రభుత్వం మలబార్ రెజిమెంట్ ను మన్యానికి పిలిపించింది.
- మలబార్ రెజిమెంట్ సైనిక అధికారి అయిన 'జాన్' పెద్దగడ్డపాలెం వద్ద సీతారామరాజు శిబిరంపై దాడిచేశాడు.
- ఈ దాడిలో అనేకమంది అల్లూరి సీతారామరాజు అనుచరులు మరణించారు. దీని తరువాత అల్లూరి సీతారామరాజు కొంతకాలం అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు.
- దీంతో మలబార్ రెజిమెంట్ మన్యంలో నుండి విరమించబడింది.

- 1923 ఏప్రిల్ లో సీతారామరాజు అన్నవరం పోలీస్ స్టేషన్ పై దాడి చేశాడు. ఈ దాడిలో ఆయుధాలు లభించనప్పటికీ పోలీస్ స్టేషన్ అధికారి మరియు అన్నవరం ప్రజలు అల్లూరి సీతారామరాజుకు ఘనస్వాగతం పలికారు.
- 1923 సెప్టెంబర్ లో 'నడింపాలెం' వద్ద కీరన్స్ అనే అధికారి మల్లు దొరను అరెస్ట్ చేశాడు.
- 1924 జనవరిలో 'రూథర్ ఫర్డ్' మన్యంనకు స్పెషల్ కమిషనర్గా నియమించబడ్డాడు. ఇదే సమయంలో అస్సాం రైఫిల్స్ 'మేజర్ గుడాల్ నేతృత్వంలో మన్యంలో ప్రవేశించింది.
- రూథర్ ఫర్డ్ మరియు మేజర్ గుడాల్ సీతారామరాజును పట్టుకొనుటకు అనేక ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు.
- దీనితో వీరు మన్యం ప్రజలపై అనేక అకృత్యాలు చేయసాగారు. దీనితో అల్లూరి సీతారామరాజు లొంగిపోవాలని నిర్ణయించుకున్నాడు.
- మన్యంలో 'పంపా' నదీ తీరాన 'కంచు మీనన్' అనే అధికారి అల్లూరి సీతారామరాజును 1924 మే 7వ తేదీన అరెస్ట్ చేశారు. అదే రోజు అల్లూరి సీతారామ రాజు 'కొయ్యూరు' శిబిరంనకు తరలించబడ్డాడు. అచ్చట మేజర్ గుడాల్ మే 7వ తేదీ సాయంత్రం నీతారామరాజును కాల్చి చంపాడు.

- మే 8న సీతారామరాజు విశాఖ పట్నంలో కృష్ణదేవిపేటలో సమాధి చేయబడ్డాడు.
- జూన్ నెలలో సీతారామరాజు యొక్క ప్రధాన అనుచరులు అయిన గంటం దొర, వీరయ్య దొర మొదలగువారు పోలీస్ ఎన్కౌంటర్ లో చంపబడ్డారు.
- దీనితో రంపా తిరుగుబాటు పూర్తిగా అంతమయింది
- 1938లో మల్లుదొర జైలు నుండి విడుదల అయ్యాడు
- ఇతడు విశాఖలో గిరిజనుల సేవ కొరకు తన శేష జీవితాన్ని అంకితం చేశాడు.
- 1952 మొదటి సార్వత్రిక ఎన్నికలలో 'మల్లు దొర స్వతంత్ర అభ్యర్థిగా విశాఖపట్నం నియోజకవర్గం నుండి ఏకగ్రీవంగా పార్లమెంట్కు ఎన్నికయ్యాడు.

- ఎర్రమల్లి నరసింహారావు అల్లూరి సీతారామరాజు పై జీవిత చరిత్ర రాసారు

## సహాయ నిరాకరణ ఉద్యమం విరమించబడిన తరువాత సంఘటనలు:-

- **1922 ఫిబ్రవరి 11న గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం విరమించడాన్ని కొంతమంది ఖండించారు.**
- **గాంధీజీపై క్రింది వ్యాఖ్యలు చేశారు.**

**1.'ఇది గాంధీజీ బలహీన నాయకత్వానికి ఉదాహరణ' - ఎం.ఎన్ రాయ్**

**2. 'ప్రజల ఆశలపై చల్లని నీటిని చల్లడం' - సుభాష్ చంద్రబోస్**

- **ప్రభుత్వం మహాత్మాగాంధీని 1922 మార్చి 10వ తేదిన అరెస్ట్ చేసింది. ప్రభుత్వంపై అవిధేయత ప్రచారం చేస్తున్నట్లు ఆరోపించింది. కోర్టులో విచారణ జరిగి, 6 సంవత్సరాల జైలు శిక్ష విధించబడింది. అభియోగం మేరకు నేరాల్ని అంగీకరిస్తూ "చట్టం రీత్యా బాహాటమైన నేరం గనుక నాకు అత్యంతమైన కఠిన శిక్ష విధించండి. కానీ ఇది పౌరునిగా నాకు అత్యున్నతమైన బాధ్యతగా గోచరిస్తుంది" అని మహాత్మాగాంధీ అన్నాడు. .**

- సి.ఆర్ దాస్ మరియు మోతీలాల్ నెహ్రూ ఇక చట్టసభలోకి ప్రవేశించి మనకు కావలసినది పొందవలెనని గాంధీజీని కోరారు. కానీ చట్టసభలలోకి ప్రవేశించేందుకు గాంధీజీ నిరాకరించాడు.

## స్వరాజ్య పార్టీ

- 1922 డిసెంబర్ లో ఐ.యన్.సి వార్షిక సమావేశం సి.ఆర్ దాస్ అధ్యక్షతన 'గయ'లో జరిగింది. ఈ సమావేశంలో సి.ఆర్.దాస్ 'కౌన్సిల్ ఎంట్రీ' (Wreck within) తీర్మానమును ప్రవేశపెట్టాడు. కానీ గాంధీజీ వ్యతిరేకించడంతో ఈ తీర్మానం తిరస్కరించబడింది.

- దీనితో సి.ఆర్ దాస్, మోతీలాల్ నెహ్రూ, విఠల్ బాయ్ పటేలు 'స్వరాజ్య పార్టీని స్థాపిస్తున్నట్లు 'గయ'లో 1922 - డిసెంబర్ 31న ప్రకటించారు.
- 1924లో 'గంజాం'లోని ఒక సభలో 'మహర్షి' బులుసు సాంబమూర్తి భారతదేశంలోనే మొట్టమొదటిగా పూర్ణ స్వరాజ్ తీర్మానం చేశాడు.

- 1924 డిసెంబర్ లో బెల్గాంలో గాంధీజీ అధ్యక్షతన ఐ.యన్ సి సమావేశంలో కౌన్సిల్ ఎంట్రీ' తీర్మానం ఆమోదించబడింది. . . దీనితో స్వరాజ్య పార్టీ కార్యకలాపాలు ఐ.యన్.సి లో విలీనమయ్యాయి.

- 'All India States People Conference'ను

1927లో బల్వంతరాయ్ మెహతా, జి.ఆర్. అభ్యాంకర్, మాణిలాల్ కొఠారీలు స్థాపించారు.

- సంస్థానాలలో పాలకులకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ ఉద్యమాలను ఏకం చేసి కలసికట్టుగా పోరాటం చేయడం వీరి యొక్క ముఖ్య ఉద్దేశం.
- 1939లో జవహర్ లాల్ నెహ్రూ దీనికి అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డాడు.

## బార్డోలీ ఉద్యమం (1928)

- గుజరాత్ లోని బార్డోలీ ప్రాంతం లో 1928లో పంటలకు సరైన గిట్టుబాటు ధర లభ్యం కాలేదు.
- అదే సమయంలో బ్రిటీష్ వారు పన్నును 22% పెంచారు.

- దీని కారణంగా పట్టీదార్ యువక్ మండలి సభ్యులు కల్యాణ్ జీ మెహతా, కున్వర్ జీ మెహతా బ్రిటీషు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టారు
- తర్వాత వల్లబాయ్ పటేల్ ఈ ఉద్యమానికి నేతృత్వం వహించాడు.
- అమెరికా స్వాతంత్ర్య పోరాటంలో నినాదం అయిన 'No Taxation without Representation' అనే నినాదమును వ్యాప్తి చేశాడు.

- దీనికి భయపడిన బ్రిటీష్ వారు మాక్స వెల్ బ్రూమ్ ఫీల్డ్ కమిటీని ఏర్పాటు చేశారు.
- ఈ కమిటీ నివేదిక ఆధారంగా బ్రిటీషు ప్రభుత్వం శిస్తు వసూలును ఆపివేయడానికి నిర్ణయించింది. అప్పుడే వల్లబాయ్ పటేల్ కు 'సర్దార్' అనే బిరుదు ఇవ్వబడింది. (గాంధీజీ మరియుబార్డోలిలోని మహిళలు ఈ బిరుదు ఇచ్చారని పేర్కొంటారు)

## సైమన్ కమిషన్

- 1923 ఎన్నికలలో స్వరాజ్య పార్టీ జాతీయస్థాయిలో 40శాతం సీట్లతో కేంద్ర చట్టసభలోకి ప్రవేశించింది.
- కేంద్ర చట్టసభకు సభాధ్యక్షుడు విఠల్ భాయ్ పటేల్
- 1919 చట్టాన్ని తక్షణమే పునఃసమీక్షించి భారతీయులకు రాజ్యాంగపరమైన హక్కులు కల్పించాలని స్వరాజ్య పార్టీ , డిమాండ్ చేసింది. దీనితో 1924లో బ్రిటన్ లోని లేబర్ పార్టీ ప్రభుత్వం 'ముద్దిమాన్ కమిటీ'ని ఏర్పాటుచేసి ఇండియాకు పంపింది.

- 'మడ్డిమాన్ కమిటీ' భారతదేశంలో 1919 చట్టాన్ని సమీక్షిస్తున్నపుడు బ్రిటన్లోని లేబర్ పార్టీ ప్రభుత్వం కూలిపోయి కన్సర్వేటివ్ పార్టీ అధికారంలోకి వచ్చింది.
- కన్సర్వేటివ్ పార్టీ ప్రభుత్వం మడ్డమాన్ కమిటీని వెనక్కి పిలిచి అనేక సంవత్సరాల కాలయాపన తరువాత, 1927 నవంబర్లో 7మంది ఆంగ్లేయులతో సైమన్ కమిషన్(1+6)ను ఏర్పాటు చేసింది.

కమిటీ సభ్యులు :

సర్ జాన్ సైమన్ (ఛైర్మన్)

1. క్లెమెంట్ ఆట్లీ
2. ఎడ్వర్డ్ కాడొగన్
3. జార్జ్ లేనఫాక్స్
4. హ్యారీ లెవీ లాసన్
5. వెర్నన్ హార్ట్ షోర్న్
6. డొనాల్డ్ హొవార్డ్

➢ మహాత్మాగాంధీ 1927లో ఈ విధంగా రాశారు."నా ఒకే ఒక ఆశ ప్రార్థనలో ఉంది. కాని తెర వెనుక జాతీయవాద శక్తులు అభివృద్ధి చెందుతున్నాయి. 1927 సైమన్ కమీషన్ ఏర్పాటు ప్రకటన వెలువడిన వెంటనే భారతదేశం చీకటి తెరలు చించుకొని నూతన రాజకీయ పోరాట దశలోకి ప్రవేశించింది".

➢ సైమన్ కమిషన్లో ఏడుగురు ఆంగ్లేయులే ఉండడంతో దానిని White commission అంటారు.

- సైమన్ కమిషన్ కు పూర్తి చట్టబద్ధత కారణంగా దీనిని ఇండియన్ స్టాచ్యుటరీ కమిషన్ (చట్టబద్ధ) అని కూడా అంటారు.
- జస్టిస్ పార్టీ, యూనియనిస్ట్ పార్టీ మినహాయించి ఇండియాలో అన్ని పార్టీలు సైమన్ కమిషనను బహిష్కరించాయి.
- 1927 డిసెంబర్ లో సైమన్ కమిషన్ ను బహిష్కరిస్తూ 'సైమన్ గో బ్యాక్' ఉద్యమాలను చేపట్టాలని ఐ.యన్.సి ఎం.ఎ అన్సారీ అధ్యక్షతన మద్రాస్ లో తీర్మానించింది.

- 1928 ఫిబ్రవరి 3న సైమన్ కమిషన్ ఇండియాకు చేరుకుంది.
- బాంబేలో ఉద్యమకారులు నల్లజెండాలతో స్వాగతం పలికి 'సైమన్ గో బ్యాక్' అని నినాదాలు చేశారు.
- ఫిబ్రవరి 3న అనేక ప్రాంతాలలో సైమన్ గో బ్యాక్ ఉద్యమాలు చేపట్టబడ్డాయి.
- జాతీయస్థాయిలో సైమన్ గో బ్యాక్ ఉద్యమాల తీవ్రత

క్రింది ప్రాంతాలలో ప్రధానంగా కనిపించింది.

1. మద్రాస్ - టంగుటూరి ప్రకాశం

2. లక్నో - జవహర్లాల్ నెహ్రూ, జి.బి పంత్

3. లాహోర్ - లాలాలజపతిరాయ్

➢ ఫిబ్రవరి 3న కాశీనాధుని నాగేశ్వరరావు మద్రాసులో ఒక సభను నిర్వహించి సైమన్ గో బ్యాక్ ఉద్యమాలలో పాల్గొనాలని పిలుపు ఇచ్చాడు.

➢ సైమన్ కమిషన్ ను బహిష్కరించాల్సిందిగా రుక్మిణి లక్ష్మీపతి మహిళలకు పిలుపునిచ్చింది

➢ గుంటూరులో నడింపల్లి నరసింహారావు 'సైమన్ గో బ్యాక్ ఉద్యమాన్ని చేపట్టాడు. ఇతన్ని గుంటూరు కేసరి అంటారు.

➢ విజయవాడ రైల్వేస్టేషన్లో అప్పటి విజయవాడ మున్సిపల్ చైర్మన్ అయిన అయ్యదేవర కాళేశ్వరరావు 'సైమన్ గో బ్యాక్' అని రాసి ఉన్న ఉత్తరాన్ని సైమనకు అందజేశాడు.

➢ టంగుటూరి ప్రకాశం పంతులు మద్రాసులోని 'ప్యారిస్ కార్నర్' వద్ద సైమన్ గో బ్యాక్ ఉద్యమాన్ని చేపట్టినపుడు పోలీస్ కాల్పులలో పార్ధసారథి అనే వ్యక్తి మరణించాడు.

➢ పార్ధసారథి శవం వద్దకు వేగంగా వెళుతున్న టంగుటూరి ప్రకాశంను పోలీసులు తుపాకీతో బెదిరించి అడ్డుకున్నారు.

- తక్షణమే టంగుటూరి తన ఛాతీని చూపించి దమ్ముంటే కాల్చండి అని సవాలు విసిరాడు. ఈ ధైర్యసాహసానికి గాను టంగుటూరికి 'ఆంధ్రకేసరి/షేర్-ఇ-ఆంధ్ర' అనే బిరుదు ఇవ్వబడింది.

## నెహ్రూ రిపోర్ట్-1928

- సైమన్ కమిషన్ బ్రిటన్ కు తిరిగి వెళ్లిపోయి భారతదేశం లోని పరిస్థితులను అప్పటి బ్రిటిష్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ " 'బిర్కెన్ హెడ్'కు వివరించింది.
- దీనితో ఐ.యన్.సి యే ఒక రాజ్యాంగాన్ని రూపొందించాలని, దానిని ప్రతి ఒక్క భారతీయుడు అంగీకరించాలని పేర్కొంటూ బిర్కెన్ హెడ్ ఐ.యన్.సికి సవాలు విసిరాడు.
- దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న ఐ.యన్.సి మోతీలాల్ నెహ్రూ నేతృత్వంలో భారత రాజ్యాంగ సూత్రాలను రూపొందించడానికి ఒక కమిటీని ఏర్పాటుచేసింది.
- సుభాష్ చంద్రబోస్, తేజ్ బహదూర్ సప్రూ, జయకర్ కట్టూ మొదలగువారి సహాయం పొంది మోతీలాల్ నెహ్రూ తన నివేదికను రూపొందించి ఐ.యన్. సికి సమర్పించాడు. దీనినే 'నెహ్రూ రిపోర్ట్' అని పేర్కొంటారు.

➢ 1928 డిసెంబర్ లో కలకత్తా ఐ.యన్.సిలో మోతీలాల్ నెహ్రూ అధ్యక్షతన నెహ్రూ రిపోర్ట్ చర్చించబడింది.

## నెహ్రూ రిపోర్ట్ లో ప్రధాన అంశాలు :

1) స్వపరిపాలన

2) కేంద్రీకృత ప్రభుత్వం

3) వయోజన ఓటు హక్కు

4) హిందువులు, ముస్లింలు మైనారిటీలుగా ఉన్న ప్రాంతాలలో వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు

5) జాయింట్ ఎలక్టోరేట్ సిస్టమ్

➢ నెహ్రూ రిపోర్ట్ ఆధారంగా ఐ.యన్.సి బ్రిటిష్ వారికి క్రింది అల్టిమేటంను జారీచేసింది. 'ఒక సంవత్సరం లోపు భారతదేశానికి స్వపరిపాలన కల్పించాలి'

➢ జిన్నా 14 పాయింట్ ఫార్ములా ఢిల్లీ నుంచి 1929లో ప్రకటించాడు. దీనిలోని ముఖ్య అంశాలు

1) సమాఖ్య ప్రభుత్వం

2) ప్రత్యేక ఎలక్టోరేట్ (Separate Electorate)

3) భవిష్యత్తులో ఏర్పడే ప్రభుత్వాలలో 1/3వ వంతు ముస్లింలు ఉండాలి.

4) సివిల్ సర్వీసెస్లో 1/3 వంతు ముస్లింలు ఉండాలి.

5) బోంబే ప్రెసిడెన్సీ నుంచి సింధ్ ను వేరు చేసి ఒక రాష్ట్రంగా ప్రకటించాలి.

- జిన్నా యొక్క 14 సూత్రాలను ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తిరస్కరించింది.

- 1929:- దీపావళి డిక్లరేషన్ ను గవర్నర్ జనరల్ ఇర్విన్ ప్రకటించాడు. దీని ప్రకారం భారతదేశానికి స్వపరిపా లన నెమ్మదిగా సహజసిద్ధంగా లభ్యమవుతుంది.

## లాహోర్ ఐ.యన్.సి సమావేశం(1929)

- జవహర్లాల్ నెహ్రూ అధ్యక్షతన లాసూర్ ఐ.యన్.సి సమావేశం జరిగింది.

- స్వపరిపాలనకు సంబంధించి బ్రిటిష్ నుండి ఎటువంటి సమాధానం రాకపోవడంతో 1929 డిసెంబర్ 31న ఐ.యన్.సి మూడు తీర్మానాలను చేసింది.

1) పూర్ణ స్వరాజ్

2) ప్రతి సంవత్సరం జనవరి 26ను స్వాతంత్ర్య దినంగా " జరుపుట (1930 జనవరి 26న మొదటి స్వాతంత్ర్య | దినం జరుపబడింది)

3) శాసన ఉల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించుట

## శాసన ఉల్లంఘన ఉద్యమం

- శాసన ఉల్లంఘన ఉద్యమం ప్రారంభించాలనే నిర్ణయం 1929 లాహెర్ ఐ.యన్.సి సమావేశంలో తీసుకున్నారు.
- 1930 జనవరి 31న గాంధీజీ 11 డిమాండ్స్ అల్టిమేటంను గవర్నర్ జనరల్ 'ఇర్విన్'కు పంపాడు. (11 డిమాండ్లను గాంధీజీ తన యంగ్ ఇండియా పత్రికలో ప్రచురించాడు.)

- ఇర్విన్ ఈ 11 డిమాండ్లను తిరస్కరించాడు. దీనితో శాసన ఉల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించడానికి గాంధీజీ చర్యలు చేపట్టాడు.
- బ్రిటీషు చట్టాల క్రింద మనుగడ సాగించడానికి అంటే బ్రిటీషు పాలనలో మనుగడ సాగించడానికి భారత ప్రజల తిరిస్కారానికి సంకేతంగా గాంధీజీ ఉప్పుచట్టాన్ని ఉల్లంఘించాడు. "భారతదేశంలో బ్రిటీషుపాలన ఈ గొప్ప దేశం యొక్క నైతిక, భౌతిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక నాశనాన్ని తీసుకు వచ్చింది. ఈ పాలనని నేను ఒక శాపంగా పరిగణిస్తాను.
- ఈ ప్రభుత్వ విధానాన్ని ధ్వంసం చేయటానికి నేను సన్నద్ధ మయ్యాను. రాజద్రోహం (అధికారం మీద తిరుగుబాటు) నా మతం. మనది అహింసా పోరాటం. మనం ఎవరినీ చంపటానికి లేదు. ఈ ప్రభుత్వాన్ని తుడిచిపెట్టడం మన ధర్మం" అని మహాత్మాగాంధీ తెలియజేశారు.
- ఉప్పు చట్టాలను ఉల్లంఘించడం ద్వారా శాసన ఉల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించాలని గాంధీజీ నిర్ణయించాడు.

- సబర్మతి నుండి దండికి బయలుదేరి దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించుటకు గాంధీజీ ఒక ప్రణాళికను రూపొందించాడు.
- 1930 మార్చి 12న గాంధీజీ 178 మంది అనుచరులతో

అహ్మదాబాద్ లోని సబర్మతి ఆశ్రమం నుండి కాలినడకన దండికి బయలుదేరాడు.

- ఈ 78మందిలో ఏకైక తెలుగువాడు యెర్నేని సుబ్రమణ్యం
- మార్గంమధ్యలో సరోజనినాయుడు, దుర్గాభాయ్ దేశ్ ముఖ్ లు ఉద్యమ యాత్రలో పాల్గొన్నారు.

- దండికి చేరుకున్న గాంధీజీ ఏప్రిల్ 6, 1930న ఉప్పు చట్టాలను ఉల్లంఘించాడు. దీనితో భారతదేశంలో శాసనోల్లంఘన ఉద్యమం ప్రారంభం అయింది.

- గాంధీజీ శాసన ఉల్లంఘన ఉద్యమ కాలంలో అబ్బాస్ త్యాబ్జీని మొదటి సత్యాగ్రాహిగా, సరోజిని నాయుడును . రెండవ సత్యాగ్రాహిగా ప్రకటించాడు.

- 1930 మే నెలలో గుజరాత్ తీరంలో 'దర్శన్'లో జరిగిన సంఘటనను ప్రపంచానికి తెలియజేసిన అమెరికన్ జర్నలిస్ట్ వెబ్ మిల్లర్
- గాంధీజీ పిలుపు మేరకు ఇండియాలో అనేక ప్రాంతాలలో ఉప్పు చట్టాలు లేదా బ్రిటిష్ వారి యొక్క భూమి శిస్తు చట్టాలు, అటవీ చట్టాలు ఉల్లంఘించబడ్డాయి. .

- యునైటెడ్ ప్రావిన్స్ / ఉత్తర ప్రదేశ్ లో 'No Tax, No Rent' ఉద్యమం చేపట్టబడింది.
- No Tax అనే పిలుపు - జమిందారులకు (జమిందారులు బ్రిటిష్ వారికి పన్ను చెల్లించకూడదు) No Rent అనే పిలుపు రైతులకు రైతులు జమిందారులకు అద్దె చెల్లించకూడదు) ఇవ్వబడింది.
- ఆంధ్రాలో శాసన ఉల్లంఘన ఉద్యమానికి మొదటి డిక్టేటర్ లేదా నియంత  కొండా వెంకటప్పయ్య.
- ఆంధ్రాలో మొదటిగా మచిలీ పట్నం వద్ద ఉప్పు చట్టాలు ఈ ఉల్లంఘించబడ్డాయి.
- శాసన ఉల్లంఘన ఉద్యమ కాలంలో ఆరునెలల పసిబిడ్డతో జైలుకెళ్లిన వీర వనిత కంభంపాటి మాణిక్యాంబ


- **శాసన ఉల్లంఘన ఉద్యమ కాలంలో ఆంధ్రాలో క్రింది గీతాలు ప్రసిద్ధి చెందాయి.**

**1. వీరగంధము తెచ్చినాము వీరులెవరో తెలుపుడి -(రాసింది) త్రిపురనేని రామస్వామి చౌదరి**

**2. కల్లు మానండోయ్ - (రాసింది)గొల్లపూడి సీతారామశాస్త్రి**

**3. బార్డోలి సత్యాగ్రహ విజయం, భారత స్వరాజ్య యుద్ధం - (రాసింది)మాడుగంటి జగ్గన్న(జగన్నాథశాస్త్రి)**

భారత దేశ చరిత్రకు సంబందించిన 7250 పూర్తి ఉచిత ప్రాక్టీస్ బిట్స్ మరియు స్టడీ మెటీరీయల్ పొందుటకు ఇక్కడ క్లిక్ చేయండి



**APPSC App**

**అన్నీ సబ్జెక్టుల ఉచిత స్టడీ మెటీరీయల్**